అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

ఆదివారం 05-01-2025

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 11 సంచిక : 06 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు + వెబ్‌లో (సోపతి) వెల : 8.00




మంత్రివర్గ నిర్ణయాలను వెల్లడిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, చిత్రంలో మంత్రులు

సాగు భూములకే రైతు భరోసా

ఎకరాకు రూ.12 వేలు చెల్లింపు.. రాళ్లు, రప్పలు, రియల్ వెంచర్లకు వర్తించదు

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమి లేని పేదలకు రూ.12వేలు

రేషన్ కార్డుల్లేని వారందరికీ కొత్త కార్డులు

26 నుంచి ఈ మూడు పథకాలు అమలు : సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడి

రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

"వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ షరతులు లేకుండా రైతు భరోసా అందిస్తాం. అదే సందర్భంలో సాగులో లేని భూములకు ఈ పథకం వర్తించదు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం పేరిట భూమి లేని రైతులందరికీ ఏడాదికి రూ.12 వేలు అందించనున్నాం. రాష్ట్రంలో అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తాం" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ మూడు పథకాల అమలుతో పాటు తదితర అంశాలపై చర్చిందేందుకు రాష్ట్ర మంత్రివర్గం శనివారం సమావేశమైంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. క్యాబినెట్ సమావేశం ముగిసిన అనంతరం మంత్రివర్గ నిర్ణయాలను సీఎం మీడియాకు వెల్లడించారు. బీఆర్ఎస్ సర్కార్ హయాంలోలా వ్యవసాయ యోగ్యం కాని భూములు (మైనింగ్, కొండలు, గుట్టలు, రియల్ ఎస్టేట్ వెంచర్లు, రహదారులు, నివాస, పారిశ్రామిక, వాణిజ్య అవసరాలకు ఉపయోగించే భూములు, నాలా కన్వర్టెడ్, వివిధ ప్రాజెక్టులకు ప్రభుత్వం సేకరించిన భూములకు) రైతు భరోసా వర్తించబోదని ఆయన స్పష్టం చేశారు. అలాంటి వారెవరైనా ఉంటే స్వచ్ఛందంగా తమ వివరాలను వెల్లడించాలని కోరారు. ప్రభుత్వం వద్ద ఉన్న సమాచారం మేరకు ఈ సారి ఈ పథకాన్ని వర్తింపజేస్తామని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి కొత్త సంవత్సరంలో మంచి జరగాలనీ, వ్యవసాయాన్ని పండగ చేయాలనే ఉద్దేశంతో రైతు భరోసాపై కీలక నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. రైతు భరోసా, ఇతర పథకాలపై కొంత మంది చేస్తున్న తపుడు ప్రచారాలకు తెరదించేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. "రాజ్యాంగం అమలు జరిగి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ మూడు పథకాలను ఈనెల 26 నుంచి అమలు చేసేందుకు నిర్ణయం తీసుకున్నా మని తెలిపారు. ప్రభుత్వ ఆదాయం పెంచడం, ప్రజలకు పంచడమే మా ప్రభుత్వం విధానమని సీఎం పేర్కొన్నారు. మాజీ సీఎం కేసీఆర్ చేసిన పనులకు వెయ్యేండ్లు జైలుకు వెళ్లినా సరిపోదని కీలక వ్యాఖ్యలు చేశారు.

క్యాబినెట్లో తీసుకున్న ఇతర నిర్ణయాలు

మంత్రి వర్గ సమావేశంలో రైతు భరోసా, భూమి లేని రైతులందరికి ఏడాదికి రూ.12 వేలు, రేషన్ కార్డులు లేని అర్హులైన వారందరికీ కొత్త కార్డులతో పాటు పలు ఇతర నిర్ణయాలు తీసుకున్నారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి మాజీ కేంద్రమంత్రి సూదిని జైపాల్ రెడ్డి పేరు పెట్టాలనీ, సింగూరు ప్రాజెక్టుకు మంత్రి దామోదర రాజనర్సింహ తండ్రి, మాజీ మంత్రి రాజనర్సింహ పేరు పెట్టాలని క్యాబినెట్ నిర్ణయించింది. జూరాల నుంచి కృష్ణా జలాలను మహబూబ్ నగర్ జిల్లాలోని కొత్తగా మరింత ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు ఉన్న మార్గాలు, ప్రత్యామ్నాయాల ను పరిశీలించేందుకు సాంకేతిక నిపుణుల కమిటీని మంత్రివర్గం ఏర్పాటు చేసింది. ఎక్కడ నీటి లభ్యత ఉంది? ఎక్కడ నుంచి ఎంత నీటిని తీసుకునే వీలుంది? ఎక్కడెక్కడ రిజర్వాయర్లు నిర్మించాలి? ఇప్పుడున్న ప్రాజెక్టులకు మరింత నీటిని తీసుకునే సాధ్యా సాధ్యాలపై ఈ ...13లో

రాష్ట్రంపై పోలవరం ప్రభావమెంత ?

ఐఐటీ బృందంతో అధ్యయనం : నీటిపారుదల శాఖకు సీఎం రేవంత్ ఆదేశం

కేంద్రానికి లేఖ రాయాలని సూచన 13లో..

మాయమైన మానవత్వం

రైతుల ఆందోళనపై కేంద్రం మొండి వైఖరి

గతంలో పలుమార్లు చర్చలు

నేడు ఆ వైపు కన్నెత్తి కూడా చూడని మంత్రులు

ఆమరణ దీక్ష చేస్తున్నా చలించని మోడీ సర్కార్

పంజాబ్-హర్యానా సరిహద్దుల్లో వణికించే చలిలో రాత్రింబవళ్లూ మొక్కవోని పట్టుదలతో నిరసన వ్యక్తం చేస్తున్న రైతుల పట్ల మోడీ ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తోంది. బీకేయు నేత జగ్‌జీత్ సింగ్ దల్లేవాల్ 40 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నా, ఆయన ఆరోగ్యం క్షీణించి విషమంగా మారినా ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకుండా మానవత్వాన్ని మరచిపోతోంది. ఇపుడు ఎన్నికలేమీ లేవు కదా..రైతు సమస్యల గురించి సుప్రీంకోర్టు జోక్యం చేసుకున్నాక చూద్దామన్న ధోరణి కేంద్రం తీరులో కనిపిస్తోంది.

న్యూఢిల్లీ : న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆందోళన చేస్తున్న అన్నదాతలను చర్చలకు ఆహ్వానిస్తారా అని విలేకరులు కొద్ది రోజుల క్రితం అడిగిన ప్రశ్నకు కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సమాధానమిస్తూ 'ప్రస్తుతం సుప్రీంకోర్టు ఈ అంశాన్ని పరిశీలిస్తోంది. న్యాయస్థానం ఏ ఆదేశాలు ఇచ్చినా వాటిని అమలు చేస్తాం' అంటూ దాటవేశారు. డిమాండ్ల సాధన కోసం గత సంవత్సరం ఫిబ్రవరి నుండి పంజాబ్-హర్యానా సరిహద్దుల్లోని శంభు, ఖనౌరీ వద్ద అన్నదాతలు ఆందోళన కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. చౌహాన్ సమాధానం చూస్తుంటే రైతుల నిరసనలపై ప్రభుత్వ వైఖరిలో కొట్టొచ్చిన ట్లు మార్పు కన్పిస్తోందని స్పష్టమవుతోంది.

మోడీ 2.0 హయాంలో సంప్రదింపులు

మోడీ 2.0 ప్రభుత్వ హయాంలో నిరసనలకు దిగిన రైతు సంఘాలతో చర్చలు జరిపారు. ఇప్పుడు మోడీ 3.0 ...13లో

కేంద్రం ఏమనుకుంటోంది?

అన్నదాతల ఆందోళన విషయంలో కేంద్ర ప్రభుత్వ వైఖరిలో మార్పు రావడానికి అనేక కారణాలు కన్పిస్తున్నాయి. ప్రభుత్వ అభిప్రాయం ప్రకారం... ప్రస్తుతం రైతుల ఆందోళన పంజాబ్-హర్యానా సరిహద్దుకే పరిమితమైంది. 2020-21లో జరిగిన ఉద్యమం స్థాయిలో ఇప్పుడు రైతుల ఆందోళన విస్తరించలేదు. పంజాబ్ తదితర రాష్ట్రాలకు చెందిన పలు రైతు సంఘాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎస్‌కేఎం వంటి యూనియన్లు ప్రస్తుత ఆందోళనలో భాగస్వాములు కాలేదు. 2020-21లో జరిగిన ఉద్యమం వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఉద్దేశించింది. ప్రస్తుత ఆందోళనలో అనేక డిమాండ్లు ముందుకొచ్చాయి. 2021 నవంబర్ 19న ప్రధాని ప్రకటించిన కమిటీకి తమ ప్రతినిధులను రైతు సంఘాలు ...13లో

కేంద్రంపై రైతుల ఐక్య పోరు

తోహానా, ఖనౌరిల్లో కిసాన్ మహా పంచాయత్‌కు పిలుపు

దల్లేవాల్ ప్రాణాలు కాపాడేందుకు ప్రధాని జోక్యం చేసుకోవాలి: సంయుక్త కిసాన్ మోర్చా

మహా పంచాయత్‌కు వెళ్తుండగా ప్రమాదం.. ముగ్గురు మహిళా రైతులు మృతి



వివరాలు 13లో

ప్రజావాణి జన ప్రభంజన వేదిక

- హరీశ్ బురద చల్లడం మానుకో
- ప్రజల కోసం కష్టపడుతున్నాం : ప్రజావాణి ఇన్‌చార్జీ చిన్నారెడ్డి

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

ముఖ్యమంత్రి ప్రజావాణి కార్యక్రమం జన ప్రభంజన వేదికగా నడుస్తున్నదని ప్రజావాణి ఇన్‌చార్జీ, రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మెన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి అన్నారు. ఇలాంటి గొప్ప కార్యక్రమంపై బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు బురద చల్లడం ఏమాత్రం సబబు కాదని వాఖ్యానించారు. ఆయన ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. శనివారం సచివాలయ మీడియా సెంటర్లో ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారి, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్‌తో కలిసి చిన్నారెడ్డి విలేకర్లతో మాట్లాడారు. ప్రజావాణి కార్యక్రమంపై బీఆర్ఎస్ నాయకుడు హరీశ్‌రావు పనిగట్టుకొని బురద చల్లుతున్నారని ఖండించారు. హరీశ్‌రావుపై ఉన్న కాస్త గౌరవం కూడా మంట కలిసి పోతున్నదన్నారు. హరీశ్‌రావు ఇదేం పద్ధతని ప్రశ్నించారు.

ప్రజల కష్టాలు విని, వారి నుంచి అర్జీలను స్వీకరించి మేలు చేస్తున్న ప్రజావాణిపై విమర్శలు చేస్తే పాపం తగులుతుందని వ్యాఖ్యానించారు. చిత్తశుద్ధితో పనిచేస్తున్న మాపై, సిబ్బందిపై విమర్శలు చేయడం మానుకోవాలని సూచించారు. ఆయన వీలుచేసుకుని ప్రజావాణికి స్వయంగా వచ్చి చూడాలని అన్నారు. ఎంతో ఓర్పు, సహనంతో ప్రజా సమస్యలను వింటూ పరిష్కారం చూపుతున్నామని వివరించారు. ప్రతివారం మంగళ, శుక్రవారాలలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు 92 సెషన్ల ద్వారా 92,115 అర్జీలను స్వీకరించి, అందులో 63 శాతం సమస్యలను పరిష్కరించామని తెలిపారు. 2023 డిసెంబర్ 8న ప్రజావాణిని ముఖ్యమంత్రి ప్రారంభించారని చెప్పారు. ఈ ప్రాంగణాన్ని మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ అని నామకరణం చేశారని గుర్తు చేశారు. ఇనుప సంకెళ్లను కూల్చి సామాన్య ప్రజలు స్వేచ్ఛగా ప్రజాభవన్‌కు వచ్చేలా సీఎం రేవంత్‌రెడ్డి ప్రజా భవన్‌ను తీర్చిదిద్దారని వివరించారు.

విజన్ 2047 లక్ష్యంతో రాష్ట్రాభివృద్ధి

విజన్ 2047 లక్ష్యంతో రాష్ట్రాభివద్ధి కార్యాచరణ ప్రణాళికతో అధికారులు ముందుకు సాగాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో జరిగిన " విజన్ తెలంగాణ 2047 " సింపోజియం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివద్ధి కోసం అధికారులు సామాజిక బాధ్యతతో కృషి చేయాలని సూచించారు.

ఏ శాఖలో విధులు నిర్వహిస్తున్నప్పటికీ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు అధికారులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. శాఖల వారీగా లక్ష్యాలను నిర్దేశించుకుని అమలు చేయాలనీ, అందుకు శాఖల వారీగా రోడ్ మ్యాప్ లను సిద్ధం చేసుకోవాలని సూచించారు. విద్య, వైద్యం, నీటిపారుదల, విద్యుత్, వ్యవసాయం, ఉద్యోగాల భర్తీపై ప్రత్యేక దృష్టిని పెట్టాలన్నారు. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ జనరల్ శశాంక గోయల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యా కమిషన్ చైర్మెన్ ఆకునూరి మురళి, వైద్య శాఖ నిపుణులు డాక్టర్ గంగాధర్, సెంటర్ ఫర్ తెలంగాణ స్టడీస్ హెడ్ కెప్టెన్ లింగాల పాండురంగారెడ్డి, ఆర్థిక నిపుణులు జి ఆర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో తల్లి మృతి

- తట్టుకోలేక తనయుడు ఆత్మహత్య

నవతెలంగాణ-ఓయూ

అనారోగ్య సమస్య కారణంగా తల్లి మరణించడంతో అది తట్టుకోలేక కొడుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషాద ఘటన హైదరాబాద్ లాలాగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ రఘుబాబు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. లాలాపేటలోని వినోభానగర్ ప్రాంతానికి చెందిన లక్ష్మి(52), అభినయ్(20) తల్లీకొడుకులు. వీరిద్దరూ ఎనిమిది సంవత్సరాలుగా అద్దె ఇంట్లో నివాసముంటున్నారు. తల్లి క్యాన్సర్ పేషెంట్ కాగా, అభినయ్ డిగ్రీ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. తల్లి మందుల ఖర్చుకు, కాలేజీ ఫీజుకు అభినయ్ చేతికి దొరికిన పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అయితే, శనివారం మధ్యాహ్నం సమయంలో వీళ్ల నివాసముంటున్న ఇంట్లో నుంచి దుర్వాసన వస్తుండటంతో ఇంటి యజమాని బ్రహ్మాజీ వారి గది తలుపులు ఎంత కొట్టినా తెరవలేదు. దాంతో లాలాగూడ పోలీసులకు సమాచారం అందజేశాడు. పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి తలుపులు పగులగొట్టారు. హాల్లో అభినయ్ సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుని కనిపించాడు. బెడ్‌రూంలో తల్లి కూడా మృతిచెంది ఉంది. పోలీసులు ఇంటిని పరిశీలించగా మృతురాలికి సంబంధించిన మెడికల్ రిపోర్ట్‌తో పాటు అభినయ్ రాసిన సూసైడ్ నోట్ కనిపించింది. అందులో 'నాకు, మా అమ్మకు ఆరోగ్య సమస్యలున్నాయి. నాకు తండ్రి లేడు.

మా బంధువుల కోసం వెతక్కండి. ఐ యామ్ సారీ' అని ఇంగ్లీష్‌లో రాసుంది. కాగా తల్లి అనారోగ్యంతో చనిపోవడంతో అది తట్టుకోలేక అభినయ్ ఆత్మహత్య చేసుకొని ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. వీరు మృతిచెంది రెండ్రోజులు కావచ్చని అనుమానం వ్యక్తం చేశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

లూయిస్ బ్రెయిలీ ప్రపంచానికే ఆదర్శం

- కార్పొరేషన్ చైర్మెన్ ముత్తినేని



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఆరు చుక్కల లిపితో ప్రపంచస్థాయి భాషలన్నీ బ్రెయిలీ లిపి ద్వారా చదువుకోవచ్చని ఇలాంటి భాషని కని పెట్టిన లుయిస్ బ్రెయిలి ప్రపంచానికి ఆదర్శమని వికలాంగుల కార్పొరేషన్ చైర్మెన్ ముత్తినేని వీరయ్య చెప్పారు. శనివారం హైదరాబాద్‌లోని వికలాంగుల శాఖ కార్యాలయంలో బ్రెయిలీ జయంతి ఉత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బంద్రు శోభారాణి, మహిళా శిశు సంక్షేమ ముఖ్య కార్యదర్శి అనితా రామచంద్రన్, వికలాంగుల శాఖ కమిషనర్ బి శైలజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉండే విద్యార్థులు బ్రెయిలీ లిపిని నేర్చుకునేలా సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లి అమలయ్యేలా చూస్తామన్నారు. త్వరలోనే రెండు వేల వికలాంగుల స్కూ టీలు, రెండు వేల బ్యాటరీ ట్రై సైకిళ్ళు, ఆరువందల లాప్‌టాప్‌లు ఇలా రూ.50 కోట్ల తో ఉచిత పరికరాలు అందజేస్తామని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లల్లో మొదటి ప్రాధాన్యత వికలాంగులకే ఉంటుందని తెలిపారు. వికలాంగుల సంక్షేమం కోసం వసతి గృహాలను నిర్మిస్తామన్నారు. రూ. ఆరువేల పింఛన్, ఉచిత బస్సు ప్రయాణం బ్యాక్‌లాగ్ ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. బ్రెయిలీ ప్రెస్‌ను ఆధునీకరిస్తామన్నారు. కార్యక్రమంలో జనరల్ మేనేజర్ ప్రభంజనరావు అధికారులు గంగాధర్ శ్రీశైలం పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్ దరఖాస్తు గడువు మార్చి 31వరకు పొడిగింపు

- ప్రభుత్వ ప్రకటన

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

స్కాలర్‌షిప్‌ల మంజూరు కోసం తెలంగాణ ఇ-పాస్ వెబ్‌సైట్‌లో నమోదు కోసం మార్చి 31వరకు గడువును పొడిగించినట్టు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్ శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాలు(ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ), వెనుకబడిన తరగతి (బీసీ), ఆర్థికంగా వెనుకబడిన తరగతి (ఈబీసీ), మైనారిటీలు, వికలాంగ విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చే పోస్ట్-మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల (పీఎంఎస్) పథకం కింద స్కాలర్‌షిప్‌లను ప్రభుత్వం అందించనున్నట్టు పేర్కొన్నారు. స్కాలర్‌షిప్‌ల మంజూరు, పంపిణీలో పారదర్శకత కోసం ఆన్‌లైన్ ద్వారా వెబ్‌సైట్: http://telanganaepass.cgg.gov.in E-PASS PORTAL అమలులో ఉన్నట్టు తెలిపారు.

గిరిజన సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం

తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ధర్మ నాయక్, శ్రీరాం నాయక్



నవతెలంగాణ-బంజారాహిల్స్

గిరిజన సంక్షేమాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.ధర్మ నాయక్, ఆర్.శ్రీరాం నాయక్ అన్నారు. గిరిజన సంక్షేమ శాఖకు రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించిన విధులను విడుదల చేయకుండా కాలయాపన చేస్తూ గిరిజనులను మోసం చేస్తోందన్నారు. షెడ్యూల్డ్ ట్రైబ్ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.ధర్మ నాయక్ మాట్లాడుతూ.. గిరిజన సంక్షేమ శాఖలో అలసత్వం, అవినీతి పెరిగిపోయిందన్నారు. గత ప్రభుత్వ ఖర్చుల బిల్లులను విడుదల చేయకుండా పూర్తిగా రద్దు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు. సంస్థలో అన్ని విభాగాల్లో ఉద్యోగుల కొరత తీవ్రంగా ఉన్నదని, ఉన్న కొంత మందిలో కూడా డిప్యూటేషన్‌పై కొనసాగుతున్నారని అన్నారు. గిరిజన కమిషనర్‌ను ప్రత్యేకంగా నియమించకుండా గిరిజన ముఖ్య కార్యదర్శినే ఇన్‌చార్జిగా కొనసాగిస్తున్నారన్నారు.

శ్రీరాం నాయక్ మాట్లాడుతూ.. గిరిజన శాఖకు మంత్రిని ఏర్పాటు చేయకుండా గిరిజనులను ప్రభుత్వం అవమానపరుస్తున్నదన్నారు. గిరిజన మంత్రి, గిరిజన ఎమ్మెల్యేలతో రాజ్యాంగబద్ధంగా ఏర్పడాల్సిన ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయలేదన్నారు. గత ప్రభుత్వంలో ట్రైకార్ సంస్థ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రుణాలు మంజూరైన వేలాదిమంది గిరిజన లబ్దిదారులు రుణాల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. 2018-21 వరకు పెండింగ్‌లో ఉన్న రూ.219 కోట్ల రుణాలను లబ్దిదారులకు చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందన్నారు. రుణాలను క్లియర్ చేసేందుకు చెక్కులను సిద్ధం చేసి ఆరు నెలలు గడుస్తున్నా విడుదల చేయకుండా కాలయాపన చేస్తోందన్నారు. ఐటీడీఏలో అవినీతి అక్రమాలు తీవ్రస్థాయిలో జరిగాయని జీఎస్టీ పేరుతో 100 కోట్ల అవినీతికి అధికారులు పాల్పడ్డారని ఆరోపించారు. దీనిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్ మాట్లాడుతూ.. ఏడాదికాలంగా పెండింగ్‌లో ఉన్న డైట్ చార్జీలు, స్కాలర్‌షిప్ విడుదల చేయకుండా డైట్ చార్జీలు పెంచామనే పేరుతో గురుకుల పర్యటనలు చేస్తూ హడావిడి చేస్తున్నదన్నారు. ఏడాదిన్నర కాలంగా పెండింగ్‌లో ఉన్న రూ.175 కోట్ల బెస్ట్ అవైలబుల్స్ పథకం నిధులను తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి గిరిజన సంక్షేమ శాఖ బలోపేతానికి చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణ గిరిజన సమాఖ్య సహాయ కార్యదర్శి స్వరూప బాయి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎం.రాంబాల్ నాయక్, తెలంగాణ ఆదివాసి ఎరుకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు, ప్రధాన కార్యదర్శి కుతాడి రవికుమార్, ఆదివాసీ తోటి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి ఆత్రం యాదగిరి పాల్గొన్నారు.

గుండెపోటుతో ఏఐకేఎస్ నేత జిసి బయ్యారెడ్డి మరణం

కర్నాటక సీఎం సిద్ధ రామయ్యతో సహా పలువురి నివాళి




(ఫైల్)

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఏఐకేఎస్ కేంద్ర కమిటీ సభ్యుడు, కర్నాటక ప్రాంత రైతు సంఘం (కేపీఆర్ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జిసి బయ్యారెడ్డి (64) శనివారం తెల్లవారు జామున గుండెపోటుతో మరణించారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యాలయంలో ఆయన భౌతిక కాయానికి కర్నాటక సీఎం సిద్ధ రామయ్య రాష్ట్ర పౌర సరఫరాల మంత్రి కె.హెచ్ మునియప్ప, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి గోపాలగౌడ, హైకోర్టు మాజీ న్యాయమూర్తి నాగమోహన్‌దాస్, సీపీఐ(ఎం) రాజ్యసభ ఎంపీ, డీవైఎఫ్ఐ ఆలిండియా అధ్యక్షుడు ఎఎ రహీం, కాంగ్రెస్ ఎమ్మెల్యే బిఆర్ పాటిల్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి సుందరేష్, ఏఐకేఎస్ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్, ఏఐఎడబ్ల్యూయూ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, సీపీఐ(ఎం) కర్ణాటక రాష్ట్ర కార్యదర్శి కె. ప్రకాష్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, ఇతర పార్టీల నేతలు, ప్రజా సంఘాల నేతలు, కార్యకర్తలు నివాళులర్పించారు. ఆదివారం ఉదయం పది గంటలకు జిసి బయ్యారెడ్డి స్వగ్రామం చిక్కబళ్లాపూర్ జిల్లా చింతామణి మండలంలోని గడిగివరహల్లి గ్రామంలో అంత్యక్రియలు జరగనున్నాయి. ఈ కార్యక్రమానికి సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు హాజరుకానున్నారు.

డిసెంబర్ 27న బయ్యారెడ్డికి ఆక్సిజన్ శాచురేషన్ స్థాయిలు తగ్గిన తరువాత బెంగళూరులోని సుగుణ ఆస్పత్రిలో చేరారు. ఎమర్జెన్సీ కేర్‌లో చికిత్స పొందారు. ఆ తరువాత ఆయన కోలుకున్నారు. అయితే ఆయన ఊపిరితిత్తులకు ఇన్ఫెక్షన్ కావడంతో ఉన్నట్టుండి శనివారం తెల్లవారుజామున 3.30 గంటలకు గుండెపోటుకు గురై మరణించారు. చిక్కబళ్లాపూర్ జిల్లా చింతామణి మండలంలోని గడిగివరహల్లి గ్రామంలో స్వాతంత్ర్య సమరయోధుడు చౌడప్ప, బయ్యమ్మ దంపతులకు 1960 నవంబర్ 10న బయ్యారెడ్డి జన్మించారు. ఆయన తన తొలినాళ్ల నుంచే పోరాట స్ఫూర్తిని ప్రదర్శించారు. తన చివరి శ్వాస వరకు అచంచలమైన అంకితభావంతో మార్క్సిస్ట్ సూత్రాలు కొనసాగిస్తూ రైతుల కోసం పని చేశారు.

ఏఐకేఎస్ సంతాపం

అనుభవజ్ఞుడైన, దూరదృష్టి గల రైతు నాయకుడిని కోల్పోవడం రాష్ట్ర ఐక్య రైతు ఉద్యమానికి, వామపక్ష పోరాటాలకు తీరని లోటని ఏఐకేఎస్ స్పష్టం చేసింది. ఆయన అకాల మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసింది. ఏఐకేఎస్, కర్ణాటక రైతుల పోరాటాలలో ఆయన బలమైన నాయకుడని పేర్కొంది. కర్ణాటకలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం జరిగే పోరాటాలకు, రైతుల ఉద్యమానికి తీరని నష్టమని తెలిపింది. ఆయన కుటుంబ సభ్యులకు, సహచరులకు, కర్ణాటక రైతులకు ఏఐకేఎస్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపింది. ఆయన జీవితం కొత్త తరం విప్లవకారులకు స్ఫూర్తినిస్తుందని పేర్కొంది.

సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే చర్చలకు పిలవాలి

- సీఎం రేవంత్‌రెడ్డికి సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం డిమాండ్
- పేస్కేల్, బేసిక్ పే గురించి మాట్లాడకుండా దాటవేత ధోరణి తగదు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే చర్చలకు పిలవాలని తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుండిగల్ యాదగిరి డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయలేమనీ, అది కేంద్ర ప్రభుత్వ పథకమనీ, న్యాయ సమస్యలు ఉత్పన్నమవుతాయంటూ సీఎం మాట్లాడినట్టు మీడియాలో వచ్చిందని తెలిపారు. కానీ మిగతా సమస్యల గురించి రేవంత్‌రెడ్డి మాట్లాడలేదనీ, పే స్కేల్ అమలు, బేసిక్ పే గురించి కూడా మాట్లాడకుండా దాటవేత ధోరణిని ప్రదర్శించడం ఎంతవరకు సమంజసమని శనివారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. ఎన్నికల ముందు 2023, సెప్టెంబర్ 13న హన్మకొండలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పూర్తిగా తనకు అవగాహన ఉందంటూ రేవంత్‌రెడ్డి మాట్లాడారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన నెలరోజుల్లోపు సచివాలయానికి పిలిచి అన్ని సమస్యలనూ పరిష్కారం చేస్తామన్నారని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట, అధికారంలో వచ్చాక మరో మాట మాట్లాడుతూ దాటవేత ధోరణిని ప్రదర్శించడం సీఎం రేవంత్‌రెడ్డి తగదని హెచ్చరించారు. ఆయన వ్యాఖ్యలతో సమగ్ర శిక్ష ఉద్యోగులు తీవ్ర మనోవేదనకు లోనయ్యారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు తమకు న్యాయం జరుగుతుందంటూ ఎంతో ఆశతో ఉద్యోగులు ఎదురుచూస్తున్నారని తెలిపారు. కానీ సీఎం ఇలా వ్యాఖ్యానించడం బాధాకరమని పేర్కొన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయడానికి న్యాయపరమైన సమస్యలుంటే పేస్కేల్, మిగతా సమస్యలను పరిష్కారం చేసేందుకు తమను వెంటనే చర్చలకు పిలవాలని కోరారు. తమ సమస్యలను విని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

దళిత ప్రధాన ఉపాధ్యాయులు రాములు పై దాడి అమానుషం

- దుండగులను వెంటనే అరెస్టు చేయాలి : ఉపాధ్యాయ, దళిత ప్రజా సంఘాల డిమాండ్

నవతెలంగా బ్యూరో-హైదరాబాద్

దళిత ప్రధానోపాధ్యాయులు రాములుపై దాడి చెసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని ఉపాధ్యాయ, దళిత ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. శనివారం హైదరాబాద్‌లోని శాంతి చక్ర ఆడిటోరియం లో బహుజన టీచర్స్ అసోసియేషన్ (బీటీఏ) ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడిపై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని బీటీఏ రాష్ట్ర కార్యదర్శి చైతన్య డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సమాజంపై జరిగిన దాడిగా పలు సంఘాలు అభివర్ణించాయి.

భవిష్యత్తులో ఉపాధ్యాయులపై దాడులు జరగకుండా ఉండాలంటే వెంటనే ప్రభుత్వం స్పందించి దుండగులను శిక్షించాలనీ, ఆందోళనలు తప్పవని హెచ్చరించాయి. ఈ కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్(డీబీఎఫ్) జాతీయ కార్యదర్శి పి.శంకర్ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పెంట అంజయ్య, దానయ్య, బీటీఏ ప్రధాన కార్యదర్శి మార్వాడి గంగ రాజు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం నాయకులు వెంకట్రామ్‌రెడ్డి, మురళి కృష్ణ, మొహిద్దీన్, టీఎస్‌టీయూ అబ్దుల్లా, ఎస్.ఎల్ టిఎ నాయకులు గౌరీశంకర్, రాజకుమార్, యూటీఏ నాయకులు ఎండీషాఖిల్, దళిత బహుజన ఫ్రంట్ నాయకురాలు పులి కల్పన, పీఆర్‌టీయూ నాయకులు మహేందర్ రెడ్డి, కృష్ణా రెడ్డి, యూడీఎఫ్ నాయకులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మత్స్య మహిళా రాష్ట్ర కన్వీనర్‌గా కొప్పు పద్మ

- ప్రతి మహిళా సొసైటీకి రూ.పది లక్షల రుణాలివ్వాలి : రాష్ట్ర సదస్సులో వక్తల డిమాండ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మత్స్య మహిళా రాష్ట్ర కన్వీనర్‌గా కొప్పు పద్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం(టీఎంకెఎంకెఎస్) రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ తెలిపారు. శనవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ముఖ్యకార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. దీనిలో మత్స్య మహిళా రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. కో కన్వీనర్లుగా బక్కి బాలమణి, కాగు లక్ష్మి, గాండ్ల అమరావతితో పాటు మరో 21మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నట్టు పేర్కొన్నారు. మత్స్య మిత్ర గ్రూపులను పునరుద్ధరించాలనీ, ప్రతీ మహిళా సొసైటీకి రూ.10 లక్షల రుణాలను 100శాతం సబ్సిడీతో ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏభై ఏండ్లు నిండిన మత్స్యమహిళలకు వృద్ధాప్యపింఛన్లు ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో వేలాది మంది మత్స్య మహిళలు చేపలు అమ్ముతూ, జీవనం సాగిస్తున్నారనీ, వారికి చేపల మార్కెట్లలో సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అఖిల భారత మత్స్యకారులు మత్స్య కార్మిక సమాఖ్య అధ్వర్యంలో వచ్చేనెల 8,9 తేదీలలో జాతీయ మత్స్య మహిళల సదస్సు హైదరాబాద్ లో నిర్వహిస్తున్నామని తెలిపారు.

హెచ్ఎం రాములుపై దాడిచేసిన దుండగులను అరెస్టు చేయాలి

- బీటీఏ రౌండ్‌టేబుల్‌లో వక్తలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ప్రభుత్వ పాఠశాలలో గెజిటెడ్ హెడ్మాస్టర్ (జీహెచ్ఎం) రాములుపై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని పలువురు వక్తలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. శనివారం హైదరాబాద్‌లోని శాంతిచక్రా హాల్‌లో బహుజన టీచర్స్ అసోసియేషన్ (బీటీఏ) ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. బీటీఏ అధ్యక్షులు కల్పదర్శి చైతన్య, టీఎస్టీయూ అధ్యక్షులు ఎండీ అబ్దుల్లా, ఎస్-ఎల్‌టీఏటీజీ ప్రధాన కార్యదర్శి గౌరీశంకర్ మాట్లాడుతూ జీహెచ్ఎం రాములుపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులకు సంబంధించి అయ్యప్ప మాల విషయంలో ప్రభుత్వం స్పష్టమైన నిబంధనలను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పెంట అంజయ్య, దానయ్య, బీటీఏ ప్రధాన కార్యదర్శి మార్వాడి గంగరాజు, జీహెచ్ఎంఏ నేతలు వెంకట్రాంరెడ్డి, మురళీకృష్ణ, ఎస్ఎల్‌టీఏటీజీ నాయకులు రాజకుమార్, యూటీఏ నాయకులు ఎండీ షాఖిల్, డీబీఎఫ్ నాయకులు శంకర్, కల్పన, పీఆర్టీయూ నాయకులు మహేందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, యూటీఎఫ్ నాయకులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌గా

- ఎ.ఆర్ శ్రీనివాస్ నియామకం


(ఫైల్)

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

తెలంగాణ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌గా విశ్రాంత ఐపీఎస్ అధికారి ఎ.ఆర్ శ్రీనివాస్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆరు నెలల క్రితం ఆయన అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) డైరెక్టర్‌గా పదవి విరమణ చేశారు. ఐజీ హోదాలో రిటైరైన శ్రీనివాస్.. విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌గా రెండేండ్ల పాటు కొనసాగుతారు. పోలీసు శాఖలో వివిధ హోదాల్లో పని చేసిన ఆయన.. నిజాయితీ, చిత్తశుద్ధి గల అధికారిగా పేరు పొందారు.

మంత్రి సీతక్కతో సినీ నటుడు అలీ భేటీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రి సీతక్కతో శనివారం నటుడు అలీ భేటీ అయ్యారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు వ్యతిరేకంగా సామాజిక బాధ్యతతో తాను చిత్రీకరించిన 'నిన్ను నన్ను కన్నది ఆడది రా' అనే పాటను మంత్రి సీతక్కకు వినిపించారు. పాట ఆవిష్కరణకు రావాల్సిందిగా ఆహ్వానించారు. ప్రసాద్ ల్యాబ్స్‌లో వచ్చే గురువారం పాట ను ఆవిష్కరించనున్నారని నటుడు అలీ, డైరెక్టర్ రమణారెడ్డి తెలిపారు.

ఎంసీపీఐ(యు)లో వర్కర్స్ పార్టీ విలీనం

- మద్దికాయల అశోక్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎంసీపీ(యూ)లో వర్కర్స్ పార్టీ విలీనం అయినట్టుగా ఎంసీపీఐ(యూ) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్ది కాయల అశోక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లోని ఓంకార్ భవన్‌లో విలీన కార్యక్రమం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో వర్కర్స్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాయబండి పాండురంగా చారి, ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వనం సుధాకర్, కుంభం సుకన్య, వి. తుకారాం నాయక్ పాల్గొన్నారు.

డిజిటల్ అంతరం



57 శాతం స్కూళ్లలోనే వర్కింగ్ కంప్యూటర్లు

• ఇంటర్నెట్ 54 శాతం బడుల్లోనే • యూడీఐఎస్‌ఈ ప్లస్ నివేదిక

విద్యార్థులు వెనకబడిపోయే ప్రమాదం

విద్యావేత్తలు, నిపుణుల ఆందోళన

న్యూఢిల్లీ : భారత్‌లోని స్కూళ్లలో డిజిటల్ అంతరాలు గణనీయంగా ఉన్నాయి. 57 శాతం బడుల్లోనే పని చేస్తున్న కంప్యూటర్లు ఉన్నాయి. 54 శాతం స్కూళ్లలోనే ఇంటర్నెట్ ఉన్నది. యునిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్ ప్లస్ (యూడీఐఎస్‌ఈ ప్లస్) 2023-24 నివేదిక కొన్ని ఆసక్తికర విషయాలను వెల్లడించింది. అయితే, ఈ అంతరాలపై విద్యావేత్తల, నిపుణుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఈ నివేదిక సమాచారం ప్రకారం.. భారత్‌లోని అనేక స్కూళ్లలో ఎలక్ట్రిసిటీ, జెండర్ స్పెసిఫిక్ టాయ్‌లెట్లు వంటి ప్రాథమిక సౌకర్యాలు, అధునాతన సౌకర్యాలైన ఫంక్షనల్ డెస్క్‌టాప్‌లు, ఇంటర్నెట్‌లు పరిమితంగానే ఉన్నాయి. కేవలం 57.2 శాతం స్కూళ్లలోనే కంప్యూటర్లు పని చేస్తున్నాయి. 53.9 శాతం బడుల్లో ఇంటర్నెట్, 52.3 శాతం స్కూళ్లలో ర్యాంప్‌లు అమర్చి ఉన్నాయి. అయితే, టెక్నాలజీ విషయంలో ఇది విద్యార్థుల మధ్య అంతరాన్ని కలిగిస్తుందనీ, ఇది రాబోయే కాలంలో వారి టెక్ విద్యపై ప్రభావాన్ని చూపుతుందని విద్యావేత్తలు, నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ సంఖ్య పడిపోయింది. 2023-24 ఏడాదికి గానూ మొత్తం నమోదు 37 లక్షలు తగ్గిపోయి 24.8 కోట్లుగా నమోదైంది. ఎన్‌రోల్‌మెంట్‌లో బాలుర వాటా 51.9 శాతం, బాలికల వాటా 48.1 శాతంగా ఉన్నది. స్థూల నమోదు నిష్పత్తి (జీఈఆర్) విద్యాస్థాయిలలో అసమానతలను వెల్లడిస్తున్నది. మిడిల్ లెవల్‌లో జీఈఆర్ 89.5 శాతంగా ఉంటే.. సెకండరీ స్థాయిలో ఇది 66.5 శాతంగా ఉండటం గమనార్హం. హయ్యర్ ఎడ్యుకేషన్ లెవల్‌లో డ్రాపౌట్లు వేగంగా పెరిగాయి. మిడిల్ స్కూల్‌లో 5.2 శాతం నుంచి సెకండరీ స్టేజ్‌లో 10.9 శాతానికి ఎగబాకాయి.

భారత్‌లోని స్కూళ్లలో పిల్లలు, ఉపాధ్యాయుల నిష్పత్తి(పీటీఆర్) ఇంకా తీవ్ర సమస్యగానే ఉన్నది. జార్ఖండ్, బీహార్, పశ్చిమ బెంగాల్ వంటి అనేక రాష్ట్రాల పీటీఆర్ జాతీయ విద్యా విధానం (ఎన్‌ఈపీ) సిఫారసు చేసిన పీటీఆర్ సెకండరీ లెవల్‌లో 30:1 మించి ఉండటం ఆందోళనకరం. ఢిల్లీ, ఛండీగఢ్ వంటి ప్రాంతాల్లో మాత్రం పీటీఆర్ సంఖ్య ఎన్‌ఈపీ నిబంధనలకు తగిన విధంగానే ఉన్నాయి. అసోం, ఒడిశా, కర్నాటక వంటి రాష్ట్రాల్లో మాత్రం ఆందోళనకరంగా ఉన్నది. 48.1 శాతం బాలికల ఎన్‌రోల్‌మెంట్‌లో మైనారిటీల వాటా 20 శాతంగా ఉన్నది. ఇందులో ముస్లింల సంఖ్య 79.6 శాతంగా ఉన్నది. సామాజిక కోణంలో చూస్తే..ఓబీసీ విద్యార్థులు 45.2 శాతం, ఎస్సీలు 18 శాతం, ఎస్టీలు 9.9 శాతంగా ఉన్నారు.

సాంకేతిక పరిజ్ఞానం తప్పనిసరి

ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం తప్పనిసరి. ఇది పాఠశాల స్థాయిలోనే సరిపడా అందితే.. ఉన్నత విద్యస్థాయిలో విద్యార్థులు మరింతగా ముందుకెళ్లే అవకాశం ఉంటుందని విద్యావేత్తలు, నిపుణుల చెప్తున్నారు. ఈ విధంగా ఉంటే టెక్నాలజీ పరంగా అంతరాలుంటే విద్యార్థులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదమున్నదని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టిని సారించి పురోగతిని సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని అంటున్నారు.



జర్నలిస్ట్ డెత్ మిస్టరీ

రోడ్డు ప్రాజెక్టు అవినీతిని కవర్ చేసి..సెప్టిక్ ట్యాంక్‌లో శవమై తేలి..

ఛత్తీస్‌గఢ్‌లో పలు అనుమానాలకు తావిస్తున్న ముకేశ్ హత్య కేసు

కాంట్రాక్టర్‌కు చెందిన స్థలంలోనే మృతదేహం లభ్యం

రాయ్‌పూర్ : భారత్‌లో జర్నలిస్టులకు భద్రత గాలిలో దీపంలా మారింది. ముఖ్యంగా, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అయితే ఇది ఆందోళనకరంగా ఉన్నది. ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ.. అవినీతిని బయటపెడుతూ.. పారదర్శకత కోసం పాటుపడే జర్నలిస్టులు భయపడుతూ బతకాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ఈ రాష్ట్రాల్లో జర్నలిస్టులకు వారి ప్రశ్నించేతత్వమే యమపాశంగా మారుతున్నది. యూపీ, మధ్యప్రదేశ్, హర్యానా వంటి రాష్ట్రాల్లో జర్నలిస్టులు పలు సందర్భాల్లో బెదిరింపులు, హత్యలకు గురైన విషయం తెలిసిందే. తాజాగా ఛత్తీస్‌గఢ్‌లో ఒక జర్నలిస్టు ప్రాణాలు కోల్పోయాడు. రోడ్డు ప్రాజెక్టు అవినీతిని కవర్ చేసిన ఆయన.. కాంట్రాక్టర్‌కు చెందిన స్థలంలో ఉన్న సెప్టిక్ ట్యాంకులో శవమై తేలాడు. ఛత్తీస్‌గఢ్‌లో ఇప్పుడిది పలు అనుమానాలకు తావిస్తున్నది.

బస్తర్ ప్రాంతానికి చెందిన ముకేశ్ చంద్రకర్(31) ఇండిపెండెంట్ జర్నలిస్టుగా ఉన్నాడు. ఒక ప్రముఖ జాతీయ వార్తా చానెల్‌లో పని చేశాడు. అయితే, ఆయన కొన్ని రోజుల క్రితం అదృశ్యమయ్యాడు. శుక్రవారం నాడు ఒక కాంట్రాక్టర్‌కు చెందిన ప్రాపర్టీలోని సెప్టిక్ ట్యాంకులో శవమై తేలాడు. ఈ కేసులో పోలీసులు హత్య కేసును నమోదు చేశారు. విచారణ కోసం పలువురు అనుమానితులను అదుపు లోకి తీసుకున్నారు. చిన్న తనంలోనే తల్లి దండ్రులను కోల్పోయిన ముకేశ్ చంద్రకర్‌కు ఒక సోదరుడు యుకేశ్ ఉన్నాడు. ఆయన కూడా ఒక జర్నలిస్టే. కొత్తగా కాంక్రీట్‌తో సీల్ చేసి ఉన్న సెప్టిక్ ట్యాంకులో ముకేశ్ మృతదేహం లభ్యం కావటం పలు అనుమానాలకు తావిస్తున్నది. ముకేశ్ హత్య పట్ల ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణు డియో సాయ్ స్పందిస్తూ.. నిందితులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలేది లేదనీ, నేరస్తు లను త్వరగా పట్టుకొని కఠినమైన శిక్ష పడేలా అధికారులను ఆదేశించానని తెలిపారు.


(ఫైల్)

ఎవరీ ముకేశ్?

ముకేశ్‌కు జర్నలిజం రంగంలో పదేండ్ల అనుభవం ఉన్నది. ఒక ప్రముఖ జాతీయ వార్తా చానెల్‌కు స్ట్రింగర్‌గా పని చేశారు. బస్తర్ జంక్షన్ అనే జనాదరణ కలిగిన యూట్యూబ్ చానెల్‌ను నడిపాడు. దీనికి 1.59 లక్షలకు పైగా సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. ఈ చానెల్‌లో రాష్ట్ర, మావోయిస్టులకు మధ్య ఘర్షణలకుసంబంధించి వివిధ కోణాల్లో వీడియోలు ఉన్నాయి. 2021లో బీజాపూర్‌లో ఎన్‌కౌంటర్ తర్వాత మావోయిస్టులు సీఆర్పీఎఫ్ సిబ్బందిని ఎత్తుకెళ్లారు. అయితే, వారిని విడిపించటంలో ముకేశ్ చంద్రకర్ కీలక పాత్ర పోషించాడు. ముకేశ్ డెత్ మిస్టరీపై ఛత్తీస్‌గఢ్‌లో, ముఖ్యంగా మీడియా రంగాన్ని షాక్‌కు గురి చేసింది. ఇప్పటికే బస్తర్ ప్రాంతంలోని జర్నలిస్టులు ఈ ఘటనను ఖండించారు. ఇక్కడి జర్నలిస్టులో ప్రతిరోజూ భయపడుకుంటూ పని చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రాథమిక దశలో దర్యాప్తు : ఎస్పీ

ఈ విషయంలో పోలీసులు స్పందిస్తూ.. పోస్ట్‌మార్టం నివేదిక పెండింగ్‌లో ఉన్నదన్నారు. మృతదేహం లభ్యమైన ప్రాంతాన్ని గృహ కార్మికుల కోసం, బ్యాడ్మింటన్ ఆట కోసం ఉపయోగించేవారని బీజాపూర్ ఎస్పీ జితేంద్ర యాదవ్ తెలిపారు. అయితే, జర్నలిస్టు మృతి విషయంలో అనుమానితులు, హత్యకు గల కారణాల గురించి మాత్రం ఆయన చెప్పలేదు. దర్యాప్తు ప్రాథమిక దశలోనే ఉన్నదని తెలిపారు.

పోలీసులకు ముకేశ్ సోదరుడి ఫిర్యాదు

ఈనెల 1 నుంచి ముకేశ్ ఆచూకీ లభించకపోవటంతో.. ఆయన అన్నయ్య యుకేశ్ చంద్రకర్ ఆ తర్వాతి రోజే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మొబైల్ ట్రాకింగ్ ద్వారా ముకేశ్ మృతదేహం ఉన్న ప్రాంతాన్ని పోలీసులు కనుగొన్నారు. అది చట్టన్‌పారా బస్తీలోని కాంట్రాక్టర్ సురేశ్ చంద్రకర్ ప్రాపర్టీ కావటం గమ నార్హం. పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో యుకేశ్ ఒక విషయాన్ని ప్రముఖంగా పేర్కొన్నాడు. గంగలూర్ నుంచి నెలసనార్ గ్రామానికి రోడ్డు నిర్మాణంలో జరిగిన అవినీతి ఆరోపణలను ముకేశ్ రిపోర్ట్ చేసిన అంశాన్ని తన ఫిర్యాదులో హైలెట్ చేశాడు. ఈ రిపోర్ట్ కారణంగానే సదరు రోడ్డు ప్రాజెక్టులో దర్యాప్తునకు దారి తీసింది. కాగా, కాంట్రాక్టర్ సురేశ్ చంద్రకర్‌తో పాటు ముగ్గురి నుంచి బెదిరింపులు వచ్చినట్టు యుకేశ్ పేర్కొన్నాడు.

ఆరుగురు ఇండియన్ అమెరికన్స్ ప్రమాణ స్వీకారం

వాషింగ్టన్ : అమెరికా ప్రతినిధుల సభలో సభ్యులుగా ఆరుగురు ఇండియన్ అమెరికన్స్ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. అమెరికాలో మైనారిటీలుగా ఉండే భారతీయులు ఇంతమంది ఇలా కాంగ్రెస్ సభ్యులుగా ప్రమాణం చేయడం ఇదే తొలిసారి. దీనిపై డాక్టర్‌అమి బెరా స్పందిస్తూ 12ఏండ్ల క్రితం తాను తొలిసారిగా సభ్యునిగా ప్రమాణం చేశానని, అప్పుడు తానొక్కడినే అని చెప్పారు. అమెరికా చరిత్రలో మూడో సభ్యుడినన్నారు. కానీ ఈనాడు ఏకంగా ఆరుగురు సభ్యులు ప్రమాణం చేయడం చాలా సంతోషంగా ఉందని వ్యాఖ్యానించారు.

రాబోయే సంవత్సరాల్లో కాంగ్రెస్ హాల్‌లో మరింత మంది ఇండియన్ అమెరికన్స్‌కు స్వాగతం చెప్పాలని భావిస్తున్నానని వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. బెరా వరుసగా ఏడవ సారి కాలిఫోర్నియా కాంగ్రెస్ డిస్ట్రిక్ట్ నుంచి సభ్యుడిగా గెలుపొందారు. సభలో ఆరుగురు ఇండియన్ అమెరికన్స్ ఫోటోను ఆయన పంచుకున్నారు. వర్జీనియా టెంత్ కాంగ్రెస్ డిస్ట్రిక్ట్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న సుభాష్ సుబ్రమణియం ఈసారి ప్రతినిధుల సభలో సరికొత్త సభ్యుడు. 119వ కాంగ్రెస్‌లో సభ్యుడిగా వుండడం ఆనందంగా వుందని వ్యాఖ్యానించారు. తన కుటుంబంతో, ప్రతినిధుల సభ స్పీకర్ మైక్ జాన్సన్‌తో కలిసి దిగిన ఫోటో పంచుకున్నారు. కృష్ణమూర్తి, ప్రమీలా జయపాల్, ఖన్నా వీరు ముగ్గురు ఐదవ సారి సభ్యులుగా ఎన్నికయ్యారు. వీరిలో వాషింగ్టన్ రాష్ట్ర ఏడవ కాంగ్రెస్ డిస్ట్రిక్ట్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రమీలా జయపాల్ ఏకైక ఇండియన్ అమెరికన్ మహిళ కావడం విశేషం.



దేశానికి కమ్యూనిస్టులే భవిష్యత్

జనం కోసం మరణాన్ని చిరునవ్వుతో స్వీకరించేది వారే...

కమ్యూనిస్టుల సాంస్కృతిక, తాత్విక చింతన వల్లే నేటి చైతన్యం

పాలకులూ పెట్టుబడికి దాసులే..

మానవుల జీవితాల గురించి తపించేది సీపీఐ(ఎం)

సంగారెడ్డి జనకవనంలో కవులు, రచయితలు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

"జనం కోసం మరణాన్ని సైతం చిరునవ్వుతో స్వీకరించే కమ్యూనిస్టులే ఈ దేశానికి భవిష్యత్. కమ్యూనిస్టుల సాంస్కృతిక, తాత్విక చింతన వల్లనే నేటి చైతన్యం. భారతదేశంలో సనాతనమైనది కమ్యూనిజం మాత్రమే. మెరుగైన సమాజాన్ని వెతకడం కోసం ప్రశ్నను సంధించాల్సిన అవసరముంది. నెత్తుటిలో పుట్టిన ఎర్రజెండాను చేతబట్టి కత్తుల వారధికి ఎదురు తిరగరా" అంటూ కవులు, కళాకారులు, రచయితలు పిలుపునిచ్చారు. సంగారెడ్డిలో ఈనెల 25-28 తేదీల్లో జరగనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభ నేపథ్యంలో శనివారం కేవల్ కిషన్ భవన్‌లో నిర్వహించిన "జనకవనం" కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రజాకవి, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న మాట్లాడుతూ.. నెహ్రూ కాలంలో తనను తీవ్రంగా వ్యతిరేకించిన కృష్ణయ్యర్, అంబేద్కర్ లాంటి వాళ్లను కూడా తన మంత్రివర్గంలోకి తీసుకున్నారని, ప్రస్తుతం అలాంటి ప్రజాస్వామిక వాతావరణం లేదని అన్నారు. పుస్తకం రాసినా అమ్మినా ప్రశ్నించినా సహించని నియంతృత్వ ధోరణి పెరిగిందన్నారు. మతాలన్నీ ఒక్కటేనని, అన్ని మతాల్లోనూ బానిసత్వాన్ని ప్రశ్నించిన చారిత్రక సత్యాలున్నాయని చెప్పారు. ఈ దేశంలో సనాతనమైనది కమ్యూనిజం మాత్రమే నన్నారు. కమ్యూనిస్టుల సాంస్కృతిక, తాత్విక చింతన వల్లనే నేటి సమాజం ఇంత చైతన్యవంతంగా ఉండగలిగిందన్నారు. కమ్యూనిస్టులే ఈ దేశానికి భవిష్యత్ అని ఉద్ఘాటించారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య మాట్లాడుతూ.. మనుషుల జీవితాల గురించి తపించే పార్టీ సీపీఐ(ఎం) అని చెప్పారు. పెట్టు బడిదారీ వ్యవస్థలో అన్నీ సరుకుగా మారాయన్నారు. పాలకులు పెట్టుబడికి దాసులేనని చెప్పారు. హైదరాబాద్‌లో సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాటలో మహిళ మరణించినా పోలీసులు, హీరో ఎవ్వరూ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సినిమా రంగంలో అభిమానమనే ఫోబియా ప్రభావం వల్లనే ఆ దుర్ఘటన జరిగిందన్నారు. వామపక్ష భావజాలం బలపడేందుకు కవులు, కళాకారులు, రచయితలు తమ ఆలోచనలను జోడించాలని కోరారు.

కవి, హైదరాబాద్ బుక్‌ఫెయిర్ అధ్యక్షులు యాకుబ్ మాట్లాడుతూ.. మెరుగైన సమాజాన్ని వెతకడం కోసం ప్రశ్నను సందించాల్సిన ఆవశ్యకత ఏర్ప డిందన్నారు. ప్రజల కోసం నికరంగా పోరా డుతున్న సీపీఐ(ఎం)తో భుజం కలిపి ఐక్యతారాగం విని పించాల్సిన అవసరముందన్నారు. ఆ ఐక్యత వెనకాల ప్రగతిశీల శక్తులు నడవాల్సి ఉందని చెప్పారు. తెలం గాణ సాహితి కార్యదర్శి ఆనందచారి మాట్లాడుతూ.. దుష్ట వ్యవస్థను ఎదిరించడం కోసం కవులు, కళాకారులు, రచయితలు మాట్లాడటం, ప్రశ్నిం చడం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో కవులు డాక్టర్ చవాన్, సలీమా, మోహన్‌కృష్ణ, పీవీరావు, విష్ణు పాల్గొన్నారు.

5,864మంది ఖైదీలను విడుదల చేయనున్న మయన్మార్

నెపిదా : మయన్మార్ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని క్షమాభిక్ష కింద 5,864మంది ఖైదీలను మయన్మార్ సైనిక ప్రభుత్వం విడుదల చేయనుంది. వీరిలో 180మంది విదేశీయులు వున్నారు. ఈ మేరకు ప్రభుత్వ మీడియా శనివారం తెలిపింది. 2021 తొలినాళ్ళ నుండి మయన్మార్ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఎన్నికైన పౌర ప్రభుత్వాన్ని గద్దె దించిన మిలటరీ ప్రజాస్వామ్య అనుకూల ఆందోళనలను హింసాత్మకంగా అణచివేసింది. దీంతో దేశవ్యాప్తంగా సాయుధ తిరుగుబాటు తలెత్తింది. ఈ ఏడాది ఎన్నికలు నిర్వహిస్తామని జుంటా ప్రకటించింది. అదంతా బూటకమంటూ ప్రతిపక్ష గ్రూపులు ఈ ప్రకటనను తీవ్రంగా ఖండించాయి. దేశ మాజీ నేత ఆంగ్‌సాన్ సూకీతో సహా పలువురు నేతలు దేశంలో జైలు శిక్షను అనుభవిస్తున్నారు.

మనసులు గెలిచి.. మార్పు తేవడమే నా నినాదం

• ఓయూలో ఆటోమేషిన్ ఏర్పాటు • ప్రొఫెసర్స్, ఉద్యోగులు, సిబ్బందికి ఫేస్ బయోమెట్రిక్ అమలు

• న్యాక్ ర్యాంక్‌పై ప్రధాన దృష్టి • బోధన, రీసెర్చ్, ఇన్నోవేషన్, మౌలిక సదుపాయాలపై ప్రధాన ఫోకస్ • ఓయూ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్

107 ఏండ్ల ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం ఒక దళిత ఉపకులపతిని నియమించిన విషయం తెలిసిందే. విద్యా, బోధన, పరిశోధనలతో పాటు అకాడమిక్‌లో విశేష అనుభవం కలిగిన ప్రొ.కుమార్ పాలనలో తనదైన శైలిలో ప్రత్యేక ముద్ర వేసుకుంటూ ముందుకు పోతున్నారు. అన్ని అంశాలపై లోతుగా అధ్యయనం చేస్తున్నారు. మనసులు గెలిచి.. మార్పులు తేవడమే తన విధానమంటూ ముందుకు పోతున్నారు. ఈ సందర్భంగా ఓయూ వీసీ ప్రొ॥ కుమార్ 'నవతెలంగాణ'తో పలు అంశాలపై మాట్లాడారు.



కాంట్రాక్టు ఉద్యోగులకు కమిటీ ఏర్పాటు

యూనివర్సిటీలో పనిచేస్తున్న సుమారు 340 మందికి ఏరియర్స్ చెల్లించినట్టు కుమార్ తెలిపారు. ఇప్పటికే కేటగిరీ-1 పీహెచ్‌డీ నోటిఫికేషన్ ఇచ్చారని, త్వరలోనే కేటగిరీ-2, 3లకు నోటిఫికేషన్ జారీకి చర్యలు ముమ్మరం చేస్తున్నారన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులకు రూ.15,000 చెల్లించ టానికి కమిటీ ఏర్పాటు చేశామని, రిపోర్ట్ ఆధారంగా ఈసీ ఆమోదంతో నిర్ణయం తీసుకుంటామన్నారు. డీఆర్, ఏఆర్‌లకు సంబంధించిన అంతర్గత ప్రమోషన్స్ అంశం ప్రాసెస్‌లో ఉందన్నారు. సీనియర్, జూనియర్ అసిస్టెంట్స్‌కు, ల్యాబ్ టెక్నీషియన్స్, నోటిఫికేషన్ ఇచ్చి నట్టు తెలిపారు. తన నుంచి ఎలాంటి కక్షసాధింపు చర్యలూ ఉండవని వాటికి దూరంగా ఉంటానని వీసీ అన్నారు. ఓయూలో గేట్లను రాత్రి 9 గంటల వరకు తెరిచి ఉంచుతున్నామని తెలిపారు. ఉమెన్ హాస్టల్ వెనుక వైపు ఉన్న ప్రధాన ద్వారాన్ని 24 గంటలు తెరిచే ఉండేలా ఆదేశాలు జారీ చేశామన్నారు. వర్సి టీలో ప్రధాన రహదారిపై సెక్యూరిటీ బలోపేతం చేశామని వెల్లడించారు. అమ్మాయిల సంరక్షణ కోసం ప్రత్యేక చొరవ తీసుకుం టున్నామన్నారు.

న్యాక్ ఉత్తమ గ్రేడ్ సాధనకు ఐక్యూఏసీ బలోపేతం..

న్యాక్ టీమ్ పర్యటన త్వరలోనే ఓయూలో ఉంటుందని, ఐక్యూఏసీ కార్యక్రమంలో 25 మంది ఉద్యోగులతో బలోపేతం చేశామని, కార్యాలయం 24 గంటలు పని చేస్తుందని వీసీ తెలిపారు. ఆటోమేషిన్‌లో భాగంగా డేటా కలెక్షన్, డేటా స్టోరేజ్ కోసం ఐక్యూఏసీ కృషి చేస్తోంద న్నారు. ఎన్‌ఐఎఫ్‌ఆర్ ర్యాంకిం గ్‌లో 2025 ఉత్తమ ర్యాంకింగ్ కోసం ప్రయత్ని స్తుందన్నారు. దీనిపై ఇటీవల కోఆర్డినేటర్ డా.చక్రవర్తిని నియమిం చామని తెలియ జేశారు.

మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

ఓయూలో పాత, హెరిటేజ్ భవనాలు మరమ్మతులు చేపట్టి రాష్ట్ర ప్రభుత్వం సహ కారాన్ని తీసుకొని హాస్టల్స్ నిర్మాణం చేస్తామని వీసీ తెలిపారు. ఓయూకు ఉన్న బలమైన ఆలూమిని సహకారాన్ని తీసుకొని సీఎస్ఆర్ నిధులు విడుదల కోసం తమ వంతుగా ప్రయత్నాలు చేస్తున్నా మన్నారు.గ్రంథాలయంలో హెచ్‌ఎండీఏ రూ.6 కోట్ల నిధులతో ఎక్స్ టెన్షన్ బ్లాక్ నిర్మాణం చేసి డిజిటల్ లైబ్రరీగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల ఓయూ ఆర్ట్స్ కళాశాలకు "భారత ప్రభుత్వ ట్రేడ్ మార్క్" గుర్తింపు పొందిందని గుర్తు చేశారు.

పారదర్శకతకు ఆన్‌లైన్ చెల్లింపులు

వర్సిటీవ్యాప్తంగా చెక్స్, డీడీ స్థానంలో ఇక నుంచి ఆన్‌లైన్ ద్వారానే చెల్లింపులు ఉంటాయని, ఆన్‌లైన్ ద్వారానే శాలరీ స్లిప్స్ చూసుకోవచ్చని వీసీ చెప్పారు. ఇన్‌కమ్ ట్యాక్స్ ఫామ్-ఏ ఆన్‌లైన్ ద్వారా డిటైల్స్ ఉంటాయని, ఫామ్-ఏ ఉద్యోగులే స్వయంగా ఆన్‌లైన్ ద్వారా అవకాశం కల్పిం చారన్నారు. జీపీఎఫ్ సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడూ తెలుసు కునే వెసులుబాటు కల్పిం చామన్నారు. ఓయూ అంతటా ఆటోమెషిన్‌కు ప్రయత్నాలు చేస్తూ.. ఆన్‌లైన్ సేవలు మరింత ప్రతిష్టాత్మకంగా చేయడంతోపాటు పరీక్షల నిర్వహణ, ఫలితాల విడుదలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. అకాడమిక్ ఆడిట్ సెల్ ఆన్‌లైన్ ద్వారా బలోపేతం చేసేందుకు సన్నా హాలు చేస్తున్నామన్నారు. హాస్ట ల్స్ సేవాలు ఆన్‌లైన్ దిశగా అడుగులు వేస్తున్నట్టు చెప్పారు. యూనివర్సిటీలో టీచింగ్ ఫ్యాకల్టీ రిక్రూట్‌మెంట్‌పై సీఎం సుము ఖంగానే ఉన్నారని తెలిపారు.

నాణ్యమైన విద్యపై ఫోకస్

పీహెచ్‌డీ విద్యార్థులకు ఫెలోషిప్స్ ఇచ్చేందుకు కృషి చేస్తున్నామని, పీహెచ్‌డీలలో నాణ్యతను పెంపొందించేందుకు, జాతీయ స్థాయిలో పోటి పడేలా స్కిల్స్, ఉద్యోగ నైపుణ్యాలను పెంపొందిస్తూ.. సబ్జెక్ట్‌లో సిల్బ్ బోధనపై దృష్టి సారించామని వీసీ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఆంగ్ల భాష నైపుణ్యానికి ప్రోత్సాహం, పలు కంపెనీలతో కలిసి ముందుకు పోవటానికి సన్నాహాలు చేస్తున్నట్టు చెప్పారు.

విన్నపంతో మార్పులు చేర్పులు

సీసీఈ విద్యార్థులు, ప్రొఫెసర్స్ నుంచి విన్నపాల మేరకు కమిటీ ఏర్పాటు చేసి రిపోర్టు ఆధారంగా స్టాండింగ్ కమిటీతో చర్చించి మార్పులు చేశామని వీసీ కుమార్ తెలిపారు. డీన్స్, ప్రిన్సిపాల్స్, హెడ్స్, బీఓఎస్ ప్రతినెలా రెండు సమావేశాలు పెట్టి పలు మార్గదర్శనం చేస్తున్నామని, ప్రతినెలా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్ పనిచేస్తున్న వారి నిఘా రిపోర్ట్ తీసుకొని వారికి సూచనలు, సలహాలు ఇస్తున్నామని వివరించారు. బోధన, పరిశోధన, ఇన్నోవేషన్, మౌలిక వసతుల కల్పనపై ప్రధాన ఫోకస్ పెట్టినట్టు తెలిపారు. పెరు ప్రాజెక్టులో భాగంగా సెంట్రల్ యూనివర్సిటీ లకు రూ.100 కోట్లు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నదని, దానిలో భాగంగా ఓయూకి స్ట్రైక్ ఇనిస్టిట్యూషన్‌గా రూ.10 కోట్ల కోసం ప్రణాళికలు సిద్ధం చేసి ఇప్పటికే ప్రజెంటేషన్ ఇచ్చామని, ఇటీవట పెరు ప్రాజెక్టుకు ఓయూ ఎంపిక కావడం విశేషమన్నారు.

టీచింగ్‌పై ప్రత్యేక దృష్టి

'ప్రతి ఫ్యాకల్టీ తప్పనిసరిగా తరగతి గదులకు వెళ్లి పాఠాలు చెప్పాల్సిందే. అడ్మినిస్ట్రేటర్స్ కూడా ఉదయం పాఠాలు బోధించి తరువాత పరిపాలనా వ్యవహారాల్లో పాల్గొంటారు. రీసెర్చ్ ప్రాజెక్టులు తెస్తూ.. మంచి జనరల్స్ లాలో రీసెర్చ్ పేపర్లు ప్రచురించటానికి సూచనలు చేశాం. ప్రతి ప్రొఫెసర్‌కూ గూగుల్ స్కాలర్ ఐడీతో పాటుగా 'ఓఆర్‌సీఐడీ' విద్వాన్ ఐడీ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంది. ఇన్నోవేషన్ ద్వారా నూతన ఆవిష్కరణ చేసేందుకు చర్యలు చేపట్టాం. ఆవిష్కరణలు పేటెంట్స్‌గా మార్చాల్సిన అవసరం ఎంతైనా ప్రొఫెసర్స్, పీహెచ్‌డీ విద్యార్థులపై ఉంది' అని వీసీ గుర్తు చేశారు.

అటానమస్ కాలేజీలు నిబంధనలు పాటించాలి

ఓయూ పరిధిలోని పలు అటనామస్ కళాశాలల యజ మానులు, ప్రిన్సిపాల్స్, కంట్రోలర్స్‌తో ప్రత్యేకంగా సమావేశం ఏర్పా టు చేసి కౌన్సెలింగ్ ద్వారా పలు అంశాలపై చర్చించి, వర్సిటీ నిబంధనలు పాటించాలని లేదంటే చర్యలు తప్పవని సూచిం చామన్నారు. ఓయూ మసీదు వద్ద నూతనంగా 600 బెడ్స్ బాయ్స్ వసతి గృహం త్వరలోనే ప్రారంభించడానికి ప్రయత్నాలు చేస్తు న్నామని తెలిపారు.

ఔట్ రిచ్ కింద గ్రామాలు, స్కూల్స్, దత్తత తీసుకుని అవగాహన కల్పిస్తున్నామని వీసీ తెలిపారు. ఓయూలో ఐదేండ్ల నుంచి అమ్మాయిల సంఖ్య గణనీయంగా పెరుగు తున్నదని, మహిళా సాధికారతకు తోడ్పాటు ఇస్తామని వీసీ చెప్పారు.

ప్రభుత్వం అవినీతిమయమైనకొద్దీ చట్టాలు ఎక్కువవుతుంటాయి - టాసిటస్



ఎక్కడికి పోతున్నాం!

'గురుఃబ్రహ్మ గురుర్విష్ణు గురుదేవో మహేశ్వరా!' అని కదా మన పూర్వీకులు బోధించారు. మరిప్పుడు ఏం జరుగుతోంది! ధర్మాన్ని, భక్తిని, సంప్రదాయాన్ని గౌరవిస్తాము అని చెప్పేవారు వ్యవహరించే తీరుచూస్తే అసహ్యమేయడమే కాదు ఎటుపోతున్నాం మనం? అనే భయం కలుగుతోంది. బ్రహ్మ విష్ణు మహేశ్వరులను పక్కన పెట్టి, కనీసం పెద్దలనే మర్యాద కూడా లేని ఒక మౌఢ్య సంస్కృతిలోకి ఈడ్చుకు పోవటాన్ని ప్రత్యక్షంగా చూస్తున్నాము. ఇది భారతీయ సంప్రదాయం అని గొప్పలకుపోయే వాగాడంబరపు మూకల మూర్ఖచేష్టల భాగోతం. ఎక్కడా ఇలాంటి వైపరీత్యాలను చూడము. ఒక గురువుతోని శిష్యుని కాళ్లు పట్టించే శిక్షకు ఒడిగట్టటాన్ని. కాళ్లు పట్టుకుని వేడుకోవాల్సినంత నేరం ఘోరం ఆ గురువుగారు ఏం చేశాడు! కొట్టాడా, తిట్టాడా, అవమాన పరిచాడా! సాధారణంగా బడిలో ఉపాధ్యాయులు చేసే పనే చేశాడు. ఎందుకు చదవలేదని నిలదీశాడు. నిలుచోబెట్టాడు. అడిగాడు. అంతే! ఇది ఎక్కడైనా జరుగుతుంది. కాకుంటే, ఆ పిల్లవాడు అయ్యప్పమాల వేసుకుని ఉన్నాడు. మాల వేసుకుని తరగతి గదికొచ్చేది చదువుకోసమే

వైష్ణవాలయాలు శైవాలయాలుగా, శైవాలయాలు వైష్ణవాలయాలుగా, పాలకుల మతా చారాలను బట్టి మారిన చరిత్ర చదువరులకు తెలుసు. ధనాగారాలుగా ఉన్న ఆలయాలను వీటికోసం ధ్వంసం మొనర్చడమూ చరిత్రలో చూస్తాము. భిన్నమైన అభిప్రాయాల మధ్య వాదనలు, చర్చలు చేయడం సంప్రదాయంలో ఉంది. ఎవరివాదం వారికుంటుంది. కానీ నేటి ప్రజాస్వామిక వ్యవస్థలో నాదే చలామణి కావాలని దాడులకు తెగ బడటాన్ని ఎట్టి పరిస్థితులలోనూ అనుమతించకూడదు. ఇవి మత దురహంకారుల దుశ్చర్యలు.

కదా! లేదంటే అక్కడ కూడా అయ్యప్పను కొలవడానికా! మాలధారణ చేసినవాడికి చదువు చెప్పడం, చదువు రాకపోతే నిలబెట్టడం నేరమా?

రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గణితం బోధిస్తూ ఒక విద్యార్థిని నిలబెట్టాడు. దీన్ని సాకుగా తీసుకుని మాలవేసుకున్న విద్యార్థిని నిలబెడతారా అని, ఆ ఉపాధ్యాయుడు దళితు డైనందున అతనిపై భక్తి ముసుగులో దాడిచేసి కక్షపూరితంగా బహిరంగంగా విద్యార్థి కాళ్లు మొక్కించడం, దుర్భాషలాడటం అత్యంత హేయమైన చర్య. ధర్మరక్షకులుగా చెప్పుకుంటూ గూండాయిజానికి పాల్పడడం దుర్మార్గం. ఇది గురు శిష్యం సంబంధాలపై తీవ్ర ప్రభావాన్ని చూపే దాడి. అంతేకాదు, దళితవర్గాల ఉన్నతిని, ఆత్మగౌరవాన్ని సహించలేని వారి వికృత చేష్ట. భక్తి ముసుగులో అల్లరిమూకలు దేశవ్యాపితంగానే ప్రజల మధ్య విద్వేషాలను, విభజనలను సృష్టించి, విధ్వంసాలకు పాల్పడుతు న్నారు. అందులో భాగంగానే మన రాష్ట్రంలో కూడా ఈ విష సంస్కృతికి బీజాలు వేస్తున్నారు. వీటిని చిన్న చిన్న ఘటనలుగానే చూస్తే, ముందు ముందు ఎదురయ్యే ప్రమాదాలను పసిగట్ట నట్టే లెక్క. ఇటీవల పార్లమెంటులో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై అనుచితంగా చేసిన వ్యాఖ్యలను గుర్తు చేసు కుంటే, వీరి కుసంస్కార పరంపర మనకర్థమవుతుంది. అధికారంలో ఉన్నవాళ్లెవరూ ఇలాంటి వాటిని ఖండించక పోవటాన్ని మనం గమనించాలి. క్రమక్రమంగా రాజ్యాంగపు ప్రజాస్వామిక విలువలపై జరుగుతున్న దాడి విస్తరించడం కనపడుతుంది.

గురువులమీదే కాదు, భావ వ్యక్తీకరణలపైనా, పుస్తక రచనలపైనా, పుస్తక విక్రయాలపైనా, రచయితల, కవులపైనా తీవ్రమైన దాడులకు తెగబడుతున్న సంఘటనలు మనఇంటి ముందుకూ వచ్చేశాయి. నాడు పన్సారే, కల్బుర్గీ, గౌరీలంకేశ్‌లను హతమార్చారు. ఇప్పుడు ఏం రాయాలో, ఏం రాయవద్దో నిర్దేశిస్తూ హెచ్చరికలకు దిగుతున్నారు. ఈ మౌఢ్యం, మూర్ఖత్వం చైతన్యయుతమైన తెలంగాణకు పాకిందని ఈ మధ్య జరిగిన కొన్ని ఘటనలు రుజువు చేస్తున్నాయి. ఈ మధ్య బుక్‌ఫెయిర్‌లోని ఒక స్టాల్‌లో 'తిరుపతి బాలాజీ బౌద్ధ క్షేత్రమే!' పుస్తకం, దాన్ని ప్రసిద్ధ చరిత్ర పరిశోధకుడు మరాఠీ, ఇంగ్లీష్ రచయిత కె. జమనాదాస్ 1991లో రాశాడు. ఆ పుస్తకం హిందువులకు వ్యతిరేకమయిందని, దీన్ని అమ్మటం నేరమని పెద్ద గలాటా చేసి స్టాల్ నిర్వాహకుడు 'వీక్షణం' సంపాదకులు వేణుగోపాల్‌పై దాడికి పూనుకోవడం, తర్వాత సామాజిక మాధ్యమంలో బెదిరింపులకు, తిట్లకు ఎగబడటం అత్యంత దారుణమైన విషయం. వైష్ణవాలయాలు శైవాలయాలుగా, శైవాలయాలు వైష్ణవాలయాలుగా, పాలకుల మతాచారాలను బట్టి మారిన చరిత్ర చదువరులకు తెలుసు. ధనాగారాలుగా ఉన్న ఆలయాలను వాటికోసం ధ్వంసం మొనర్చడమూ చరిత్రలో చూస్తాము. భిన్నమైన అభిప్రాయాల మధ్య వాదనలు, చర్చలు చేయడం సంప్రదాయంలో ఉంది. ఎవరివాదం వారికుంటుంది. కానీ నేటి ప్రజాస్వామిక వ్యవస్థలో నాదే చలామణి కావాలని దాడులకు తెగ బడటాన్ని ఎట్టి పరిస్థితులలోనూ అనుమతించకూడదు. ఇవి మత దురహంకారుల దుశ్చర్యలు. అంతకుముందు వరంగల్‌లో రచయితల చర్చాగోష్టిపైనా దాడిచేసి బెదిరించిన ఘటనా జరిగింది. భావప్రకటనా స్వేచ్ఛను అడ్డుకోవటం ఈ పదేండ్ల నుండి పెరగటమే కాక విస్తరిస్తోంది.

అంతేకాదు, మొన్న స్వయానా మహారాష్ట్ర మంత్రి నితీష్‌రాణే బహిరంగసభలో మాట్లాడుతూ 'కేరళ రాష్ట్రం మినీ పాకిస్థాన్' అని అభివర్ణించడం పూర్తిగా విద్వేషాలను రెచ్చగొట్టడం కోసం చేసినవి. లౌకికవాదానికి, మత సామరస్యానికి నెలవుగా ఉన్న కేరళపై ఇలాంటి దేశద్రోహ వ్యాఖ్యలు చేయడం ఉన్మాద, విద్వేష శక్తులకు అలవాటైపోయింది. తెలంగాణ నేలపైకీ పాకుతున్న ఈ ఉన్మాదాన్ని చైతన్యయుతంగా తిప్పికొట్టాల్సిన బాధ్యత మనపై ఉంది.

సంపాదకీయం

విజయంలో విషాదం,అరెస్టుపై 'అ'రాజకీయం



తెలకపల్లి రవి

హీరో అల్లు అర్జున్‌కు మామూలు బెయిల్ లభించడం ఊహించిన విషయమే. ఆయన అరెస్టయిన రోజునే హైకోర్టు నాలుగు వారాలు మధ్యంతర బెయిల్ ఇచ్చినపుడే ఆ విషయం స్పష్టమై పోయింది. అయితే ఆ తర్వాత మీడియాలో ఆరోపణలు, ప్రత్యారోపణలు, రాజకీయ పార్టీలు, సినిమా వర్గాలు వెలిబుచ్చిన స్పందనలు వాతావరణాన్ని వివాదాస్పదం చేశాయి. దీనిపై ఇంత చర్చ ఏమిటంటూనే ఎవరికి వారు తమ వంతు దోహదం చేశారు. అరెస్టు రోజునే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జాతీయ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు వేడిని పెంచాయి. తెలుగు రాష్ట్రాల్లో ఏ అంశమైనా రభస తప్పదనీ, చర్చ ఎక్కడో మొదలై ఎక్కడికో పోతుందని మరోసారి తేలిపోయింది. వీటన్నిటిలో తమ తమ అవసరాలకొద్దీ, ఆక్కసుల కొద్దీ మాట్లాడిన వారే ఎక్కువ. ఒక సామాజిక కోణంలో దురదృష్టకర సంఘటనపై ఎలా స్పందించాలనే దానికి అవసరమైన సంయమనం గానీ, సమతుల్యత గానీ బొత్తిగా లోపించాయి.మరీ ముఖ్యంగా బీజేపీ, బీఆర్ఎస్‌లు రాజకీయ ప్రయోజనం నెరవేర్చుకోవడానికి పడిన తంటాలు హాస్యాస్పదంగా పరిణమించాయి.ఇందులో మరీ దారుణమైంది ఏమిటంటే ఎర్రజెండాలు పాలకపార్టీకి లోబడిపోయాయని 'నమస్తే తెలంగాణ'లో చేసిన వ్యాఖ్య ఈ మధ్య అనేకసార్లు, వివిధ రూపాల్లో ఆ పత్రికలో వేర్వేరు వ్యాసకర్తలు రాశారు. కొందరు బీఆర్ఎస్ నాయకులు కూడా ఇదే ఆరోపణలు వల్లెవేయడం పరిపాటి అయింది. పదేండ్లు పాలించి ప్రజల తిరస్కరణకు గురైన మాజీ పాలకపార్టీగా చేసుకోవలసిన ఆత్మవిమర్శ లేకపోగా ప్రజల కోసం పోరాడుతున్న కమ్యూనిస్టులపై నిందారోపణలు చేయడమే ఇక్కడ విడ్డూరం.కొంతమంది దీన్ని మరీ ముందుకు తీసుకుపోయి రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సమస్యలాగా చేసి సినిమావాళ్లను తామేదో బహిష్కరిస్తున్నట్టు మాట్లాడటం కూడా అలాంటిదే.ఇన్ని విపరీత ధోరణుల కారణంగా ఈ అంశాలను పరిశీలించాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది.

ఖర్చులు,లాభాల పోటీ

బాహుబలితో మొదలుపెట్టి ప్యాన్ ఇండియా, ప్యాన్ వరల్డ్ పాట హిందీలోనూ తెలుగు, తమిళ సినిమాలలోనూ బాగా వినిపిస్తున్నది. చిన్న పరిశ్రమ అయిన కన్నడ కూడా కెజిఎఫ్ తర్వాత ఈ హడా వుడిలో భాగస్వామి అయింది. ఈ క్రమంలో ఖర్చులు విపరీతంగా పెంచి అవసరం లేని హంగులతో అతి భారీగా తీస్తేగానీ నడవటోవనే భావం బలపడింది. భారీగా పెట్టుబడులు కుమ్మరించగలిగిన లేదా భారాలు భరించ గలిగిన కొన్ని కుటుంబాలు, సంస్థలే చక్రం తిప్పుతున్నాయనే భావం బలపడింది. చిన్న చిత్రాలు, భిన్నచిత్రాలు కొన్ని విజయం సాధించినా ఆ ప్రయత్నాలకు పెద్దగా ప్రోత్సాహం లేదు. ప్రభుత్వాలు కూడా స్థిరమైన విధానాలతో ముందుకు రావడం లేదు.తారల తళుకులు, పైపై మెరుగులకు వచ్చిన ప్రాధాన్యత ప్రతిభకు, కొత్త గొంతులకు దక్కడం లేదు. రెండు వందల సినిమాలు వస్తుంటే పది కూడా విజయం సాధించడం లేదనే మాట అందరూ అంటున్నారు గాని అందుకు కారణాలు అన్వేషించడం లేదు. మొత్తం చర్చలో సాంకేతిక నిపుణులు,అంతకు మించి పనిచేసే సినీ కార్మికుల గురించి చర్చ జరగడం లేదు.

అంతకంతకూ ఖర్చులు పెంచుకుంటూ, అందులో పారితోషికాలకే అత్యధికంగా వెచ్చిస్తూ పరిశ్రమ ఎవరి అదుపులో వుందో తెలియని అయోమయావస్థలోనూ తమ హీరోల చిత్రాలకు కేరింతలు కొడుతూ, వున్న సొమ్ములు వెచ్చించే అభిమానులనే వారే పునాది. ఒకప్పటి అభిమాన సంఘాల పరిస్థితి మారి సోషల్ మీడియా, మీడియా ద్వారా వీరిని మరింత గట్టిగా ఉపయోగించు కోవడం ఒక వ్యూహంగా మారింది. దానికోసం పదేపదే ఈవెంట్లు, జాతరలు, ప్రీ రిలీజ్, సాంగ్ రిలీజ్ ఇలా, ఈ క్రమంలోనే వేలాది థియేటర్లలో ఒకేసారి విడుదల చేసి,ఎక్కువ షోలు వేసి తాజా సరుకులా అమ్మేసి సొమ్ములు చుట్టేసుకోకపోతే చల్లబడిపోతుంది.అందుకోసం మల్టీ స్క్రీన్‌ప్లెక్స్‌లు, వీటిపైనా కొద్ది మంది పట్టు. కాబట్టి గతంలో లేని విధంగా విడుదల తేదీలు, సీజన్లు కూడా కలసి నిర్ణయించుకోవడం, నెలల తరబడి వాయిదాలు వేసుకోవడం అంతా మార్కెట్ వ్యూహం.ఆ మార్కెట్ కూడా తెలుగు రాష్ట్రాలను దాటి హిందీ ప్రేక్షకులకూ విదేశాల్లోని వారికి నచ్చేలా రూపొందించడం ఒక వలయంగా మారింది.ఇప్పుడు చూస్తున్న పరిణామాలన్నీ దాంట్లో భాగాలే. ఆదిమ భయంతో ఆడుకోవడం(ప్లేయింగ్ విత్ ప్రిమిటివ్ ఫియర్) అనేది హాలివుడ్ ప్రాథమిక ఫార్ములా. అందుకే కథాంశాలు కూడా మరింత మసాలాతోనే భారీగా మారిపోయాయి, నిజానికి గతంలోనూ తొక్కిసలాటతో ఒకటి రెండు వేడుకలను రద్దు చేసుకోవలసిన పరిస్థితులు కూడా ఎదురైనాయి.

ఏం జరిగింది?

పుష్ప2 విడుదల సందర్భంగా తొక్కిసలాట ఎవరూ కోరుకున్నది కాదు గానీ ఊహించలేనిది కూడా కాదు. పోలీసులు ఆ అంచనాతోనే హీరోను రావద్దని చెప్పామం టున్నారు. వచ్చిన తర్వాతనైనా జాగ్రత్తలు తీసు కున్నట్టు కనిపించదు.ఇందుకు బాధ్యత ఎవరిదనే వారిపై పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నా అందరి బాధ్యత వుంటుంది. ఆకర్షణగా వున్న హీరో పరివారం జాగ్రత్త తీసుకోవడం అన్నిటికన్నా ముఖ్యం.రేవతి అనే మహిళ మృతి చెందడం నిజంగా విషాదకరం. ఆమె కుమారుడు శ్రీతేజ్ విషమంగా గాయపడి ప్రాణాలతో బయటపడటం ఊరట కలిగించినా అతను ఆరోగ్యపరంగా అనేక సవాళ్లను ఎదుర్కోవలసి వుంటుంది. ఈ మరణం పట్ల లేటుగా స్పందించిన చిత్ర బృందం అతని విషమ పరిస్థితి సమాచారం చాలా ఆలస్యంగా బయటపెట్టింది. తర్వాత అందిస్తామన్న సాయం అందడానికి కూడా అనేక దశలు విమర్శలు కావలసి వచ్చింది. దాంట్లోనూ అనేక ఘట్టాలున్నాయి. నిజానికి సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆ కుటుంబానికి భారీ సహాయం అందించాలని గట్టిగా కోరింది. తర్వాతనే నిర్మాతలు, హీరో కలసి రూ.2 కోట్లు అందించారు. థియేటర్ మూసివేత నోటీసుపై ఆ మేనేజ్‌మెంటు కూడా స్పందించింది. ఇవన్నీ మాట్లాడటం, సర్కారుకు మద్దతు తెలపడం ఎలాగో నోరుపారేసు కున్నవారికే తెలియాలి.ఈ ఘటనలను బట్టి పరిశ్రమనే పంపిం చేయాలన్నట్టు మాట్లాడిన వారిది కూడా తప్పే. అందులో ఆంధ్రా, తెలంగాణ తేడాలు తీసుకొచ్చినవారిది మరింత పొరబాటు. కావాలని చేయలేదనేది ఒకటైతే, కావలసిన భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం, తప్పక దిద్దుకోవలసిన విషయం. భవిష్యత్తులో వచ్చే చిత్రాలు కూడా పొరబాటు జరగకుండా చూడవలసి వుంటుంది.

ముఖ్యమంత్రి,పరిశ్రమ

హీరో ఫంక్షన్‌లో తన పేరు మర్చిపోయారు గనక అల్లుఅర్జున్‌ను అరెస్టు చేయడం రేవంత్ కక్ష సాధింపుగా కొన్ని పార్టీలు తీవ్రారోపణలు చేశాయి.బీఆర్ఎస్, బీజేపీలు ఈ విషయంలో ముందున్నాయి.కాంగ్రెస్‌తో తమ రాజకీయ వైరాన్ని తీర్చుకోవడానికి, సినిమా పరిశ్రమకూ, హీరో అభిమానులకు దగ్గర కావడానికి అవి ఈ మార్గాన్ని ఎంచుకున్నాయా?ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా అల్లు అర్జున్ బయటకు రాగానే ఫోన్‌చేసి సంఘీభావం ప్రకటించారు. ప్రస్తుతం ఆయన ఎన్డీయే భాగస్వామి కూడా. ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్ కూడా అరెస్టును ఖండించడం చూస్తే బీజేపీ ప్రత్యక్ష, పరోక్ష మిత్రులు ఒక విధానం తీసుకున్నట్టు స్పష్టమవుతుంది. చెప్పాలంటే అల్లుఅర్జున్ మామయ్య మెగాస్టార్ చిరంజీవి, ఆయన తమ్ముడు ఏపీ ఉప ముఖ్యమంత్రి కూడా అయిన పవన్‌కల్యాణ్ చాలారోజుల వరకూ మౌనం పాటించారు. ఆ తర్వాత కూడా అరెస్టును పవన్ సమర్థించారు.చట్టం ముందు అందరూ సమానులేనని, జాగ్రత్తలు లోపించాయని వ్యాఖ్యానించారు. దీన్ని కేవలం కుటుంబ సంబంధాల కోణంలోనే చిత్రించిన వారున్నారు గానీ, పవన్ మాటలతో దృశ్యం మారిపోయింది. ఆ మాటలతో భంగపడిన బీఆర్ఎస్, బీజేపీ నేతలు తమ వాదనలు కొనసాగించినా పరిస్థితి మారిపోయింది.ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డితో పరిశ్రమ ప్రతినిధులతో సహా టిఎఫ్‌డిసి ఛైర్మెన్ దిల్‌రాజు జరిపిన సమావేశంపైనా రకరకాల వ్యాఖ్యలు వినిపించాయి, కానీ అవేమీ నిలిచింది లేదు. అల్లు అర్జున్ అరెస్టు అవకాశంగా తనపై రాజకీయ దాడికి పాల్పడుతుంటే పరిశ్రమ విడగొట్టుకోకపోవడం,హీరోకు తప్ప బాధిత కుటుంబాన్ని పట్టించుకోకపోవడం సరికాదని రేవంత్ చెప్పడంలో తప్పేమీ కనిపించదు. పుష్ప2 రేట్లు, షోలు విపరీతంగా పెంచుకోవడానికి అనుమతినిచ్చిన రేవంత్ రెడ్డి ఇకపై ఆ అవకాశం వుండదని ప్రకటించారు. పుష్ప వసూళ్లు తారాస్థాయికి చేరి తగ్గుముఖం పడుతుండగా మరో మెగాచిత్రం గేమ్ చేంజర్ విడుదల కాబోతున్నది. హైదరాబాద్‌లో పరిణామాల రీత్యా ఈ వేడుక ఏపీలో అదీ పవన్ ముఖ్యఅతిథిగా జరుపుతున్నారు.దీనికీ ఏపీ ప్రత్యేక అనుమతులిస్తుండగా తెలంగాణలో ఏం జరిగేది చూడవలసివుంది. వసూళ్ల, ప్రమాదాల మధ్య పరిశ్రమ ఏమి పాఠాలు నేర్చుకుం టుంది? ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటుంది?అనేది చాలా కీలకమైన అంశం. ప్రభుత్వంపై విమర్శలు తప్పు కాదుగానీ జరిగిన దారుణాన్ని విస్మరించడమే సమస్య.

బీజేపీ రాజకీయాలు?

బాహుబలి రచయిత, ఆ చిత్ర దర్శకుడి తండ్రి విజయేంద్రప్రసాద్‌కు బీజేపీ రాజ్యసభకు నామినేట్ చేయించింది.ఆయన ఆరెస్సెస్‌పై చిత్రం తీస్తానని ప్రకటించారు. అందులో నటించడం కోసం ఎన్టీఆర్‌ను ఒప్పించేందుకు కొన్నేళ్ల కిందట స్వయంగా హోంమంత్రి అమిత్ షా ప్రయత్నించడం గుర్తుండేవుంటుంది. ఎన్డీయే భాగస్వామిగానే గాక వ్యక్తిగతంగానూ పవన్ కల్యాణ్ సనాతన వాదాన్ని విపరీతంగా ముందుకుతెస్తున్నారు. ఈ క్రమంలో భాగంగా లౌకికవాదులపై, వామపక్షాలపై దాడి చేస్తున్నారు.

పాత బస్తీలో మజ్లిస్‌ను ఎదుర్కొన్నందుకు సీపీఐ(ఎం) మాజీ ఎంపీ మధును గతంలో ప్రశంసించిన ఆ నాయకుడే ఇప్పుడు ఎవరూ మాట్లాడలేదని అభాండాలు వేస్తున్నారు. మరో చిన్ననటి తాడిపత్రిలో నూతన సంవత్సర వేడుకలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం, వాటికి ఖండనగా టిడిపి ఛైర్మెన్ జేసీ ప్రభాకరరెడ్డి కూడా వికృత వ్యాఖ్యలు చేయడం ఓ దుమారం నడుస్తున్నది.అనేక రూపా ల్లో వాతావరణం కలుషితం చేయడానికి, స్వప్రయోజనాలు సాధించుకోవడానికి సాగుతున్న రకరకాల ప్రయత్నాల పట్ల ప్రజలు, పరిశ్రమ కూడా అప్రమత్తంగా వుండాల్సిన సమయమిది. కళాకారులు, రచయితలు, పాత్రికేయులపై అనేక విధాల నిర్బంధానికి నిషేధాలకు పాల్పడిన సంఘ్ పరివార్ ఇక్కడ సంరక్షకురాలిగా మాట్లాడటం చెల్లుబాట య్యేదికాదు. అందరూ ఆనందించవలసిన కళలను సంకుచిత కోణాలతో చూడటం సరైంది కాదు.పరిశ్రమ కూడా మంచి చిత్రాలకు ప్రోత్సాహం, ప్రేక్షకులకు భద్రతాభారం తగ్గించడం గురించి యోచించాలి. ■



ఒక సామాజిక కోణంలో దురదృష్టకర సంఘటనపై ఎలా స్పందించాలనే దానికి అవసరమైన సంయమనం గానీ, సమతుల్యత గానీ బొత్తిగా లోపించాయి.మరీ ముఖ్యంగా బీజేపీ, బీఆర్ఎస్‌లు రాజకీయ ప్రయోజనం నెరవేర్చు కోవడానికి పడిన తంటాలు హాస్యాస్పదంగా పరిణమించాయి.ఇందులో మరీ దారుణమైంది ఏమిటంటే ఎర్రజెండాలు పాలకపార్టీకి లోబడిపోయాయని 'నమస్తే తెలంగాణ'లో చేసిన వ్యాఖ్య ఈ మధ్య అనేకసార్లు, వివిధ రూపాల్లో ఆ పత్రికలో వేర్వేరు వ్యాసకర్తలు రాశారు. కొందరు బీఆర్ఎస్ నాయకులు కూడా ఇదే ఆరోపణలు వల్లెవేయడం పరిపాటి అయింది. పదేండ్లు పాలించి ప్రజల తిరస్కరణకు గురైన మాజీ పాలకపార్టీగా చేసుకోవలసిన ఆత్మవిమర్శ లేకపోగా ప్రజల కోసం పోరాడుతున్న కమ్యూనిస్టులపై నిందారోపణలు చేయడమే ఇక్కడ విడ్డూరం.

హీరో ఫంక్షన్‌లో తన పేరు మర్చిపోయారు గనక అల్లుఅర్జున్‌ను అరెస్టు చేయడం రేవంత్ కక్ష సాధింపుగా కొన్ని పార్టీలు తీవ్రారోపణలు చేశాయి.బీఆర్ఎస్, బీజేపీలు ఈ విషయంలో ముందున్నాయి.కాంగ్రెస్‌తో తమ రాజకీయ వైరాన్ని తీర్చుకోవడానికి, సినిమా పరిశ్రమకూ, హీరో అభిమానులకు దగ్గర కావడానికి అవి ఈ మార్గాన్ని ఎంచుకున్నాయా?ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా అల్లు అర్జున్ బయటకు రాగానే ఫోన్‌చేసి సంఘీభావం ప్రకటించారు. ప్రస్తుతం ఆయన ఎన్డీయే భాగస్వామి కూడా. ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్ కూడా అరెస్టును ఖండించడం చూస్తే బీజేపీ ప్రత్యక్ష, పరోక్ష మిత్రులు ఒక విధానం తీసుకున్నట్టు స్పష్టమవుతుంది.

వాట్సాప్! ఎక్స్‌పైరీ?

'చైనా, రష్యాలో వానొస్తే... కమ్యూనిస్టులు భారతదేశంలో గొడుగు పడతారు' ఇది కమ్యూనిస్టు వ్యతిరేకుల గోల. గత కొన్నేళ్లుగా ఇలాంటి మాటలు వినం. కానీ, చైనా, రష్యాలో ఫ్లూ, వైరస్ సోకితే మాత్రం ఇక్కడ వస్తుం దంటూ కొత్తప్రచారం మొదలుపెట్టారు. కమ్యూ నిస్టులపై ఉన్న తీవ్రమైన ద్వేషాన్ని ఈ విధంగా తీర్చుకుంటున్నారు. ఇందులో వాట్సాప్ యూనివర్సిటీ పెద్ద రిసెర్చ్ చేస్తున్నది. చైనా, వియత్నాం, క్యూబా, రష్యా వంటి దేశాల్లో జరు గుతున్న అభివృద్ధి ఆ యూనివర్సిటీకి కనిపించదు. అక్కడి జీవన ప్రమాణాలు వినిపించవు. విద్యా, వైద్యం వంటి రంగాల్లో చేపట్టిన సంస్కరణలు అస్సలు బోధపడవు.రహదారులు, పారిశ్రామిక అభివృద్ధి ఎలా ఉందో దృష్టియే పెట్టదు. మత విభజన, విద్వేషం, దౌర్జన్యం, దాడులకు పూనుకోవడం మీదనే ఎక్కువగా పరిశోధన చేస్తున్నట్టు కనిపిస్తున్నది. అందుకే వారూ, వీరు మాట్లాడుకుంటున్న మాటలను, లేనిపోని వార్తలను జమచేస్తూ... వాట్సాప్ మాధ్యమం ద్వారా ప్రజల నెత్తిన పోస్తున్నది. 'అక్కడ కక్కితే ఇక్కడ దోసిళ్లు పడుతున్నట్టు' తాజాగా 'చైనాలో ఏదో వైరస్ వచ్చింది. ఇక్కడ జాగ్రత్త ఉండాలి' అంటూ మరోసారి కమ్యూనిస్టులపై ద్వేషాన్ని వెళ్లగక్కుతున్నది. ఆస్పత్రు లేమో అక్కడ వైరస్ వస్తే ఇక్కడ మందులిస్తూ సొమ్ము చేసుకుంటున్నాయి. అక్కడ రోగమొస్తే...ఇక్కడ ఇంజక్షన్లు అమ్ముకుంటు న్నాయి. ప్రజల భయాన్ని పెట్టుబడిగా మార్చుకుని లాభాలు సంపాదిస్తున్నాయి.. కరోనా వచ్చినప్పుడు రోజుకో న్యూస్, పూటకో వ్యూస్‌తో కోట్లమందిని భయాందోళనలకు గురిచేసింది వాట్సాప్ యూని వర్సిటీ. ఇప్పుడు మళ్లీ ఎక్స్‌పైరీ అయిన పాత ఫార్ము లాను బయటకు తీస్తున్నది. అది వికటించి పెను ప్రమా దాన్ని సృష్టించవచ్చు. అది చేసే పుకార్లు నమ్మొద్దు.

- గుడిగ రఘు

వ్యవసాయదారుడు...

వ్యవసాయంలోనే 'సాయం' చేసే గొప్ప లక్షణం ఉందంటారు సాహితీవేత్తలు. అగ్రికల్చర్‌లోనే మన 'కల్చర్' దాగుందంటారు పెద్దలు. భూమితో అనుబంధమున్న రైతులు, దేశానికి పట్టెడన్నం పెట్టే అన్నదాతల ఔన్నత్యాన్ని చెప్పటానికి ఈ రెండు వాక్యాలు చాలేమో. బహుశా... వీటి గురించి బహు చక్కగా తెలిసిన వ్యక్తి కాబట్టే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్...'రైతు బంధు' 'వ్యవసాయానికి 24 గంటల కరెంటు' తదితర పథకాలు పెట్టారంటూ మురిసిపోతుంటారు ఆయన అభిమానులు, బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు. ఈ సంగతిని అటుంచితే... గత అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఎక్కువగా ఎర్రవెల్లిలోని తన ఫామ్‌హౌస్‌కే పరిమితమవుతున్న గులాబీ దళపతి అక్కడ ఏం చేస్తున్నారనే ప్రశ్న అందరి మెదళ్లలోనూ మెదులుతోంది. ఆయన మాంచి పుస్తక ప్రియుడు, ఇప్పటిదాకా 80 వేల పుస్తకాలు చదివారు, కాబట్టి ఇప్పుడు కూడా అదే పనిలో ఉంటారని కొందరు కారు పార్టీ నేతలు అభిప్రాయపడుతుంటే.. 'కాదు.. కాదు..శిశుపాలుడిలాంటి కాంగ్రెస్ సర్కారు వైఫల్యాలను శ్రీకృష్ణుడిలా లెక్కబెడుతూ, ప్రజా సమస్యలపై పోరుకు, సంబంధిత వ్యూహాలకు పదును పెడుతున్నారు...' అంటూ మరికొందరు బీఆర్ఎస్ బాస్ గురించి చెబుతున్నారు. 'ఇదంతా కాదుగానన్నా... ఇంతకీ పెద్ద సారు ఫామ్‌హౌస్‌లో ఏం చేస్తున్నారు?' అని అత్యంత సన్నిహితుడిని అడగ్గా...'ఆయనే స్వయంగా వ్యవసాయం చేస్తున్నారు...' అని ఠక్కున చెప్పారు. అవునా అని సందేహం వ్యక్తం చేయగా...'పర్యావరణాన్ని కాపాడే, ఆక్సిజన్‌ను అత్యధికంగా ఉత్పత్తి చేసే వెదురు(బాంబూస్)ను సారు సాగు చేస్తున్నారు. మొత్తం 36 ఎకరాల్లో ఆ పంటను వేసి, రోజూ స్వయంగా తానే పర్యవేక్షిస్తున్నారు...' అంటూ చెప్పుకొచ్చారు. దటీజ్ ద మేటర్...

- బివియన్ పద్మరాజు

సరస్వతిదేవి విలాపం



నజర్

సత్యలోకంలో ఆహ్లాదకర వాతావరణం ఉన్నది. సృష్టి కార్యక్రమం ముగించిన బ్రహ్మదేవుడు విశ్రాంతి తీసుకుం టున్నాడు. సరస్వతిదేవి వీణ మీటుతుంటే బ్రహ్మదేవుడు తన్మయత్వంతో కండ్లు మూసుకున్నాడు. వీణా నాదంతో కాలం కమ్మగా గడిచిపోతున్నది. బ్రహ్మదేవుడు వీణా నాదామృతాన్ని గ్రోలుతున్నాడు. ఇంతలో ఉన్నట్టుండి వీణానాదం ఆగిపోయింది. అప్పటిదాకా తన్మయత్వంలో మునిగితేలుతున్న బ్రహ్మదేవుడు ఆగ్రహంతో కండ్లు తెరిచాడు. వీణానాద భంగానికి కారకులైన వారిని శపించాలని చూశాడు. అక్కడెవరూ కనబడలేదు! అప్పటిదాక వీణానాదం చేసిన సరస్వతిదేవి కూడా కనబడలేదు! ఎవరో భక్తులు చేసిన తపస్సు సఫలీకృతం చేయడానికి వెళ్లి ఉండవచ్చుననుకున్నాడు.

చాలాకాలం గడిచింది. కాని సరస్వతి తిరిగి రాలేదు. బ్రహ్మదేవుడు దివ్యదృష్టితో చూశాడు. కాని బ్రహ్మదేవుడి దివ్యదృష్టికి సరస్వతి అందలేదు. బ్రహ్మదేవుడికి ఆందోళన మొదలైంది. ఉన్నట్టుండి సరస్వతి అంతర్థానం కావడమెందుకు? తనతో ఒక్కమాటైనా చెప్పి వెళ్లవచ్చుగదా! ఈ ఆడవాళ్లతో ఇదే తంటా! ఎప్పుడేం చేస్తారో తెలియదు కదా! అని విసుక్కున్నాడు. ఏదేమైనా సరస్వతి వెళ్లిపోయింది. ఎందుకు వెళ్లిపోయిందో తెలియదు. ఎప్పుడు వస్తుందో తెలియదు. అసలు వస్తుందో రాదో! ఈ ఆలోచన రాగానే బ్రహ్మదేవుడికి భయమేసింది. తన భార్య లేకుండా సృష్టిచక్రం ఎలా నడుస్తుంది? ఈ సమస్యను ఎలా పరిష్కరించుకోవాలని తర్జనభర్జన పడ్డారు. స్థితికారకుడైన శ్రీ మహావిష్ణువు సహాయాన్ని అర్థించాలని వైకుంఠం బయలుదేరాడు. వైకుంఠ ద్వారంలోనే నారదుడు ఎదురుపడి బ్రహ్మదేవుడికి నమస్కరించాడు. అటు ఇటూ చూశాడు.

"ఏమిటిది పితృదేవా! మా తల్లిగారేరి?" అడిగాడు నారదుడు.

బ్రహ్మదేవుడు మౌనంగా ముందుకుసాగి శ్రీమహావిష్ణువు సన్నిధికి చేరుకుని తన సమస్యను విన్నవించుకున్నాడు.

"మా తల్లిగారికి ఏనాడూ ఆగ్రహం కలగలేదు! అలకబూనలేదు! కాని ఇప్పుడు అదృశ్యమయ్యారు. మా తల్లిగారి దర్శనం చేయించి నాకు స్వాంతన ప్రసాదించండి ప్రభూ!" అని శ్రీ మహావిష్ణువును వేడుకున్నాడు నారదుడు.

శ్రీ మహావిష్ణువు చిన్నగా నవ్వి. "మా కోడలిని ఏదైనా మాట అన్నావా బ్రహ్మదేవా?" అని అడిగాడు.

"లేదు తండ్రీ, ఆమెను ఏ మాటా కలలో కూడా అనలేదు. ఈ దృష్టిలో ఆమె విలువ తెలిసినవాడిని కదా!" అన్నాడు బ్రహ్మదేవుడు చేతులు జోడించి.

శ్రీ మహావిష్ణుడు దివ్యదృష్టితో పరిశీలించాడు. ఆయనకు సాధ్యం కానిదేమున్నది? సరస్వతి దేవి ఎక్కడున్నదో అర్థమైంది! వెంటనే బయలుదేరాడు. మిగలిన వాళ్లంతా అనుసరించారు. సరస్వతిదేవి ఉన్న ప్రాంతానికి చేరు కున్నారు. ఆ ప్రాంతాన్ని చూసి బ్రహ్మదేవుడు ఆశ్చర్య పోయాడు.

ఆ ప్రాంతం తను సృష్టించింది కాదు. నిర్జన ప్రదేశం. చెట్లూ చేమలు, నీరు ఏమీ లేవు. అసలక్కడ ఏమీ లేదు. ఒక పెద్ద బండరాయి మీద కూర్చుని సరస్వతీదేవి కన్నీరు, మున్నీరుగా రోదిస్తున్నది. ఆమెను ఆ స్థితిలో చూసి అందరి హృదయాలు కదిలిపోయాయి. నారదుడు ఒక్క ఉదుటున వెళ్లి సరస్వతిదేవి పాదాలు బిగ్గరగా పట్టుకున్నాడు.

"సకలలోక పూజితవు! సకల ప్రాణులకు జ్ఞాన ప్రదాతవు నీవు ఎందుకమ్మా రోదిస్తున్నావు! నీ రోదనకు కారణమేమి?" అంటూ బాధపడ్డాడు.

"దేవీ, నీవు ఎందుకు బాధపడుచుంటివి? నీ బాధకు కారణమైన వారిని సర్వనాశనం గావించెదను!" అన్నాడు బ్రహ్మదేవుడు ఆగ్రహంగా,

"బ్రహ్మదేవా శాంతించు! సృష్టి మాత్రమే నీవు చేయగలవు. అందునా ఇది కలియుగము. నీ పరిమితులు నీవు గుర్తించవలె. ముందు సరస్వతి బాధకు గల కారణమేమిటో తెలుసుకుందాం!" అంటూ శ్రీమహావిష్ణువు సరస్వతి దేవి వైపు చూశాడు.

సరస్వతిదేవి లేచి నిలబడింది. శ్రీ మహావిష్ణువుకు నమస్కరించింది.

"దేవాధిదేవా! నీకు తెలియని రహస్యము ఏమున్నది? నా బాధ కారణము ఎవరో నీకు తెలియనిదా? నాతో చెప్పింతువా! నిజమే నా బాధకు, రోదనకు కారణమేవరో నేనే చెప్పవలె. ఎంతోకాలంగా నాలో నేనే బాధపడు చుంటిని. కాని ఇపుడు ఆ బాధ పతాకస్థాయి చేరినది. అందుకే సత్యలోకమే, ఈ విశ్వాన్నే వీడివచ్చితిని. నా బాధ, రోదనకు కొందరు మనుషులే కారణము!" అన్నది సరస్వతి దుఃఖిస్తూనే.

"ఏమిటి కొందరు మానవులే నీకింత బాధ కల్గించినారా? ఎవరా మానవులు?" ఆగ్రహంగా అడిగాడు బ్రహ్మదేవుడు.

"దేవా! ఆ మానవులు నీవు సృష్టించిన వారే! వారే నా బాధకు కారకులు! మొన్న హైదరాబాదులో జరిగిన పుస్తకప్రదర్శనలో నాపై దాడి చేసి, నా పట్ల అసభ్యకరముగా, అవమానకరముగా కొందరు వ్యవహరించినారు! అదే నా బాధకు కారణం!" అన్నది సరస్వతిదేవి.

"తల్లి, ఆ పుస్తక ప్రదర్శనలో పుస్తకాలు విక్రయించే వారిపై దాడి కొందరు ఆగ్రహించినారు! కాని నీ మీద దాడి జరిగినట్టు లేదు కదా!' అన్నాడు నారదుడు.

"పిచ్చి నారదా! పుస్తక విక్రేతలు, పుస్తక రచయితలు ఇలా అందరిపై దాడి జరుగుతున్నది.తన భావజాలం లొంగిఉండని వారిపైనా, వేరే భావజాలం కలిగి ఉన్నవారిపైనా వారు దాడి చేస్తున్నారు. సరిగ్గా చెప్పాలంటే, వారి దాడి వ్యక్తులపైనా, విక్రేతలపైనా, రచయితలపైనా కాదు. తమకు నచ్చని భావజాలంపై వారు దాడి చేస్తున్నారు. భావజాలంపై దాడి జరగటం అంటే అది నాపై జరుగుతున్న దాడే!" అన్నది సరస్వతి

"తల్లి నాదో సందేహం! భావజాలంపైన జరుగుతున్న దాడి నీపై దాడి ఎలా అవుతుంది?" ప్రశ్నించాడు నారదుడు.

"భావజాలం రూపొందటానికి, స్థిరపడటానికి జ్ఞానమే కారణం! జ్ఞానమంటేనే నేను కదా?" అన్నది సరస్వతిదేవి.

"అది నిజమే అయితే నాకు మరో సందేహం! ఎవరైతే దాడికి పాల్పడ్డారో. వారికి కూడా ఒక భావజాలం ఉన్నదికదా ! ఆ భావజాలానికి కూడా జ్ఞానమే కారణం కదా ! మరి రెండు వైపులా నీవు అంటే జ్ఞానమే ఉన్నది కదా! ఒక జ్ఞానము మరీ జ్ఞానముపై దాడి చేస్తున్నది. చూద్దాము! ఏ జ్ఞానము లేదా ఏ భావజాలము విజయం సాధిస్తుందో!" అన్నాడు నారదుడు.

అంత బాధలోనూ సరస్వతి దేవి నవ్వింది!

"పిచ్చి నారదా! ఎవరైతే దాడులు చేస్తున్నారో వారి భావజాలానికి జ్ఞానం కారణం కాదు! అజ్ఞానమే కారణం! ఏ విషయాన్నైనా పరిశోధించి, నిజానిజాలు తెలుసుకోవటమే జ్ఞానం! ఏ పరీక్షలకైనా ఒకే ఫలితాన్ని సాధిస్తే దాన్ని జ్ఞానం అంటాము! దాడులు చేస్తున్న వారిది జ్ఞానంకాదు! మూఢత్వం! ఎవరో చెప్పింది విని, వాట్సాప్ యూని వర్సిటీలో నేర్చుకుని ఇతరుల భావజాలంపై దాడి చేస్తున్నారు!" అన్నది సరస్వతి దేవి.

"మరి దీనికి పరిష్కారమేమిటి?' బేలగా అడిగాడు బ్రహ్మదేవుడు.

"విద్యకు, జ్ఞానానికి విలువలేకుండా పోయింది. జ్ఞానాన్ని నేర్పించే గురువు చేత శిష్యుడి కాళ్లు పట్టించారు. ఆ శిష్యుడు అయ్యప్పమాలలో ఉన్నందున గురువుచేత కాళ్లు పట్టించారు! మరి మీరు రామావతారం, శ్రీ కృష్ణా వతారం దాల్చినపుడు గురువు కాళ్లు పట్టుకున్నారు! ఈ విషయం ఈ మూఢులు పక్కన పెట్టారు. ప్రతిక్షణం ఇలాం టివే భారతదేశంలో జరుగుతుంటే, అక్కడ నేనెలా ఉండగలను?" ప్రశ్నించింది సరస్వతి దేవి ఆవేదనతో.

శ్రీ మహావిష్ణువు చిరునవ్వు నవ్వాడు.

"ఇంతకు ముందు నీవు చెప్పిందే నిజం! మూఢులు, అజ్ఞానులే జ్ఞానంపైన దాడులకు పాల్పడుతున్నారు. అంటే దీని పరమార్థం ఏమిటి, భారతదేశంలో అజ్ఞానం, మూఢత్వం ఎక్కువగా ఉన్నాయి. అందుకే దాడులు పెరుగు తున్నాయి. దాడులు తగ్గాలంటే జ్ఞానం పెరగాలి! అంటే దేశం నలుమూలలా జ్ఞానం విస్తరించాలి. దాడులు చేసే మూఢులకు కూడా జ్ఞానోపదేశం చేయాలి.ఆ జ్ఞానపదేశం జరగాలంటే నీవు సత్యలోకంలో కాదు భారతదేశంలో నీవు నివసించాలి! అదే నీ కర్తవ్యం!" అంటూ సరస్వతీదేవిని భారతదేశానికి పంపించాడు శ్రీమహావిష్ణువు.

- ఉషాకిరణ్

చెరిపితే చెరిగేది కాదు చరిత్ర

- అదే పాఠం చెబుతుంది :మాజీ సీఎం కేసీఆర్ వ్యాఖ్య



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

తెలంగాణ అస్తిత్వ ప్రతీకగా ప్రజల హృదయాలలో స్వచ్ఛందంగా ప్రతిష్ఠించుకున్న తెలంగాణ తల్లి రూపాన్ని ఎవ్వరూ చెరిపేయలేరని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు వ్యాఖ్యానించారు. తెలంగాణ తల్లి రూపాన్ని స్వరాష్ట్ర ఉద్యమంలోనే రూపొందించబడిందని ఆయన గుర్తుచేశారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసంలో శనివారం సాయంత్రం తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మెన్ జూలూరు గౌరీశంకర్ సంపాదకత్వంలో వెలువరించిన 'అందరికీ అమ్మ' అన్న పుస్తకాన్ని కేసీఆర్ ఆవిష్కరించారు. తెలంగాణ తల్లి రూపాన్ని గుండెల్లో దాచుకుని స్వరాష్ట్ర ఉద్యమం మహోగ్రంగా సాగిందని ఈ సందర్భంగా చెప్పారు. తెలంగాణ తల్లి రూపం రాష్ట్ర సాధన ఉద్యమ ప్రతి అడుగులో, ప్రతి మలుపులో దారిచూపిన తల్లి రూపంగా నిలిచిందని వివరించారు. స్వరాష్ట్రంలో కూడా సాంస్కృతిక ఉద్యమం నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు. తెలంగాణ తల్లులు ఎత్తిన బోనాలు, బతుకమ్మల్లో కోట్లాది మంది తల్లులు పాల్గొన్న వంటావార్పుల్లో సబ్బండ వర్ణాలు చేసిన ఉద్యమాల్లో గడప గడపకు తెలంగాణ తల్లి భావోద్వేగ రూపం ప్రతిష్ఠించబడిందని చెప్పారు. చరిత్రను ఎవ్వరు చెరిపేయలేరనీ, చరిత్ర చెరిపితే చెరిగేది కాదనీ, చరిత్రే పాఠం చెబుతుందని అభిప్రాయపడ్డారు. ఈ పుస్తకావిష్కరణలో తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మెన్ జూలూరు గౌరీశంకర్, మాజీ మంత్రులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, శాసనమండలి సభ్యులు తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యేలు భూపాల్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, సునీత, తదితరులు పాల్గొన్నారు.

ఎన్ వేణుగోపాల్, మెర్సి మార్గరేట్‌లను బెదిరించిన ఆర్ఎస్ఎస్ మూకలపై చర్యలు తీసుకోవాలి

- సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్ బుక్‌ఫెయిర్‌లో వీక్షణం సంపాదకులు ఎన్ వేణుగోపాల్, కవయిత్రి మెర్సి మార్గరేట్‌లపై ఆర్ఎస్ఎస్ మూకల బెదిరింపులపై రాష్ట్ర ప్రభుత్వం చర్య తీసుకోవాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. బుక్‌ఫెయిర్‌లో వివిధ భావాలు, వివిధ ఆలోచనలను వారి పద్ధతుల్లో వ్యక్తీకరించిన పుస్తకాలను అమ్మకానికి పెట్టారని తెలిపారు. అందులో హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మత ప్రచార పుస్తకాలున్నాయని పేర్కొన్నారు. ఆ భావాల్లోని అశాస్త్రీయతను వ్యతిరేకించే పుస్తకాలు అభ్యుదయ వాద సాహిత, పిల్లల పుస్తకాలు, ఆంగ్లం నేర్చుకోవడానికి కావాల్సిన పుస్తకాలు ప్రదర్శించబడ్డాయని వివరించారు. ప్రజాస్వామ్య దేశంలో వారి భావాల వ్యక్తీకరణకు సంబంధించిన స్వేచ్ఛ, హక్కు రాజ్యాంగం కల్పించబడిందని తెలిపారు. హిందూ మత వ్యతిరేక పుస్తకాలను వీక్షణం స్టాల్‌లో అమ్ముతున్నారనే నెపంతో ఎన్ వేణుగోపాల్ వద్దకు ఆర్ఎస్ఎస్ మూకలు వెళ్లి బెదిరించడం, దాడి చేసే ప్రయత్నాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు. ఉచ్చుల జలధిత రంగ పుస్తక రచయిత్రి మెర్సి మార్గరేట్‌పై కూడా సోషల్ మీడియా ద్వారా, యూట్యూబ్ ద్వారా అత్యంత జుగుప్సాకరంగా ఆర్ఎస్ఎస్ మూకలు దాడి చేస్తున్నాయని తెలిపారు. వారిద్దరినీ హత్య చేస్తామంటూ బెదిరిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రగతిశీల భావాలను, సమాజంలోని దుష్టత్వాలపై చైతన్యం చేయడానికి రచయితలు, కవులు ప్రచారం చేయడానికి పూనుకుంటారని వివరించారు. ఆ భావాలను నిర్మూలించాలనీ, రచయితలు, కవులను భయపెడుతున్న ఆర్ఎస్ఎస్ మూకలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మెపై సీఎం బెదిరింపు వ్యాఖ్యలు ఉపసంహరించాలి

- వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలి : ప్రభుత్వ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో సమగ్ర శిక్ష అభియాన్ (ఎస్ఎస్ఏ) ఉద్యోగుల సమ్మెపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బెదిరింపు వ్యాఖ్యలు చేయడాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ తీవ్రంగా ఖండించింది. ఆ ఉద్యోగులను క్రమబద్ధీకరించడం కుదరదనీ, రెగ్యులరైజేషన్ కోసం పట్టుబడితే సమస్య మరింత జటిలమవుతుందనడం రాష్ట్రంలో 1.50 లక్షల మంది కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను తీవ్ర ఆందోళనకు గురిచేసిందని తెలిపింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జె వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి జె కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు పద్మశ్రీ, కార్యదర్శి జె కుమారస్వామి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో ఎస్ఎస్ఏతో సహా రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీని చర్చలకు పిలిచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలోనే పరిష్కారం చేయాలని కోరారు. సీఎం చేసిన ప్రకటనతో ఆందోళనకు గురికాకుండా ఎస్ఎస్ఏ ఉద్యోగులు డిమాండ్లను సాధించే వరకు మరింత పట్టుదలతో పోరాటాన్ని కొనసాగించాలనీ, కాంట్రాక్టు ఫెడరేషన్ మద్దతుగా ఉంటుందని సూచించారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సందర్భంగా అధికారంలోకి వస్తే కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామనీ, కనీస వేతనాలను పెంచుతామంటూ రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చాక కాంట్రాక్టు ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య ధోరణి వహించడం సరైన చర్య కాదని తెలిపారు. ఎన్నో ఆశలతో గద్దెనెక్కించిన ఉద్యోగుల పట్ల ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సంఘాలు, ఫెడరేషన్లు అనుబంధాలకతీతంగా రాష్ట్రంలోని కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులంతా ఎస్ఎస్ఏ ఉద్యోగులు 26 రోజులుగా చేస్తున్న సమ్మెకు సంపూర్ణ మద్దతును తెలియజేయాలనీ, అండగా నిలబడాలని కోరారు.

ఇండిగో విమానంలో సాంకేతిక సమస్య

- శంషాబాద్ ఆర్‌జీఐ ఎయిర్‌పోర్టులో అత్యవసర ల్యాండింగ్
- ముంబయి నుంచి విశాఖపట్నం వెళ్తున్న విమానం

నవతెలంగాణ-శంషాబాద్

ఇండిగో విమానంలో సాంకేతిక సమ్య తలెత్తడంతో శనివారం అత్యవసరంగా శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండింగ్ అయింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇండిగో విమానం 144 మంది ప్రయాణికులతో ముంబయి నుంచి విశాఖపట్నం వెళ్తోంది. ఈ సమయంలో విమానంలో సాంకేతిక సమస్య తలెత్తింది. వెంటనే గుర్తించిన పైలెట్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అత్యవసర ల్యాండింగ్ కోసం శంషాబాద్ ఎయిర్‌పోర్టులోని ఏటీసీ అనుమతి తీసుకొని విమానాన్ని శంషాబాద్‌కు మళ్లించి సురక్షితంగా దించారు. విమానం క్షేమంగా ల్యాండ్ అవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

వెబ్‌సైట్‌లో టీసీసీ పరీక్షల హాల్‌టికెట్లు

- 11 నుంచి 17 వరకు పరీక్షలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు (టీసీసీ) పరీక్షలు ఈనెల 11 నుంచి 17 వరకు జరుగుతాయి. ఈ మేరకు ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు ఎ కృష్ణారావు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. టీసీసీ పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లు www.bse.telangana.gov.in వెబ్‌సైట్‌లో ఆదివారం నుంచి డౌన్‌లోడ్ చేసుకునేందుకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లా పేరు, ట్రేడ్ కోడ్, ట్రేడ్ పేరు, అభ్యర్థి పేరు, పుట్టిన తేదీ వివరాలతో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. ఏమైనా సందేహాలుంటే జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో)లను సంప్రదించాలని కోరారు.

తేలని ఆర్ఆర్ఆర్ భూసేకరణ

ఇప్పటికే ఉత్తర భాగం టెండర్లకు పిలుపు

- 2013 చట్టం అమలుకు ఎన్‌హెచ్ఏఐ 'నో' ?
- భూములిచ్చేది లేదంటున్న రైతులు



భూసేకరణ పరిస్థితి

ఆర్ఆర్ఆర్‌కు మొత్తం 4000 ఎకరాలకు గానూ సుమారు 3000 ఎకరాల భూసేకరణ జరిగింది. కనీసం మరో 1000 ఎకరాలు పెండింగ్‌లో ఉంది. ఉత్తరభాగంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఉంది. అక్కడ ఇప్పుడు 2013 భూసేకరణ చట్టాన్ని అమలుచేయాలనే డిమాండ్ రైతుల నుంచి వినిపిస్తున్నది. మార్కెట్ ధరల ప్రకారం పరిహారం ఇవ్వాలని కోరుతున్నారు. ఆప్రాంతంలో ఇప్పుడు రూ. కోటి నుంచి రూ. రెండు కోట్ల వరకు రేటు పలుకుతున్నది. కానీ, ఎన్‌హెచ్ఏఐ ఆ మేరకు పరిహారం ఇవ్వడానికి సిద్ధంగా లేదు. రాయగిరి, గజ్వేల్, సంగారెడ్డి, భువనగిరి తదితర ప్రాంతాల్లో న్యాయమైన పరిహారం కోసం రైతుల ధర్నాలు, ఆందోళనలు కొనసాగుతున్నాయి. వందలాది మంది రైతులు ఇందులో భాగస్వాములవుతున్నారు.

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

ప్రాంతీయ బాహ్య వలయ రహదారి(ఆర్ఆర్ఆర్) నిర్మాణానికి సంబంధించిన భూసేకరణపై నెలకొన్న సమస్యలు ఇంకా కొనసాగుతున్నాయి. నష్టపరిహారం విషయంలో జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ(ఎన్‌హెచ్ఏఐ)కు, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య సమన్వయం కుదరడం లేదు. దీంతో రాష్ట్రంలో కొనసాగుతున్న జాతీయ రహదారుల నిర్మాణంలో ఎదురవుతున్న భూసేకరణ సమస్య పరిష్కారానికి మరింత సమయం పట్టే అవకాశం కనిపిస్తున్నది. ఇటీవల ఎన్‌హెచ్ఏఐ అధికారులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో భేటీ అయ్యారు. ఎన్‌హెచ్ఏఐ ఆధ్వర్యంలో చేపడుతున్న ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి ఇప్పటికే టెండర్లు పిలవగా, ఇంకా పలు ప్రాంతాల్లో భూసేకరణ పూర్తికాకపోవడం గమనార్హం. భూములకు బదులు భూములివ్వాలనీ, లేని పక్షంలో బహిరంగ మార్కెట్ ధర ప్రకారం తమకు పరిహారం చెల్లించాలని బాధిత రైతులు, భూయజమానుల డిమాండ్‌గా ఉన్నది. అయితే, ఎన్‌హెచ్ఏఐ మాత్రం నోటిఫికేషన్ జారీచేసే నాటికి ఉన్న ధర ప్రకారమే నష్ట పరిహారం చెల్లించేందుకు నిబంధనలు అనుమతిస్తాయని చెబుతున్నది. దీంతో ఉత్తర భాగం పనులకు కాంట్రాక్టర్లు ముందుకొచ్చి టెండర్లు వేస్తారా అనేది చర్చనీయాంశమైంది. మరోవైపు, ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం నిర్మాణం రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోనే చేపడతామని ప్రకటించి వెనక్కి తగ్గింది. దక్షిణ భాగం కూడా కేంద్రమే చేపట్టాలని కేంద్రానికి ఇటీవల లేఖ రాసిన విషయం విదితమే. అంతేకాదు, దక్షిణ భాగం అలైన్‌మెంటులో కొన్ని మార్పులు చేర్పులు జరిగాయి. గతంలో ఖరారుచేసిన అలైన్‌మెంటుకు మరో ఐదు కిలోమీటర్ల వరకు పెరిగినట్టు సమాచారం. దీంతో సేకరించాల్సిన భూములు సైతం అధికం కానున్నాయి.ఈ విషయమై కేంద్రం ఎలా స్పందిస్తుందో వేచి చూడాల్సిందే. ఆర్ఆర్ఆర్‌కు సేకరిస్తున్న భూములకు సంబంధించి నష్ట పరిహారాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరిసగం భరించాలనే ఒప్పందం ఉంది. దీంతో కేంద్ర ప్రభుత్వాన్ని కాదని రాష్ట్ర ప్రభుత్వం నష్ట పరిహారాన్ని పెంచే అవకాశం కూడా లేదని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఒకవేళ నష్ట పరిహారం పెంచాలని నిర్ణయిస్తే, ఆ మేరకు అదనపు భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాల్సి ఉంటుందని సమాచారం. ఆర్ఆర్ఆర్ భూసేకరణ నష్ట పరిహారం విషయంలో స్థానిక పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయం తీసుకునే అధికారాన్ని ప్రభుత్వం ఇటీవలే జిల్లా కలెక్టర్లకు అప్పగించింది. దీంతో రైతులు కోరుతున్న విధంగా నష్ట పరిహారాన్ని కలెక్టర్లు నిర్ధారించినప్పటికీ. ఆ మేరకు సగం భారం భరించేందుకు ఎన్‌హెచ్ఏఐ ఒప్పుకోవడంలేదు. గత గురువారం ప్రభుత్వ ప్రధానకార్యదర్శితో జరిగిన సమావేశం ఫల ప్రదం కాలేదు.దీంతో ఎన్‌హెచ్ఏఐ అధి,కారులు సీఎంతో శు క్రవారం భేటీ అయ్యారు. రైతులకు, భూయజమానులకు ఉదారంగా పరిహారం చెల్లించాలని సీఎం సూచించిన విషయం విదితమే.

ఆర్ఆర్ఆర్ కథాకమామీషు

2017లో ఆర్ఆర్ఆర్‌ను అప్పటి సర్కారు ప్రతిపాదించింది. అయితే ఇప్పటివరకు సంబంధిత నిర్మాణ సంబంధమైన ప్రక్రియ పూర్తికాలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ విషయంలో చురుగ్గా వ్యవహరిం చకపోవడంతో ఎన్‌హెచ్ఏఐ తేలిగ్గా తీసుకుంది. యుటిలిటీ చార్జీలు చెల్లించాలని కేంద్రం పెట్టిన షరతులకు బీఆర్ఎస్ సర్కారు ఒప్పుకోలేదు. దీంతో ప్రాజెక్టు పెండింగ్‌లో పడిపోయింది. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం 161.518 కిలోమీటర్ల మేర నిర్మాణం చేయాల్సి ఉంది. ఇందుకోసం రూ. 7104.06 కోట్లు ఖర్చవుతున్నది. ఈ మేరకు ఇటీవల ఎన్‌హెచ్ఏఐ టెండర్లు పిలిచిన సంగతి తెలిసిందే. ఐదు ప్యాకేజీలుగా నిర్మిస్తున్న ఉత్తర భాగంలో ఒక్కో ప్యాకేజీకి రూ. 1100 కోట్ల నుంచి రూ. 1700 కోట్ల వరకు వ్యయం చేయాల్సి వస్తుంది.

ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ కంపెనీలో భారీ పేలుడు

ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ- యాదగిరిగుట్ట రూరల్

యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరులోని ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ కంపెనీలో శనివారం భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఓ కార్మికుడు మృతి చెందాడు. మరో కార్మికునికి తీవ్ర గాయాలు కాగా, మరికొందరికి స్వల్ప గాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి.. పెద్దకందుకూరులోని పీఆర్‌డీసీ బిల్డింగ్‌లో నలుగురు పనిచేస్తున్నారు. ఉదయం షిఫ్టు విధులు నిర్వహిస్తున్న వారిలో ఇద్దరు 9:45కు బయటకు వెళ్లారు. అదే సమయంలో భారీ పేలుడు సంభవించింది. దీంతో పరిశ్రమలోని కార్మికులు పరుగులు తీశారు. భారీ శబ్దానికి చుట్టుపక్కల 5 కిలోమీటర్ల వరకు ప్రజలు భయాందోళనకు గురయ్యారు. షిఫ్టులో ఉన్న జనగామ జిల్లా బచ్చన్నపేటకు చెందిన కనకయ్య మృతిచెందాడు. యాదగిరిగుట్ట మండలం రామాజీపేట గ్రామానికి చెందిన మొగిలిపాక ప్రకాష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఆయనకు భువనగిరి ఏరియాస్పత్రిలో ప్రథమ చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం సికింద్రాబాద్ యశోద ఆస్పత్రికి తరలించారు. మరో ఏడుగురు స్వల్పంగా గాయపడినట్టు సమాచారం. గతంలో 2012లో సి-6 బిల్డింగ్‌లో ప్రమాదం జరిగి ఇద్దరు మృతి చెందారు. 2019లో పీఆర్‌డీసీ బిల్డింగులో జరిగిన ప్రమాదంలో ఒకరు మృతి చెందారు.



చాలా బాధాకరం: ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఘటనా స్థలాన్ని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరిశీలించారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మరోసారి ఇలాంటి ఘటన జరగకుండా యాజమాన్యంతో చర్చలు జరిపి కార్మికుల రక్షణకు చర్యలు చేపడతామని చెప్పారు. ఘటనా స్థలంలో కార్మికులతో మాట్లాడారు. యాజమాన్యం మొండిగా వ్యవహరిస్తోందని, ప్రతి సంవత్సరమూ బ్లాస్టింగ్స్ జరుగుతున్నా.. రక్షణ చర్యలు చేపట్టడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో నెంబర్-1, నెంబర్ 2 స్థానాల్లో ఉన్న కంపెనీ కార్మికుల సేఫ్టీ తీసుకోకపోవడం బాధాకరమన్నారు.

బాధిత కుటుంబాలను ఆదుకోవాలి : మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి

పేలుడు సంభవించిన ప్రదేశాన్ని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి పరిశీలించి బాధితులతో మాట్లాడారు. కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. కనకయ్య కుటుంబ బాధ్యత యాజమాన్యం తీసుకొని కావాల్సిన సదుపాయాలు కల్పించాలన్నారు. ప్రకాష్‌కు మంచి వైద్యం ఇప్పించి, కుటుంబానికి సంపూర్ణ సహకారం అందించాలని డిమాండ్ చేశారు. స్వల్పంగా గాయపడిన వారికి కూడా సహకారం అందించాలన్నారు.

చర్యలు తీసుకుంటాం : దుర్గాప్రసాద్- డైరెక్టర్ ఆఫ్ ఆపరేషన్స్

పేలుడు ఘటన దురదృష్టకరం. ఇలాంటి ఘటనలు భవిష్యత్‌లో జరగకుండా సరైన చర్యలు తీసుకుంటాం. కార్మికులు, కార్మిక నాయకులు, ఎక్స్‌ప్లోజివ్స్ డిపార్ట్‌మెంట్‌తో చర్చిస్తాం. పీఆర్‌డీసీ బిల్డింగులో ప్రమాదం జరిగిన సమయంలో నలుగురు మాత్రమే ఉన్నారు. వారిలో ఒకరు మృతిచెందారు. ముగ్గురికి గాయాలయ్యాయి.

వారిని మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు పంపించాం. ఘటన జరిగిన సమయంలో దాదాపు 250 మంది కార్మికులు పనిచేస్తున్నారు. కార్మికుల సేఫ్టీ పాటిస్తున్నాం. 1985 నుంచి దాదాపు 35 ఏండ్లుగా పీఈఎల్ కంపెనీ నడుస్తోంది. మా కంపెనీలో ఎంప్లాయీస్ నుంచి కూడా సేఫ్టీ కమిటీలు ఉంటాయి. ప్రతి నెలా సేఫ్టీ కమిటీ మీటింగ్‌లు ఉంటాయి. సేఫ్టీ కమిటీలో వర్కర్లే ప్రాతినిధ్యం వహిస్తారు. వారిచ్చే సూచనలు పాటిస్తాం. అయినా ప్రమాదం జరిగినందున బాధ్యత తీసుకుంటాం.

మరోసారి కాంగ్రెస్ దగా

- మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయం మరోసారి రైతాంగాన్ని దారుణంగా దగా చేసిందని మాజీ మంత్రి టీ హరీశ్‌రావు విమర్శించారు. రైతుబంధు కింద ఇచ్చే పెట్టుబడి సహాయాన్ని పెంచుతామనీ, రైతు భరోసా కింద ఏటా ఎకరానికి రూ.15వేలు ఇస్తామని ఆశలు పెట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని గుర్తుచేశారు. కేసీఆర్ మానస పుత్రిక, ప్రపంచమే మెచ్చిన రైతుబంధు స్ఫూర్తికి వ్యతిరేకంగా మంత్రివర్గం నిర్ణయాలు తీసుకుందన్నారు. భూమి కలిగిన రైతులకే కాదు, కౌలు రైతులకు సైతం రెండు సీజన్లలో కలిపి రూ.15 వేలు పంట పెట్టుబడి సహాయం అందిస్తామని ప్రమాణం చేసి, ఎగ్గొట్టారని చెప్పారు. రుణమాఫీ సగం మందికి ఎగ్గొట్టారనీ, బోనస్‌ను బోగస్‌గా మార్చి, పంటల బీమాను పత్తా లేకుండా చేశారని విమర్శించారు. ఈ ద్రోహాన్ని తెలంగాణ రైతాంగం క్షమించదని చెప్పారు.

సేవా సంస్థలకు సంపూర్ణ సహకారం

- విద్య, వైద్య రంగాల్లో ప్రజా ప్రభుత్వం విశేష కృషి : డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కులం, మతం, ప్రాంతాలకు అతీతంగా సేవలందిస్తున్న సామాజిక సంస్థలకు ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం శంషాబాద్‌లో మహావీర్ సంస్థ 30వ ఇంటర్నేషనల్ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.. చిన్నారులు, మహిళలకు మహావీర్ సంస్థ ఎలాంటి లాభాపేక్ష లేకుండా వైద్య సాయం అందిస్తోందని కొనియాడారు. ప్రభుత్వం సైతం విద్యార్థులు, మహిళలు, వైద్య రంగాల్లో అనేక ఉచిత సేవా కార్యక్రమాలు చేపట్టినట్టు గుర్తు చేశారు. ఉచిత బస్సు ప్రయాణం, మహిళలకు ఏటా రూ.20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు, నాణ్యమైన విద్య కోసం ఏడాదికి రూ. 5వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని భట్టి తెలిపారు.

ఎమ్మెల్సీగా నర్సిరెడ్డిని మళ్లీ గెలిపించుకోవాలి

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

- పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి : టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి



నవతెలంగాణ-సూర్యాపేట

ఖమ్మం, నల్లగొండ, వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గం ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోమారు గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి అన్నారు. యూటీఎఫ్ ఏర్పడి 50 ఏండ్లు పూర్తయిన సందర్భంగా కాకినాడలో జరుగుతున్న స్వర్ణోత్సవ మహాసభకు హైదరాబాద్, నల్లగొండ నుంచి బయలుదేరిన పతాక జాతాలు శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రానికి చేరుకున్నాయి. ఈ సందర్భంగా యూటీఎఫ్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ విద్యారంగ రక్షణ, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం నర్సిరెడ్డిని గెలిపించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభించాలని, నూతన జాతీయ విద్యావిధానాన్ని రాష్ట్రంలో అమలు చేయొద్దని కోరారు. 5,8 తరగతులలో డిటెన్షన్ విధానాన్ని అమలు చేయొద్దని చెప్పారు. ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఇన్‌కమ్ ట్యాక్స్ స్లాబ్ రేట్లు తగ్గించాలని, సేవింగ్స్ పరిధి పెంచాలని కోరారు. సీపీఎస్, యూపీఎస్ పెన్షన్ విధానాలను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ డీఏలు మంజూరు చేయాలని, పీఆర్సీ నివేదిక తెప్పించుకుని వెంటనే అమలు చేయాలని కోరారు. సమ్మె చేస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.వెంకట్, రాష్ట్ర కార్యదర్శులు సిహెచ్.రాములు, జి.నాగమణి, వి.శాంతి కుమార్, జి.శ్రీధర్, రవికుమార్, వెంకటప్ప, సూర్యాపేట జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్.సోంబాబు, ఎస్.అనిల్ కుమార్, నల్లగొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.శ్రీనివాసాచారి, పి.వెంకటేశం, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ ముక్కెర్ల యాదయ్య సంగారెడ్డి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అశోక్, సాయిలు, హైదరాబాద్ జిల్లా బాధ్యులు శ్యాంసుందర్, శారద, రంగారెడ్డి జిల్లా బాధ్యులు జగన్నాథ్ శర్మ పాల్గొన్నారు.

భారతీయ సంస్కృతికి కళలు పట్టుగొమ్మలు

- స్పిక్ మాకే అడ్వైజరీ బోర్డు సమావేశంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు, విభిన్నమైన వారసత్వానికి కళలు పట్టుగొమ్మలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో జరిగిన సొసైటీ ఫర్ ది ప్రమోషన్ ఆఫ్ ఇండియన్ క్లాసికల్ మ్యూజిక్ అండ్ కల్చర్ ఎమాంగెస్ట్ యూత్ (స్పిక్ మాకే) 10వ అంతర్జాతీయ సదస్సులో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రాచీన భారతీయ సంప్రదాయాలకు, ఆధునిక విద్యకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడంలో సంస్థ చేస్తున్న కృషిని అభినందించారు.

ఆటలు

రసవత్తరంగా..

సిడ్నీ టెస్టు రసకందాయంలో పడింది. రెండో రోజు 15 వికెట్లు పతనమవగా.. ఇరు జట్లు సమవుజ్జీలుగా కొనసాగుతున్నాయి. ఆసీస్ 181కు కుప్పకూలగా.. భారత్ తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం దక్కించుకుంది. పంత్ (16) ధనాధన్ అర్ధ సెంచరీతో సిడ్నీలో భారత్ ముందంజలోనే నిలిచింది!. నేడు ఉదయం సెషన్ ఆటలో ఎవరు పైచేయి సాధిస్తే.. సిరీస్ ఆ జట్టు

- రెండో రోజు 15 వికెట్లు పతనం
- బంతితో సిరాజ్, ప్రసిద్, నితీశ్ జోరు
- రిషబ్ పంత్ ధనాధన్ అర్ధ సెంచరీ

భారత్, ఆసీస్ ఆఖరు టెస్టు రెండో రోజు

నవతెలంగాణ-సిడ్నీ

రిషబ్ పంత్ (61, 33 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్స్‌లు) సిడ్నీలో శివమెత్తాడు. ధనాధన్ ఇన్నింగ్స్‌తో భారత్‌ను ఒత్తిడిలో నుంచి బయటపడేశాడు. యశస్వి జైస్వాల్ (22, 35 బంతుల్లో 4 ఫోర్లు) సైతం మెరవటంతో రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 141/6 పరుగులతో ఆడుతోంది. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో కలిపి భారత్ 145 పరుగుల ముందంజలో ఉంది. ఆసీస్ పేసర్ స్కాట్ బొలాండ్ (4/42) నాలుగు వికెట్ల ప్రదర్శనతో చెలరేగాడు. అంతకుముందు, సిరాజ్ (3/51), ప్రసిద్ కృష్ణ (3/42), నితీశ్ (2/32), బుమ్రా (2/33) మెరవటంతో ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 181 పరుగులకే కుప్పకూలింది. బ్యూ వెబ్‌స్టర్ (57, 105 బంతుల్లో 5 ఫోర్లు) అర్ధ సెంచరీతో ఆసీస్‌ను ఆదుకున్నాడు.

పంత్ ఫటాఫట్

రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 32 ఓవర్లలో 6 వికెట్లకు 141 పరుగులు చేసింది. ఓపెనర్లు యశస్వి జైస్వాల్ (22), రాహుల్ (13) తొలి వికెట్‌కు 42 పరుగులు జోడించారు. స్టార్క్‌ను తొలి ఓవర్లోనే నాలుగు సార్లు బౌండరీ లైన్ దాటించిన జైస్వాల్ మెరుపు ఆరంభాన్ని అందించాడు. కమిన్స్, స్టార్క్‌లను ఓపెనర్లు బ్యాక్‌ఫుట్‌లో అలవోకగా ఎదుర్కొన్నారు. కానీ బంతి బొలాండ్ చేతికందడంతో కథ మారింది. రాహుల్, జైస్వాల్‌లను క్లీన్‌బౌల్డ్ చేసిన బొలాండ్.. విరాట్ కోహ్లి (6), నితీశ్ కుమార్ రెడ్డి (4) కథ సైతం ముగించాడు. వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ (61) తనదైన శైలిలో రెచ్చిపోవటంతో భారత్ సిడ్నీ టెస్టు రేసులో నిలిచింది. 29 బంతుల్లోనే అర్ధ సెంచరీ బాదిన పంత్.. సిక్సర్లు, ఫోర్లతో దండయాత్ర చేశాడు. కానీ డ్రింక్స్ విరామం పంత్ లయను దెబ్బతీసింది. కమిన్స్



ఓవర్లో పంత్ క్యాచౌట్‌గా నిష్క్రమించగా.. మళ్లీ వికెట్ల పతనం మొదలైంది. రెండో రోజు ఆట ముగిసే సరికి జడేజా (8 నాటౌట్), వాషింగ్టన్ (6 నాటౌట్) అజేయంగా నిలిచారు.

సమిష్టిగా పడగొట్టారు

పేస్ దళపతి బుమ్రా (2/33) ఉదయం సెషన్లో లబుషేన్ (2) వికెట్‌తో జోష్ పెంచినా.. వెన్ను నొప్పితో మైదానం వీడాడు. దీంతో బుమ్రా లేకుండానే భారత బౌలర్లు ఆసీస్‌ను కట్టడి చేశారు. సిరాజ్ స్వింగ్ రాబట్టి అదరహో అనిపించగా.. ప్రసిద్ కృష్ణ మంచి లెంగ్త్ బంతులతో మెప్పించాడు. టెయిలెండర్ల కథ నితీశ్ కుమార్ ముగించాడు. దీంతో 51 ఓవర్లలో 181 పరుగులకే ఆసీస్ పతనమైంది. అరంగేట్ర మ్యాచ్‌లో ఆల్‌రౌండర్ వెబ్‌స్టర్ (57) అర్ధ సెంచరీతో మెరిశాడు. అలెక్స్ కేరీ (21)తో కలిసి కీలక భాగస్వామ్యం నమోదు చేసిన వెబ్‌స్టర్ భారత్ ఆధిక్యాన్ని భారీగా కుదించాడు. టాప్ ఆర్డర్‌లో స్మిత్ (33) ఆకట్టుకున్నాడు.

స్కోరు వివరాలు :

భారత్ తొలి ఇన్నింగ్స్: 185/10

ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్: కాన్‌స్టాస్ (సి) జైస్వాల్ (బి) సిరాజ్ 23, ఖవాజా (సి) రాహుల్ (బి) బుమ్రా 2, లబుషేన్ (సి) పంత్ (బి) బుమ్రా 2, స్మిత్ (సి) రాహుల్ (బి) ప్రసిద్ 33, హెడ్ (సి) రాహుల్ (బి) సిరాజ్ 4, వెబ్‌స్టర్ (సి) జైస్వాల్ (బి) ప్రసిద్ 57, అలెక్స్ (బి) ప్రసిద్ 21, కమిన్స్ (సి) కోహ్లి (బి) నితీశ్ 10, స్టార్క్ (సి) రాహుల్ (బి) నితీశ్ 1, లయాన్ నాటౌట్ 7, బొలాండ్ (బి) సిరాజ్ 9, ఎక్స్‌ట్రాలు : 12, మొత్తం : (51 ఓవర్లలో ఆలౌట్) 181.

వికెట్ల పతనం: 1-9, 2-15, 3-35, 4-39, 5-96, 6-137, 7-162, 8-164, 9-166, 10-181.

బౌలింగ్: బుమ్రా 10-1-33-2, సిరాజ్ 16-2-51-3, ప్రసిద్ 15-3-42-3, నితీశ్ 7-0-32-2, జడేజా 3-0-12-0.

భారత్ రెండో ఇన్నింగ్స్: జైస్వాల్ (బి) బొలాండ్ 22, రాహుల్ (బి) బొలాండ్ 13, గిల్ (సి) అలెక్స్ (బి) వెబ్‌స్టర్ 13, కోహ్లి (సి) స్మిత్ (బి) బొలాండ్ 6, పంత్ (సి) అలెక్స్ (బి) కమిన్స్ 61, జడేజా నాటౌట్ 8, నితీశ్ (సి) కమిన్స్ (బి) బొలాండ్ 8, సుందర్ నాటౌట్ 6, ఎక్స్‌ట్రాలు : 8, **మొత్తం : (32 ఓవర్లలో 6 వికెట్లకు) 141.**

వికెట్ల పతనం: 1-42, 2-47, 3-59, 4-78, 5-124, 6-129.

బౌలింగ్: స్టార్క్ 4-0-36-0, కమిన్స్ 11-4-31-1, బొలాండ్ 13-3-42-4, వెబ్‌స్టర్ 4-1-24-1.

కార్యదర్శిగా దేవజిత్!

12న బీసీసీఐ ఎస్‌జీఎం

ముంబయి : భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) కార్యదర్శి పదవికి తాత్కాలిక కార్యదర్శి దేవజిత్ సైకియ నామినేషన్ దాఖలు చేశారు. అస్సాం ప్రభుత్వం అడ్వకేట్ జనరల్‌గా సైతం కొనసాగుతున్న దేవజిత్.. 12న ముంబయిలో జరిగే ఎస్‌జీఎంలో ఏకగ్రీవంగా ఎన్నిక కానున్నాడు. గుజరాత్ క్రికెట్ సంఘం నుంచి నత్వాని బరిలో ఉంటారని వార్తలొచ్చినా.. కార్యదర్శి పదవికి సైకియ మినహా మరొకరు నామినేషన్ వేయలేదు. కోశాధికారి పదవికి చత్తీశ్‌గఢ్ క్రికెట్ సంఘం నుంచి ప్రభుతేజ్ భాటియా బరిలో నిలిచారు. ఎస్‌జీఎంకు బెంగాల్ ప్రతినిధిని ఎలక్ట్రోరల్ ఆఫీసర్ ఏకె జ్యోతి గుర్తించలేదు. గడువు ముగిసిన తర్వాత ప్రతినిధి పేరును ప్రతిపాదించగా ఎలక్ట్రోరల్ కాలేజ్‌లో నమోదు చేయలేదు. సైకియ ప్రస్తుతం సంయుక్త కార్యదర్శిగా ఉండగా.. ఆ పదవికి మళ్లీ ఎన్నిక నిర్వహించాల్సి ఉంటుంది.





గోపుర మహా కుంభాభిషేక మహోత్సవానికి రండి

- సీఎంకు మంత్రి కొండా సురేఖ ఆహ్వానం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

శ్రీశ్రీ సుదర్శన లక్ష్మీనారసింహ దివ్యస్వర్ణ విమాన గోపుర మహా కుంభాభిషేక మహోత్సవానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని ఆహ్వానించారు. ఈమేరకు శనివారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రి కొండాసురేఖ, దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, యాదగిరిగుట్ట ఆలయ ఈవో, అర్చకులు సీఎంను కలిసి ఆహ్వాన పత్రికను అందించారు. ఫిబ్రవరి 19 నుంచి 23 వరకు యాదగిరిగుట్టలో శ్రీశ్రీ సుదర్శన దివ్యవిమానస్వర్ణ గోపుర మహాకుంభాభిషేక కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు.

అజ్మీర్ దర్గాకు సర్కారు చాదర్



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

అజ్మీర్ దర్గాకు శనివారం రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చాదర్ సమర్పించారు. మంత్రులు కొండా సురేఖ, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి, వక్ఫ్‌బోర్డ్ చైర్మెన్ అజ్మతుల్లా, ముస్లిం మతపెద్దలు, మైనార్టీ నేతలు ఉన్నారు.

'నవతెలంగాణ' అక్షరాలు.. చరాలు

- పీడిత ప్రజలకు బాసట ఈ దినపత్రిక
- దినదినాభివృద్ధి చెందాలని నా ఆకాంక్ష
- సిబ్బంది, యాజమాన్యం, పాఠకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు :

'నవతెలంగాణ' డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ రఘురాంరెడ్డి



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

నవతెలంగాణ దినపత్రిక అక్షరాలు చరాలై.. ప్రజల్లో చైతన్యం నింపుతాయని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పీడిత ప్రజలకు బాసటగా నిలుస్తున్న ఈ పత్రిక దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఖమ్మంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో 'నవతెలంగాణ దినపత్రిక' డైరీ, క్యాలెండర్‌ను మంత్రి ఆవిష్కరిం చారు. పత్రికా సిబ్బంది, యాజమాన్యం, పాఠకులకు నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు. ప్రతి అక్షరం ప్రజల పక్షమై.. ప్రతి వార్తా కథనం ప్రజల్లో చైతన్యం నింపేదై.. అక్షరాలను చరాలుగా మలిచిన ఈ దినపత్రిక అనుదినం జనస్వరమై ముందుకు సాగుతోం దన్నారు. ఈ పత్రిక మరింత ఉన్నత స్థితికి చేరుకోవాలని, ఏడాది 'నవ' శకానికి నాంది కావాలని ఆకాంక్షించారు. మీడియా రంగాన్ని ఆదరిస్తున్న ప్రతి ఒక్కరికీ సమాచారశాఖ మంత్రిగా కృతజ్ఞతలు చెబుతు న్నానన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజల్లో చైతన్యం నింపే దిశగా పత్రికలు ముందుకు సాగాల న్నారు. సమాజ అభ్యు న్నతికి 'నవతెలంగాణ' ఓ గీటురాయిలా నిలుస్తుందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తుంబూరు దయాకర్‌రెడ్డి, డాక్టర్ కోట రాంబాబు, నవతెలంగాణ ఖమ్మం రీజినల్ మేనేజర్ ఎస్డీ జావీద్, ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, ఎల్.వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల గొంతుక 'నవతెలంగాణ'

టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

- హైదరాబాద్‌లో క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-గూడూరు

నిరంతరం ప్రజల సమస్యలను వెలికితీస్తూ ప్రజల గొంతుకగా నవ తెలంగాణ పత్రిక గుర్తింపు పొందిందని టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్ అన్నారు. శనివారం హైదరాబాద్‌లో మహబూబాబాద్ జిల్లాకు సంబంధించిన 'నవతెలంగాణ' పత్రిక క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నవతెలంగాణ పత్రికా యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ గూడూరు విలేకరి అబ్బు మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బుడిగ సతీష్ గౌడ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఎస్ఎల్‌టీఏటీజీ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి పొన్నం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర భాషోపాధ్యాయ సంఘం తెలంగాణ (ఎస్-ఎల్‌టీఏటీజీ) నూతన సంవత్సరం క్యాలెండర్‌ను శనివారం హైదరాబాద్‌లో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందన్నారు. ప్రభుత్వ విద్య బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎల్‌టీఏటీజీ రాష్ట్ర అధ్యక్షులు చక్రవర్తుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గౌరీశంకర్, వరంగల్ జిల్లా అధ్యక్షులు అడ్లూరి వెంకటేశ్వర్లు, మహబూబ్‌నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజగోపాల్‌సింగ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బషీర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికవర్గంపై పాలకవర్గాల దాడి

ప్రజా భాగస్వామ్యంతోనే ప్రయివేటీకరణను నియంత్రించొచ్చు

- సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ , ఈఈఎఫ్ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సుదీప్ దత్
- ఘనంగా ప్రారంభమైన టీజీయూఈఈయూ రాష్ట్ర నాలుగో మహాసభ



నవతెలంగాణ-సిద్దిపేట

"ప్రపంచంలో పాలకవర్గాలు కార్మికవర్గం, వారి హక్కులు, సౌకర్యాలు, చట్టాలపై దాడులు చేస్తున్నాయి.. అదే దారిలో పయనిస్తున్న మోడీ సర్కార్ మన దేశంలో విద్యుత్తు రంగాన్ని ప్రయివేటుపరం చేయడానికి ప్రయత్నాలు చేస్తోంది" అని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు. తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (టీజీయూఈఈయూ) రాష్ట్ర నాలుగో మహాసభ శనివారం సిద్దిపేట పట్టణంలోని విపంచి (కామ్రేడ్ శ్రీహరి, హబీబుల్లా ప్రాంగణం)లో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఈశ్వర్‌రావు అధ్యక్షతన శనివారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా పాలడుగు భాస్కర్ ప్రారంభ ఉపన్యాసం చేస్తూ.. కార్మికులను కట్టు బానిసలుగా మార్చడానికి, అదానీ, అంబానీ లాంటివారికి దేశ సంపదను కట్టబెట్టడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నూతన ఆర్థిక విధానాలను తీసుకొస్తే, వాటిని నరేంద్ర మోడీ ప్రభుత్వం మరింత స్పీడుగా కొనసాగిస్తోందన్నారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఓడరేవులు, ప్రభుత్వ సంస్థలను, విద్యుత్తు రంగాన్ని, రైల్వేలను ప్రయివేట్‌పరం చేయడానికి, అదానీ, అంబానీలకు దోచి పెట్టడానికి సంస్కరణలను మరింత వేగంగా అమలు చేస్తున్నారని అన్నారు. నూతన విద్యుత్ సవరణ చట్టాలు అమలైతే ముందుగా ఉద్యోగులే ప్రమాదంలో పడతారని, గతంలో ప్రభుత్వరంగ సంస్థల్లో పెట్టుబడి పెట్టడానికి అవకాశం ఇచ్చారని, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం హెూల్ సేల్‌గా అమ్మడానికి ఒక శాఖను ఏర్పాటు చేసిందని తెలిపారు. కేంద్రం మూడు నల్ల వ్యవసాయ చట్టాలను తెస్తే రైతులు ఐక్యంగా పోరాడి తిప్పి కొట్టారని, కానీ నేడు వివిధ రూపాల్లో వాటిని తీసుకురావడానికి కేంద్రం ప్రయత్నిస్తోందని చెప్పారు. మరోసారి రైతులు ఢిల్లీలో ఉద్యమిస్తున్నారని, కేరళ తరహాలో రుణ విముక్తి చట్టాలను తీసుకురావాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్‌ల ద్వారా కార్మికవర్గాన్ని, వారి హక్కులను కేంద్రం కాలరాయడానికి ప్రయత్నిస్తోందని, ఏప్రిల్ ఒకటి నుంచి ఆ కోడ్‌లు అమలు చేయాలని కార్పొరేట్ శక్తులు, మతోన్మాదులు కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నాయని అన్నారు. లేబర్ కోడ్‌లు అమలు కాకుండా మిలిటెంట్ ఉద్యమాలకైనా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

2023 విద్యుత్ సవరణ చట్టాలు, ఇతర సంస్కరణల వల్ల తెలంగాణ ప్రాంతంలో ఆహార సంక్షోభం వచ్చే అవకాశం ఉందన్నారు. ఇక్కడ ఎక్కువ మంది రైతులు బోరు బావులపైనే ఆధారపడి వ్యవసాయం చేస్తారని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు విద్యుత్ కార్మికుల గురించి, ఇతర ఎన్నో రకాల హామీలను ఇచ్చి ఇప్పుడు వాటిని అమలు చేయడం లేదన్నారు. కాంట్రాక్ట్ వ్యవస్థ అంటే బానిస వ్యవస్థ అని, వారి కోసం మొదటగా ఉద్యమించింది సీఐటీయూ మాత్రమేనని చెప్పారు.

విద్యుత్ రంగ ప్రయివేటీకరణకు యత్నం

ఈఈఎఫ్ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సుదీప్ దత్ మాట్లాడుతూ.. చండీగఢ్‌లో 500 మంది రెగ్యులర్, 500 మంది ప్రయివేట్ ఉద్యోగులు విద్యుత్తు రంగంలో పనిచేస్తున్నారని తెలిపారు. అయితే, ఖర్చు ఎక్కువ అవుతుందని కేంద్రమంత్రి అమిత్‌షా విద్యుత్ రంగాన్ని కలకత్తా కంపెనీకి అమ్మడానికి ప్రయత్నించగా.. ఆ 500 మంది ఉద్యోగులు కుటుంబ సభ్యులతో కలిసి 5000 మందిగా మారి, ఇంటింటికీ తిరుగుతూ విద్యుత్ రంగాన్ని ప్రయివేటీకరణ చేస్తే జరిగే నష్టాలను వివరించారని గుర్తు చేశారు. ప్రజా భాగస్వామ్యంతో అక్కడ ప్రయివేటీకరణను అడ్డుకున్నారని, వారికి మద్దతుగా తెలంగాణలో కూడా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ విద్యుత్ రంగాన్ని ప్రయివేటీకరణ చేయడానికి అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారన్నారు. హిమాచల్‌ప్రదేశ్, హర్యానా, పంజాబ్, మహారాష్ట్రాల్లో విద్యుత్ ప్రయివేటీకరణకు చర్యలు చేపడుతున్నారని తెలిపారు. తెలంగాణలో సుమారు 2000 మెగావాట్ల విద్యుత్ అవసరం కాగా, ప్రభుత్వం బొగ్గు, జలవనరుల ద్వారా ప్రస్తుతం 650 మెగావట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తోందని అన్నారు. ప్రయివేట్ సోలార్ కంపెనీల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, దీనివల్ల ప్రభుత్వ విద్యుత్ రంగం కుంటుపడే అవకాశం ఉందన్నారు. ఇతర రాష్ట్రాల్లో విద్యుత్ రంగ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా పోరాడిన ఉద్యోగులు, కార్మికులు, ప్రజలకు మద్దతుగా తెలంగాణలో కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ఇక్కడి ప్రభుత్వం కూడా అలాంటి చర్యలకు పూనుకుంటే పోరాడేందుకు కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు మద్దతుగా ఉంటారని, ఐక్య ఉద్యమాలతోనే దాన్ని అడ్డుకోవచ్చని అన్నారు.



మహాసభ ఆహ్వాన సంఘం చైర్మెన్ సుధా భాస్కర్ సందేశాన్ని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ మహాసభలో చదివి వినిపించారు. ఆయన అనారోగ్య కారణాలతో మహాసభకు హాజరు కాలేదని తెలిపారు. సందేశంలో 'ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2000 సంవత్సరంలో జరిగిన విద్యుత్ ఉద్యమమే ఇప్పటికీ ఆ రంగాన్ని కాపాడుతూ వచ్చిందన్నారు. ఆనాటి ఉద్యమంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ పాత్ర కీలకమైం దన్నారు. మోడీ ప్రభుత్వంలో విద్యుత్ సంస్థల ప్రయివే టీకరణను చాలా వేగంగా జరుపుతు న్నారని, దీనికి వ్యతిరేకంగా ఉద్యమి ంచాలని' సూచించారు. సీఐటీ యూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎల్ల య్య, గోపాలస్వామి, యూనియన్ గౌరవ అధ్యక్షులు కుమారాచారి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాట మధు, యూనియన్ కంపెనీ అధ్యక్షులు చంద్రారెడ్డి, యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గుంటుపల్లి సుధాకర్, యూనియన్ జిల్లా అధ్యక్షులు ర్యాకం అశోక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాళ్లబండి శశిధర్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, యూనియన్ నాయకులు నాగేందర్ రెడ్డి, కనకరాజు, శ్రావణ్, రవికుమార్ గౌడ్, గిరి గౌడ్, కరుణాకర్, పర్శ రాములు, భూపతి రాజు, భాస్కర్ పాల్గొన్నారు.

నిజాం షుగర్స్ పునరుద్ధరణకు సిద్ధం



- చెరుకు సాగుకు ముందుకు రావాలి : రైతులతో సదస్సులో ఎమ్మెల్యేలు, కేన్ కమిషన్
- సుమారు 18 వేల ఎకరాల్లో సాగు చేపట్టాల్సి ఉంటుందని వెల్లడి

నవతెలంగాణ-బోధన్

'చెరుకు రైతుల చిరకాల వాంఛ అయిన నిజాం చక్కెర కర్మాగారాన్ని పునరుద్ధరించే విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉంది. రైతులు చెరుకు సాగుకు ముందుకొస్తే ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తాం. రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఫ్యాక్టరీని పునరుద్ధరింపజేసేందుకు అంకితభావంతో కృషి చేస్తున్నాం. ఈ ప్రాంత రైతుల ప్రయోజనాల కోసం నిజాం షుగర్స్‌ను తెరిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ముఖ్యమంత్రికి సూచించగా, ఆయన సానుకూల వైఖరితో అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగానే ఫ్యాక్టరీకి సంబంధించి పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.190 కోట్లను ప్రభుత్వం చెల్లించింది' అని ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, పోచారం శ్రీనివాసరెడ్డి, డాక్టర్ భూపతిరెడ్డి, షుగర్ కేన్ కమిషనర్ మల్సూర్ వెల్లడించారు. నిజాం షుగర్స్‌ను పున్ణప్రారంభించే చర్యల్లో భాగంగా శనివారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి శివారులోని సరయు ఫంక్షన్ హాల్‌లో స్థానిక శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి నేతృత్వంలో చెరుకు రైతుల అవగాహన సదస్సు నిర్వహించారు. చెరుకు సాగుకు స్థానికంగా అనువైన పరిస్థితులు, చెరుకు పంటతో సమకూరే లాభాలు, అందుబాటులోకి వచ్చిన ఆధునిక యంత్ర పరికరాలు, అధిక దిగుబడిని అందించే వంగడాలు, సాగులో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులు తదితర విషయాలపై వ్యవసాయ శాస్త్రవేత్తలు బాలాజీ నాయక్, విజయ్ కుమార్ తదితరులు రైతులకు అవగాహన కల్పించారు. వివిధ కారణాల వల్ల నిజాం షుగర్స్ 2015 నుంచి మూతపడగా, ఈ కర్మాగారాన్ని తిరిగి తెరిపించి క్రషింగ్ చేపట్టాలంటే ప్రతిరోజూ కనీసం 3500 మెట్రిక్ టన్నుల చెరుకు నిల్వలు అవసరం అవుతాయని అధికారులు అన్నారు. ఏడాదిలో 130 రోజుల వరకు గానుగ ఆడించాల్సి ఉంటుందని వివరించారు. అయితే, కనీసం 16 వేల నుంచి 18 వేల ఎకరాల విస్తీర్ణంలో చెరుకు పంటను సాగు చేస్తే ఫ్యాక్టరీలో క్రషింగ్ జరపొచ్చన్నారు.

ప్రభుత్వం సబ్సిడీపై విత్తనాలతో పాటు సకాలంలో బిల్లుల చెల్లింపులపై స్పష్టమైన హామీ ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం అందించే ఇన్సెంటివ్‌కు రాష్ట్ర ప్రభుత్వం అదనపు ప్రోత్సాహకాన్ని జోడించి ఇవ్వాలని, డ్రిప్ పరికరాలు, హార్వెస్టర్లు, సోలార్ ఫెన్సింగ్, ఇతర ఆధునిక యంత్ర పరికరాలకు సబ్సిడీని వర్తింపజేయాలని ఈ సందర్భంగా రైతులు కోరారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వాహనాల తయారీ కేంద్రంలో షార్ట్ సర్క్యూట్

- 40 వాహనాలు, స్పేర్ పార్ట్స్ దగ్ధం
- రూ.10 కోట్లకు పైగా ఆస్తి నష్టం ?



నవతెలంగాణ-బోడుప్పల్

షార్ట్ సర్క్యూట్ కారణంగా విద్యుత్ వాహనాల తయారీ కంపెనీలో భారీ ప్రమాదం జరిగింది. ఒక్కసారిగా మంటలు చెలరేగి వాహనాలు, వాహనాల తయారీ కోసం వాడే స్పేర్ పార్ట్స్ కాలిపోయాయి. ఈ ఘటన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి పీఎస్ పరిధిలో శనివారం జరిగింది. పోలీసులు, నిర్వాహకులు తెలిపిన వివరాల ప్రకారం.. బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని రామకృష్ణ నగర్‌లో ఉన్న ఫ్రాంక్లిన్ ఈవీ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీలో శనివారం సాయంత్రం 4:30 గంటల సమయంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. ఒక్కసారిగా దట్టమైన పొగలు వచ్చాయి. దాంతో అప్రమ త్తమైన స్థానికులు, నిర్వాహకులు మేడిపల్లి పోలీసులకు, ఫైర్ ఇంజన్లకు సమా చారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకున్న సిబ్బంది మంటలార్పే ప్రయత్నం చేశారు. అప్పటికే అందులో ఉన్న సుమారు 40 పైగా ద్విచక్ర వాహనాలు, సుమారు 1200 వాహనాలకు సరిపోయే స్పేర్ పార్ట్స్ పూర్తిగా దగ్ధమయ్యాయి. వీటి విలువ దాదాపు రు.10 కోట్లకు పైగా ఉంటుందని అంచనా.

అనుమతి లేని షెడ్ల కారణంగానే..

రెసిడెన్షియల్ జోన్‌లో కమర్షియల్ నిర్మాణాలు, అందులోనూ ఎలాంటి అనుమతులూ, ప్లానింగ్ లేకుండా ఇష్టారీతిన చేపట్టిన షెడ్ల నిర్మాణాల కారణంగానే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెసిడెన్షియల్ జోన్‌కు సరఫరా అయ్యే విద్యుత్‌నే కమర్షియల్ జోన్‌లోని కంపెనీలు వాడుతుండటం కూడా ఈ ప్రమాదాలకు కారణమవుతున్నాయనేది వారి వాదన. రామకృష్ణ నగర్‌లో వందలాది షెడ్లు ఎలాంటి అనుమతులూ లేకుండానే చేపట్టారు. ఆ షెడ్లలో పలు రకాల కంపెనీలు నిర్వహిస్తుండగా వాటి పక్కనే నివాస గృహాలు ఉన్నాయి. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు తనిఖీలు నిర్వహించి ప్రమాదకరమైన కంపెనీలపై చర్యలు తీసుకుని భవిష్యత్‌లో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని కోరుతున్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలి



సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ- మిర్యాలగూడ

గత ప్రభుత్వంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను వెంటనే లబ్దిదారులకు పంపిణీ చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలంలోని వెంకటాద్రిపాలెం గ్రామ శివారులో పట్టణ పేద ప్రజల కోసం నిర్మించిన 560 డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను సీపీఐ(ఎం) నేతలు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ.. ఆరేడు సంవత్సరాల కిందట పేద ప్రజల కోసం ఇండ్లు నిర్మించారని, అక్కడ మౌలిక వసతులు లేకపోవడంతో పంపిణీ చేయలేదని అన్నారు. దాంతో ఆ ఇండ్లు శిథిలావస్థకు చేరుకున్నాయని తెలిపారు. అప్పటి నుంచి అక్కడ మౌలిక వసతులు కల్పించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అనేక ఆందోళన చేశామని గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం మారడంతో ఆ ఇండ్ల విషయంపై పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన ఇండ్లు వథాగా ఉన్నాయని, వాటిని వెంటనే పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో లక్కీ డ్రా ద్వారా లబ్దిదారులను ఎంపిక చేశారని, వారికైనా ఆ ఇండ్లను కేటాయించాలని, లేదంటే ప్రస్తుత ప్రభుత్వం మళ్లీ లబ్దిదారులను గుర్తించి ఇవ్వాలని కోరారు. అక్కడ రోడ్లు, డ్రయినేజీ, వీధి దీపాలు, మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. సోమవారం మండల, జిల్లా కేంద్రాల్లో సంబంధిత అధికారులను కలిసి వినతి పత్రాలు అందజేస్తామని తెలిపారు. ఈ పర్యటనలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, టూ టౌన్ కార్యదర్శి భవాండ్ల పాండు, మండల కార్యదర్శి మూడవత్ రవి నాయక్, నాయకులు రాగిరెడ్డి మంగారెడ్డి, రేమిడాల పరుశరాములు, తిరుపతి రామ్మూర్తి, ఎండి అంజాద్, గోవర్ధన్, కోటిరెడ్డి తదితరులు ఉన్నారు.

విధుల్లోకి గిరిజన ఆశ్రమపాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయులు

- సమస్యలు పరిష్కారానికి మంత్రి సీతక్క హామీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయులు ఆందోళనను విరమించి, విధుల్లోకి చేరనున్నట్టు గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు అజ్మీరా శివానాయక్ తెలిపారు. శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో 20 ఏండ్లుగా గిరిజన ఆశ్రమ పాఠశాలలో కాంట్రాక్ట్ ఉపాధ్యాయులుగా 2102 పనిచేస్తున్నారని గుర్తు చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని డిసెంబర్ 16నుండి జనవరి మూడు వరకు సమ్మె కొనసాగించామని తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తమ సమస్యలపై రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం చర్చలు జరిపారనీ, న్యాయమైన తమ డిమాండ్లను పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చినట్టు పేర్కొన్నారు. దీంతో సమ్మెను విరమించి విధుల్లో చేరుతున్నట్టు ప్రకటించారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క, గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి శరత్, గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

కాంగ్రెస్‌కు ఏటీఎంగా తెలంగాణ

- పరిపాలన చేతగాని ప్రభుత్వం
- ఆరు గ్యారంటీల అమల్లో విఫలం : కేటీఆర్



నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్

కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎంగా మరిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో చేతకాని పరిపాలన నడుస్తున్నదన్నారు. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎంపీ బోయిన్‌పల్లి వినోద్ కుమార్‌తో కలిసి ఆయన మాట్లాడారు. అడ్డగోలు హామీలతో ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి, ఉచిత బస్సు తప్ప దేనినీ నాలుగు వందల రోజులైనా అమలు చేయలేదన్నారు. రైతులకు రెండు లక్షల్లోపు రుణమాఫీ పూర్తిస్థాయిలో జరగలేదన్నారు. రైతు భరోసా కింద ఏ ఒక్కరికీ నయాపైసా చెల్లించలేదని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో రైతుబంధు కింద 12దఫాలుగా రూ.80వేల కోట్లను అందించిన ఘనత కేసీఆర్‌ది అని చెప్పారు.

ఇప్పుడు ప్రభుత్వం రైతు ప్రమాణ హామీ పత్రం ఇస్తేనే రైతుబంధు ఇస్తానని అంటున్నదన్నారు. కేసీఆర్ వల్ల కాళేశ్వరం ప్రాజెక్టుతో సిరిసిల్ల తంగళ్లపల్లి మానేరు బ్రిడ్జి కింద జలకళ సంతరించుకుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అసత్య ప్రచారాలు చేశారని, కానీ ఇటీవల భూకంపం వచ్చినా చెక్కు చెదరలేదని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా మేడిగడ్డ బ్యారేజ్ మరమ్మతులు ఎందుకు చేయించలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రూ.4లక్షల17వేల కోట్లు అప్పు చేసి ఎన్నో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని వివరించారు. కానీ, కాంగ్రెస్ ఏడాది పాలనలో రూ.లక్ష 37వేల కోట్లు అప్పు చేసి ఏం అభివృద్ధి చేసిందో చూపాలని ప్రశ్నించారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో పేద ప్రజలను ఇబ్బంది పెట్టడమే తప్ప ఏ ఒక్క పథకం ప్రవేశ పెట్టలేదన్నారు. టైంపాస్ కోసమే ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించారని ఎద్దేవా చేశారు. సర్వశిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని నాడు రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చి విస్మరించారన్నారు. కావాలని బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని, వాటికి భయపడేది లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయాలని కార్యకర్తలకు సూచించారు. ప్రతి కార్యకర్తకూ లీగల్ సెల్ అండగా ఉంటుందన్నారు.

ఎవరెన్ని ఇబ్బందులకు గురిచేసినా రాసుకోవాలని, బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక వడ్డీతో చెల్లిస్తామని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ గ్రామాన గులాబీ జెండా ఎగురవేసేందుకు కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్, నాఫ్సకాబ్ చైర్మెన్ కొండూరి రవీందర్‌రావు, చెల్మెడ లక్ష్మీనరసింహారావు, పుట్ట మధు, జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, బీఆర్ఎస్ జిల్లా నాయకులు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షులు జిందం చక్రిపాణి పాల్గొన్నారు.

సబితమ్మకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



నవతెలంగాణ - దిల్‌సుఖ్‌నగర్

మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని ఆమె నివాసంలో ఆర్కేపురం డివిజన్ బీఆర్ఎస్ నేతలు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత ఆమెకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సబితా ఇంద్రా రెడ్డిని కలిసిన వారిలో మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ, విజయ భారతి అరవింద్, ఆర్కేపురం డివిజన్ బీఆర్ ఎస్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ తదితరులు..

చెత్త సేకరణపై అవగాహన ఉండాలి



నవతెలంగాణ-హయత్‌నగర్

చెత్త సేకరణపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, చెత్త సేకరణకు ప్రజల సహకారం అందించాలని శానిటేషన్ ఎస్ ఎస్ చంద్ర శేఖర్ రెడ్డి సూచించారు. శనివారం మన్సూరాబాద్ డివిజన్ సరస్వతి నగర్ కాలనీ కమాన్ నుండి పనామా చౌరస్తా వరకు నేషనల్ హైవే రోడ్ లో వున్న షాప్ యజమానులకు శానిటేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. షాప్‌ల వద్ద చెత్త డబ్బాలు ఏర్పాటు చేయాలనీ లేనిచో ఫైన్లు షాప్ లైసెన్స్ రద్దు చేయబడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జవాన్ శ్రీనివాస్, హమీద్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి





- అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
- రూ.కోటీ 80 లక్షల నిధులతో అభివృద్ధికి శ్రీకారం
- పెద్ద చెరువు కట్ట ఫెన్సింగ్, క్రీడా ప్రాంగణ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన

నవతెలంగాణ - మీర్ పేట్

అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని, త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 11వ డివిజన్‌లోని పెద్ద చెరువు కట్టకు ఫెన్సింగ్, క్రీడా ప్రాంగణ అభివృద్ధి కోసం ఒక కోటీ 80 లక్షల రూపాయలు నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి పనులు నెలరోజులు లోపల పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని అధికారుల్ని ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత లోపుంచకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. అనంతరం లెనిన్ నగర్ స్మశాన వాటికను సందర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీపులాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, కమిషనర్ జ్ఞానేశ్వర్, స్థానిక కార్పొరేటర్ ధనలక్ష్మి రాజ్ కుమార్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, ఫ్లోర్ లీడర్ భూపాల్ రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, మాజీ ఎంపీపీ సిద్దాల లావణ్య, దిండు భూపేష్ గౌడ్, శీను నాయక్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా మాజీ గ్రంథాలయం డైరెక్టర్ పంతంగి మాధవి తదితరులు పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షుడిని కలిసిన దేప, కేఎల్ఆర్



నవతెలంగాణ -ఎల్బీనగర్

మహేశ్వరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్, నియోజకవర్గం సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డిలు శనివారం పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వచ్చే స్థానిక సంస్థల, పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు పెద్ద పీట వేస్తామని పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలో బూత్ స్థాయిలో కమిటీలు, ఇంచార్జిలు, గ్రామ పార్టీ పెద్దల సమన్వయం, పార్టీలో చేరికలు, కొత్త, పాత వారి మధ్య సమన్వయ కమిటీలను వేసినట్లు కేఎల్ఆర్ చెప్పారు. పార్టీ సహా అనుబంధ కమిటీలను త్వరగా పూర్తి చేసి నాయకత్వాన్ని పల్లె, డివిజన్, మండల, జిల్లా స్థాయిలో బలోపేతం చేయాలని కేఎల్ఆర్ కోరారు.

వనస్థలిపురం క్రాంతి హిల్స్ కాలనీ పరిశీలన



నవతెలంగాణ- ఎల్బీనగర్

వనస్థలిపురం డివిజన్ క్రాంతి హిల్స్ కాలనీలో శనివారం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పర్యటించారు తర్వాత స్థానికులకు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని స్థానికులకు హామీ ఇచ్చారు. తర్వాత క్రాంతి హిల్స్ కాలనీలో మమత నర్సింగ్ స్కూల్ ముందు రోడ్డు కావాలని కాలనీ అధ్యక్షులు బద్దంరాం రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. కాలనీకి లింకు రోడ్లు లేక కాలనీ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డును ఒక ప్లాట్ యజమాని బ్లాక్ చేయడంతో రాక పోకలకు ఇబ్బందిగా ఉందని కాలనీ అధ్యక్షులు బద్దం రాం రెడ్డి ఎమ్మెల్యేకు వివరించారు. 30 సంవత్సరాల నుండి కాలనీ ప్రజలు ఈ రోడ్డు నుండి రాకపోకలు సాగించారని, ప్లాట్ యజమాని తన ప్లాట్ కు కంచె వేయడం వలన రోడ్ బ్లాక్ అయిందని, దీని వలన ప్రజలు అవస్థలు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యేకు చెప్పారు. అంతేకాదు స్కూల్స్, కాలేజీలకు విద్యార్థులు వెళ్లాలన్న ఇబ్బందిగా ఉందని అన్నారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే టౌన్ ప్లానింగ్ అధికారి ప్రతాప్‌కు ఫోన్ ద్వారా ప్లాట్ యజమాని ప్లాట్‌ను పరిశీలించాలని, డాక్యుమెంట్ పరిశీల చేయాలని ఆదేశాలు ఇచ్చారు. స్కూల్ ముందు ఉన్న పార్కుని అభివృద్ధి చేయాలని అదేవిధంగా రోడ్డు మధ్యలో ఉన్న కరెంటు పోల్‌ను తొలగించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్కూల్ ముందు నుండి రోడ్ మార్గాన్ని కల్పించాలని కాలనీవాసులు ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్క్ అభివృద్ధికి త్వరలో ప్రతిపాదన సిద్ధం చేసి పార్కును అభివృద్ధి చేస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. సాధ్యమైనంత వరకు ప్రజలకు సౌకర్యంగా ఉండే విధంగా దారి అవకాశాన్ని కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, వనస్థలిపురం బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు చింతల రవికుమార్, ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, కోశాధికారి మనోహర్, కాలనీ నాయకులు శ్రీనివాస్, నారాయణ లచ్చిరెడ్డి, రాజు, మల్లేశం, రామానుజన్ రెడ్డి, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



కష్టజీవుల కోసం పనిచేస్తున్న 'నవతెలంగాణ'







నవతెలంగాణ-ఎల్బీనగర్

పేదరిక నిర్మూల, సమసమాజ నిర్మాణం, కష్టజీవుల కోసం నవతెలంగాణ పత్రిక పనిచేస్తుందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. శనివారం క్రాంతి హిల్స్ కమిటీ హాల్లో 2025 సంవత్సరం నూతన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో అసమానతలు లేకుండా పేదరికం నిర్మూలన కోసం నవతెలంగాణ పత్రిక నిరంతరం పనిచేస్తుందని కొనియాడారు. నేటి సమాజానికి నవ తెలంగాణ లాంటి పత్రికలు అవసరం అని అన్నారు. కార్మికులు, కష్టజీవులు, ఉద్యోగులు, రైతులు వ్యవసాయ కూలీల హక్కుల కోసం నిరంతరం తన వార్తలు ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారం కోసం పోరాడుతున్న పత్రిక నవ తెలంగాణ అని ప్రశంసించారు. సమాజానికి పత్రికలు ఫోర్త్ ఎస్టేట్‌గా పనిచేస్తున్నాయని అని అన్నారు. సమాజంలో వివిధ వర్గాల ప్రజలు పడుతున్న బాధలను వెలికి తీసి ప్రచురిస్తూ నవతెలంగాణ పత్రిక సమాజానికి ఎనలేని సేవలను అందిస్తుందని గుర్తుచేశారు. కుల నిర్మాణ, ఆర్థిక అసమానతలను తొలగించడం కోసం నవతెలంగాణ పత్రిక పనిచేస్తుందని కొనియాడారు. నవ తెలంగాణ పత్రిక మరింత అభివృద్ధి చెంది సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు చింతల రవికుమార్, క్రాంతిల్స్ కాలనీ అధ్యక్షులు బద్దం రాంరెడ్డి, ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, కోశాధికారి మనోహర్, కాలనీ నాయకులు శ్రీనివాస్, నారాయణ, లచ్చిరెడ్డి, రాజు, మల్లేశం జంగయ్య, కాలనీ మాజీ అధ్యక్షులు యాదిరెడ్డి, నవతెలంగాణ ప్రతినిధులు శేఖర్, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

వేతనాలు పెంచకుంటే సమ్మెకు సిద్ధం



యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్

నవతెలంగాణ - మీర్‌పేట్

మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచకుంటే నిరవధిక సమ్మెకు దిగుతామని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి డి కిషన్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శనివారం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఎదుట కార్మికులతో కలిసి దీక్షకు పూనుకున్నారు. ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, ఎన్ఎమ్ఆర్, ఫిక్స్ ధ్ ఫే, తదితర పద్ధతుల్లో పనిచేస్తున్న మున్సిపల్ సిబ్బందినందరినీ పర్మినెంట్ చేయాలని, రెండవ పిఆర్సిలో కనీస వేతనం రూ.26,000 లుగా నిర్ణయించాలని, ఆలోపు ఆంధ్రప్రదేశ్ లో ఇస్తున్నట్లుగా కనీస వేతనం రూ.21,000 అమలు చేయాలని కోరారు. కేటగిరీల వారీగా వేతనాలు ఇవ్వాలని, ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేసి ఈఎస్ఐ, పీఎఫ్‌లలో జరుగుతున్న అవకతవకలను నివారించాలని కోరారు. కార్మికులందరికీ వారాంతపు సెలవులను, లేబర్ డిపార్ట్మెంట్ ప్రతిపాదించిన జాతీయ సెలవులన్నింటిని కార్మికులందరికీ వర్తింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఇటీవల కాలంలో మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కొత్త కార్మికులకు జీవో ప్రకారం వేతనాలు అమలు చేసి క్రమం తప్పకుండా ప్రతి నెల ఇవ్వాలని, కార్మికుల వయస్సు పైబడిన, అనారోగ్యానికి గురైన, చనిపోయిన కార్మికుల స్థానంలో వారి వారసులకే ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రేపు 48 గంటల పాటు మున్సిపాలిటీల ముందు దీక్షలు, ఈ నెల 6వ తేదీన కలెక్టరేట్ ముట్టడికి కార్మికులంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ బాలాపూర్ మండల కన్వీనర్ శేఖర్ యాదవ్, నాయకులు దాసరి బాబు మున్సిపల్ కార్మికులు భారతమ్మ, అంజూర యాదమ్మ యాదగిరి, నరసింహ పాల్గొన్నారు.

నవతెలంగాణ-తుర్కయంజాల్

మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచకుంటే నిరవధిక సమ్మెకు దిగుతామని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి డి కిషన్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం తుర్కయంజాల్ మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికులతో కలిసి దీక్షకు పూనుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి డి కిషన్ మాట్లాడుతూ కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, ఎన్ఎమ్ఆర్, ఫిక్స్ ధ్ ఫే, తదితర పద్ధతుల్లో పనిచేస్తున్న మున్సిపల్ సిబ్బందినందరినీ పర్మినెంట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు తుర్కయంజాల్ మున్సిపల్ యం సత్యనారాయణ, కార్మికులు శివ, కృష్ణ, మహేష్, వెంకటేష్, భాగ్యమ్మ మంకమ్మ ఎల్లమ్మ, అండాలు, లక్ష్మి ,సులోచన, జంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



మహాత్మా గాంధీ లా కళాశాలలో రక్తదాన శిబిరం



నవతెలంగాణ- ఎల్బీనగర్

కొత్త పేట్‌లోని మహాత్మా గాంధీ లా కళాశాలలో శనివారం నిర్వహించిన మేగా రక్త దాన శిబిరాన్ని న్యాయ మూర్తి పి శ్రీదేవి ప్రారంభించారు. పుల్వా మా దాడిలో మరణించిన సైనికుల జ్ఞాపకార్థం మెగా రక్త దాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు లా కళాశాల చైర్మెన్ గంగుల గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రశాంత సామిల్ గౌడ్ హాసిని సరోజ రక్షిత వాలంటీర్‌గా వివరించారు. ఈ కార్యక్రమంలో లా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'గ్రంథాలయానికి' నూతన భవనం నిర్మించాలి

తెలంగాణ అధ్యయన వేదిక విజ్ఞప్తి

నవతెలంగాణ -ఎల్బీనగర్

శిథిలావస్థలో ఉన్న వనస్థలిపురం శాఖా గ్రంథాలయానికి నూతన భవనాన్ని నిర్మించాలని తెలంగాణ అధ్యయన వేదిక సమన్వయకర్త కట్టా భగవంతరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ అధ్యయన వేదిక ఆధ్వర్యంలో పలువురు సభ్యులు వనస్థలిపురం శాఖా గ్రంథాలయాన్ని శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ వనరుల అభివృద్ధికి గ్రంథాలయాలు జీవనాడులు అని అన్నారు. నూతన ఆలోచనలు అన్వేషణలకు ప్రధాన భూమికలు గ్రంథాలయాలు అని అన్నారు. అలాంటి గ్రంథాలయ భవన నిర్మాణాన్ని తక్షణమే చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న వనస్థలిపురం శాఖా గ్రంథాలయాన్ని 1991లో ఆనాటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి ప్రారంభించారని గుర్తుచేశారు. వనస్థలిపురం శాఖా గ్రంథాలయం నాటి నుండి నేటి వరకు అరకొర వసతులతో రేకుల షెడ్ లో కొనసాగుతుందన్నారు. ఆ శాఖా గ్రంథాలయం ప్రస్తుతం రేకులు పగిలి పోయి, గోడలు నెమ్మటిల్లి అత్యంత దయనీయంగా శిధిలావస్థలో ఉందన్నారు. ఎన్జీవో కాలనీ కోపరేటీవ్ హౌసింగ్ సొసైటీ వారు ఈ శాఖా గ్రంథాలయ నిర్మాణ నిమిత్తం 400 గజాల స్థలం కేటాయించారని తెలిపారు. భవన నిర్మాణానికి ప్రభుత్వం 60 లక్షల రూపాయలు మంజూరు చేసిందన్నారు. ఆనాడు మూడు కాలనీలు మాత్రమే ఉన్న వనస్థలిపురం నేడు 200లకు పైగా ఉన్న కాలనీలలో 20 లక్షల జనాభాతో విస్తరించి ఉంది అన్నారు. అలాగే విద్యా సంస్థలకు కేంద్రంగా నిలిచింది అన్నారు. నేడు పెరిగిన జనాభాకు అనుగుణంగా సకల సౌకర్యాలతో కూడిన సొంత గ్రంథాలయ భవనాన్ని నిర్మించాలని తెలంగాణ అధ్యయన వేదిక తరపున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. శాఖా గ్రంథాలయాన్ని సందర్శించిన వారిలో బీజీఎం రెడ్డి, జగన్మోహన్, ఎం.మల్లయ్య, సాయికుమార్, రఘునందన్ ఉన్నారు.



మలక్‌పేట మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా మహ్మద్ షకీల్





నవతెలంగాణ - దిల్‌సుఖ్‌నగర్

గోడలపై రాతలు రాసుకొని జీవించే షకీల్ జీవిత రాతను కాంగ్రెస్ పార్టీ అనూహ్యంగా మార్చి వేసింది. అత్యంత ప్రతిష్టాత్మకమైన హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీకి మహ్మద్ షకీల్ ను డైరెక్టర్ గా నియమించగా.. ఇటీవలనే ఆయన పదవి ప్రమాణస్వీకారం చేశారు. వాల్ రైటింగ్ ఆర్టిస్ట్‌గా జీవితాన్ని ప్రారంభించిన షకీల్ అనూహ్యంగా హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవి వరించింది. నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన సాధారణ షకీల్ నేడు హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా అంచెలంచెలుగా ఎదిగారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన షకీల్ మలక్‌పేట ప్రాంతంలో గల్లి గల్లీలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారు. గోడలకు కాంగ్రెస్ పార్టీ వాల్ పోస్టర్స్ అంటించడం, కరెంట్ స్తంభాలకు కాంగ్రెస్ పార్టీ జెండాలను కట్టడం ఎన్నికల సమయంలో డోర్ టు డోర్ స్టిక్కర్స్ అంటించడం వంటి పనులను క్షేత్ర స్థాయిలో షకీల్ పని చేశారు అంటే అతిశయోక్తికాదు. కాంగ్రెస్ పార్టీకి క్రమశిక్షణతో కట్టుబడి ఉన్న షకీల్ అధికారంలో ఉన్న లేకున్నా పార్టీకి విధేయుడుగా ఉంటూ ఓల్డ్ మలక్ పేట ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ ఉనికిని చాటుకుంటూ వస్తున్నారు. 2009 శాసనసభ పునర్విభజనలో భాగంగా మలక్ పేట నియోజకవర్గం నుంచి వరుసగా ఎంఐఎం విజయ దుందుభి మోగిస్తుంది. అయినప్పటికీ మహ్మద్ షఖీల్ రాజకీయ రంగంలో ఎన్నో ఒడిదుడుకులను అధిగమించి నేడు హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమితులయ్యారు.

గతంలో గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీకి ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన షకీల్ ప్రస్తుతం.. అదే డివిజన్ కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. రాజకీయ రంగంలో ఉన్న మహ్మద్ షకీల్ సామాజిక సేవా కార్యక్రమాలను కూడా నేటికీ నిరంతరం కొనసాగిస్తున్నారు. కరోనా సమయంలో వేలాదిమందికి అన్నదానాలు చేయడమే కాకుండా నిత్యావసర సరుకులు కూడా సరఫరా చేశారు. ఒక అనాథశ్రమానికి ఒక సంవత్సరం పాటు నెలకు ఐదు వేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయాన్ని మహ్మద్ షఖీల్ అందజేశారు. హైదరాబాద్ మహానగరంలో ఫుట్ పాత్‌లపై నివసించే వృద్ధులకు శీతాకాలంలో వందలాదిమందికి దుప్పట్లు, దుస్తులు పంపిణీ చేశారు. పేద, మధ్య తరగతి మహిళల వివాహ సమయంలో తనకు చేతనైనంత ఆర్థిక సహాయాన్ని అందజేస్తుంటారు. అదే విధంగా మూగ, చెవిటి హాస్టల్ విద్యార్థులకు కనీస అవసరాలు తీర్చడానికి షకీల్ ఎప్పుడూ కూడా ముందుంటారు అనే పేరు స్థానికంగా ఉన్నది. రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల మనోభావాలను గౌరవిస్తూ ఆయా సందర్భాలలో వచ్చే పండుగలు సందర్భంగా నిరుపేదలకు తనకు తోచినంత ఆర్థిక సహాయాన్ని మహ్మద్ షఖీల్ అందజేస్తారు. మార్కెట్ అభివృద్ధితో పాటు రైతులు, వ్యాపారులు, వినియోగదారులు, అధికారులు సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యల్ని దూరం చేయడానికి తన వంతు సహకారం ఉంటుందన్నారు. హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా అవకాశం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చేకొలేకర్ శ్రీనివాస్, హైదరాబాద్ డీసీసీ అధ్యక్షుడు సమీర్‌లకు మహ్మద్ షఖీల్ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.

టీయూటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-హయత్ నగర్

తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీయూటీఎఫ్) డైరీ, క్యాలెండర్‌ను సీఎం ఛాంబర్‌లో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పీసీసీ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌లు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీయూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లచ్చుమల్ల వెంకన్న మాట్లాడుతూ ఉద్యోగులకు రావాల్సిన పీఆర్సీ, పెండింగ్ డీపలు, ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులకు రావాల్సిన జీపీఫ్, గ్రాట్యుటి, తదితర బెనిఫిట్స్ ను వెంటనే ఇవ్వాలని, పాఠశాల మౌలిక వసతులు మెరుగు పరచాలని సీఎంకు విజ్ఞప్తి చేశారు. ఈ ఆవిష్కరణలో పూర్వ అధ్యక్షులు జంగిటి కైలాసం, రాష్ట్ర సహధ్యక్షులు నల్లా శోభారాణి, జాయింట్ సెక్రటరీ రూహి, హైదరాబాద్ జిల్లా గౌరవధ్యక్షురాలు స్నేహ, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎనగందుల శ్రీనివాసు, జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్తలూరి వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

- బహిరంగ ప్రదేశాలలో చెత్తను కాల్చడం నిషేధం
- మున్సిపల్ కమిషనర్ వెంకట్రాం



నవతెలంగాణ-బడంగ్‌పేట్

ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, బహిరంగ ప్రదేశాలలో చెత్తను కాల్చి వేయడం నిషేధించినట్టు జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ బి.వెంకట్రాం తెలిపారు. శనివారం మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపల్ ప్రజలు బహిరంగ ప్రదేశాలలో చెత్త కాల్చివేస్తే రూ.5వేల రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ బి. వెంకట్రామ్, మున్సిపల్ చైర్మెన్ అబ్దుల్లా బిన్ హమ్మద్ సాదిలు తెలిపారు. ప్రభుత్వ ఆదేశం మేరకు ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. మున్సిపల్ సిబ్బంది నిరంతరం రోడ్లు, డ్రైనేజీలను శుభ్రం చేసి ప్రజల ఆరోగ్య సంరక్షణకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి తెలంగాణ ప్రభుత్వ గోడ పత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఖాజా మైనోద్దీన్, పర్యావరణ అధికారి ఎం. శ్రీనివాస్, సిబ్బంది త్రివేణి, బాలమణి తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-హయత్‌నగర్

ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డిలు శనివారం హయత్‌నగర్ డివిజన్‌లోని నిత్య హోమ్స్‌లో పర్యటించి.. కాలనీలోని సమస్యలను తెలుసుకున్నారు. అదేవిధంగా కాలనీవాసులు సొంత నిధులతో నిర్మించుకున్న తాగు నీటి పైప్ లైన్‌ను పరిశీలించారు. వారివెంట డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు గంగాని శ్రీను, కాలనీ అధ్యక్షులు సత్యనారాయణ, కాలనీ కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, సుధాకర్, ప్రదీప్ రెడ్డి, అనిల్ కుమార్ కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

పేదవారికి దుప్పట్లు పంపిణీ



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

హెరో హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా ప్రతినిధులు ఉదయ్, శంకర్, నరేష్‌ల ఆధ్వర్యంలో శనివారం మౌలాలిలోని జెడ్టీసీ ప్రాంతంలోని పేదవారికి దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ అధ్యక్షులు మోమిన్ భాష మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ఆలోచిస్తూ మనకు ఉన్నదాంట్లో కొంతైనా పేదవారికి సహాయం చేసి, వారికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా చైర్మన్ కేఎల్ నారాయణరెడ్డి, సభ్యులు సంగీత, గంగ, చైనా రాణి, గౌసియా, చైతన్య, అంకుష్, ఆళ్ల రమేష్, రాజారావు, రవికాంత్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో 'నవతెలంగాణ'ది ప్రత్యేక పాత్ర



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో నవతెలంగాణ దినపత్రిక ది ప్రత్యేక పాత్ర అని నెక్స్ రిహబిలేషన్ సెంటర్ ఫౌండర్ ఎంఎస్ మూర్తి, డైరెక్టర్ ఎంఎస్ ప్రసూనలు అన్నారు. శనివారం మల్కాజిగిరి డివిజన్ సఫిల్‌గూడలోని నెక్స్ రిహబిలేషన్ సెంటర్ ఫౌండర్, డైరెక్టర్‌ల చేతుల మీదుగా నవతెలంగాణ-2025 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు విభిన్న కథనాలు రాస్తూ, దినదిన అభివృద్ధి చెందాలని కోరారు. ఈ సందర్భంగా నవతెలంగాణ యాజమాన్యానికి, సిబ్బందికి, విలేకరులకు, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మల్కాజిగిరి ఏడీవీటీ జహంగీర్, సర్కులేషన్ సిబ్బంది కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మర్రి రాజశేఖర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ సునీత రాము యాదవ్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ సమక్షంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నూతన సంవత్సరంలో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరారు. గౌతమ్‌నగర్ డివిజన్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ తన సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాము యాదవ్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి పేదలకు ఎంతో మేలు



- కార్పొరేటర్ మునిగాల సతీష్ కుమార్
- రూ. 34వేల చెక్కు అందజేత

నవతెలంగాణ - జవహర్ నగర్

సీఎం సహాయ నిధి ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని కార్పొరేటర్ మునిగాల సతీష్ కుమార్ అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ 12వ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన దున్నపోతుల అయిలమ్మ పెరాలసిస్‌తో బాధపడుతూ కార్పొరేటర్ సతీష్ కుమార్, శాసనసభ్యులు మల్లారెడ్డి సహకారంతో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఆమెకు మంజూరైన రూ.34వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శనివారం కార్పొరేటర్ తన కార్యాలయంలో బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. డివిజన్ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ దున్నపోతుల యాదగిరి, మహిళా అధ్యక్షురాలు విజయ, యూత్ వైస్ ప్రెసిడెంట్ బాబు, పాల్గొన్నారు.

నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-ఉప్పల్

నమ్మిన సిద్ధాంతం కోసం నిష్పక్షపాతంగా వ్యవహరిస్తున్న ఏకైక దినపత్రిక నవతెలంగాణ దినపత్రిక అని, రాజకీయాలకతీతంగా ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న పత్రిక నవతెలంగాణ అని చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ముదిరాజ్ అన్నారు. 2025 నూతన నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆమె వార్డు కార్యాలయంలో ఉప్పల్ విలేఖరి గుత్తి శేఖర్, ఏడీవీటీ ఇన్‌చార్జి గోపితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజల సమస్యలపై నిత్యం స్పందిస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తుందన్నారు. చిల్కానగర్ డివిజన్‌లో జరిగిన అభివృద్ధిని ప్రజల తెలుపుతూ ప్రజల అభిమానాన్ని చురగొన్నదని చెప్పారు. పోటీ ప్రపంచంలో తనదైన ముద్ర వేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్న ఏకైక దినపత్రిక నవతెలంగాణ అని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్, జగన్, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ పీహెచ్‌సీలో మౌలిక వసతులు కల్పిస్తాం




- కార్పొరేటర్ బన్నాల గీత

నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. శనివారం కార్పొరేటర్ అధ్యక్షతన ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆస్పత్రి అభివృద్ధికి ప్రభుత్వం రూ.30వేలు కేటాయించిందన్నారు. ఆ నిధులను ఆస్పత్రి అభివృద్ధికి ఖర్చు చేస్తామన్నారు. గతంలో లేబర్ రూమ్ మెయిన్ డోర్ బాగు చేశామన్నారు. పేషంట్లకు నూతన బెడ్లు ఏర్పాటు చేశామని తెలిపారు. బోర్ మోటర్, ఫ్యాన్లు రిపేర్లు చేశామన్నారు. ఈసారి పీహెచ్‌సీకి ఇంటీరియర్ వాల్ పెయింటింగ్, వాష్ బేసిన్, ఫ్యాన్లు, లైట్లు మార్చాలని తీర్మానం చేశామన్నారు. ఇంకా ఏమైన అవసరాలు ఉంటే వాటిని పరిష్కరిస్తామని కార్పొరేటర్ గీత భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సౌశీల్య రాణి, డాక్టర్ సంధ్యారాణి, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

పరమేశ్వర్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నేతలు



నవతెలంగాణ-కాప్రా

కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డిని కాప్రా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొబ్బరినూరి నాగ శేషు, ఏఎంసీ మాజీ డైరెక్టర్ కొబ్బరినూరి నాగరాజు, తోటకూర శ్రీకాంత్ రాజన్, మురళీ, అల్లం శంకర్ యాదవ్, జ్యోతి, లక్ష్మిలు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ప్రభుత్వ సమాచారం బ్రెయిలీ లిపిలో అందుబాటులో ఉంచాలి

- ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్షుడు కే. వెంకట్
- ఘనంగా లూయిస్ బ్రెయిలి 216వ జయంతి



నవతెలంగాణ-కాప్రా

ప్రభుత్వ సమాచారం బ్రెయిలి లిపిలో అందుబాటులో ఉంచాలని ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్షుడు కే. వెంకట్ అన్నారు. లూయిస్ బ్రెయిలి 216వ జయంతి ని కమలా నగర్ భాస్కరరావు భవనంలో ఎన్‌పీఆర్‌డీ జిల్లా అధ్యక్షుడు కె.చంద్రమోహన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్షుడు కే. వెంకట్ హాజరై లూయిస్ బ్రెయిలి చిత్ర పటానికి పూల మాల వేశారు. కల్పన నీరాజారెడ్డి, కార్యదర్శి కె.నాగలక్ష్మి కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా కే.వెంకట్ మాట్లాడుతూ లూయిస్ బ్రేయిలీ 1809 జనవరి 4న పారిస్ దగ్గరలోని "క్రూవే" గ్రామంలో మోనిక్ బ్రెయిలీ, సైమన్ రెనె బ్రెయిలీ దంపతులకు జన్మించారని అన్నారు. బాల్యంలో రెండు కండ్లు కోల్పోయి అంధుడిగా మారాడని తెలిపారు. పారిస్‌లో 1784లో వాలెంటైన్ హ్యూ ప్రారంభించిన అంధుల పాఠశాలలో బ్రెయిలి చదువుకున్నారని చెప్పారు. ప్రపంచ జనాభాలో మూడింటా రెండు వంతుల మంది అంధులు అభివృద్ధి చెందిన దేశాల్లో నివసిస్తున్నారని అన్నారు. మన దేశంలో 15 మిలియన్ల మంది అంధులున్నారని, మరో 70 మిలియన్ల మంది ఏదో ఒక రకమైన దృష్టిలోపం కలిగి ఉన్నారు. వీరిలో 0.24 మిలియన్ల మంది అంధులు విద్యార్థులు ఉన్నారని తెలిపారు. 18 ఏండ్ల కంటే తక్కువ వయస్సున్న పిల్లలలో 6.8 శాతం కంటి సమస్యతో బాధ పడుతున్నారని చెప్పారు. దేశంలో 9 రాష్ట్రాలలో అంధుల 60 శాతం మంది అబ్బాయిలు, బాలికలు 40 శాతం అమ్మాయిలు మాత్రమే పాఠశాలకు వెళ్తున్నారని తెలిపారు. రెటీన క్షీనతతో 16.7 శాతం మంది పూర్తిగా కంటి చూపు కోల్పోతున్నారని చెప్పారు. 1976లో ఏర్పాటు చేసిన అంధత్వ నియంత్ర కార్యక్రమం ప్రకారం 2025 నాటికి అంధత్వాన్ని 0.25 శాతానికి తగ్గించాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నదని, కానీ అది సాధ్యం కాలేదన్నారు. ప్రతి ఏటా ఏప్రిల్ 1-7 వరకు దేశవ్యాప్తంగా అంధత్వ నివారణ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. 2021-22 పాలకులకు అంధత్వ నిర్మూలన పట్ల వారికున్న చిత్తశుద్ధి ఏ పాటిదో అర్థం అవుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంధుల కోసం ప్రత్యేకంగా విద్యాసంస్థలు ఏర్పాటు చేయాలన్నారు. సామూహిక ప్రాంతాల్లో బ్రెయిలీ లిపిని అందుబాటులో ఉంచాలన్నారు. అంధత్వం కలిగిన వారికి పౌష్టిక ఆహారం అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అన్ని రంగాలలో సమాన అవకాశలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు షేన్ బేగం, సుల్తాన్ రమేష్, వెంకటయ్య నాయకులు ఈశ్వర్ బుచ్చమ్మ, భాను , నాయుడు శ్రీనివాస్ రమేష్, రాజు, రజిత తదితరులు పాల్గొన్నారు.

ఆటలతో మానసికోల్లాసం..దేహదారుఢ్యం

- బీఎంఆర్ఎస్ పాఠశాలలో కబడ్డీ పోటీలు ప్రారంభించిన మేయర్ అజయ్ యాదవ్



నవతెలంగాణ-బోడుప్పల్

క్రీడలతో విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం, శరీరదారుఢ్యం బలపడుతుందని బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు. శనివారం బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని బీఎంఆర్ఎస్ పాఠశాలలో కబడ్డీ ప్రీమియర్ లీగ్ పోటీలను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిల్లలకు చిన్న నాటి నుండే చదువుతోపాటు క్రీడలలోనూ ఆసక్తి కలిగించేలా పాఠశాల వాతావరణం ఉండాలని సూచించారు. ఆటల వలన విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం పెరుగుతుందన్నారు. దేహదారుఢ్యం బలపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కొత్త లక్ష్మీగౌడ్, బింగి జంగయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త కిషోర్‌గౌడ్, బీఎంఆర్ఎస్ కరస్పాండెంట్ జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుషాయిగూడ పోలీస్ స్టేషన్‌ను సీపీ ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-కాప్రా

రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు కుషాయిగూడ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లో పలు విభాగాలను సమీక్షించిన ఆయన కేసుల దర్యాప్తు పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలీసుల పనితీరును పర్యవేక్షించిన సీపీ ప్రజలకు మెరుగైన సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సిబ్బందికి లభిస్తున్న సౌకర్యాలపై సమీక్షించారు. పోలీస్ వ్యవస్థలో పారదర్శకత, బాధ్యతను పెంపొందించడానికి ఇటువంటి ఆకస్మిక తనిఖీలు చాలా కీలకమని సీపీ సుధీర్ బాబు ఈ సందర్భంగా తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టడం పోలీసు శాఖ ప్రధాన లక్ష్యం అన్నారు.

ప్రియుడితో కలిసి మరో ప్రియుడి హత్య

- వివాహేతర సంబంధమే హత్యకు దారితీసిందా?
- పోలీసులు అదుపులో ప్రియుడు, ప్రియురాలు



నవతెలంగాణ-బోడుప్పల్

ప్రియుడితో కలిసి మరో ప్రియుడిని దారుణంగా హత్య చేసిన సంఘటన మేడిపల్లి పీఎస్ పరిధిలో శనివారం తెల్లవారుజామున చోటు చేసుకున్నది. మేడిపల్లి సీఐ ఆర్.గోవింద్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మేడిపల్లి పీఎస్ పీర్జాదిగూడ మల్లికార్జున నగర్‌లోని అనురాగ్‌రెడ్డి వర్కింగ్ బాయ్స్ హాస్టల్‌లో ఒక యువకుడు హత్య చేయబడ్డాడనే సమాచారంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతుడు బండ్లగుడెం గ్రామం, లింగాల గణపురం మండలం, జనగామ జిల్లా కు చెందిన అనిరెడ్డి మహేందర్ రెడ్డి(36) అనే క్యాబ్ డ్రైవర్‌గా గుర్తించారు. అనుమానాస్పద హత్యగా భావించిన పోలీసులు హత్య జరిగిన స్థలాన్ని పరిశీలించిన అనంతరం అదే హాస్టల్‌లో ఉన్న నిర్వాహకురాలు, మరో యువకుడు కలిసి హత్య చేసినట్లుగా భావించి వారిని అదుపులోకి తీసుకున్నారు.

వివాహేతర సంబంధమే హత్యకు కారణమా?

కాగా మహేందర్ రెడ్డి ప్రయివేటు క్యాబ్ డ్రైవర్, అప్పుడప్పుడు తాత్కాలిక డ్రైవర్‌గా కుడా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గతంలో ఇదే హాస్టల్‌లో ఉండేవాడని అప్పుడే హాస్టల్‌లో ఒక మహిళతో పరిచయమై అది వివాహేతర సంబంధానికి దారి తీసింది. అనంతరం అదే మహిళ అదే హాస్టల్‌లో ఉంటున్న మరో యువకుడితో సన్నిహితంగా ఉండడం చూసిన మహేందర్‌రెడ్డి సదరు మహిళతో గొడవపడ్డాడు. ఈ విషయంపై గతంలో మేడిపల్లి పీఎస్‌లో మహేందర్ రెడ్డిపై ఫిర్యాదు కూడా చేశారని తెలిసింది. అప్పటి నుండి మహేందర్‌రెడ్డి హాస్టల్ ఖాళీ చేసి వేరే చోట ఉంటున్నాడు. శుక్రవారం సాయంత్రం ఈ ప్రాంతానికి వచ్చిన మహేందర్ రెడ్డికి సదరు మహిళ ఫోన్ చేసి హాస్టల్‌కు రమ్మని ఫోన్ చేయగా మృతుడు హాస్టల్‌కు వెళ్ళినట్లు తెలుస్తోంది. హాస్టల్‌కు వెళ్లాక ముగ్గురి మధ్య జరిగిన ఘర్షణ హత్యకు దారి తీసినట్లు తెలుస్తోంది. హత్య జరిగిన ప్రదేశంలో ఉన్న ఆధారాలను పోలీసు క్లూసు టీం సేకరించింది. హత్యకు ఉపయోగించిన వంట సామాన్లు, కత్తి, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు జరుపుతున్నారు.

ప్రజాగొంతుక నవతెలంగాణ పత్రిక

- నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి



నవతెలంగాణ-కీసర

ప్రజల పక్షాన పోరాడే ప్రజాగొంతుక నవతెలంగాణ పత్రిక అని, ప్రజలందరూ ఆ పత్రికను ఆదరించాలని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. శనివారం నాగారం మున్సిపల్ కార్యాలయంలో నవతెలంగాణ పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం చైర్మెన్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను వార్తల రూపంలో రాస్తున్న నవతెలంగాణ పత్రికను ప్రజలు మరింత ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ కీసర విలేకరి బందెలా యాదగిరి, నవతెలంగాణ సిబ్బంది గిరి, మున్సిపల్ వైస్ చైర్మెన్ బి.మల్లేష్ యాదవ్, కౌన్సిలర్ కౌకుంట్ల అనంత్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గూడూరు ఆంజనేయులు గౌడ్, వరకాల పెంటయ్య గౌడ్, అన్నంరాజు శ్రీనివాస్, బందెలా పరమేష్ , మీసాల భాస్కర్ ,మంచాల నర్సింగ్ రావు , బీజేపీ నాయకులు జూపల్లి నరేష్ , జంగారెడ్డి ,కౌకుంట్ల రాహుల్ రెడ్డి ,వమాన్ ,మంచాల మహేందర్ ,పొడువల్ల రవీందర్ ,



ఆయుర్వేదంతోనే మంచి ఆరోగ్యం : ముల్లి పావనీ



నవతెలంగాణ-ఘట్కేసర్

ఆయుర్వేదంతోనే ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం సిద్ధిస్తుందని ఘట్కేసర్ మున్సిపల్ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని మాధవరెడ్డి బ్రిడ్జి సమీపం వద్ద శనివారం ఏర్పాటు చేసిన అగస్త్య ట్రెడిషనల్ క్యూర్ కేంద్రంలో దశమృత నిర్గుండి కషాయం ఉచిత పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరోనా నివారణ మందు కనిపెట్టిన ఆనందయ్య ఘట్కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్‌లు పాల్గొని మాట్లాడారు. కరోనా మందు కనిపెట్టిన ఆయుర్వేద పారంపర్య వైద్యుడు ఆనందయ్య లాంటివారు పట్టణ కేంద్రంలో ఆయుర్వేద వైద్య సేవలు అందించడానికి ముందుకు రావడం ఎంతో సంతోషకరమని అన్నారు. ఆయుర్వేద వైద్యంతో ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం సిద్ధించడం కోసం ప్రతి ఆదివారం ఉచితంగా పంపిణీ చేసే దశమృత నిర్గుండి కషాయం తయారు చేసిన సింహాచలం లక్ష్మణస్వామిని అభినందించారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా సేవలు అందించాలని అగస్త్య ట్రెడిషనల్ క్యూ కేంద్రం వ్యవస్థాపకులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మల్లేష్, కాంగ్రెస్ నాయకుడు ముల్లి జంగయ్య యాదవ్, ఆయుర్వేద విశ్రాంత ఆచార్యులు, డాక్టర్ పంతులు రఘుపతి, ట్రెడిషనల్ క్యూర్ వ్యవస్థాపకుడు నల్లబోతు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు



- ఇరుముడి కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్

నవతెలంగాణ -పోచారం

పోచారం మున్సిపల్ పరిధిలోని కొర్రెముల, చౌదరిగూడ స్వాములు స్థానిక దేవాలయంలో శనివారం ఇరుముడి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డిలు అయ్యప్ప స్వాములతో కలిసి పూజలో పాల్గొన్నారు. అనంతరం స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. వారికి పండితులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు శబరిమలై బయలుదేరిన స్వాములకు ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు,వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసిన కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, బొగ్గు, గనులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని శనివారం నేరేడ్‌మెట్ డివిజన్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి ఇటీవల బిజెపి పార్టీ లో చేరిన సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావుతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. కిషన్ రెడ్డి కార్పొరేటర్‌ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపుతూ, నిత్యం ప్రజల్లో ఉంటూ, వారి సమస్యలను పరిష్కరిస్తూ, బీజేపీ మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని సూచించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ్ రెడ్డి, శ్యామ్, రమేష్, అకారం సాయి, ఆల్బర్ట్, తదితరు లు పాల్గొన్నారు.

కిష్టాపూర్ నుంచి మేడ్చల్‌కు వచ్చే వాహనాల దారి మళ్లింపు



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ పట్టణంలోని జాతీయ రహదారి 44పై ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు జోరుగా కొనసాగుతున్నాయి. కాగా ఆర్టీసీ బస్సు డిపో సమీపంలో ఏర్పాటు చేయనున్న పిల్లర్ కారణంగా కిష్టపూర్ నుండి మేడ్చల్‌కు వచ్చే వాహనాలను న్యూ లిటిల్ లిల్లి స్కూల్ వద్ద దారి మళ్లిస్తున్నట్లు ట్రాఫిక్ ఏసీపీ వెంకట్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ హనుమాన్ గౌడ్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఈ దారిలో వచ్చే వాహనాలకు వారం పాటు అంతరాయం ఏర్పడుతుందని చెప్పారు. కిష్టాపూర్‌కు వెళ్లేవారు ఆదిత్య హాస్పిటల్, ఆపిల్ కిడ్స్ రోడ్ల గుండా వెళ్లాలని సూచించారు.

అభివృద్ధికి నిధులు ఇచ్చి సహకరించండి

- నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్



నవతెలంగాణ - చర్లపల్లి

అభివృద్ధికి నిధులు కేటాయించాలని జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ను కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ కోరారు. శనివారం నాచారం డివిజన్‌లోని పలు సమస్యలపై ఎల్‌బీ నగర్ జోనల్ కమిషనర్‌ను కలిసి సమస్యలపై చర్చించారు.

సిమెంటు రోడ్డు పనులు..

నాచారం పాత గ్రామంలో నిర్మిస్తున్న సిమెంటు రోడ్డు పనులు ఇంకా కొంతమేర నిలిచిపోవడం జరిగిందని, తక్షణమే మిగతా సిమెంటు రోడ్డులకు నిధులు మంజూరు చేయాలని కమిషనర్‌ను కోరారు. హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువు పటేల్ కుంట చెరువులలో గుర్రపు డెక్క తిరిగి విపరీతంగా చేరిందని, దీనివల్ల నాచారం ప్రజలు దోమలతో ఇబ్బందులు పడుతున్నారని జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. పటేల్ కుంట చెరువు హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువులపై వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలన్నారు. వీధి దీపాలు లేక చాలా ప్రాంతాలు చీకటిగా ఉంటుందని జోనల్ కమిషనర్ దృష్టికి కార్పొరేటర్ తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జన్ శేఖర్ కట్ట బుచ్చన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



నూతన సంవత్సరం సందర్భంగా శనివారం సీఎం రేవంత్ రెడ్డిని, రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డిని పొన్నాల మాజీ ఉప సర్పంచ్, శామీర్ పేట్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దం రమేష్ వారి వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే శామీర్ పేట వరకు మెట్రో రైలు మంజూరు చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.నవతెలంగాణ,శామీర్‌పేట్



ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మేడ్చల్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేత రాజు దంపతులు. -నవతెలంగాణ - జవహర్ నగర్



ఈ నెల 6 వ తేదీన ప్రారంభించే చర్లపల్లి న్యూ టెర్మినల్ ప్రారంభోత్సవానికి రావాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని ఆహ్వానిస్తున్న రైల్వే అధికారులు. -నవతెలంగాణ,కాప్రా



రాచకొండ అడిషనల్ డీసీపీగా బాధ్యతలు స్వీకరించిన వెంకటరమణను రాచకొండ కమిషనరేట్ పరిధిలోని ఏసీపీ ఆఫీసులో ఏసీపీ తాళ్లపల్లి మహేష్, జవహర్‌నగర్ సీఐ సైదయ్య, కుషాయిగూడ సీఐ అంజయ్య, కీసర సీఐ వెంకటయ్య, జవహర్ నగర్ క్రైమ్ సీఐ శ్రీనివాస్, చర్లపల్లి సీఐ రవికుమార్, మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. -నవతెలంగాణ,కాప్రా

ఖాజా పటేల్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

బాలాజీ నగర్ డివిజన్ అంజయ్య నగర్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఖాజా పటేల్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శనివారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. అనంతరం అతని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబురావు, డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, మున్నాభాయ్, కన్నయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ని ఆయన నివాసంలో, కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, తమ్మినేని ప్రవీణ్ కుమార్, మొయినుద్దీన్, కూకట్‌పల్లి ఏఎంసీ డైరెక్టర్ నరసింహ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహేష్ గౌడ్, సుంకన్న యువజన కాంగ్రెస్ సెక్రటరీ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కూకట్‌పల్లి

సావిత్రి బాయి పూలే ఆశయాలను
నేటి తరం ముందుకు తీసుకెళ్లాలి



నవతెలంగాణ-కూకట్‌పల్లి

మహిళల అభ్యున్నతి కోసం, వారి విద్యాభివృద్ధి కోసం, అహర్నిశలు కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని సీఐటీయూ మండల కమిటీ నాయకులు అన్నారు. సీఐటీయూ అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం కూకట్‌పల్లి మండల కమిటీ నాయకుల ఆధ్వర్యంలో.. శనివారం సావిత్రి బాయి పూలే 195వ జయంతి సందర్భంగా.. హనుమాన్ నగర్, మూసాపేట్ రాఘవేంద్ర నగర్ కాలనీలలో జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ మండల కమిటీ నాయకులు ఎం.నరసింహ, మహిళా సంఘం నాయకురాలు గంగాదేవి, నాగమణి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రపంచంలో మహిళా విద్య, ఉద్యమ, సిద్ధాంతకర్త భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు, చదువుల తల్లి సావిత్రి బాయి పూలే అని కొనియాడారు. స్త్రీలకు, విద్యాబుద్ధులు చెప్పడానికి తన భర్త సహకారంతో.. మహాత్మ జ్యోతిరావు పూలేతో కలసి,1848లో మొట్టమొదటి పాఠశాల ప్రారంభించిందన్నారు. మహిళలకు శూద్రులకు అందరికీ విద్యాబుద్ధులు నేర్పించారని తెలిపారు. విద్యా ఉద్యమం ప్రారంభించిన దేశంలో, మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా పేరు గడించారని అన్నారు. అసత్యంతో నిర్మాణమైన సమాజ వ్యవస్థలో, సత్యాన్ని శోధించడానికి 1873లో తన భర్త మహాత్మా జ్యోతిరావు పూలేతో కలిసి, సత్యశోధ సమాజాన్ని ప్రారంభించి.. బాల్య వివాలకు, మూఢనమ్మకాలకు, సతీ సహగమనానికి వ్యతిరేకంగా, వితంతు పునర్వివాహాలకు కొరకు అసమాన బ్రాహ్మణిజ వ్యవస్థకు వ్యతిరేకంగా.. బలమైన ఉద్యమం నడిపారని తెలిపారు. కావున సావిత్రి బాయ్ జ్యోతిరావు పూలే ఆశయాలను, నేటి తరం మహిళలు, యువతీ, యువకులు, కార్మికులు ప్రజలందరూ, ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదమ్మ, భాగ్యమ్మ, లలిత, శారద, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

ప్రగతినగర్‌లో ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి ఉత్సవాలు..

దుండిగల్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్‌లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో.. ప్రగతి నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిభాయి పూలే జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక డివిజన్ కార్పొరేటర్ మాధవి, ఆత్మీయ అతిథి మండల విద్యాధికారి రామకృష్ణ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చెన్నయ్య, జెవివి రాష్ట్ర నాయకుల కె.శంకరావు, జిల్లా నాయకులు సిహెచ్ మల్లయ్య చారి, మహిళా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయ్ పూలే పేద ప్రజలకు అండగా నిలిచి ఎన్నో సేవలు అందించారని తెలిపారు. ఆమె జయంతికి అధికారికంగా మహిళా దినోత్సవం ప్రకటించి జరపాలని జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో.. నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. ఎట్టకేలకు ప్రభుత్వం అధికారికంగా జీవో జారీ చేసినందుకు జనవిజ్ఞాన వేదిక హర్షం వ్యక్తం చేసినట్లు తెలిపారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న అతిథులకు ఉపాధ్యాయులకు జెవివి పుస్తకములు బహుమతిగా ఇవ్వటం జరిగింది.



బాలానగర్ : కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని శోభన సెంటర్‌లోని పూలే, బాబా సాహెబ్ డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మట్టి ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో.. పలువురు నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ నేపథ్యంలో.. మహిళా సాధికారత కోసం, ప్రతి మహిళకు చదువుకోవాలని ఆసక్తిని కల్పించిన సావిత్రిబాయి పూలే మహిళల కోసం చేసిన త్యాగం మరువలేనిదని కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సావిత్రిభాయి పూలే జన్మదినాన్ని ఉపాధ్యా య దినోత్సవంగా ప్రకటించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతగా.. శనివారం బాలానగర్‌లోని శోభన బస్టాండ్ ఆవరణలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో.. పాలాభిషేకం నిర్వహించారు. ఈ సంద ర్భంగా.. బండి రమేష్ మాట్లాడుతూ మహిళలంటే చులకన భావం, గౌరవం లేని నాటి రోజుల్లోనే దళిత, బీసీతో పాటు ఉన్నత వర్గాల మహిళలకు సైతం విద్యను అందించడానికి కృషి చేసిందన్నారు. సావిత్రిభాయి పూలే నిజంగా దేశం గర్వించదగ్గ మహిళల్లో ఒకరన్నారు. ఆమె జన్మదిన రోజున మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డికి, బండి రమేష్ మహిళా ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ పాల్గొన్నారు.





నవతెలంగాణ తెలుగు దినపత్రిక (2025) నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి మగ్దూం నగర్‌లోని కార్పొరేటర్ కార్యాలయ ఆవరణలో బీఆర్ఎస్ యువ నాయకులు కొలుకుల జైహింద్, నవతెలంగాణ సీనియర్ రిపోర్టర్ ఎస్.నరేందర్ రాజు, బీఆర్ఎస్ నాయకులు రాయి విగ్నేష్, ఈదుల నరేష్ తదితరులు ఆవిష్కరించారు.

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



నూతన సంవత్సరం సందర్భంగా.. తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డిలను శనివారం కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలను హనుమంత రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డిని కలిశారు.

నవతెలంగాణ-దుండిగల్



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏనుగుల మధుసూదన్ రెడ్డి తల్లి దశదినకర్మ కార్యక్రమంలోకుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుండిగల్



ధనుర్మాసం సందర్భంగా భరత్ నగర్ కాలనీ హరిహర క్షేత్రంలో, శ్రీ వెంకటేశ్వర స్వామికి లక్ష తులసి అర్చన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-కూకట్‌పల్లి

సాధనతో మొదటి ప్రయత్నంలో సివిల్స్ సాధ్యం..

- **చీఫ్ మెంటర్ భవాని శంకర్**

నవతెలంగాణ-సిటీబ్యూరో

విద్యార్థులు సాధన చేస్తే మొదటి ప్రయత్నంలోనే సివిల్స్ సాధించడం అంతా కష్టమేమీ కాదని 21వ సెంచరీ ఐఏఎస్ అకాడమీ చీఫ్ మెంటార్ డాక్టర్ భవాని శంకర్ అన్నారు.. శనివారం ఉప్పల్ లోని లిటిల్ ఫ్లవర్ జూనియర్ కళాశాలలో 21వ సెంచరీ ఐఏఎస్ అకాడమీ, వింగ్స్ మీడియా, జీ5 మీడియా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అందరూ అనుకునే విధంగా సివిల్ సర్వీసెస్ అంత కష్టమేమీ కాదని ఒక క్రమ పద్ధతిలో ప్రణాళిక వేసుకొని చదివితే అనుకున్న లక్ష్యాలను సాధించడం సులభతరం అవుతుందని అన్నారు. దానికి ఉదాహరణగా గతంలో సివిల్ సర్వీసెస్ పరీక్షలకు సంబంధించిన పేపర్లలో వచ్చిన ప్రశ్నలను ఆధారంగా ఎంతో సులభతరంగా అర్థం అవుతుందని విద్యార్థులకు సూచించారు. సివిల్ సర్వీసెస్ కి ఏ విధంగా ప్రిపేర్ కావాలి ఎన్ని స్టేజిలలో ఉంటుంది దానికి కావలసినటువంటి సమాచారాన్ని విద్యార్థులకు అందించారు. ప్రతి విద్యార్థి నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని వారికి కావలసినటువంటి సమాచారాన్ని సేకరించుకుంటే ఇతర పరీక్షల కంటే సులభంగా సివిల్స్‌కు చేరువ కావచ్చని సూచించారు. అనంతరం 21 సెంచరీ ఐఏఎస్ అకాడమీ రాసిన పుస్తకాలను ఓపెన్ చేసి లైబ్రరీకి అందజేశారు. అవగాహనలో భాగంగా విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ఆయన వివరణ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బ్రదర్ అరుణ్ ప్రకాష్, వైస్ ప్రిన్సిపల్ సాధన శ్రీవత్సవ, అధ్యాపకులు వరుణ్ ,వాసవి, వేణుగోపాల్, దీపిక వింగ్స్ మీడియా తరుపున గిరి ప్రకాష్, గణేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు శుభాకాంక్షల వెల్లువ..



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యం వద్ద శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, మహిళా ప్రజాప్రతినిధులు, నాయకులు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్‌ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు పలు శుభకార్యాలు ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికలు అందజేశారు. అనంతరం 125 - గాజులరామారం డివిజన్ దేవేందర్ నగర్ బతుకమ్మ బండకు చెందిన "షాలోమ్ ట్రూత్ మినిస్ట్రీస్", "బైబిల్ మిషన్"వారి నూతన సంవత్సర - 2025 క్యాలెండర్‌ను కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, బిషప్ థామస్, కుత్బుల్లాపూర్ కాన్స్టిట్యూటెన్సీ పాస్టర్స్ అసోసియేషన్ కోర్ కమిటీ అధ్యక్షులు చిట్టిబాబు, ప్రధాన కార్యదర్శి సైమన్, వైస్ ప్రెసిడెంట్ యేసు పాల్, ట్రెజరర్ థామస్, మెంబర్స్ విల్సన్ వీరయ్య, సంజీవ్, పాస్టర్ సుగుణ్ రావు, బ్రదర్ మనీ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన : శమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్..



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ని శనివారం బి.ఆర్.టి.యు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ కలిసి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకుడు మిత్రబృందం అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ పాల్గొన్నారు.

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ..

జగద్గిరిగుట్ట: జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి శ్రీవారి ఆలయ ప్రాంగణంలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను (2025) కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై.. స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో నూతన సంవత్సరంలో ప్రజలందరూ అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మెన్ వేణు యాదవ్, నాయకులు బ్రహ్మానంద చారి, నర్సింహ ముదిరాజ్, విఠల్, మక్సూద్అలీ, ప్రకాష్, మనోజ్, జయకృష్ణ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్
కార్యాలయ నిర్మాణానికి స్థలం కేటాయించండి

- రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు
- ఎమ్మెల్యే కేపీ.వివేకానందకు వినతి పత్రం అందజేత



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాకు చెందిన రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మేడ్చల్ జిల్లా రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ కార్యాలయ నిర్మాణానికి ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... వయసు రీత్యా ప్రభుత్వ నియమ నిబంధనలకు మాత్రమే మీరు రిటైర్డ్ ఆఫీసర్స్ అని, మీ సేవలు సమాజానికి ఎల్లప్పుడూ అవసరమన్నారు. మీ అనుభవం సమాజశ్రేయస్సుకు ఉపయోగపడాలని అన్నారు. రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయానికి స్థల కేటాయింపులో నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు భృంగి గోవర్ధన్, ఉపాధ్యక్షులు బి.శ్రీధర్ రావు, జాయింట్ సెక్రెటరీలు పి.సాంబశివరావు, సిహెచ్. సుబ్బారావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు మాల కొండయ్య, వాజీర్ అలీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు వేతనం రూ.26,000 ఇవ్వాలి..



- సీఐటీయూ జిల్లా నాయకులు ఎం.చంద్రశేఖర్

నవతెలంగాణ-దుండిగల్

మున్సిపల్ కార్మికుల సమస్యలు ఎన్నిసార్లు విన్నవించిన అపరిష్కృతంగా ఉన్నాయని వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకులు ఎం. చంద్రశేఖర్ అన్నారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో.. ప్రగతి నగర్‌లోని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్‌కి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. మున్సిపల్ కమిషనర్ ఎండీ.సాబీర్ అలీ సానుకూలంగా స్పందించి.. సమస్యలు పరిష్కారం చేస్తామన్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు ఎం.చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు పి.పెంటయ్య మాట్లాడుతూ కార్మికులకు వేతనాలు నెల మొదటి తేదీ ఇస్తామని అనేకసార్లు వాగ్దానం చేసిన అమలు కావడం లేదన్నారు. వేతనంలో కోతలు విధిస్తున్నారని వాటిని తక్షణమే అరికట్టాలని డిమాండ్ చేశారు. వారాంతపు సెలవులు నాలుగు రోజులు అమలు చేయడం లేదని.. కార్మికులతో నాలుగు ఆదివారాలు పనిచేయించుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ విషయమే మేనేజర్‌తో ప్రస్తావించగా.. నెలకు మూడు రోజులు మాత్రమే సెలవుగా పరిగణించి.. 27 రోజులు పని చేసిన వారికి పూర్తి వేతనం వస్తుందని చెప్పటం దుర్మార్గమన్నారు. కనీస వేతనం రూ. 26,000 నిర్ణయించే వరకు ఆంధ్రప్రదేశ్లోని మున్సిపల్ కార్మికుల వేతనం రూ.21,000 నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారందరికీ మొదటి ప్రాధాన్యతగా ఇవ్వాలని కోరారు. కార్మికుల యొక్క పని ప్రాధాన్యత స్వభావాన్ని బట్టి వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. డ్రైవర్లుగా సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులకు 19500 జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు రైన్ కోట్లు స్వెటర్లు చెప్పులు సబ్బులు చీపుర్లు కొబ్బరి నూనె ఇతర సామాగ్రి వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు జే. వెంకన్న ,పి.స్వామి, సత్యనారాయణ, చెన్నయ్య మనీ, వెంకటమ్మ, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

నవ శకానికి నాంది నవతెలంగాణ దినపత్రిక

- ప్రముఖ అడ్వకేట్,మల్కాజ్గిరి పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బండి శ్యామ్ గౌడ్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

నవ శకానికి నాంది నవతెలంగాణ దినపత్రిక అని వాస్తవ కథనాలు వెలికి తీయడంలో నవ తెలంగాణకు సాటిలేదని ప్రముఖ అడ్వకేట్, మల్కాజిగిరి పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శనివారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, చింతల్ డివిజన్, చంద్రనగర్ లోని ఆయన కార్యాలయంలో నవతెలంగాణ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్(2025)ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వాలకు వారధులుగా ఉంటూ సమాజం కోసం నిరంతరం పరితపించే కలం కార్మికులు జర్నలిస్టులన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విభిన్న కథనాలతో ప్రజల మన్ననలు పొందుతున్న పత్రిక నవతెలంగాణ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. ఈ 2025 సంవత్సరం ప్రతి ఒక్కరికి అన్ని శుభాలే జరగాలని కోరారు. ఈ సందర్భంగా పత్రిక యాజమాన్యానికి పాత్రికేయులకు సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవ తెలంగాణ సీనియర్ పాత్రికేయులు ఎస్.నరేందర్ రాజు, స్థానిక నాయకులు సంపత్, మహేందర్ ఉన్నారు.

నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో
స్పోర్ట్స్ మీట్ పోస్టర్ ఆవిష్కరణ..



నవతెలంగాణ-మేడ్చల్

మైసమ్మగూడ పరిధిలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో నేడు, రేపు నిర్వహించే "ఉత్కృష్" పేరిట ఇంటర్ కాలేజియేట్ స్పోర్ట్స్ మీట్ పోస్టర్‌ను శనివారం కళాశాల కార్యదర్శి జె.త్రిశూల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ స్పోర్ట్స్ మీట్‌లో ఖో ఖో, వాలీ బాల్, త్రో బాల్ వంటి అనేక క్రీడల పోటీలను నిర్వహించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి కార్యకర్తలుగా ఎంబిఎ విభాగాధిపతి డా.నాగరాజు,శ్రీమతి శైలజా రెడ్డి, శ్రీనివాస్‌లు వ్యవహరించనున్నారు. ఈ ఆవిష్కరణ కార్య క్రమానికి కళాశాల చైర్మెన్ జె.నర్సింహారెడ్డి, కార్యదర్శి, జె.త్రిశూల్ రెడ్డి, కోశాధికారి త్రిలోక్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా. ఆర్.లోకనాథం, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.కె పురుషోత్తమ ప్రసాద్, పిడిలు వంశీ కృష్ణ, వేణు, పలు విభాగాధిపతులు, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



భరత్ నగర్‌లోని శ్రీ హరిహరపుత్ర దేవాలయ ప్రాంగణంలో ఉన్నా.. శ్రీ సీతారామచంద్ర స్వాములవారికి శనివారం లక్ష తులసి అర్చన కార్యక్రమం విశేషంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్‌పల్లి నియోజకవర్గం ఇన్‌చార్జి బండి రమేష్ హాజరయ్యారు. స్వామివారికి పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మెన్ పట్లోళ్ల నాగిరెడ్డి ఆధ్వర్యంలో.. ఈ కార్యక్రమం ఘనంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఓయూలో రంగోళి పోటీలు



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం మహా లక్క బాయి చందా సెంటర్ ఫర్ ఉమేన్స్ స్టడీస్, ఆధ్వర్యంలో శనివారం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రంగోళి, మ్యూజిక్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్డీ, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సైఫాబాద్ పీజీ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొ.కె. శైలజ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. గర్ల్స్ మన సాంస్కృతిక సంప్రదాయలకు పెద్దపీట వేయాలని సూచించారు. అమె విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ అండ్ కన్వీనర్ ప్రొ.హామీద బీ, ప్రొ.రోజారాణి, సురేఖరాణి, సభితరాణి, డైసీ, సందీప్త, స్వాతి, సుమలత, సంధ్య, శాంతి కుమారి, హిమబిందు, సాధన, ఉపేందర్ పాల్గొన్నారు.

శాంతి భద్రతల సంరక్షణకు దినపత్రికలు కృషి చేయాలి



- ఓయూ ఏసీపీ గ్యార.జగన్

నవతెలంగాణఓయూ

సమాజంలో శాంతిభద్రతల సంరక్షణకు దినపత్రికలు కృషి చేయాలని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఏసీపీ గ్యార. జగన్ అన్నారు. శనివారం నవతెలంగాణ నూతన సంవత్సర క్యాలెండర్స్‌ను స్థానిక జర్నలిస్టు, పీహెచ్డీ స్టూడెంట్ తలారి.శ్రీనివాసరావుతో కలిసి విడుదల చేశారు. పోలీసులు సమాజ శ్రేయస్సు కోసం చేస్తున్న విధి నిర్వహణలో తోడ్పాటు ఇవ్వాలని కోరారు. సమాజ శ్రేయస్సు, శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు, ప్రెస్, పోలీసులు కలిసి పని చేయాలని కోరారు. ఈ సందర్భంగా పోలీసు ఉన్నత అధికారులకు, సిబ్బందికి, నవతెలంగాణ కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

సెర్చ్ ఆపరేషన్ నిర్వహించిన పోలీసులు



- గంజాయి సేవిస్తున్న పలువురు అదుపులోకి..
- ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఫిర్యాదుకు స్పందించిన పోలీసులు

నవతెలంగాణ-కంటోన్మెంట్

నార్త్ జోన్ పోలీసులు శనివారం కంటోన్మెంట్ నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి గంజాయి తాగుతున్న వారిని అదుపులో తీసుకున్నారు. అలాగే, బహిరంగంగా మద్యం సేవిస్తున్న వారిని, ఇతర సాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న పోకిరిలను అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. ఇటీవల కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ స్వయంగా డీసీపీ రశ్మి పరమాళ్లను కలిసి ఈ విషయంపై ఫిర్యాదు చేశారు. దీంతో వెంటనే స్పందించిన డీసీపీ చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఐదు టీంలను ఏర్పాటు చేసి కృష్ణానగర్ 2బిహెచ్‌కె ఏరియాలో, రసూల్‌పుర శ్రీలంక బస్తీలో, అర్జున్ నగర్‌లో, బాలంరాయిలో 85 మంది పోలీసు సిబ్బందితో సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సెర్చ్ ఆపరేషన్‌లో గంజాయి సేవిస్తున్న 20 మందిని, బహిరంగంగా మద్యం సేవిస్తున్న 25 మందిని ఇతర సాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న మరో 10 మందిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు.

సీఎంను కలిసిన డిప్యూటీ మేయర్ దంపతులు



నవతెలంగాణ-ఓయూ

నూతన సంవత్సర సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి శనివారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మంత్రి కోమటరెడ్డి వెంకట్ రెడ్డిని కూడా బంజారాహిల్స్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

'కోటికీ వెయ్యికోట్ల అంకెలకీ తేడా తెలియని కేటీఆర్'




- కాంగ్రెస్ సనత్‌నగర్ ఇన్‌చార్జి డా.కోట నీలిమ

నవతెలంగాణ-బేగంపేట్

కోటికీ వెయ్యికోట్ల అంకెలకీ తేడా తెలియని మనిషి అప్పటి మంత్రివర్గంలో ఎలా ఉన్నారని సనత్‌నగర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి డా.కోట నీలిమ అన్నారు. ఇటీవల వాహన రిజిస్ట్రేషన్లను టీ.ఎస్ నుంచి టీ.జీకి మార్చడం కొరకై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రూ.వెయ్యికోట్ల టెండరును శ్రీనాథ్ స్మార్ట్ టెక్నాలజీస్ ప్రయివేటు లిమిటెడ్ కంపెనీకి కట్టబెట్టినట్టు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ జాతీయ లీడర్ రాహుల్ గాంధీకి ట్వీట్ చేశారు. అయితే కేటీఆర్ అపరిపక్వతనీ, అధికారంపోయిందన్న అక్కసునీ తెలియజేస్తున్నదని సనత్‌నగర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి డా.కోట నీలిమ అన్నారు. కోటికీ వెయ్యికోట్ల అంకెలకీ తేడా తెలీని మనిషి అప్పటి మంత్రివర్గంలో ఎలా ఉన్నారా.. అని విస్మయం వ్యక్తం చేశారు. సదరు టెండర్ ఫోటో విడుదల చేస్తూ రూ.1.37 కోట్లని వెయ్యికోట్లుగా వక్రీకరించి తెలంగాణా ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ప్రజలేమీ అమాయకులు కారని అన్నారు. అపరిపక్వతలేని రాతలతో దాడిచేస్తే, ప్రతిదాడి తప్పనిసరి ఉంటుందనీ, ఇటువంటి దిగజారుడు మాటలవల్లే ప్రజలు తగిన గుణపాఠం చెప్పినా తెలుసుకోలేకపోతున్నారనీ డా.కోట నీలిమ అన్నారు. కేటీఆర్ ట్వీట్‌కు సమాధానంగా రాహుల్ గాంధీకి రి-ట్వీట్ చేస్తూ 22.10.2024న శ్రీనాథ్ టెక్నాలజీస్ టెండర్ ఆమోదించిన ఫోటోను కూడా పంచుకున్నారు.


రసాయన శాస్త్రంలో కొత్త రకం బంధాల సృష్టి



నవతెలంగాణ-ఓయూ

రసాయన శాస్త్రంలో కొత్త రకాల బంధాల సృష్టి, వాటి ప్రయోజనాలపై తన పరిశోధనను ప్రొ. పి.వి. భరతం వివరించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శనివారం సెమినార్ హాల్లో గెస్టు లెక్చర్ ఏర్పాటు చేశారు. నైపర్, మొహాలీ (నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్) కు చెందిన ప్రొ. పి.వి. భరతం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. "కెమికల్ బాండింగ్ ది సింథసిస్ ఆఫ్ కంపౌండ్స్ విత్ న్యూ కెమికల్ బాండింగ్" అనే అంశంపై ఆయన ప్రసంగించారు. రసాయన శాస్త్రంలో కొత్త రకాల బంధాల సృష్టి, వాటి ప్రయోజనాలపై తన పరిశోధనను వివరించారు. పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులకు ఆయన ప్రసంగం శాస్త్రీయ అవగాహన కలిగించిందని విద్యార్థులు అన్నారు. కార్యక్రమానికి విభాగాధిపతి ప్రొ. బి.మనోహర్ స్వాగతం పలికారు. లెక్చర్ అనంతరం జరిగిన ప్రశ్నల సమావేశంలో విద్యార్థులు, పరిశోధన విద్యార్థులు, అధ్యాపకులు, ఎంఎస్సీ విద్యార్థులు, పరిశోధకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు సాహస్ స్కాలర్‌షిప్



నవతెలంగాణ-ఓయూ

సీతాఫల్మండి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో సాహస్ స్కాలర్‌షిప్ ప్రోగ్రాం 2024-25 విద్యా సంవత్సరానికి, పదవ తరగతి ఇంటర్మీడియట్‌లలో 75 శాతం మార్కులకు పైబడిన 15 మంది విద్యార్థులకు అడ్మిషన్ ఫీ ఎక్జామ్ ఫీ కొరకు 1,24,590 రూపాయలు సాహస్ స్కాలర్‌షిప్‌ను విద్యార్థులకు ప్రిన్సిపాల్ డా.ఎం.రామచంద్రం అందజేశారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ రావడానికి కృషిచేసిన సీతాఫల్మండి డిగ్రీ కళాశాల అధ్యాపకులు, హిందీ ప్రొఫెసర్ డాక్టర్ అనుపమ సహకారాన్ని ప్రశంసించారు. స్కాలర్‌షిప్‌లు పొందిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు. ఇది విద్యార్థులు ఉన్నత విద్యా వికాసానికి తోడ్పాటు, ప్రోత్సాహము ఇస్తుందన్నారు.

నగర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

నవతెలంగాణ-సిటీబ్యూరో

నగర ప్రజలకు అన్ని సౌకర్యాలతో మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా హైదరాబాద్ నగర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి పలు అభివృద్ధి పనులు చేపట్టబడుతున్నామని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. రూ. 3 కోట్ల 54 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన వివిధ పనులకు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్‌తో కలిసి శనివారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నగర ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందించడంలో నగరపాలక సంస్థ నిరంతరం కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగా వివిధ ప్రాజెక్టులకు నిధులు కేటాయించి, అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేస్తున్నట్లు మేయర్ తెలియజేశారు. అందులో భాగంగా తాజ్ కృష్ణ జంక్షన్‌లో ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు రూ. 11.5 లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులను, జీవీకే మాల్ ఎదురుగా రూ.



12.75 లక్షలతో పూర్తి చేసిన జంక్షన్ అభివృద్ధి పనులను మేయర్ ప్రారంభించారు. రూ. 25 లక్షల వ్యయంతో చేపట్టిన జవహర్‌నగర్ పార్క్‌లో ఓపెన్ ఎయిర్ మినీ థియేటర్‌ను ప్రారంభోత్సవం చేశారు. కేబీఆర్ పార్క్ దగ్గర జంక్షన్ అభివద్ధిలో భాగంగా రూ.1.96 లక్షల వ్యయంతో అభివృద్ధి చేసిన సుందరీకరణ పనులను ప్రారంభించారు.

నంది నగర్ రోడ్ నెం. 14 లో మల్టిపుల్ ప్రాంతాలను కలుపుతూ (యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి నంది గర్ వరకు) రూ.145.80 లక్షల వ్యయంతో చేపడుతున్నసీసీ రోడ్డు నిర్మాణ పనులకు, బంజారాహిల్స్ రోడ్ నెం.14లో రూ.148 లక్షల వ్యయంతో మసీదు నుంచి బ్రహ్మాకుమారీస్ వరకు వివిధ ప్రాంతాలను కలుపుతూ నిర్మిస్తున్న సీసీ రోడ్ల అభివృద్ధి పనులకు మేయర్ శంకుస్థాపన చేశారు. ఈ అభివృద్ధి పనులతో ట్రాఫిక్ సమస్యలు తగ్గి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవుతాయని మేయర్ పేర్కొన్నారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ... నగరంలో మెరుగైన రవాణా అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యతనివ్వడం జరిగిందని, హెచ్‌సీటీ ద్వారా నగరంలో ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో అండర్ పాస్‌లు ఫ్లై ఓవర్‌లు నిర్మాణం చేసేందుకు చర్యలు తీసుకున్నట్టు ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజక వర్గంలో నియోజక అభివృద్ధి నిధుల క్రింద 60 కోట్ల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసినట్టు ఇట్టి నిధులతో ప్రజలకు మౌళిక వసతులు సీసీ రోడ్లు, పైపు నీటి సరఫరా పనులు ఇతరత్రా అవసరమైన పనులను చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్టు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి, ఎస్.ఇ రత్నాకర్, కార్పొరేటర్ మన్నె కవిత, ఈఈ లు పాల్గొన్నారు.

ప్రజల ప్రాణాలు కాపాడే వైద్యులే నిజమైన హీరోలు

- నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ జి.శంకర్‌రాజు

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

ప్రజల ప్రాణాలను కాపాడటానికి అహర్నిశలు శ్రమించే వైద్యులు నిజమైన హీరోలని, కనిపించని దేవుడు ఊపిరి పోస్తాడు, కనిపించే వైద్యుడు పునర్జన్మ ప్రసాదిస్తారని నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసిపి జి శంకర్రావు అన్నారు. అమీర్‌పేట్ డివిజన్ బాల్కమ్‌పేట్‌లోని నేచర్ క్యూర్ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏసీపీ జి. శంకర్‌రాజు, సికింద్రాబాద్, హైదరాబాద్ సిబ్బందితో కలిసి నేచర్ క్యూర్ హాస్పిటల్, బాల్కమ్‌పేట్ వైద్య విద్యార్థుల సిబ్బంధికి, రోడ్డు ప్రమాదాలు, నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా అవగాహన కలుగ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యతని, అందుకు రహదారులపై విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, సిగ్నల్ పడ్డప్పుడు ఆగే ఓపిక కూడా కొందరు వాహనదారులకు లేకుండా పోతుండటం బాధాకరం. తొందరగా వెళ్లాలనే ఆత్రమే ఇలాంటి రోడ్డు ప్రమాదాలకు కారణం. ముఖ్యంగా రెడ్ సిగ్నల్ పడినప్పుడు తప్పనిసరిగా వాహనం ఆపాలి. హైదరాబాద్ పోలీసు పరిధిలో 2023లో 65,413, 2022లో 42,261 సిగ్నల్ జంపింగ్ కేసులు నమోదయ్యాయి. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదు, లైసెన్స్



లేకుండా డ్రైవింగ్ చేస్తే రూ.5000 వరకు జరిమానా మూడు నెలల జైలు శిక్షను కూడా విధిస్తారు. 2023లో 6173 మంది, 2024 లో 3300 మంది డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి టీటీఐ బేగంపేట్ నందు కౌన్సిలింగ్ ఇచ్చారు. ప్రతి ఒక్కరు వాహనం నడిపేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని చెప్పారు. వాహనం వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి. కారులో ప్రయాణం చేయునప్పుడు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలి. వాహనాలు నిర్లక్ష్యంగా నడపటం ఎప్పుడు ప్రమాదకరం అన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటిస్తామని డాక్టర్లు వైద్య విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమములో సుమారు 100 మంది వైద్య విద్యార్థులు, డాక్టర్ లక్ష్మన్, డా. మల్లిఖార్జున, డాక్టర్ శ్రీకృష్ణ, నేచర్ క్యూర్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రేటర్ వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే



- డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి

నవతెలంగాణ-ఓయూ

రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను నియోజకవర్గ వారీగా మంజూరు చేసిన నేపథ్యంలో జీహెచ్ఎంసీ వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వేని ముమ్మరంగా కొనసాగిస్తుందని గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి తెలిపిపారు. తార్నాకలోని తమ క్యాంపు కార్యాలయంలో జీహెచ్ఎంసీ అధికారులతో ఇందిరమ్మ ఇండ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను మాత్రమే సర్వే చేయాలని నిర్దేశించిన నేపథ్యంలో గ్రేటర్ పరిధిలో 10 లక్షలకు పైగా ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని, రెవెన్యూ జీహెచ్ఎంసీ ఉద్యోగులు సిబ్బందితో ఇంటింటి సర్వే చేస్తూ వివరాలను సేకరిస్తున్నారని తెలిపారు. నిజమైన లబ్ధిదారులను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్లు అందేలా, సొంత జాగా ఉన్న వ్యక్తులకు ఇంటి నిర్మాణానికి ప్రభుత్వ సహాయం అందేలా చూడాలని, అలాగే ప్రజలందరూ సర్వేకు సహకరించాలని, మధ్యవర్తులను దళారులను నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే జనవరి 10వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. తార్నాక పరిధిలో సర్వేను వేగవంతం చేస్తూ వివరాలను త్వరగా సేకరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిజీహెచ్ఎంసీ అధికారులు అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ హేమలత, బిల్ కలెక్టర్లు, యూసీడీ, ఆపరేటర్లు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ఎన్‌జీఓఎస్ క్యాలెండర్ విడుదల చేసిన ఓయూ వీసీ

నవతెలంగాణ-ఓయూ

ఓయూ ఎన్‌జీఓఎస్ అసోసియేషన్ వారి నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం పరిపాలనా భవన్ సెనేట్ హాల్లో వీసీ ప్రొ.కుమార్, రిజిస్ట్రార్ ప్రొ.గడ్డం నరేష్ రెడ్డి, ఓఎస్డీ జితేందర్ నాయక్‌లు విడుదల చేశారు. వీసీ ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలియజేశారు. యూనివర్సిటీ అభివృద్ధికి కలసి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ.. నూతన సంవత్సరంలో ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే మార్పులకు ఉద్యోగులందరు సహకరించాలని, కలిసి పనిచేయాలని కోరారు. వర్సిటీ కీర్తిని ఉన్నత విద్యారంగములో ముందుకు తీసుకొనిపోవాలని కోరుతూ.. ఉద్యోగ సంఘాలను అభినందిస్తూ.. ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమములో ఎన్‌జీఓఎస్ అసోసియేషన్ అధ్యక్షుడు బియ్యాన్ని జ్ఞానేశ్వర్, నాగరాజు శివశంకర్, అక్బర్ బైగ్, విజయకుమార్, భీమయ్య శంకరయ్య, రవి, అశోక్



కేతావత్ శంకర్ నాయక్, యూసఫ్, భూమరావు రాకేష్, టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్, ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

డా॥సారాకు డా॥బాబా సాహెబ్ అంబేద్కర్ నేషనల్ కంట్రిబ్యూషన్ అవార్డు

నవతెలంగాణ-సిటీబ్యూరో

సెవెన్ రేస్ ఫౌండర్ డాక్టర్ సారాకు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ నేషనల్ కంట్రిబ్యూషన్ అవార్డు-2025 వరించింది. త్వరలో మహారాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకోనున్నట్టు సారా తెలిపారు. ఈ గుర్తింపు చాలా మంది సమిష్టి కృషికి, తిరుగులేని మద్దతుకు ప్రతిబింబం అని ఆమె తెలిపారు. తన కుటుంబం, స్నేహితులు, మద్దతుదారులు, స్పాన్సర్లు, దాతలు, సెవెన్ రేస్ ఫౌండేషన్‌లోని అద్భుతమైన బందానికి హదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. విద్య, కళ, సాంస్కృతిక, సామాజిక కార్యకలాపాల రంగాల్లో తామంతా కలిసి మార్పు తీసుకురాగలిగాం అని పేర్కొన్నారు. జీవితాలను ప్రభావితం చేసే, మంచి భవిష్యత్‌ను నిర్మించుకునే తమ ప్రయాణాన్ని కొనసాగించడానికి ఈ అవార్డు ఒక ప్రేరణ అని తెలిపారు. ఇక్కడ ఇంకా చాలా మైలురాళ్ళు ఉన్నాయని తెలిపారు.



కాంగ్రెస్ చేసిన పనులను బీఆర్ఎస్ చేసినట్టు చేప్పకుంటుంది



- సనత్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-బేగంపేట్

కాంగ్రెస్ చేసిన పనులను బీఆర్ఎస్ తమ పేరుగా చెప్పుకోవడం బీఆర్ఎస్ నైజమని కాంగ్రెస్ నాయకులు ఎద్దేవా చేశారు. శనివారం సనత్‌నగర్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు శ్రీనివాస్ భవన్ నుంచి సెవెన్ టెంపుల్స్ వరకు ఉన్న రోడ్ల పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. సనత్‌నగర్ డివిజనే కాకుండా, రాంగోపాల్‌పేట, బన్సీలాల్‌పేట, ఇతర డివిజన్లలో కూడా సీసీ రోడ్ల నిర్మాణాలు కాంగ్రెస్ ఇన్‌చార్జి డా. కోట నీలిమ చొరవ, పట్టుదలతోనే పూర్తయ్యాయని స్థానిక నాయకులు అన్నారు. గత పదేండ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలో ఉన్నప్పటికీ, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ రోడ్లు డ్రయినేజీ పరిస్థితుల అధ్వాన్న స్థితి గురించి మాట్లాడటం ఒక హాస్యాస్పద విషయమని పేర్కొన్నారు. తమ హయాంలో రోడ్లు, డ్రయినేజీల వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేసిన విషయం గుర్తుకురాకపోవడం, కానీ ఇప్పుడు కాంగ్రెస్ చేసిన పనులను బీఆర్ఎస్ చేసినట్టు చేప్పుకుంటుంది. అప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉందో లేక అంధకారంలో ఉందో ప్రజలకు బాగా తెలుసునని వ్యాఖ్యానించారు.

మోసపూరిత వ్యక్తులు ప్రకటనల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- బెనకా గోల్డ్ ఎండీ భరత్ కుమార్


నవతెలంగాణ-బంజారాహిల్స్

బెనక గోల్డ్ పేరు చెప్పి కొంతమంది వ్యక్తులు తమ వినియోగదారులను తప్పుదోవ పట్టిస్తూ మోసగిస్తున్న ఘటనలు తమ దృష్టికి వస్తున్నాయని వినియోగదారులు వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని బెనక గోల్డ్ ఎండి భరత్ కుమార్ కోరారు. శనివారం జూబ్లీహిల్స్‌లోని బెనక గోల్డ్ కార్పొరేట్ కార్యాలయంలో ప్రతినిధులతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. తమ సంస్థలో శివసాగర్, జగదీష్, మాణిక్ దాస్, రవీంద్ర అనే నలుగురు గతంలో పనిచేసేవారని, వారు పనిచేసే సమయంలో సంస్థతోపాటు వినియోగదారులను మోసగించడంతో వారిపై



పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. వారిపై కేసు కూడా నమోదయిందని తెలిపారు. ఉద్యోగం నుంచి తొలగించిన తర్వాత కూడా సదరు వ్యక్తులు సంస్థ బ్రాండ్‌ని ఉపయోగించుకొని కొంతమంది వినియోగదా రులను తప్పుదోవ పట్టిస్తున్నారని సంస్థకు చెడ్డ పేరు తీసుకొస్తున్నారని తెలిపారు. బెనక గోల్డ్ అనేది వినియోగదారులు తమ బంగారు ఆభరణా లను వివిధ సంస్థల్లో తాకట్టు పెడితే ఆ బంగారాన్ని విడిపించి వారికి నగదు చెల్లించే సంస్థని అన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో తమ సంస్థకు చెందిన 15కుపైగా బ్రాంచీలు ఉన్నాయని కావాలని కొంతమంది సంస్థ పేరును పాడు చేసేందుకు కుట్ర చేస్తున్నారని వారిపై త్వరలోనే నగర పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయనున్నట్టు పేర్కొన్నారు. ఎవరైనా సంస్థ పేరు చెప్పి వినియోగదారులకు వద్దకు వస్తే.. వారిపై అనుమానం కలిగితే సంస్థ టోల్‌ఫ్రీ నెంబర్ 6366111999కు కానీ, పోలీసులకు కానీ ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. ఈ సమావేశంలో సంస్థ లీగల్ అడ్వైజర్ మహమ్మద్ మోహిసిన్, రీజినల్ మేనేజర్ అనిల్ కుమార్, భాస్కర్ రెడ్డి, వినోద్ పాల్గొన్నారు.

చేనేతకారులను మరింత ప్రోత్సహించాలి



- నటి సుప్రియా పిళ్లై

నవతెలంగాణ-బంజారాహిల్స్

చేనేతకారులను మరింత ప్రోత్సహించాలనీ నటి సుప్రియా పిళ్లై అన్నారు. శ్రీనగర్ కాలనీలోని శ్రీ సత్య సాయి నిగమాగమంలో ఏర్పాటైన జాతీయ చేనేత పట్టు వస్త్ర ప్రదర్శనకు అమె ముఖ్యఅథిదిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం అమె మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతిలో పట్టు, హ్యాండ్‌లూమ్ వస్త్రో ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందని, ఈ ఉత్పత్తులకు నేటికి వన్నె తగ్గలెదన్నారు. నేటితరం యువతలో కూడా హ్యాండ్‌లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తున్నరాని, ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను ధరించాలని తెలిపారు. నిర్వాహకులు జయేష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ.. జనవరి 7వ తేది వరకు కొనసాగుతున్న ప్రదర్శనలో దేశంలోని 14 రాష్ట్రాల నుంచి చేనేతకారులు, చేతి పని బృందాలు తమ సిల్క్ హ్యాండ్ లూమ్ చీరలు, డ్రెస్ మెటిరియల్ వంటి 75 వేల రకాల వస్త్రో ఉత్పత్తులను అందుబాటులో ఉంచారని వివరించారు.

24న జార్జిరెడ్డి పీడీఎస్‌యూ రాష్ట్ర సదస్సు

- జార్జిరెడ్డి పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీ

నవతెలంగాణ-ఓయూ

దేశంలో ప్రజాస్వామ్య విధానంలో అనేక మార్పులకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు వేగవంతం చేస్తుంది. ఈ నేపథ్యంలో తాజా రాజకీయ పరిణామాలు, సంస్కరణలను విశ్లేషణ చేస్తూ, తెలంగాణ విద్యారంగ బలోపేతం కోరుతూ జనవరి 24న జార్జిరెడ్డి పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి సదస్సును ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహిస్తున్నారు. ఈ విషయాన్ని జార్జిరెడ్డి పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.ఎస్.నాగేశ్వర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.సుమంత్, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ కె.స్వాతిలు తెలిపారు. శనివారం ఓయూ ఆర్ట్స్ కాలేజ్‌లో జార్జిరెడ్డి పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీ సమావేశములో అన్నారు. ఈ సమావేశంలో విద్యారంగ సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి నేతలు మాట్లాడుతూ.. దేశంలో ప్రజాస్వామ్య విధానంలో అనేక మార్పులకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు వేగవంతం చేసిన నేపథ్యంలో తాజా



రాజకీయ పరిణామాలు, సంస్కరణలను విశ్లేషణ చేస్తూ మేధో చర్చలను యూనివర్సిటీ విద్యార్థులు, మేధావులు నిర్వహించాల్సిన ఆవశ్యకత ఉన్నదనీ అన్నారు. రాష్ట్ర స్థాయి సదస్సును నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సదస్సులో విద్యార్థులు, మేధావులు, అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జార్జిరెడ్డి పీడీఎస్‌యూ సహాయ కార్యదర్శులు మందా సురేష్, వెంకటేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.అంజి, రాష్ట్ర కోశాధికారి కోటేశ్వర్ రాష్ట్ర కమిటీ నాయకులు శివ కుమార్, సతీష్, నవ్య శ్రీ, ప్రణీత పాల్గొన్నారు.

గుండె దడకు ఆర్ఎఫ్ఏతో చెక్

- శాశ్వత పరిష్కారం చూపుతున్న నిమ్స్ వైద్యులు
- సమస్య తీవ్రతను బట్టి 2డీ, 3డీ మ్యాపింగ్ ద్వారా సర్క్యూట్ ల గుర్తింపు
- ఆర్ఎఫ్ఏ ట్రీట్మెంట్ ద్వారా అబ్‌నార్మల్ టిష్యూల తొలగింపు
- వెల్లడించిన నిమ్స్ సీనియర్ ప్రొఫెసర్ సాయిసతీష్ ఓరుగంటి బృందం



నవతెలంగాణ-సిటీబ్యూరో

వయసుతో సంబంధం లేకుండా అందరిలో వస్తున్న గుండెదడ సమస్యకు చెక్ పెట్టొచ్చంటున్నారు నిమ్స్ వైద్యులు. రేడియో ఫ్రీక్వెన్సీ కాథటర్ అబ్లేషన్ (ఆర్ఎఫ్ఏ) చికిత్స ద్వారా జీవితంలో మళ్లీ ఆ సమస్య రాకుండా శాస్వతంగా పరిష్కరించవచ్చని చెబుతున్నారు. హైదరాబాద్ లోని నిమ్స్‌కు చెందిన కార్డియాలజీ విభాగం సీనియర్ ప్రొఫెసర్ ఓరుగంటి సాయి సతీష్ బృందం మీడియా సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా డాక్టర్ సాయి సతీష్ మాట్లాడుతూ... గుండెదడ సమస్య వయసుతో సంబంధం లేకుండా18 నుంచి 80 ఏండ్ల మధ్య అందిరిలో వస్తుందన్నారు. గుండెదడ సమస్యలను సాధారణ సమస్యలా పరిగణించొద్దని, ఆర్ఎఫ్ఏ ట్రీట్ మెంట్ తీసుకోవాలని సూచించారు. అర్ఎఫ్ఏ ద్వారా గుండెదడ సమస్య శాస్వతంగా దూరమవుతుందన్నారు. గుండెదడ సమస్య తీవ్రతను బట్టి 2డీ, 3డీ అధునాత మెషిన్ల ద్వారా సర్క్యూట్‌లను గుర్తిస్తామని, రేడియో ఫ్రీక్వేన్సీ ఎనర్జీ నేరుగా రక్త సరఫరాకు అడ్డుగా ఉన్న టిష్యుని టార్గెట్ చేస్తుందని, ఆ అబ్‌నార్మల్ టిషష్యు మాత్రమే రేడియో ఎనర్జీ తొలగిస్తుందని పేర్కొన్నారు. ఈ చికిత్స గంట రెండు గంటల్లోనే పూర్తవుతుందని, మూడు రోజుల్లో పేషంట్ ను డిశ్చార్జ్ చేస్తామని తెలిపారు. ఇప్పటివరకు మొత్తం వెయ్యికిపైనే అర్ఎస్ఏ చికిత్సలు చేశామని, గతేడాది ఎక్కువగా 107 చికిత్సలు చేశామని తెలిపారు. ఈ చికిత్స తెలుగు రాష్ట్రాల్లో ఏ ప్రభుత్వ హాస్పిటల్‌లో ఈ చికిత్స అందుబాటులో లేదని, ఒక్క నిమ్స్ హాస్పిటల్ లోనే ఉందని వెల్లడించారు. బయట ప్రయివేటు ఆస్పత్రుల్లో ఈ చికిత్సకు లక్షల్లో ఖర్చు అవుతుందని, నిమ్స్ లో తక్కువ ఖర్చుతోనే చికిత్స పూర్తివుతుందని వెల్లడించారు. ఈ చికిత్సకు ఆరోగ్య శ్రీ, సీఎంఆర్ఎఫ్, ఈహెచ్ఎస్, జేహెచ్ఎస్, టీఎస్ఆర్టీసీ ద్వారా చికిత్సలు కూడా అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. గుండెదడ సమస్య ఉన్నవారు నిర్లక్ష్యం చేయకుండా ట్రీట్మెంట్? తీసుకోవాలని హెచ్చరించారు.

గుండెదడను సాధారణ సమస్యగా తీసుకోవద్దు...

గుండెదడ సమస్లను చాలా మంది సాధారణ సమస్యగా తీసుకోవద్దని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. మోనోపాజ్, పీరియడ్స్, ప్రెగ్నెన్సీ ఉన్న మహిళల్లో గుండె దడ సమస్య ఎక్కువగా ఉంటుందని, అలాగే జెండర్ తో సంబంధం లేకుండా షుగర్, బీపీ, ఉబకాయం, గురక సమస్యలు ఉన్నవాళ్లకు రెగ్యూలర్‌గా హార్ట్ చెకప్ చేయించుకోవాలని సూచింస్తున్నారు. వంశ పారంపర్యంగా గుండెదడ సమస్య వచ్చే అవకాశం ఉందంటున్నారు. గుండెదడ సంభవించినప్పుడు రక్త ప్రసరణ తగ్గి రోగికి బీపీ, చాతీలో నొప్పి, భయము, ఆయాసం కల్లు తిరగడం, చెమటలు పట్టడం వంటి సమస్యల ఉంటాయని చెబుతున్నారు. గుండె కొట్టుకోవడం 80 లోపు ఉంటే ప్రమాదమేమి లేదని, 80 దాటి 150 వరకు ఉంటే ప్రమాదమని, కొందరికి 250 కి పైగా గుండె కొట్టుకుంటుందని అలాంటి వారు రేడియో ఫ్రీక్వేన్సీ కాథెటర్ ఆబ్లేషం చికిత్స తీసుకోవాలని సూచిస్తున్నారు. చాలా మంది గుండెదడ సమస్యకు దీర్ఘకాలికకంగా మందులు వినియోగిస్తారని, అలా మందులు వాడటం వల్ల కండరాలు దెబ్బతినే అవకాశం ఉందంటున్నారు. అది క్రమేనా హార్ట్ ఎటాక్, హార్ట్ ఫెయిల్యూర్‌కు దారి తీసే ప్రమాదముందని పేర్కొంటున్నారు.



అంజన్ కుమార్ యాదవ్ కు శుభాకాంక్షలు

నవతెలంగాణ-హిమాయత్ నగర్

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సికింద్రాబాద్ మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ ను యూత్ కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా జనరల్ సెక్రెటరీ అనీష్ కుమార్ శనివారం ఆయన కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అనీష్ కుమార్ మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ ను శాలువాతో సత్కరించి, తన అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం అంజన్ కుమార్ అనీష్ కుమార్ కు మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్ నేతగా తను చేపడుతున్న కార్యక్రమాలు చూస్తున్నానని, భుజం తట్టి ప్రోత్సహించారు.



పలువురు మంత్రులను, అధికారులను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కలిసారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట రెడ్డి, శ్రీధర్ బాబుని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే డీజీపీ డా. జితేందర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాక్షలు తెలిపారు.
నవతెలంగాణ-సిటీబ్యూరో

విద్యుత్ అంతరాయం.

నవతెలంగాణ-కత్బుల్లాపూర్

టీజీ ఎయిమ్స్ సబ్‌స్టేషన్ చెట్ల నరికివేత నిర్వహణ పనుల కారణంగా రాంరెడ్డి నగర్ ఫీడర్‌లో ఉదయం 10.00 గం నుంచి మధ్యాహ్నం 2:00 గం వరకు అలాగే మధ్యాహ్నం 2:00 గం నుంచి5 గం వరకు అలాగే ఆంధ్రా పాలిమర్స్ ఫీడర్ లో ఉద యం 10 గం నుండి సాయం త్రం 5:00 గం వర కు బేకలై ట్ హైలామ్ ఫీడర్ ఫేజ్ 5 పారిశ్రామిక ప్రాంతానికి ఏ ఎఫ్ -1 నుండి జేడీఎం ఎస్ఎస్ 3 వరకు ఇంటర్ లింక్ చేయడానికి విద్యుత్ అంతరా యం ఉంటుందని షాపూర్‌నగర్ ఏఈ తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT,AT CHEVELLA
I.A.NO.528 OF 2023
IN
O.S.NO.53 OF 2023

BETWEEN:
G.Nagamani @ Govinda NagamaniAnd another .. PETITIONERS/PLAINTIFFS
A N D
M/s.Venus Tobaco Co.Pvt. Ltd and others .. RESPONDENTS/ DEFENDANTS

To,
R/D-2. P.VISHWA SHANTHI,W/o Dr.P.Shankar Rao,Aged about 67 years, Occ: Housewife,R/o H.No.1-7-5/4/23/A, Gemini Colony Musheerabad, Hyderabad.
R/D-4. G.VIVEKANAND, S/o Late G.Venkata Swamy,Aged about 63 years, Occ: Business,R/o H.No.6-3-138/2/A, Renuka Enclave, Somajiguda, Hyderabad.
D-5. B.VEENA, W/o B.Srihari, Aged about 61 years, Occ: Housewife,R/o H.No.6-3-596/54/4, Venkata Ramana Colony,

The Petitioners/Plaintiffs had filed the above suit for Declaration and Recovery Possession against the Respondents/Defendants which includes you in respect of the Suit Schedule Property. The Petitioners/Plaintiffs had also filed an I.A.No.528 of 2023 seeking to restrain the Respondents from changing the nature of the Petition Schedule Property. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted to **05.02.2025** at 10.30 a.m. and therefore you may appear before the Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law.
Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
Sd/-
M/s.Resu Law Office
P.ACHUTHAM REDDY
Advocate,
8-2-293/82/158/A, MLA's Colony, Road No.12, Banjara Hills, Hyderabad-34.

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTIRCT AT : KUKATPALLY
O.S.No. 822 OF 2023

Between:
Mohd.Hasham Khan ... PLAINTIFF
AND
1. Mohd.Abdul Rahman S/o Mohd.Basheer,Aged 54 years, Occ: Engineer,R/o Flat No.G-3, Tirumala Mansion Apartments, SP Nagar, Moula-Ali, Medchal-Malkajgiri District-500062.
2. Shabana Begum W/o Mohd.Abdul Rahman, D/o Yousuf, Aged 38 years, Occ: Housewife, R/o H.No.4-147/3, Street No.7, Prem Nagar, New Hafeezpet, Serilingampally Mandal, Ranga Reddy District-500049.
3. Mohd.Zaffaruddin @ Moulvi S/o Mohd.Zaheeruddin,Aged 42 years, Occ: Priest in a Mosque, R/o H.No.3-62/2/A, Plot No.37, Street No.3, Aditya Nagar,New Hafeezpet, Serilingampally Mandal, Ranga Reddy District-500049. ...DEFENDANTS

NOTICE

Please take notice that the Plaintiff namely Mohd.Hasham Khan S/o Nizam Ali Khan has filed the above suit O.S.No. 822 of 2023 pending before the II Additional Junior Civil Judge, Ranga Reddy District at Kukatpally to declare declaration of Judgment and Decree in O.S.No.225 Of 2017, dated 04-12-2018 on the file of V Additional Junior Civil Judge, Ranga Reddy District at Kukatpally as Null and Void and Recovery of Possession and damages. Despite the efforts to service notice on you on the addressees of you, could not serve. That the Hon'ble Court, permitted the counsel to serve the notice on you by way of substitute service and the matter stands posted to **21-01-2025** for your appearance. Therefore, you are hereby directed to appear before the Hon'ble Court on **21-01-2025** at 10:30 a.m. either in person or through advocate, failing which the matter will be decided Ex-Parte.

// BY ORDER OF THE HON'BLE COURT//
SRICHARAN TELAPROLU, ADVOCATE,
Flat No.202, Classic Emerald Apartment,Behind Joy-Alukkas, Durga Nagar,Panjagutta, Hyderabad-500082, Cell: 9849285903

PUBLIC NOTICE

It is to inform to the general public that my client Smt.M.Chandrakala @ A. Chandrakala W/o.Shiv Raj @ Shiva Raj, aged about 60 years, Occ: Pvt. Employee. R/o.H.No.18-8-278/B/6/A, Chatrinaka, Uppuguda, New Raksha puram Colony. Bandlaguda, Hyderabad, on 26-12-2024 when she was travelling on Motor Cycle from Uppuguda to Patancheru, she lost her original Regd.Sale Deed Doc. No.3525/1988 dated 06-06-1988 of Plot bearing No.51 in Sy.No.40, admeasuring 200 Sq. yards, situated at Sriram Nagar Colony, Inole Village, Patan-cheru Mandal, Sangareddy District, Telangana State.

It is to inform to the general public that, if any person found the original document mentioned above they may contact the undersigned and handover the original document to him. Hence general public beware of the transaction and not to deal with the above said plot basing on the above said document.
Hence this notice

(P. VINOD REDDY)
Advocates, Sangareddy
Cell: 9948880620

IN THE COURT OF THE HON'BLE SPL. SESSIONS JUDGE FOR TRIAL OF CASES UNDER SCS/STS (POA) ACT 1989 CUM VII ADDL DISTRICT AND SESSIONS JUDGE: RANGAREDDY DISTRICT AT; L.B. NAGAR
I.A.No.445 OF 2022
IN
A.S.NO. 30 OF 2016

Between:
Kouru Satyanarayana ... APPEALLANT
Vs
P. Ramesh Kumar and another ...RESPONDENTS

To.
P. Ramesh Kumar, S/o P. Brahmanandham, Aged about: 53 years, Occ: Employee, R/o.H.No. 11-1-583, Mailargadda, Seetha falamandi, Secunderabad, Telangana State
Respondent No-1

NOTICE TORESPONDENT NO-1

Please take notice that, the Appellant filed the above case against the judgement and decree passed in O.S.No. 2 of 2011 by the Hon'ble Junior Civil Judge, Cyberabad at Hayathnagar. The Petitioners filed legal heir petition to bring the legal heir on record as original appellant K. Satyanarayana died and in that petition the Hon'ble court issued notices to you on many occasions but you are avoiding to receive the notices purposefully. Now the case is posted to **10-02-2025** for your appearance. Therefore, you are hereby informed that, you have to attend before the Hon'ble Court on **10-02-2025** at 10.30 A.M. either directly or through a Counsel to file your counter if any otherwise the matter will be decided in your absence according to law.

//BY ORDER OF THE COURT//
V.NAGESWARA RAO
Smt. V. Mallika Devi Smt. T. Hemalatha
ADVOCATES
F.No.11, Satya Apartment, Road.No-3, Srinikethan Colony Banjara Hills, Hyderabad-34

IN THE COURT OF THE HON'BLE IX ADDITIONAL DISTRICT JUDGE, AT: L.B.NAGAR, RANGA REDDY
I.A.NO. 83 OF 2024
IN
I.A.NO. 136 OF 2022
IN
OS NO. 42 OF 2016

Between:
Vanaja @ T.Jayamma & Others ...Petitioners/Plaintiffs
VS
Sangam Gopal & Others ...Respondents/Defendants

NOTICE/SUMMONS

To,
J.Shyam Sunder S/o Ramanatham Jooluri, aged about 58 years, Occ:Business, R/o H.No.4-1-12210/1, Boggulakunta, Abids, Hyd.

Sir,
Please take notice/summons that the above named Petitioners/ plaintiffs have filed the Petition U/S 5 of Limitation Act in restoration Petition in I.A.No.136 of 2022 to restoration of the Suit in O.S.No.42 of 2016 suit for partition and separate possession in respect of Petition/plaint schedule described land bearing Sy.No.99, admeasuring Ac.3-24 Gts., situated at Himayathnagar Village, Moinabad Mandal, R.R.Dist. In the above case you are the Respondent No.11 and the above case is posted to **08-01-2025** for your appearance.
Therefore, make it convenient to present yourself either in person or through authorized agent before the above mentioned court at 10-30 AM on 08-01-2025. Otherwise the matter will be decided in ex-parte.

(By order of the Court)
Sd/
S.Gnaneshwar Goud.
Advocate
1-36, Himayathnagar, Moinabad Mandal, R.R.Dist. 500075, Cell No. 6303481425, 9985522509

CHANGE OF NAME

I, PRADEEP CHALKAPUR SHIVARAJ S/O BHEEMSHA CHALKA PUR SIVARAJ, Address:C/o. Bheemsha Chalkapur Sivaraj, 4-39-195/b, hanuman temple, Jagath girigutta, Balanagar, Medchal malkajgiri Telangana-500037, Change my NAME: **CHALKAPUR PRADEEP S/O CHALKAPUR SHIVARAJ**

IN THE COURT OF THE HON'BLE PRL JUNIOR CIVIL JUDGE CUM XIV M.M. COURT. AT: HAYATHNAGAR
O.S.NO. 869 OF 2024

BETWEEN:
1. Koppula Geetha Reddy, W/O. K.Srinivas Reddy, D/O.Late Patluri Krishna Reddy Aged about 44 years, occ; House hold, R/O. H.NO. 4-9-171/1, Plot NO. 69, Lecturers Colony, Hayathangar, Ranga Reddy District-501505
2. Radhareddy Sudha Sree, W/O. Radhareddy Vishnuvardhan Reddy D/O.Late Patluri Krishna Reddy, Age 46 years, Occ; House wife, Saritha Residency, Sy.No. 69/1, 70,71,72, Shanthinagar, Medchal, Ranga Reddy Dist, Telangana-501401
3. Patluri Raghavender Reddy, S/O.Late Patluri Krishna Reddy, Age 38 years, Occ; Business
4. Patluri Varalaxmi, W/O.Late Patluri Krishna Reddy, Age 66 years, Occ; Household No 3 & 4 are R/O. Plot No.1, New Venkataramana Colony, Hastina puram, Vanasthalipuram, Ranga Reddy District, 500070 ...Plaintiffs
AND
1. Marri Anji Reddy, S/O.Bhoomi Reddy, Age 48 years, Occ: Business, R/O. H.NO. 7-110, Mallikarjuna Colony,, Manneguda village, Abdullapurmet mandal, Ranga Reddy District-501510
2. All concerned ...Defendants

All concerned
Please take notice that the above plaintiffs have filed the above suit for Declaration To declare the plaintiffs are the legal heirs of the Late Patluri Krishna Reddy, s/o. Patluri Varadha Reddy who died on 26-10-2024 and the above case is posted on 21-01-2025 at 10-30 a.m. That if any person or persons having any objections, claims, interest they may appear before the Hon'ble JUNIOR CIVIL JUDGE CUM XIV M.M.COURT; R.R.DIST, AT; HAYATHNAGAR, either in person or through an Advocate on **21-01-2025** at 10-30 a.m., failing which the matter will be decided basing on the documents available on record.

YAMARENDER REDDY
T.SAILAJA RANI &
Y.PRAGNA REDDY
ADVOCATES
Office: Plot No. 94, B.N. Reddy Colony Vanasthalipuram, Ranga Reddy Dist-70
Ph.No. 9848845566

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE VIKARABAD DISTRICT AT. VIKARABAD
O.S.NO. 218 OF 2023

BETWEEN
M.Narayan Goud and another ...PLAINTIFFS
AND
M.Srinivas Goud and others ..DEFENDANTS

To,
1.M.Saicharan Goud S/o M.Srinivas Goud age 30 Years Occ. Employee R/o II Black Q.No.12 Yennepally Village, Vikarabad Mandal and District. (D2)
2.B.Vinod Kumar S/o B.Raghuram Age 50 Years Occ. Business R/o H.No.2-2-800/501/B, Padmanabha Nager, retibowli, Mehadipatnam Hyderabad (D3)
3.R.Mahender Yadav S/o R.Mallesh age 55 Years Occ. Business R/o H.No.22-1-588, Noorkhan Bazar, Hyderabad. (D4)
4.P.Babu Yadav S/o Dasharth Yadav age 45 Years Occ. Business R/o H.No. 3-4-512/63, Barakthapura Hyderabad(D5)
5.Allam Mallesham S/oLate. Jangaiah age 64 Years Occ. Agriculture R/o H.No.7- 51, Shankarpally Village, and mandal Ranga Reddy District(D6)
6.Satha Athma lingam S/o late. Lingappa age 70 Years Occ.Business R/H.No.8-102/3, Shankarpally Village and Mandal Ranga Reddy District (D7)
7.T. Sham Prasad S/o T.P.N. Murthy age 48 Years Occ. Employee R/o H.No.2 Canton Row, medchal Road, N.H.7 Petbasherabad, Hyderabad (D8)
8. Lankoji Geetha Krishna S/o Lankoji Sudhakar Babu Age 38 years Occ. House Wife R/o Flat No.201, Laxmi Sri Towers, Balaji Nager, Kukatpally, Hyderabad (D10) DEFENDANTS

Take notice that, the above case is posted on 30-01-2025 before the above court for your appearance, as such you have to appear either in person or through advocate on the date mentioned above by 10.30 A.M.

VIJAY KUMAR TIRMAL
B.Com. L.L.B
ADVOCATE
H.No. 7-3-26/2,Seetharam Pet TANDUR, VIKARABAD DISTRICT
Cell.No.9959808099

SUMMONS FOR SETTLEMENT OF ISSUES

IN THE COURT OF THE HON'BLE VI ADDL DISTRICT JUDGE RANGAREDDY DISTRICT: AT: KUKATPALLY
O.S.No. 87OF 2024

Between:
Smt.A.Lavanya, rep by her G.P.A ...PLAINTIFF
A N D
M/s.WINCON HOUSING PRIVATE LIMITED & Others ...DEFENDANTS

To,
Smt.M.Sudha, W/o.T.Laxma Reddy, Residing at Survey No.83 Ananad Nagar Colony, Chinna Thokatta, New Bowenpally, Secunderabad.
... Defendants No.5

Whereas the above named Plaintiff has instituted a suit against you for Specific Performance, partition and Separate Possession and Injunction. You are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed on 22-01-2025 at 10-30 A.M to answer the claim, and further you are hereby directed to file within 30 days of Service of the summons a written statement of your defense and to produce on the said day all documents in your possession or power upon which you base your defence.

Take notice that in default of your appearance and to file your written statement within 30 days the suit will be heard and determined in your absence.

(BY ORDER OF THE COURT)
S.MALLA RAO
D.Mahender Rao
B.Dheeraj Kumar
Advocates
1-10-122/26, Street No.8, Ashok Nagar, Hyderabad-20

BEFORE THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL-CUM- ADDLCHIEF JUDGE: C.C.C. AT: SECUNDERABAD
O.P. No.16 of 2024

Between:
Mr.Madduri Ritesh @ Madhur Ritesh @ Ritesh ...Petitioner
AND
Mr.Klein Sebastian and Others ...Respondents

To.
Mr.Klein Sebastian S/o. Sebastian. T. Aged about: 31 yrs, Occ: Driver of the Crime Vehicle, R/o.1-4-941. Flat No: 101, Shatabdi Nilayam, Gandhinagar, Musheerabd, Hyd-500 020.

Please take notice that in the above matter the Petitioner had filed a case against you (Respondent No.1) for compensation of Rs.20,00,000/- and the same is posted for your appearance on 07-01-2025. You are advised to appear on 07-01-2025 at about 10.30 a.m. before the said Court either in person or through an Advocate failing which, the case will be decided ex parte.

(BY THE ORDER OF THE COURT)
K.S.JAYA BABU RAO
Advocate Counsel for Petitioner
Off: #: 1-10-98/20, 2nd Floor, Near Vatsalya Guest House, Care Plus Clinic, Dwarakadas Colony, Begumpet, Hyderabad-16.
Cell: 9849531963

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, AT: MAHESHWARAM
I.A.No.598 OF 2024
IN
I.A.No. 305 OF 2021
IN
O.S.NO. 128 OF 2021

Between:
Jeniga Kalamma ....Petitioner/Plaintiff
AND
Rajamma and (5) Others ....Respondents/Defendants

To
R6.Karumanchi Subba Rao S/o K.Veeraiah, Aged about 76 years, Occ: Business, R/o.Flat No.20, RK Puram, Kothapet, Saroor Nagar Mandal Ranga Reddy Dist. Telangana-500035

Please take Notice that the plaintiff has filed the above suit along with IA No. 305 of 2021, for partition and Separate possession in respect of the suit schedule property, on the file of the Junior Civil Judge, Court at Maheshwaram Ranga Reddy District. The above said case and IA's is posted for your appearance on 08-01-2025 at 10.30 A.M. personally or through on advocate or Else the matter will be decided Ex-party

SCHEDULE OF PROPERTY

All the Agriculture land in Sy.No.193/E1/1 adm Ac.1-09gts, Sy.No.193/E2/2 adm Ac.0-05gts, in Sy.No.193/E1/2 adm 2-09gts, and Sy.No.193/E2/1 adm 0-35gts total Adm Ac.4-018gts Situated at AgarMiyaguda Grampanchayat Lemor Village, Kandukur Mandal, Ranga Reddy Dist. Bounded by : NORTH: Land of kothakapu Ravi. SOUTH: Land of Yasa Narsimha. EAST: Land of Sathyanarayana. WEST: Land of Nirati Anjaiah.

(BY THE ORDER OR THE COURT)
M/s. E.ESRAYAL,
Advocate
R/O Flat No. 104,Srivani Apartment, Opp: Amaravathi Bar And Restaurant, Green Park Colony. Saroor Nagar, Hyd.
Cell No.9948097298,9440438252

మహారాజశ్రీ ఒంగోలు ఫ్యామిలీ జడ్జి వారి కోర్టులో
ఒంగోలు
Crl.mp 3864/2023
MC NO 2/2017
సామంతపూడి దుర్గాకుమారి ...పిటీషనరు
వర్సెస్
సామంతపూడి వెంకట సుబ్బారావు) ...రెస్పాండెంట్

To
సామంతపుడి వెంకటసుబ్బారావు,S/o పున్నయ్య, రిటైర్డ్ సీనియర్ అసిస్టెంట్, అంజనాద్రి అపార్ట్మెంట్, కూకట్ పల్లి,వివేకా నగర్, భాష్యం స్కూల్ పక్కన, హైదరాబాద్500072.

పై పిటీషన్ లో మీకు కోర్టు వారు ఏన్నిసార్లు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపర్ ప్రకటన ద్వారా మీకు నోటీసు నిమిత్తం వాయిదా తేది 09.01.2025 కు వేసి యున్నారు కావున మీరు ఆరోజు ఉదయం గం 10:30 కి స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరై మీకు గల అక్షేపణలు తెలుపుకొనవలెను లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచడమైనది
శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు

ఇట్లు
MD. యాసిన్
D.ఏడుకొండలు
U.వెంకటేశ్వర్లు
P అజయ్ గౌడ్
న్యాయవాదులు, ఒంగోలు, ప్రకాశం జిల్లా.AP

IN THE COURT OF THE HON'BLE IV ADDITIONAL JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT, AT : L.B. NAGAR
O.S.No. 847 OF 2024

BETWEEN:
Chada Krishnaveni and others ..Plaintiffs
AND
The Tahsildar, Balapur Mandal And all Concerned. ..Defendants

Whereas, the above Plaintiffs have filed Suit for declaration to declare the Plaintiffs as Legal Heirs to the below mentioned schedule property. In the above Suit, all concerned are hereby summoned to appear in this court in person or by an advocate on **21-01-2025** at 10:30 A.M, before this Hon'ble court and put their objection, if any.
Take notice that in default of your appearance on the day above mentioned, the case will be heard and determined on merits.

"SUIT SCHEDULE PROPERTY"

All that the part and parcel of the Plot No.464, admeasuring 300 Sq.Yds in Sy No.82 to 85, situated at Nadergul Village, Balapur Mandal (previously Saroornagar Mandal), Ranga Reddy District, under Badangpet Municipal Corporation, and bounded by:
NORTH :: Plot No.465
SOUTH :: Plot No.463
EAST :: 40 Feet Road
WEST :: Plot No.475.

// BY ORDER OF THE COURT //
Sd/-
K.Govind Reddy,
Advocate,
Flat No.202, NagariyaApts, Vinay Nagar Colony, Saidabad, Hyderabad-59.
Ph: 9848681345.

IN THE COURT OF HON'BLE PRL.SENIOR CIVIL JUDGE SANGAREDDY DISTRICT AT. SANGAREDDY.
I.A NO. 34 OF 2022
IN
O.S.NO. 2 OF 2022

Between:
1. Vaddepalli Sudharshan Goud S/o Anjaiah Goud.aged about: 36 years, Occ.: Pvt.Service,
2. Vaddepalli Subhash Goud S/o Anjaiah Goud.aged about: 33 years, Occ.: Pvt.Service,
3. Vaddepalli Raj Kumar Goud S/o Anjaiah Goud.aged about: 31 years, Occ.: Pvt.Service,All are R/o.H.No.10-63, Kandi Chimnapur Village & Mandal, Sanga Reddy Dist. .... Petitioners
A N D
1. Anjaiah Goud S /o Late. Malla Goud.Age : 56 years, Occ : Agriculture,R/o.H.No.10-63, Kandi Chimnapur Village & Mandal, Sanga Reddy District.
2. S.Raghuram Reddy S/o. late.S.Laxma Reddy.Aged about 65 years, Occ: Agriculture,R/o. H.No.1-61, Kandi Village & Mandal,Sanga Reddy District.
3. P.Yadagiri Rao S/o P.Mallaiah, Aged about 60 years, Occ: Business,R/o.H.No.5-111/A, Kukatpally, R.R.Dist.
4. D.Janardhan Rao S/o Late.D.Ramchander Rao,Aged about 56 years, Occ: Business, R/o.Flat No.111, Akruthi Enclave, Kukatpally,R.R.Dist. ....Respondents

Sir,
The above named petitioners filed the above I.A No.34 of 2022 against you for perpetual injunction. Despite of several times of filing I.A notices to the above named Respondent No.3 and 4 were awaited for a long time. In these circumstances the Hon'ble Court permitted the petitioners to serve the I.A notices to the above named Respondents through paper publication. As such the Respondent No.3 and 4 in the above I.A are hereby informed that the case is posted on 28-01-2025 for your appearance before the Hon'ble Court. Hence this notice.
Please take notice that you are hereby called upon to enter your appearance in person or through a advocate in the suit/I.A mentioned above on **28-01-2025** at 10.30AM, failing which you will be set ex-parte and the suit will be heard and decided in your absence.

// By Order of Court //
P.SANJEEV KUMAR.
Advocate.
Off @ No.12, First Floor, United Arcade Complex, Near Pillar No.143,Rambagh, Attapur, R.R.Dist.
Mobile No.98492 78986.
Counsel for the Plaintiffs.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE,RANGA REDDY DISTRICT, AT CHEVELLA
I.A.NO.527 OF 2023
IN
O.S.NO.53 OF 2023

BETWEEN:
G.Nagamani @ Govinda Nagamani And another .. PETITIONERS/PLAINTIFFS
A N D
M/s.Venus Tobaco Co.Pvt. Ltd and others .. RESPONDENTS/ DEFENDANTS

To,
R/D-2. P.VISHWA SHANTHI,W/o Dr.P.Shankar Rao,Aged about 67 years, Occ: Housewife, R/o H.No.1-7-5/4/23/A, Gemini Colony Musheerabad, Hyderabad.
R/D-4. G.VIVEKANAND, S/o Late G.Venkata Swamy,Aged about 63 years, Occ: Business, R/o H.No.6-3-138/2/A, Renuka Enclave, Somajiguda, Hyderabad.
D-5. B.VEENA, W/o B.Srihari, Aged about 61 years, Occ: Housewife,R/o H.No.6-3-596/54/4, Venkata Ramana Colony, Khairatabad, Hyderabad.

The Petitioners/Plaintiffs had filed the above suit for Declaration and Recovery Possession against the Respondents/Defendants which includes you in respect of the Suit Schedule Property. The Petitioners/Plaintiffs had also filed an I.A.No.527 of 2023 seeking to restrain the Respondents from alienating or otherwise encumber the Petition Schedule Property. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted to **05.02.2025** at 10.30 a.m. and therefore you may appear before the Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
Sd/-
M/s.Resu Law Office
P.ACHUTHAM REDDY
Advocate,
8-2-293/82/158/A, MLA's Colony, Road No.12, Banjara Hills, Hyderabad-34.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE,RANGA REDDY DISTRICT, AT CHEVELLA
O.S.NO.53 OF 2023

BETWEEN:
G.Nagamani @ Govinda NagamaniAnd another .. PLAINTIFFS
A N D
M/s.Venus Tobaco Co.Pvt. Ltd and others .. DEFENDANTS

To,
D-2. P.VISHWA SHANTHI, W/o Dr.P.Shankar Rao,Aged about 67 years, Occ: Housewife,R/o H.No.1-7-5/4/23/A, Gemini Colony ,Musheerabad, Hyderabad.
D-4. G.VIVEKANAND, S/o Late G.Venkata Swamy, Aged about 63 years, Occ: Business, R/o H.No.6-3-138/2/A, Renuka Enclave, Somajiguda, Hyderabad.
D-5. B.VEENA, W/o B.Srihari, Aged about 61 years, Occ: Housewife, R/o H.No.6-3-596/54/4,Venkata Ramana Colony Khairatabad, Hyderabad.

The Plaintiffs had filed the above suit for Declaration and Recovery Possession against the Defendants which includes you in respect of the Suit Schedule Property. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted to **05.02.2025** at 10.30 a.m. and therefore you may appear before the Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
Sd/-
M/s.Resu Law Office
P.ACHUTHAM REDDY
Advocate,
8-2-293/82/158/A, MLA's Colony, Road No.12, Banjara Hills, Hyderabad-34.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE-CUM-XIV ADDL METROPOLITAN MAGISTRATE COURT. AT: HAYATHNAGAR: R.R.DISTRICT
O.S.NO. 934 OF 2024

Between:
Smt. Anireddy Pushpavathi & others ....Plaintiffs
AND
The Tahsildar, Hayathnagar Mandal, R.R.District & others ...Defendants

NOTICE

To
All Concerned
Please take notice that the above said plaintiffs have filed the above O.S.No. 934 of 2024, against you and another for declaration to declare them as Legal heirs of Late Anireddy Yadagiri Reddy and Late Anireddy Laxma Reddy, in the above said court, and the case is posted to **22-01-2025** for your appearance. Hence you may appear before the said court on **22-01-2025** at 10.30 A.M. by person or through advocate other wise, the case against you will be set ex-parte and the case will be decided in your absence.

BY ORDER OF THE COURT
K. SURENDER
Advocate

IN THE COURT OF THE HON'BLE I ADDLJUNIOR CIVIL JUDGE, CUM XII JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, R.R.DIST AT: RAJENDRANAGAR
O.S. No. 597 OF 2024

Between:
Ramdas Ganapa And another ...Plaintiffs
AND
The Tehsildar/MRO Gandipet , R.R.District,and All Concerned ...Defendants

To,
All Concerned
(Defendant No.2)
Please take notice that the Plaintiff has filed the above suit against you defendant No.2 and you being the defendant in the above suit, the Hon'ble Court pleased to order summons to you defendant No.2 in the above case through this publication and posted the above case to **29-01-2025** for your appearance at 10.30 am. If you defendant No.2 fail to attend before the above Hon'ble Court in the above case in person or through your counsel on the said date and time, then the matter will be decided in your absence.

(BY THE ORDER OF THE HON'BLE COURT)
M/S.P.BHANUPRIYA,
TS/2569/2016
V. Krishna Yadav,
Advocates,
Prakash Nagar Colony, Upper Pally,RajenderNagar (M),R.R.Dist.
Cell no.6281998620

IN THE COURT OF THE HON'BLE II ADDL CHIEF JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
MVOP NO. 2283 of 2022

Between:
Sushanth Maji ...Petitioner
AND
Om Sai Broiler Chicken Market & Trading, and others ...Respondents

To, SS Transport Rep by B. Prabhaker Reddy, S/o Not known, Age: Major, Occ.: Business, R/o D.No.1-6, Nutankal Village, Medchal Malkajgiri District.
Respondent No. 4

Please take notice that the petitioners have filed the above case claiming compensation against you and others. The said case is posted to 17.01.2025, for your appearance either in person or through an advocate. If you failed to appear before the Hon'ble court on the said date at 10:30 am, the matter will be heard and decide exparte.

(BY ORDERS OF THE COURT)
(M. LINGAM NARAYANA)
ADVOCATE Counsel for
Petitioners H.No.: 2-1-139/1, Road No. 5, Venkat Ramana colony, Nagole, Hyderabad-68.
M # 9246346772

IN THE COURT OF HON'BLE PRL.SENIOR CIVIL JUDGE SANGAREDDY DISTRICT AT. SANGAREDDY.
O.S.No. 2 of 2022

Between:
1. Vaddepalli Sudharshan Goud S/o Anjaiah Goud. aged about: 36 years, Occ.: Pvt.Service,
2. Vaddepalli Subhash Goud S/o Anjaiah Goud.aged about: 33 years, Occ.: Pvt.Service,
3. Vaddepalli Raj Kumar Goud S/o Anjaiah Goud.aged about: 31 years, Occ.: Pvt.Service,
All are R/o.H.No.10-63, Kandi Chimnapur Village & Mandal, Sanga Reddy Dist. .... Plaintiffs
A N D
Anjaiah Goud S /o Late. Malla Goud.Age : 56 years, Occ : Agriculture,R/o.H.No.10-63, Kandi Chimnapur Village & Mandal, Sanga Reddy District.
2. S.Raghuram Reddy S/o. late.S.Laxma Reddy.Aged about 65 years, Occ: Agriculture, R/o.H.No.1-61, Kandi Village & Mandal,Sanga Reddy District.
3. P.Yadagiri Rao S/o P.Mallaiah, Aged about 60 years, Occ: Business,R/o.H.No.5-111/A,Kukatpally,R.R.Dist.
4. D.Janardhan Rao S/o Late.D.Ramchander Rao,Aged about 56 years, Occ: Business, R/o.Flat No.111, Akruthi Enclave, Kukatpally,R.R.Dist. .... Defendants

Sir,
The above named plaintiffs filed the above suit against you for partition, declaration & perpetual injunction. Despite of several times of filing of summon notices to the defendant No.3 and 4 of above were awaited for a long time. In these circumstances the Hon'ble Court permitted the plaintiffs to serve the notices to the above named defendants through paper publication. As such the defendant No.3 and 4 hereby informed that the above case is posted to 28-01-2025 for your appearance before the Hon'ble Court. Hence this notice.
Please take notice that you are hereby called upon to enter your appearance in person or through a advocate in the suit mentioned above on 28-01-2025 at 10.30AM, failing which you will be set ex-parte and the suit will be heard and decided in your absence.

// By Order of Court //
P.SANJEEV KUMAR.
Advocate.
Off @ No.12, First Floor, United Arcade Complex, Near Pillar No.143,Rambagh, Attapur, R.R.Dist.
Mobile No.98492 78986.
Counsel for the Plaintiffs.



నవతెలంగాణ -2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సూర్య ధనుంజయ్, రిపోర్టర్ శ్రీధర్ తదితరులు. నవతెలంగాణ -సుల్తాన్ బజార్



గౌలిగూడలోని ప్రజాపక్ష పార్టీ కార్యాలయంలో నవతెలంగాణక్యాలెండర్ ను ఆవిష్కరించిన జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్, నరేష్, రిపోర్టర్ శ్రీధర్ తదితరులు నవతెలంగాణ -సుల్తాన్ బజార్

ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్‌ల ఏర్పాటుకు స్థలాలను గుర్తించండి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురి శెట్టి



నవతెలంగాణ- సిటీబ్యూరో

పాఠశాలల్లో, గురుకులాల్లో ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ల ఏర్పాటుకు స్థలాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి డీఈవోను ఆదేశించారు. శనివారం రవాణా, డీఈఓ, జిహెచ్ఎంసి, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ శాఖల అధికారులతో రోడ్డు భద్రత మాసోత్సవాలపై సమీక్షించి తగు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేయనున్న ట్రాఫిక్ అవేర్నెస్ పార్కుల ఏర్పాటుకు స్థలాలను గుర్తించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణిని, జిల్లా లో 55 బ్లాక్ స్పాట్ లను గుర్తించి 37 పూర్తి చేయడం జరిగిందని మిగిత వాటిని నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ను ఆదేశించారు. రోడ్డు భద్రతపై భారీ ర్యాలీని నిర్వహించాలని అలాగే రోడ్డు ప్రమాదాలు జరగకుండా పాఠశాలలు, కళాశాలల వద్ద సైన్ బోర్డులు, డంబుల్ స్టిక్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు మంత్రి పొన్నం ప్రభాకర్ రోడ్డు భద్రత మాసో త్సవాల నిర్వహణపై, జిల్లా కలెక్టర్లు జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని నేడు రొడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతు మన్నారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి రవాణా శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ సి.రమేష్, డి ఈవో రోహిణి, ఎస్సి, ఎస్టీ, బి సి, మైనారిటీ సంక్షేమ అధికారులు ఆర్. కోటిజీ, ఇలియాజ్ అహ్మద్, జి హెచ్ ఎం సి, రవాణా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేరం చేస్తే శిక్ష పడుతుందనే భయం పుట్టాలి

- నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలి
- ఉత్తమ పనితీరు కనబరిచిన వారికి తగిన గుర్తింపు
- రాచకొండ సీపీ సుధీర్ బాబు



నవతెలంగాణ-సిటీబ్యూరో

కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు అదే లభిస్తుందని, వారికే తగిన విధంగా రివార్డులు, ప్రశంసలు అందిస్తామని రాచకొండ సీపీ సుధీర్ బాబు తెలిపారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఇటీవల నమోదైన కొన్ని కేసులలో సత్వరమే స్పందించి నేరస్తులను పట్టుకొని బాధితులకు న్యాయం చేసిన పోలీసు అధికారులను, సిబ్బందిని సీపీ ప్రశంసా పత్రాలతో సత్కరించారు. శనివారం రాచకొండ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సీపీ మట్లాడారు. నేర పరిశోధన, దర్యాప్తులో పాల్గొనే అన్ని స్థాయి సిబ్బంది, అధికారులు నేరస్తులకు శిక్ష పడే ఏకైక లక్ష్యంతో పనిచేయాలని సూచించారు. నేరాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ విడిచి పెట్టకూడదని, నేరం చేస్తే తప్ప కుండా శిక్షపడుతుందనే భయం నేరస్తుల్లో పుట్టాలన్నారు. నేరం ఎవరు చేసినా నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపి చట్ట ప్రకారం శిక్షలు పడేలా పనిచేయాలన్నారు. నేరస్తులకు శిక్షా రేటును పెంచే లక్ష్యంతో రాచకొండ కమిషనరేట్ పరిధిలో కేసుల దర్యాప్తు సమయంలో పాటించవలసిన విధానాలు, తీసుకోవలసిన జాగ్రత్తలపై సూచించారు. ఎస్ఓపీ, చెక్ లిస్ట్ లను అనుసరిస్తూ అందరూ సమన్వయంతో పనిచేస్తే నేరస్తులకు తగిన శిక్ష పడుతుందన్నారు. అదే విధంగా పోలీసులు, ప్రాసిక్యూటర్స్ కలసి కేసుకు సంబంధించిన విషయాలను చర్చించి నేరస్తులకు తగిన శిక్ష పడే విధంగా పనిచేయాలన్నారు. రాష్ట్రంలో గరిష్ట శిక్షా రేటుతో అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు రాచకొండ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌లతో పాటు కోర్టు డ్యూటీ ఆఫీసర్ల కృషిని ప్రత్యేకంగా అభినందించారు.

సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో...

సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఒక పోక్సో కేసులో అభం శుభం తెలియని (బాలికపై) కన్న కూతురిపైనే లైంగిక దాడికి పాల్పడిన తండ్రికి జీవిత ఖైదు శిక్ష పడేలా ఉత్తమ రీతిలో నిష్పాక్షిక విచారణ సాగించిన కేసు విచారణాధికారి ఏసీపీ శ్రీధర్ రెడ్డితోపాటు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సునీతను సీపీ ప్రత్యేకంగా అభినందించారు.

కేసుల వివరాలు పరిశీలిస్తేలి...

- నేరేడ్‌మెట్ పరిధిలో నమోదైన ఒక కేసులో ఒక వ్యక్తి రాత్రిపూట తాళం వేసిన ఒక ఇంట్లో అక్రమంగా చొరబడి బీరువాను పగలగొట్టి దొంగతనం చేయడానికి ప్రయత్నించగా ఆ శబ్దానికి పక్కింట్లో ఉన్నవాళ్లు అప్రమత్తమై తక్షణమే డయల్ 100 కు కాల్ చేసి సమాచారం అందించగా నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పెట్రోల్ కార్ సిబ్బంది తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకొని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో డయల్ 100 సిబ్బంది సత్వరమే స్పందించడంతో దోపిడీ జరగలేదు.

విధుల్లో ఉన్న సిబ్బంది అనుమానంతో...

కందుకూరులి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన మరో కేసులో ఒక మైనింగ్ క్వారీ నుండి దాదాపు పదివేల రూపాయలు విలువైన మోటార్ వైర్లను దొంగిలించి తీసుకు వెళుతున్న నేరస్తులను పెట్రోల్ కార్ విధుల్లో ఉన్న సిబ్బంది అనుమానంతో వెంబడించి వారిని అడ్డగించి విచారించగా దొంగతనం చేసినట్టు నిర్ధారణ కాగా తక్షణమే వారిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు.

బైక్ నెంబర్ ద్వారా కేవలం 24 గంటల్లోనే...

మేడిపల్లి స్టేషన్ పరిధిలో నమోదైన చైన్ స్నాచింగ్ కేసులో ఏసీపీ, స్టేషన్ హౌస్ అధికారితోపాటు స్టేషన్ క్రైమ్ టీమ్ అధికారులు సంఘటన జరిగిన స్థలాన్ని స్వయంగా సందర్శించారు. రాచకొండ ఐటి సెల్ సిబ్బంది సహాయంతో సమీపంలోని సీసీటీవీ కెమెరాలను పరిశీలించి అనుమానితుడి బైక్ నెంబర్ ద్వారా కేవలం 24 గంటల్లోనే నేరస్థుడిని పట్టుకొని కేసును చేధించారు. ఈ కేసుల్లో సత్వరమే స్పందించి నేరస్తులను అతి తక్కువ సమయంలోనే పట్టుకున్న అధికారులు, సిబ్బందిని కమిషనర్ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ క్రైమ్ అరవింద్ బాబు, అదనపు డీసీపీ అడ్మిన్ శివకుమార్, ఏసీపీ ఐటి సెల్ నరేందర్ గౌడ్, ఏసీపీ సీసీఆర్‌బీ బి. రమేష్‌తోపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

డబ్బులు వసూలు చేస్తున్న అధికారుల పై చర్యలు తీసుకోవాలి..

- కాంగ్రెస్ ఇన్‌చార్జి పులిపాటి రాజేశ్ కుమార్
- చార్మినార్ జోనల్ అధికారులకు ఫిర్యాదు..



నవతెలంగాణ - ధూల్ పేట్

ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో బాధితుల వద్ద డబ్బులు వసూలు అధికారుల పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ బహదూర్ పురా, చాంద్రాయణగుట్ట, చార్మినార్, యాకుత్‌పురా ఇన్‌చార్జిలు పులిపాటి రాజేశ్ కుమార్, బోయ నగేష్, ముజీబుల్లాహ్ షరీఫ్, కే.రవి రాజ్ లు అన్నారు. శనివారం చార్మినార్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో జాయింట్ జోనల్ కమిషనర్ శైలజతో భేటీ అయ్యారు. ఆధారాలతో పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సర్వే నేపథ్యంలో అధికారులు ప్రతి ధరఖాస్తుదారుని వద్ద రూ.300 నుంచి రూ. 3వేల వరకు డిమాండ్ చేసి డబ్బులు తీసుకుంటు న్నారన్నారు. అలాంటి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . దీనికి జాయింట్ జోనల్ కమిషనర్ స్పందిస్తూ వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకుంటామని, ఇందిరమ్మ ఇండ్ల ఎంక్వయిరీ సాఫీగా జరుపుతామని హామీ ఇచ్చారు.

ఇండ్ల సర్వేలో ఎవరూ డబ్బులు ఇవ్వొద్దు : జాయింట్ జోనల్ కమిషనర్ శైలజ..

ఇండ్ల సర్వేలో భాగంగా అధికారులకు సిబ్బందికి ఏ ఒక్క దరఖాస్తుదారుడు డబ్బులు ఇవ్వొద్దని జాయింట్ జోనల్ కమీషనర్ శైలజ సూచించారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో భాగంగా అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఇస్తున్న పథకం అన్నారు. ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే మున్సిపల్ సర్కిల్ కార్యాలయంలో, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చెయ్యాలని కోరారు. ఈ భేటీలో ఫలక్‌నుమా, చాంద్రాయణగుట్ట, సంతోష్ నగర్ డిప్యూటీ కమిషనర్లు, తదితర అధికారులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే

- జీహెచ్ఎంసీ చార్మినార్ జోన్ జాయింట్ కమిషనర్ ఏ.శైలజ, రంగారెడ్డి జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ డి. చంప్ల నాయక్



నవతెలంగాణ - ధూల్ పేట్

ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఎలాంటి సమస్యలు తలేత్తకుండా పకడ్బందీగా నిర్వహించాలని జీహెచ్ఎంసీ చార్మినార్ జోన్ జాయింట్ కమిషనర్ ఏ.శైలజ, రంగారెడ్డి జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ డి. చంప్ల నాయక్ లు సూచించారు. జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి ఆదేశాల మేరకు చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ టీ. వెంకన్న పర్యవేక్షణలో శనివారం చాంద్రాయణగుట్ట గ్రేస్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో సర్వే నిర్వహిస్తున్న సూపర్వైజర్లు, సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. సర్వే నిర్వహణపై హౌసింగ్ విభాగం అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో పలు అంశాలను వివరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరి సర్వే నిర్వహించాలన్నారు. ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వే క్షుణ్ణంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి ఇంటికి వెళ్లి స్పష్టమైన వివరాలు సేకరించి నిజమైన లబ్ధిదారుని ఎంపిక చేయాల్సిన అవసరముందన్నారు. సంతోష్ నగర్, చాంద్రాయణగుట్ట, ఫలక్ నుమా, రాజేంద్రనగర్ సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్ లు , శైలజా, సురేందర్, అరుణ కుమారి, రవి కుమార్ , ఇందిరమ్మ ఇళ్ల సర్వే హౌసింగ్ విభాగం ఇంచార్జ్ అధికారులు హుస్సేన భాను, మహేష్, పలు విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



రోడ్డు పక్కన కబ్జాల తొలగింపు

నవతెలంగాణ-మెహిదీపట్నం

రోడ్డు పక్కన స్థలాన్ని ఆక్రమించి అక్రమంగా భవన నిర్మాణ పదార్థాల దందాను సాగిస్తున్న కబ్జాదారుల వ్యాపారానికి ఖైరతాబాద్ జీహెచ్ఎంసీ సర్కిల్ 13 టౌన్ ప్లానింగ్ అధికారులు చెక్ పెట్టారు. టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారి పివి ప్రకాష్ ఆధ్వర్యంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఆ అక్రమ దందాకు ఫుల్ స్టాప్ పెట్టారు. నానల్ నగర్ చౌరస్తా నుంచి టోలిచౌకి వరకు గల ప్రధాన రహదారి పక్కన స్థలాన్ని కొంతమంది కబ్జాదారులు ఆక్రమించి అక్కడ కొంతకాలంగా ఇసుక, కంకర, ఇటుక తదితర భవన నిర్మాణ సామాగ్రినిఅమ్ముతున్నారు. దీంతో రంగంలోకి దిగిన టౌన్ ప్లానింగ్ అధికారులు ట్రాఫిక్ పోలీసుల సహకారంతో వాటిని తొలగించారు. ఈ సందర్భంగా పివి ప్రకాష్ మాట్లాడుతూ రోడ్ల పైన ఆక్రమణలను సహించేది లేదని అలాంటివి ఎక్కడ ఉన్నా తొలగిస్తామని స్పష్టం చేశారు.ఈ కూల్చివేతలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అంజయ్య, పోలీసులు టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవితకు ధర్నాలు చేసే హక్కు లేదు

- కాంగ్రెస్ పార్టీ నాయకులు పిడమర్తి రవి
- ధర్నా చౌక్‌లో పాలాభిషేకంతో సంప్రోక్షణ



నవతెలంగాణ-ముషీరాబాద్

ధర్నా చౌక్ ను ఎత్తివేసిన బీఆర్ఎస్ పార్టీకి ధర్నాలు చేసే హక్కు లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు పిడమర్తి రవి అన్నారు. జాగతి అధ్యక్షురాలు ఎంపీ కవిత ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ధర్నా చేసినందుకు అక్కడ శనివారం పిడమర్తి రవి కాంగ్రెస్ నాయకులతో కలిసి ధర్నా చౌక్ ఎంపీ కవిత ధర్నాతో అపవిత్రమైందని పాలాభిషేకంతో సంప్రోక్షణ చేశారు. అనంతరం మాట్లాడుతూ. బీఆర్ఎస్ పార్టీ పదేండ్లుగా బీసీలకు ఏం చేశారో బహిరంగంగా ప్రకటించాలన్నారు. అప్పుడు కవితకు గుర్తుకురాని బీసీలు ఇప్పుడు గుర్తుకు వచ్చారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై కట్టుబడి ఉందని తెలిపారు. ధర్నా చౌక్ ఉద్యమాలకు కేంద్రమని అటువంటి ఉద్యమ కేంద్రాన్ని ఎత్తివేసిన మీకు ఉద్యమాలు చేసే హక్కు లేదన్నారు. బీఆర్ఎస్‌బీసీ ఎస్సీ ఎస్టీలను మోసం చేసిందని విమర్శించారు. కవిత లిక్కర్ స్కామ్ నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి బీసీలను మోసం చేయాలని బీసీ రాగం ఎత్తుకున్నారన్నారు. బీసీ నాయకుడు ఈటల రాజేందర్ ను ఏ విధంగా హింసించారో రాష్ట్ర ప్రజలకు తెలుసన్నారు. వాళ్లు చేసిన అన్యాయాలను ప్రశ్నించిన వారిని వేధించిన పార్టీ బీఆర్ఎస్ అన్నారు. బీసీ నాయకున్ని రాష్ట్ర అధ్యక్షునిగా ప్రకటించాలని బీసీకి ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. బీసీ నాయకున్ని కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షునిగా చేసిందని గుర్తు చేశారు. మైనార్టీ రాష్ట్ర నాయకులు ముస్తఫా, శ్రీనాథరావు, ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ సంద్ర నరసింహ, ఓయూ జెసి నాయకులు ఏం డి రహీం, ఫారెల్లి సురేష్, ఎం వి వి జాన్, మీసాల మహేష్ దేవరకొండ నరేష్, గణేష్, తదితరులు పాల్గొన్నారు

సివరేజి పైప్ లైన్ పనులను పరిశీలించిన కార్పొరేటర్

నవతెలంగాణ - ముషీరాబాద్



గాంధీనగర్ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్,బాలాజీ రాంసుఖ్ స్వీట్ హౌస్ సమీపంలో ఇటీవల మొదలైన నూతన సివరేజీ పైప్ లైన్ పనులను శనివారం గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. పనులను త్వరగతిన పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని అధికారులు, కాంట్రాక్టర్‌కు, వారి సిబ్బందికి సూచించారు.వీటితో పాటు డివిజన్ లో పలు చోట్ల కొనసాగుతున్న పైప్ లైన్ పనులను సైతం త్వరలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ తెలిపారు. బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ .వాటర్ వర్క్స్ మేనేజర్ కృష్ణ మోహన్, వర్క్ ఇన్స్పెక్టర్ మల్లేష్, శంకర్, సీనియర్ నాయకులు శ్రీకాంత్, ఎం.ఉమేష్, ప్రకాష్ యాద వ్, లక్ష్మణ్ యాదవ్, భారత్,విజయలక్ష్మి, స్థానికులు పాల్గొన్నారు.



'సైకాలజిస్ట్ కౌన్సిల్ ను ఏర్పాటు చేయాలి'

- తెలంగాణ సైకాలజిస్టుల అసోసియేషన్ నూతన సంవత్సర డైరీ ఆవిష్కరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-హిమాయత్ నగర్

సైకాలజిస్టులకు రాష్ట్ర స్థాయిలో 'సైకాలజిస్ట్ కౌన్సిల్' ను ఏర్పాటు చేయాలని తెలంగాణ సైకాలజిస్టుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మోతుకూరి రాంచందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అసోసియేషన్ రూపొందించిన నూతన సంవత్సర డైరీని శనివారం మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాంచందర్ మాట్లాడుతూ నేటి రోజుల్లో విద్యార్థులు, యువతలో పెరిగిపోతున్న విపరీత పోకడలకు, ప్రతి చిన్న విషయానికి మానసికంగా కృంగిపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి కళాశాల లో ఒక సైకాలజిస్ట్ ను నియమించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.సుధాకర్, తేజ పాల్గొన్నారు.

'జ్యోతిరావు పూలే దంపతులకు భారత రత్న ప్రకటించాలి



- బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

మహాత్మా జ్యోతిరావు పూలే దంపతులకు భారత రత్న ప్రకటించాలని బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సామాజిక సంస్కర్త సావిత్రిభాయి పూలే జయంతి సందర్భంగా శనివారం సావిత్రిభాయి పూలే జయంతి ఉత్సవ అధ్యక్షురాలు పరమేశ్వరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాచాల యుగంధర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సావిత్రిభాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళల విద్యకు సంబంధించిన ఆద్యురాలిగా నిలిచి, సమానత్వానికి పోరాడిన సావిత్రిభాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిన రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సావిత్రిభాయి ఆశయాలను సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని సూచించారు.మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలని డిమాండ్ చేశారు. సావిత్రిభాయి పూలే ఫౌండేషన్ చైర్మన్ మీనగ గోపి, బీసీ పొలిటికల్ జేఏసీ సలహాదారులు బడేసాబ్, నాయకులు రామ్మూర్తి గౌడ్, కల్పన దత్త, వనం తిరుపతయ్య, రాఘవేందర్, అంజన్న యాదవ్, మహేందర్ నాయుడు, దేవర శివ, వనం మల్లేష్ యాదవ్, వైనం శివన్న యాదవ్, మహమ్మద్, వసంత చారి తదితరులు పాల్గొన్నారు.

డయాగ్నొస్టిక్ సెంటర్లలో అధిక ధరలను అరికట్టాలి



- పి.వై.ఎల్, పి.ఓ.డబ్ల్యూ ప్రతినిధులు

నవతెలంగాణ - ముషీరాబాద్

డయాగ్నొస్టిక్ సెంటర్ లలో టెస్ట్ లకు అధిక ధరలను అరికట్టాలని ప్రోగ్రెసివ్ యూత్ లీగ్ (పి.వై.ఎల్), ప్రగతిశీల మహిళా సంఘం (పి.ఓ.డబ్ల్యూ) ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.హైదరాబాద్‌లోని వివిధ ప్రయివేటు డయాగ్నొస్టిక్ సెంటర్లు, క్లినిక్ లు, హాస్పిటల్స్ లో ప్రతినిధులు సర్వేలు నిర్వహించారు. పేషంట్ల నుంచి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ప్రభుత్వ హాస్పిటల్లో చేయాల్సిన 106 రకాల టెస్టులు చేయకపోవడంతో ప్రజలు ప్రయివేటు డయాగ్నొస్టిక్ సెంటర్లకు వెళ్ళాల్సి దుస్థితి ఏర్పడిందన్నారు. అలాగే ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా ప్రయివేటు డయాగ్నొస్టిక్ సెంటర్లు కుప్పలు తెప్పలుగా పెరిగాయని, అన్ని డయాగ్నోస్టిక్స్ సెంటర్లలో అన్ని టెస్టులు అధిక ధరలకే చేస్తున్నారని తెలిపారు. వీటి నియంత్రణపై ప్రభుత్వ నియంత్రణ లేదని స్పష్టంగా తెలిసిందన్నారు. అలాగే కొన్ని డయాగ్నొస్టిక్ సెంటర్స్ కొన్ని హాస్పిటల్స్, క్లినిక్ సెంటర్లు మిలాకతై కమీషన్ దందా చేస్తున్నారని ఆరోపించారు. విజయ డయాగ్నోస్టిక్, ఎస్.ఎల్ డయాగ్నొస్టిక్, సుమన్, తపాడియా, మరి కొన్ని చిన్న డయాగ్నో స్టిక్ సెంటర్లు సర్వే చేయగా అధిక ధరలు ఉన్నాయన్నారు. సౌమ్య హాస్పిటల్లో టెస్టుల పేరుతో దోపిడీకి అడ్డూ అదుపు లేదని తెలిపారు. ఎస్.ఎల్ డయాగ్నోస్టిక్ కి కనీసం పార్కింగ్ సౌకర్యం కూడా లేదన్నారు. పుట్టగొడుగుల్లాగా పుట్టుకొస్తున్న డయాగ్నో స్టిక్ సెంటర్లపై ప్రభుత్వం నియంత్రణ ఉండాలని, ఇష్టారాజ్యంగా టెస్టులు పేరుతో డబ్బులు వసూలు చేసే వాటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు డి. స్వరూప పి.వై.ఎల్ రాష్ట్ర అధ్యక్షులు కే.ఎస్ ప్రదీప్, పి.ఓ.డబ్ల్యు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీబాయి, వరలక్ష్మి పి.వై.ఎల్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష కార్యదర్శులు ఎం. రవికుమార్, బి.ఎస్ కృష్ణ పాల్గొన్నారు.



కోఠిలోని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ కార్యాలయంలో నవతెలంగాణ -2025 క్యాలెండర్ ను ఆవిష్కరించిన డైరెక్టర్ ఆఫ్ హెల్త్ అడిషనల్ డైరెక్టర్ (అడ్మిన్) కాకుమాను శశి శ్రీ. రిపోర్టర్ శ్రీధర్ తదితరులు నవతెలంగాణ -సుల్తాన్ బజార్

వడ్డెరలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుంది

- వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు వేముల వెంకటేష్

నవతెలంగాణ - ముషీరాబాద్



కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డెరలను అన్ని విధాలుగా ఆదుకుంటుందని వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు వేముల వెంకటేష్ తెలిపారు. తెలంగాణ వడ్డెర సంఘం చారిటీ ట్రస్ట్ రాష్ట్ర వడ్డే ఓబన్న జయంతి సన్నాహక సమావేశం శనివారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలు మల్లు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు వేముల వెంకటేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వడ్డెరలను ఎస్సీ జాబితాలో చేర్చాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వడ్డెర్లకు ఎటువంటి సంక్షేమ పథకాలు అందలేదని అన్నారు. బండలను కొట్టి జీవితం సాగిస్తున్న వడ్డెర్లకు ప్రమాదంలో చనిపోతే రూ. 10 లక్షల ఆర్థిక సహకారం అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు, వడ్డెర కులస్తుల పిల్లలు చదువుకు దూరం అవుతున్నారని వారికి గురుకులాల్లో ఉచిత చదువు అందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 11న వడ్డే ఓబన్న జయంతిని రవీంద్ర భారతిలో నిర్వహిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న వడ్డెర కుల బంధువులు తెలంగాణ వడ్డెర సంఘం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు 10,000 మంది వడ్డెరలతో సమావేశానికి హాజరవుతారని అన్నారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పిట్ల మల్లేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎత్తురి గణేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు శివరాత్రి భిక్షం, పల్లపు, దుర్గయ్య రాష్ట్ర కార్యదర్శి గుర్రం శ్రీనివాస్, వడ్డేపు శంకర్, రాష్ట్ర ప్రచార కార్యదర్శులు ముద్దంగులు, చెన్నయ్య, రాష్ట్ర కార్మిక శాఖ అధ్యక్షులు కొడదల శ్రీను, 33 జిల్లాల అధ్యక్షులు 112 జిల్లాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలి

- కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్

నవతెలంగాణ-అంబర్‌పేట



అంబర్‌పేట డివిజన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అంబర్‌పేట కార్పొరేటర్ విజయకుమార్ గౌడ్ అన్నారు. శనివారం అంబర్‌పేట డివిజన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణ కోసం స్పీడ్ బ్రేకర్లు కార్పొరేటర్ ఏర్పాటు చేశారు. కార్పొరేటర్ స్థానిక బస్తి ప్రజలు స్థానిక నాయకులతో కలిసి సంబంధిత సిబ్బంది చే రోడ్డు ప్రమాదాల నివారణ కోసంఅవసరమైన చోట బాపునగర్, చెన్నారెడ్డి నగర్,న్యూ పటేల్ నగర్ లో నూతన స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయించారు. ప్రమాదాల నివారణకు త్వరలోనే మరిన్ని ఏరియాలలో కూడా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. యువకులు విచ్చలవిడిగా డ్రైవింగ్ చేయకుండా తల్లిదండ్రులు తగిన సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు. అదేవిధంగా చిన్న చిన్న ఇరుకు రోడ్లలో పెద్ద వెహికల్స్ రాకుండా చూడాలని అందుకు బస్తీ పెద్దలు దృష్టి సారించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక బస్తి ప్రజలు, వివిధ పార్టీల నాయకులు దయాకర్ యాదవ్, చిమ్మిజాకీ బాబు,మోహన్,శారద, సంతోచారి వర్కింగ్ స్పెక్టర్ దుర్గ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ క్యాలెండర్‌ను జీహెచ్ఎంసీ గోషామహల్ సర్కిల్ - 14 డిప్యూటీ కమిషనర్ విద్యాధర్ తో అవిష్కరిస్తున్న రిపోర్టర్‌లు వెంకట స్వామి, శ్రీధర్, ఏడీవిటి మధు తదితరులు నవతెలంగాణ -సుల్తాన్ బజార్

మమ్మల్ని మాట్లాడనివ్వండి..



కడలి రౌతు... అక్షరాలు సమాజ మార్పుకు తోడ్పడతాయని బలంగా నమ్మింది. అందుకే తన రచనల ద్వారా సమానత్వం కోసం తపిస్తోంది. స్త్రీల గుండెలోతుల్లో దాగి ఉన్న ప్రతి భావాన్ని తన అక్షరాల్లో ఒలికిస్తోంది. కథలు, కవితలు, ప్రేమలేఖలు, నవలలు అంటూ తనదైన శైలిలో ముందుకు దూసుకుపోతున్న ఆధునిక మహిళ. ఆమె ప్రతి రచన నేటి అమ్మాయిల జీవితాలకు అద్దం పడుతుంది. ఈ పురుషాధిక్య సమాజంతో పోరాడే శక్తినిస్తుంది. ఆమేంటో ఆమెకు తెలిపే ప్రయత్నం చేస్తోంది. ఇలా అక్షరాలే జీవితంగా బతుకుతున్న ఆమెతో మానవి సంభాషణ...

మీ బాల్యం ఎలా సాగింది?

నేను ఖమ్మంలో పుట్టి పెరిగాను. అమ్మ కవిత, ప్రభుత్వ ఉద్యోగి. నాన్న రౌతు రవి. మా నాన్న ఎప్పుడూ ఏదో ఒకటి రాస్తుండేవాడు. వాటిని మా అమ్మ ఎంతో ఆసక్తిగా చదివేది. అంతే కాదు రాసిన వాటి గురించి ఇంట్లో ఎప్పుడూ చర్చలు జరుగుతుండేవి. అది చూసి వాటిల్లో ఏముందో తెలుసుకోవాలనే కుతూహల నాకూ ఉండేది. ఐదారేండ్లు వచ్చినప్పటి నుండి నేనూ చదవడం మొదలుపెట్టాను. పుస్తకాలపై అవగాహన ఏర్పడింది. నాన్న ఏం రాసినా ప్రజాసమస్యలపైనే రాసేవారు.

రాయడం ఎప్పుడు మొదలుపెట్టారు?

చిన్నప్పటి నుండే నేను రాసిన కవితలు పత్రికల్లో వచ్చేవి. ప్రతి విషయంపై అక్షరాల ద్వారా స్పందించడం నాన్న నుండే నేర్చుకున్నాను. చదవడం, రాయడం మొదలుపెట్టిన తర్వాత ఇంట్లో బాగా ప్రోత్సహించేవారు. ఏదైనా రాసిన రోజు అమ్మ నాకు చాక్లెట్ కొనిచ్చేది. ఇదేదో బాగుంది కదా అని ఇంకా రాసేదాన్ని. అలాగే నాకేమైనా కావాలంటే మాటలతో అడగడం కన్నా లెటర్ రూపంలో రాసి ఇస్తే దానికి త్వరగా స్పందించేది అమ్మ. ఒకసారి అలా డీవీడీ ప్లేయర్ కొనిపిచ్చింది. మాటల కన్నా అక్షరాల ద్వారా మన భావాలను అర్థమయ్యేలా చెప్పొచ్చని అర్థమై అప్పటి నుండి నా ఫీలింగ్స్‌ను రాయడం మొదలుపెట్టాను. మొదట్లో ఏదో అలా రాసినా ఓ పదేండ్ల నుండే సీరియస్‌గా రాస్తున్నాను.

మీ చదువు ఎలా సాగింది..?

చదువులో చిన్నప్పటి నుండి టాపర్‌ని. స్కూలింగ్, ఇంటర్ ఖమ్మంలోనే పూర్తి చేశాను. ఆ తర్వాత డిగ్రీలో బిఎస్సీ, మాస్టర్స్ ఇంగ్లీష్ లెటరేచర్ ఉస్మానియాలో పూర్తి చేశాను. అలాగే ఉమెన్స్ స్టడీస్‌లో పీజీ డిప్లొమా కూడా చేశాను. చదువు పూర్తి చేసిన తర్వాత అక్కడక్కడ ఉద్యోగాలు కూడా చేశాను. అయితే నాకు కావల్సింది ఏంటీ, నేను వెళ్లాల్సిన దారి ఏదీ అనేది తెలుసుకోవడానికి కాస్త టైం పట్టింది. మొత్తానికి ఇప్పుడు ఇలా రచయితగా స్థిరపడిపోయాను.

ఓ రచయితగా ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నారా?

ఎదుర్కొన్నాను. నేను రాసినవి చూసి చాలా మంది రకరకాలుగా మాట్లాడేవారు. పీరియడ్స్ గురించి రాస్తే 'నీకొక్కదానికే పీరియడ్స్ వస్తాయా, ప్రపంచంలో నువ్వొక్కదానివే అమ్మాయివా, మిగిలిన వాళ్లెవరికీ రావా' అనే వారు. నాకే కాదు ఇలా రాసే ప్రతి అమ్మాయి ఇలాంటి సమస్యలే ఎదుర్కొంటుంది. అంతే కాదు 'ఆ అమ్మాయి మోహం చూపించి, అందమైన బట్టలు వేసుకొని, మేకప్ వేసుకొని పుస్తకాలు అమ్ముకుంటుంది' అన్నవాళ్లూ ఉన్నారు. పెద్దపెద్ద వాళ్లు కూడా ఇలా మాట్లాడడం చూస్తే చిర్రెత్తి పోయేది. ఎవరు ఏమనుకున్నా నాకు తెలిసింది, నాకు వినిపించింది, కనిపించింది, నేను అనుభవించింది, కేవలం నేను అమ్మాయిని కావడం వల్ల కోల్పోయింది ఇలా ప్రతి విషయాన్ని రాస్తున్నాను. నేను అనుభవించింది, నేను మహిళను అయినందుకు నాకు అందకుండా పోయింది ఇలా ప్రతి విషయాన్ని రాస్తున్నాను. ఎవరు ఏమన్నా చిన్నప్పటి నుండి నాన్న నన్ను ప్రతి విషయంలో వెనకేసు కొచ్చేవారు.

ఫెమినిజం గురించి మీరేం చెబుతారు?

చాలా మంది మగవాళ్లు ఫెయినిజం అనే పదం వినగానే ఉలిక్కి పడతారు. వీళ్లు మగవాళ్లకు వ్యతిరేకులు అనుకుంటారు. అయితే పితృ స్వామ్యానికి వ్యతిరేకం మాతృస్వామ్యం కాదు. సమానత్వం అనే విషయాన్ని అర్థం చేసుకోవాలి. ఏండ్లు గడుస్తున్నా సమానత్వం కోసం అడుక్కోవలిసి వస్తుంది. చారిత్రాత్మకంగా దీనికి అనేక కారణాలు ఉన్నాయి. ఐదు రోజుల రుతుస్రావాన్ని అడ్డం పెట్టుకొని స్త్రీలను వెనక్కు నెట్టేస్తున్నారు. సమాజంలో దీన్ని ఇప్పటికీ ఆడవాళ్ల బలహీనతగా భావిస్తున్నారు. బిడ్డకు జన్మ ఇవ్వడం స్త్రీలో ఉన్న గొప్ప విషయం అని తెలుసుకోలేక పోతున్నారు. దాన్ని గౌరవిస్తే సమానత్వం దానంతట అదే వస్తుంది. మగవారు పనిగట్టుకొని మహిళలను ఉద్ధరించాల్సిన అవసరం లేదు. ఒక మహిళ తన సమస్యపై మాట్లాడుతుంటే తనకు అండగా నిలబడితే చాలు. ఆమెను గొంతు విప్పి మాట్లాడనిస్తే చాలు.

రచనల వల్ల సమానత్వం వస్తుందంటారా?

కచ్చితంగా వస్తుంది. అయితే చాలా మంది మగవారు రాతల్లో మాత్రమే సమానత్వం చూపిస్తారు. చేతల్లో వారి నిజస్వరూపాలు కనిపిస్తాయి. మహిళను కించపరిచేలా మాట్లాడతారు. అందుకే రాసే మహిళల సంఖ్య పెరగాలి. అమ్మాయిలకు రాసే అవకాశం కల్పించాలి, ప్రోత్సహించాలి. అప్పుడే సమాజంపై సాహిత్యం మంచి ప్రభావం చూపిస్తుంది. అలాగే స్త్రీలను అర్థం చేసుకొని, గౌరవించి, వాళ్ల అవసరాలను గుర్తించే మగవారి సంఖ్య పెరిగినప్పుడు ఇంకా త్వరగా సమానత్వం వస్తుంది. నేటి తరంలో కొంత వరకు ఆ మార్పు చూస్తున్నాను. ఈ మార్పు ఇంకా రావాలి.

రచనకు అవకాశం ఉన్న అన్ని రంగాలలో అడుగుపెట్టారు, ఇది ఎలా సాధ్యమైంది?

పుస్తకాలు బాగా చదువుతాను. రీసర్చ్ చేస్తాను. ఏదైనా నేర్చుకోవడం అంటే చాలా ఇష్టం. కాబట్టే పాటలు రాశాను, సినిమాలకు స్క్రిప్ట్ రాశాను. వంద పాటల వరకు రాశాను. రెండు సినిమాలకు డైలాగులు, మూడు సినిమాలకు స్క్రీన్‌ప్లే రాశాను. 'ఇట్స్ ఓకే గురు' అనే సినిమా త్వరలో రిలీజ్ కాబోతుంది. 'సత్య' అనే ఓ షాట్ ఫిలింకి డైలాగ్స్ రాశాను. స్క్రీన్ ప్లే రాసిన సినిమాలు ప్రస్తుతం ఆగిపోయాయి. అలాగే కథలు రాసి కడలి కథలు పేరుతో పుస్తకంగా తీసుకొచ్చాను.

మీకు బాగా స్ఫూర్తినిచ్చిన రచయిత?

చలం... ఆయన రాసిన శశిరేఖ, అనసూయ, జీవితాదర్శం చాలా ఇష్టంగా చదివాను. చలం పేరును పచ్చబొట్టు కూడా వేసుకున్నాను. అంత అభిమానిస్తా చలాన్ని. ఆయన్ని నిరంతరం అర్థం చేసుకునే ప్రయత్నం చేస్తాను. స్త్రీ, బిడ్డల శిక్షణ పుస్తకాలు ఎన్ని సార్లు చదివానో లెక్కేలేదు. ఆయన పుస్తకాలు చదివేటప్పుడు అందులో పాత్రలు నేను అనే ఫీలింగ్‌లోకి వెళ్లిపోతాను. బాధ పడాల్సిన విషయం ఏమిటంటే స్త్రీ స్వేచ్ఛ గురించి మాట్లాడినందుకు ఆయన వెలివేయబడ్డారు.

ఇటీవల విడుదలైన చిక్‌లిట్ నవల గురించి చెప్పండి?

దీని కోసం రెండేండ్లు రీసర్చ్ చేశాను. నవలకు కావల్సిన పాత్రల కోసం చాలా మందితో మాట్లాడాను. నేను రాసింది ఏదైనా నేనూ మీలో ఒకదాన్నే అని సమాజానికి చెప్పడం కోసమే రాస్తాను. మహిళలను ఓ స్థాయిలో ఉంచేందుకు ప్రయత్నిస్తాను. ఇందులోని షాలినీ పాత్ర కూడా అలాంటిదే. పాఠకుల్లో మంచి ఆదరణ పొందింది.

మీ ప్రేమ లేఖల గురించి కూడా చెప్పండి?

వైజాగ్‌లో సోలో ట్రావెలింగ్‌కి వెళ్లినపుడు బీచ్‌లో కనిపించిన ఓ సంఘటనను తీసుకొని ప్రేమలేఖలు రాయడం మొదలుపెట్టాను. అలా 40 సంఘటలను 40 లేఖలుగా తీసుకొచ్చాను. వాస్తవానికి ప్రేమ ముసుగులో రాసిన విప్లవ కథలుగా వీటిని నేను భావిస్తాను. అమ్మాయిల్లోనూ ప్రేమ, దాని ఫీలింగ్స్ ఎలా ఉంటాయో వీటి ద్వారా సమాజానికి చెప్పగలిగాను.

భవిష్యత్‌లో ఏం చేయాలనుకుంటున్నారు?

రాస్తూనే ఉంటాము. త్వరలో కవిత్వం పుస్తకం తీసుకురావాలి. అలాగే ఓ నవల సగంలో ఉంది అది కూడా పూర్తి చేయాలి. సమానత్వం వచ్చే వరకు రాస్తూనే ఉంటాను. ఎన్నో ఏండ్లు పోరాటాలు చేస్తే ప్రస్తుతం మనం ఇలా బతకగలుగుతున్నాం. ఇక మనం కోరుకున్న సమానత్వం రావాలంటే ఇంకా చాలా సమయం పడుతుంది. ఓ అమ్మాయి అర్ధరాత్రి ఒంటరిగా నడవగలిగినప్పుడు అందులో నా పాత్ర కూడా కొంత ఉంది అనే ఫీలింగ్ రావాలి. ఆ తృప్తి పొందేందుకు రాస్తూనే ఉంటాను.

- సలీమ



మాట్లాడుతూనే ఉండాలి

ప్రస్తుత సమాజంలో అసలు మాట్లాడకుండా ఉండడం కంటే ఏదో ఒకటి మాట్లాడడం చాలా అవసరం. కచ్చితంగా మాట్లాడాలి. మాట్లాడుతూనే ఉండాలి. మాట్లాడీ మాట్లాడీ చెవులు ఊదరగొడితే కానీ సమాజానికి అర్థమయ్యే పరిస్థితి లేదు. కనుక ఎంత ఎక్కువ మాట్లాడితే అంత మంచిది. పిల్లలకు కూడా తల్లే అన్నీ నేర్పించాలి, అన్నీ చెయ్యాలి అనే ఫీలింగ్ బాగా ఉంది. పిల్లల పెంపకంలో తండ్రికి ఎలాంటి బాధ్యత ఉండదు. ఇందులో మార్పు రావాలి. కుటుంబ పరువును కాపాడాల్సిన బాధ్యత కూడా స్త్రీలపైనే మోపారు. అత్యాచారానికి గురైతే ఆమె తన పవిత్రను కోల్పోయింది అంటుంటారు. దీనివల్లే అత్యాచారాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. పెండ్లి విషయంలో, ఏ వ్యక్తితో, ఎలా బతకాలి అనే విషయంలో అమ్మాయిలకు చాయిస్ ఉంటే ఇలాంటి ఘటనలు జరగవు. సమానత్వం గురించి మాట్లాడితే ఈమె తెగబడింది అంటారు. అలా మాట్లాడే స్త్రీలపై నిందలు వేస్తుంటారు. ఆ అవకాశాన్ని వాళ్లకు మనం ఇవ్వకూడదు.





మాయమైన మానవత్వం

(మొదటిపేజీ తరువాయి)

పాలనలో సంప్రదింపుల ఊసే ఎత్తడం లేదు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఆనాడు అన్నదాతలు రాజధాని ఢిల్లీ సరిహద్దుల్లో సంవత్సరం పాటు ఆందోళన నిర్వహించిన విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన మోడీ 2.0 ప్రభుత్వం రైతులతో చర్చలు జరిపింది. అప్పటి వ్యవసాయ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్, ఆహార మంత్రి పీయుష్ గోయల్, వాణిజ్య శాఖ సహాయ మంత్రి సోమ్ ప్రకాష్‌తో కూడిన కేంద్ర మంత్రుల బృందం 2020 అక్టోబర్ 14వ తేదీ నుండి 2021 జనవరి 22 వరకూ 11 దఫాలుగా సంప్రదింపులు జరిపింది. 2020 డిసెంబర్ 8న కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్వయంగా ఢిల్లీలోని పుసా కాంప్లెక్స్‌కు వెళ్లి రైతు నేతలతో రాత్రి బాగా పొద్దుపోయిన తర్వాత చర్చలు జరిపారు. గత సంవత్సరం ఫిబ్రవరి ప్రారంభంలో రైతులు చలో ఢిల్లీ కార్యక్రమానికి పిలుపునివ్వగా ముగ్గురు కేంద్ర మంత్రులు...గోయల్, అప్పటి వ్యవసాయ మంత్రి అర్జున్ ముండా, హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్...చండీఘర్ వెళ్లి ఆందోళన చేస్తున్న రైతు సంఘాలతో రెండు విడతలుగా చర్చించారు. అయితే ఆ చర్చల్లో పురోగతి సాధ్యపడలేదు. అది వేరే విషయం.

కొనసాగుతున్న ప్రతిష్టంభన

అప్పటి నుండి ప్రతిష్టంభన కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వం మాత్రం రైతు నేతలతో చర్చలకు సుముఖత చూపలేదు. పంట ఉత్పత్తులకు సంబంధించిన కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలని, వ్యవసాయ రుణాలు మాఫీ చేయాలని తదితర డిమాండ్లతో అన్నదాతలు ఆందోళన సాగిస్తుంటే ప్రభుత్వానికి కనీసం చీమ కుట్టినట్లు కూడా లేకపోవడం శోచనీయం. శివరాజ్ సింగ్ చౌహాన్ తన వంతుగా చర్చల నిమిత్తం రైతులకు బహిరంగ ఆహ్వానం పలికారు. కొన్ని రైతు బృందాలతో మంగళవారం భేటీ అయ్యారు. పంజాబ్ మంత్రి గుర్మీత్ సింగ్ ఖుదియన్ సహా రాష్ట్రాల వ్యవసాయ మంత్రులతో సమావేశమై పరిస్థితిని సమీక్షించారు. అయితే ఆందోళన సాగిస్తున్న రైతులతో ఆయన ఇప్పటి వరకూ చర్చలు జరపలేదు.

వికటించిన భేటీ

2020 అక్టోబర్ 14న తొలి దఫా సంప్రదింపులకు రావాల్సిందిగా అప్పటి వ్యవసాయ కార్యదర్శి సంజయ్ అగర్వాల్ రైతు సంఘాలను ఆహ్వానించడం సమస్యలను పరిష్కరించడానికి బదులు పరిస్థితిని మరింత జటిలం చేసిందని ప్రభుత్వం భావిస్తున్నట్లు కన్పిస్తోంది. సమావేశానికి వ్యవసాయ మంత్రి తోమర్ కూడా రావాలని రైతులు డిమాండ్ చేశారు. కృషి భవన్ ఎదుట వ్యవసాయ చట్టాల ప్రతులను దగ్ధం చేసి నినాదాలు చేశారు. 2020 నవంబర్ 26న రైతన్నలు రాజధానికి ప్రదర్శనగా బయలు దేరారు. ఆ తర్వాత 2021 జనవరి 22 వరకూ ప్రభుత్వం, రైతు సంఘాల మధ్య మరో పది రౌండ్ల చర్చలు జరిగాయి. అయితే ఈ సమావేశాలు ఎలాంటి ఫలితాన్ని ఇవ్వలేదు. ఆందోళన చేస్తున్న రైతులు తమ డిమాండ్లపై వెనక్కి తగ్గకుండా ఢిల్లీ సరిహద్దుల దిగ్బంధాన్ని కొనసాగించారు.

చీకటి చట్టాల రద్దు... కొనసాగుతున్న ఆందోళన

2021 జనవరి 21న సుప్రీంకోర్టు చారిత్రక తీర్పు ఇస్తూ వ్యవసాయ చట్టాల అమలుపై స్టే విధించింది. ఈ చట్టాలపై చర్చించేందుకు నలుగురు సభ్యులతో కమిటీని నియమిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కమిటీ సభ్యుల్లో ఒకరైన భారతీయ కిసాన్ యూనియన్ జాతీయ అధ్యక్షుడు, ఆల్ ఇండియా కిసాన్ కోఆర్డినేషన్ కమిటీ నేత భూపీందర్ సింగ్ మాన్ సమావేశాన్ని బహిష్కరించారు. మిగిలిన ముగ్గురు సభ్యులు చట్టాలపై చర్చించి సుప్రీంకోర్టుకు నివేదిక అందజేశారు. చివరికి గురు నానక్ దేవ్ జయంతిని పురస్కరించుకొని 2021 నవంబర్ 19న ప్రధాని నరేంద్ర మోడీ జాతినుద్దేశించి ప్రసంగిస్తూ మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. కాగా డిమాండ్ల సాధన కోసం రైతు సంఘాలైన ఎస్‌కేఎం, కేఎంఎంలు శంభు, ఖనౌరీ సరిహద్దుల వద్ద గత ఏడాది ఫిబ్రవరి 13 నుండి ఆందోళన కొనసాగిస్తూనే ఉన్నాయి. ఢిల్లీ చలో కార్యక్రమాన్ని హర్యానా పోలీసులు అడ్డుకోవడంతో రైతులు అక్కడే బైఠాయించి నిరసన తెలుపుతున్నారు.

కేంద్రం ఏమనుకుంటోంది?

(మొదటిపేజీ తరువాయి)

నామినేట్ చేయలేదు. 2022 జూలైలో బీకేయూ సిధూపూర్ అధ్యక్షుడు జగ్‌జీత్ సింగ్ దల్లేవాల్ ఎస్‌కేఎం నుండి బయటికి వచ్చి ఎస్‌కేయం (రాజకీయేతర)ను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఆయన నవంబర్ 26 నుండి ఆమరణ దీక్షలో ఉన్నారు. వివిధ పిటిషన్లపై విచారణ జరుపుతున్న సుప్రీంకోర్టు శనివారం ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేసింది.

నేటినుంచి కాకినాడలో 'యూటీఎఫ్' స్వర్ణోత్సవాలు

హైదరాబాద్ నుంచి బయలుదేరిన టీఎస్‌యూటీఎఫ్ పతాక జాతా



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆదివారం నుంచి ఈనెల ఎనిమిదో తేదీ వరకు నాలుగు రోజులపాటు ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) స్వర్ణోత్సవాలు కాకినాడలో జరగనున్నాయి. శనివారం హైదరాబాద్‌లోని దోమల్‌గూడలో టీఎస్‌యూటీఎఫ్ పతాక జాతాను సీనియర్ నాయకులు డి మస్తాన్‌రావు ఆ సంఘం పతాకం జెండాను ఊపి ప్రారంభించారు. టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి, ప్రధాన కార్యదర్శి ఎ వెంకట్ నేతృత్వంలో హైదరాబాద్ నుంచి కాకినాడకు పతాక జాతా బయలుదేరి వెళ్లింది. ప్రాంతాలు, యాజమాన్యాలు, క్యాడర్ల అంతరాలను అధిగమించి ఉపాధ్యాయులందరికీ ఒకే సంఘం ఉండాలనే లక్ష్యంతో 1974 ఆగస్టు 10న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో యూటీఎఫ్ ఆవిర్భవించింది. 50 ఏండ్లుగా అదే లక్ష్యంతో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అగ్రగామి పోరాట సంఘంగా ఉన్నది. ఈ సందర్భంగా చావ రవి, వెంకట్ మాట్లాడుతూ అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ లక్ష్యాలతో ప్రభుత్వ విద్యారంగం అభివృద్ధి, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేస్తోందని చెప్పారు. తెలంగాణ ప్రాంతంలో 1977లో ఖమ్మంలో రెండో రాష్ట్ర మహాసభలు, 2003లో హైదరాబాద్‌లో తొమ్మిదో రాష్ట్ర మహాసభలు, 2009లో నల్లగొండలో 11వ రాష్ట్ర మహాసభలు జరిగాయని వివరించారు. ఆ మహాసభల గుర్తుగా మూడు ప్రాంతాల నుంచి సంఘ పతాకాలను తీసుకుని టీఎస్‌యూటీఎఫ్ నాయకులు, కార్యకర్తలు కాకినాడకు తరలి వెళ్లారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ నాయకులు శాంతకుమారి, శ్రీధర్, రవికుమార్, వెంకటప్ప, శారద, యాదయ్య, శ్యామ్ సుందర్, అశోక్, సాయిలు, కిష్టయ్య, జగన్నాథ శర్మ తదితరులు పాల్గొన్నారు.

సాగు భూములకే రైతు భరోసా

(మొదటిపేజీ తరువాయి)

కమిటీ అధ్యయనం చేయనుంది. మల్లన్న సాగర్ నుంచి గోదావరి జలాలను హైదరాబాద్ తాగునీటికి తరలించే డ్రింకింగ్ వాటర్ సప్లై స్కీమ్ ఫేజ్-2, ఫేజ్-3కి క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గతంలో 15 టీఎంసీలకు ప్రతిపాదించిన ఈ పథకాన్ని భవిష్యత్ అవసరాల దృష్ట్యా 20 టీఎంసీలకు పెంచేందుకు ఆమోదం తెలిపింది. అలాగే కొత్తగూడెం పట్టణాన్ని మున్సిపల్ కార్పొరేషన్‌గా అప్ గ్రేడ్ చేసేందుకు క్యాబినెట్ ఆమోద ముద్ర వేసింది.

రాష్ట్రంపై పోలవరం ప్రభావమెంత ?

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో తెలంగాణపై పడే ప్రభావాన్ని ఐఐటీ హైదరాబాద్ బృందంతో అధ్యయనం చేయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆదేశించారు. నెల రోజుల్లో దీనికి సంబంధించిన సమగ్ర నివేదికను తనకు సమర్పించాలని సూచించారు. శనివారం హైదరాబాద్‌లోని సచివాలయంలో సీఎం అధ్యక్షతన నీటిపారుదల శాఖ ఉన్నతాధికారుల సమావేశం జరిగింది. ఇందులో నీటి పారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్‌దాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఐఐటీ హైదరాబాద్ బృందానికి సమన్వయం కోసం ప్రత్యేక అధికారిని నియమించాలని చెప్పారు. పోలవరం నిర్మాణంతో భద్రాచలం దేవాలయానికి ఏర్పడే ముప్పుపై కూడా సమగ్ర అధ్యయనం చేయాలని తెలిపారు. 2022లో 27 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చినప్పుడు భద్రాచలం ముంపునకు గురైనట్టు సీఎంకు అధికారులు వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా చేపట్టిన గోదావరి బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని ముఖ్యమంత్రి దష్టికి తీసుకొచ్చిన అధికారులు, ఈ ప్రాజెక్ట్‌పై ఇటీవల ఏపీ ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని గుర్తుచేశారు. వరద జలాల ఆధారంగా నిర్మిస్తున్న ఆ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని వివరించారు. ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి తెలంగాణ అభ్యంతరాలను తెలియజేయాలని సీఎం అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం అవసరమైతే గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు(జీఆర్ఎంబీ)తో పాటు కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖకు లేఖలు రాయాలని ఆదేశించారు.

సీడీపీవో పరీక్షకు 38.23 శాతం హాజరు : టీజీపీఎస్సీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖలో చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ (సీడీపీవో) పరీక్షను శుక్రవారం, శనివారం రెండురోజులపాటు నిర్వహించామని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ప్రకటించింది. ఈ మేరకు టీజీపీఎస్సీ కార్యదర్శి ఈ నవీన్ నికోలస్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. శుక్రవారం 9,905 మంది దరఖాస్తు చేయగా, పేపర్-1కు 4,169 (42.09 శాతం) మంది, పేపర్-2కు 4,155 (41.95 శాతం) మంది అభ్యర్థులు హాజరయ్యారని వివరించారు. శనివారం 9,907 మంది దరఖాస్తు చేయగా, వారిలో పేపర్-1కు 3,799 (38.35 శాతం) మంది, పేపర్-2కు 3,787 (38.23 శాతం) మంది అభ్యర్థులు పరీక్ష రాశారని తెలిపారు. 23 సీడీపీవో పోస్టుల భర్తీకి 2022 సెప్టెంబర్ ఐదున టీజీపీఎస్సీ నోటిఫికేషన్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ పోస్టుల కోసం రాష్ట్రవ్యాప్తంగా 19,812 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబోరేటరీ (సీఎఫ్ఎస్ఎల్) నివేదిక ఆధారంగా ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) చర్చించి గతేడాది జనవరి మూడు నుంచి ఎనిమిదో తేదీ వరకు నిర్వహించిన రాతపరీక్షలను రద్దు చేస్తున్నట్టు టీజీపీఎస్సీ ప్రకటించింది.

కేంద్రంపై రైతుల ఐక్య పోరు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్రంపై రైతుల ఐక్య పోరుకు కిసాన్ మహా పంచాయత్ పిలుపునిచ్చింది. దేశంలో రైతాంగం పండించే అన్ని పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్పీ), చట్టపరమైన హామీ కోసం ఆందోళన చేస్తున్న రైతుల పట్ల కేంద్రంలోని మోడీ సర్కార్ తీరుపై ఎస్కేఎం నేతలు ధ్వజమెత్తారు. ప్రధాని ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలని, అన్ని రైతు సంఘాలతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. నిరాహార దీక్ష చేస్తున్న రైతు నాయకుడు జగ్జీత్‌సింగ్ దల్లేవాల్ ప్రాణాలు కాపాడే విషయంలో ప్రధాని మోడీ జోక్యం చేసుకోవా లని విజ్ఞప్తి చేశారు.గత కొన్ని రోజులుగా పోరుబాటలో ఉన్న రైతాంగం శనివారం హర్యానాలోని తోహానా, పంజాబ్‌లోని ఖనౌరిల్లో భారీ కిసాన్ మహా పంచాయత్ నిర్వహించింది. కనీస మద్దతు ధర కోసం 40 రోజులుగా దల్లేవాల్ నిరాహార దీక్ష చేస్తున్నారని, ప్రధాని తన నిరంకుశ వైఖరికి స్వస్తి చెప్పాలని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో చట్టానికి ఎవరూ అతీతులు కారని తెలిపారు. శంభు, ఖనౌరి సరిహద్దులో రైతుల ఆందోళనకు మహా పంచాయత్ సంఘీభావం తెలిపింది. ఐక్య కిసాన్ ఉద్యమంలో విశ్వాసాన్ని నింపింది. మహా పంచాయత్ రైతుల ఐక్యతకు పిలుపునిచ్చింది. సంయుక్త కిసాన్ మోర్చా పిలుపునిచ్చిన ఈ మహా పంచాయత్ కార్యక్రమానికి తీవ్రంగా పడిపోయిన ఉష్ణోగ్రతలతో కూడిన ప్రతికూల వాతావరణం నేపథ్యంలో దట్టమైన పొగమంచు ఉన్నప్పటికీ పంజాబ్, హర్యానా, రాజస్థాన్ రాష్ట్రాల నుంచి రైతులు భారీగా తరలివచ్చారు.

జాతీయ వ్యవసాయ, మార్కెటింగ్ విధానాన్ని అంగీకరించం

రైతుల మధ్య ఐక్యత పెరగాలని ఎస్కేఎం నేతలు స్పష్టం చేశారు. కార్పొరేట్లకు అనుకూలంగా మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నేషనల్ పాలసీ ఫ్రేమ్‌వర్క్ ఆన్ అగ్రికల్చరల్ మార్కెటింగ్ (ఎన్‌పీఎఫ్ఎఎం)ను అంగీకరించబోమని, పది రోజుల్లోగా కేంద్ర వ్యవసాయ మంత్రికి లేఖ రాయాలని నిర్ణయించారు. 24 పంటలకు హర్యానా ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర మోసమని రైతు నేతలు విమర్శించారు.

ఈ కిసాన్ మహాపంచాయత్‌లో బికెయు రాకేష్ టికాయత్‌తో పాటు జోగిందర్ సింగ్ ఉగ్రహన్, దర్శన్‌పాల్, పి.కృష్ణ ప్రసాద్, రమీందర్ పాటియాలా, ఇంద్రజీత్ సింగ్, బాబా గుర్దీప్ సింగ్, సుఖ్ దేవ్ జమ్ము, రావుల వెంకయ్య జగ్మతి సాంగ్వాన్ తదితరులు మాట్లాడారు. జనవరి 24న ఢిల్లీలో జరగనున్న ఎస్కేఎం జనరల్ బాడీ సమావేశంలో భవిష్యత్ ఆందోళనలను ప్రకటిస్తామన్నారు.

కనీస మద్దతు ధర ప్రకటించే వరకూ దీక్ష : జగ్జీత్ సింగ్ దల్లేవాల్

కనీస మద్దతు ధర సాధించకుండా దీక్ష విరమించేది లేదని రైతు నేత జగ్జీత్ సింగ్ దల్లేవాల్ అన్నారు. తన ప్రాణాల కంటే దేశంలోని రైతుల జీవితాల గురించే చింతిస్తున్నట్టు తెలిపారు. 40 రోజులుగా దీక్షలో ఉన్న రైతు నేత జగ్జీత్‌సింగ్ దల్లేవాల్‌ను స్ట్రెచర్‌పై మహాపంచాయత్ వేదికపైకి తీసుకొచ్చారు. అక్కడి నుంచి రైతులనుద్దేశించి ఆయన మాట్లాడారు. "ఆపదలో కొట్టుమిట్టాడుతున్న లక్షలాది మంది రైతుల జీవితాలతో పోల్చితే, నా ప్రాణం ముఖ్యం కాదు. ఇప్పటికే ఏడు లక్షల మంది రైతులు వ్యవసాయ రంగంలోని దుస్థితి కారణంగా ఆత్మహత్యలు చేసుకున్నారు. వారి ఆత్మహత్యలను అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. రైతుల ఆత్మహత్యల వివరాల్లోనూ ప్రభుత్వం దొంగ లెక్కలు వేస్తోంది. వాస్తవానికి ఏడు లక్షల మంది ఆత్మహత్య చేసుకుంటే, ప్రభుత్వ లెక్కలు మాత్రం నాలుగు లక్షలనే చెబుతున్నాయి" అని అన్నారు. ప్రభుత్వం ఎంత అణచివేత చర్యలను ప్రయోగించినా, తాము గెలుస్తామని స్పష్టం చేశారు. పోలీసులు తనను అరెస్టు చేసేందుకు చాలా సార్లు ప్రయత్నించారని, పంజాబ్, హర్యా నా నుంచి వందలాది మంది రైతుల ఆందోళన వద్దకు చేరుకుని మద్దతు తెలిపారని అన్నారు. మరోవైపు ఖనౌరి జరిగిన కిసాన్ మహా పంచా యత్‌లో భారీ సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

రైతుల డిమాండ్స్

రైతులు పండించిన పంటలకు ఎంఎస్పీకి చట్టబద్ధ హామీతో పాటు, భూసేకరణ చట్టం-2013ని పునరుద్ధరించడం, వ్యవసాయ రుణాల మాఫీ, రైతులకు, రైతు కూలీలకు పింఛన్, స్మార్ట్ మీటర్ల రద్దు, రైతులపై అక్రమంగా బనాయించిన కేసులను ఉపసంహరించు కోవడం వంటి డిమాండ్ల కోసం రైతులు ఆందోళన చేస్తున్నారు.

కేంద్ర మంత్రి జోక్యం చేసుకోవాలి : పంజాబ్ మంత్రి గుర్మీత్ సింగ్

రైతుల సమస్యల పరిష్కారానికి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ జోక్యం చేసుకోవాలని పంజాబ్ వ్యవసాయ శాఖ మంత్రి గుర్మీత్ సింగ్ ఖుద్దియాన్ కోరారు. శనివారం జరిగిన ప్రీ బడ్జెట్ సమావేశంలో భాగంగా రాష్ట్రాల వ్యవసాయ శాఖ మంత్రులను ఉద్దేశించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కేంద్ర మంత్రి చౌహాన్ మాట్లాడారు. ఈ సమావేశానికి హాజరైన పంజాబ్ వ్యవసాయ శాఖ మంత్రి గుర్మీత్ సింగ్ ఖుద్దియాన్ ఆందోళన చేస్తున్న రైతులకు సంబంధించిన సమస్యను లేవనెత్తారు. ఈ ప్రతిష్టంభనకు ముగింపు పలకడానికి ఆందోళన చేస్తున్న రైతులతో కేంద్రం ప్రభుత్వం చర్చలు జరపాలని కోరారు.

మహా పంచాయత్‌కు వెళ్తుండగా ప్రమాదం.. ముగ్గురు మహిళా రైతులు మృతి







పంజాబ్‌లోని భటిండా జిల్లా కోతా గురు గ్రామం నుంచి తోహానాలోని కిసాన్ మహా పంచాయత్‌కు వెళ్తున్న భారతీయ కిసాన్ యూనియన్ ఏక్తా (ఉగ్రహన్)కు చెందిన ముగ్గురు మహిళా రైతులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. 35 మందికి గాయాలు అయ్యాయి. మరణించిన వారిలో జస్వీర్ కౌర్, సర్బ్జిత్ కౌర్, బల్బీర్ కౌర్ ఉన్నారు. కిసాన్ ఉద్యమంలో అమరులైన వీరికి మహా పంచాయత్ సంతాపం తెలిపింది. బాధిత కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం, ప్రభుత్వ ఉద్యోగం అందించాలని పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.



నాగచైతన్య, సాయిపల్లవి

'నమో నమః శివాయ'..

నాగ చైతన్య నటిస్తున్న లవ్, యాక్షన్ ఎంటర్‌ట్రైనర్ 'తండేల్'. చందూ మొండేటి దర్శకుడు. అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాసు నిర్మిస్తున్నారు. ఇటీవల విడుదలైన ఫస్ట్ సింగిల్ 'బుజ్జి తల్లి' సెన్సేషనల్ హిట్ అయింది. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాలో సాయి పల్లవి కథానాయికగా నటిస్తోంది. ప్రోమోతో ప్రేక్షకులను ఆకట్టుకున్న మేకర్స్ ఇప్పుడు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సెకండ్ సింగిల్ 'నమో నమః శివాయ' లిరికల్ వీడియోను రిలీజ్ చేశారు. దేవి శ్రీ ప్రసాద్ కంపోజ్ చేసిన ఎలక్ట్రిఫైయింగ్ బీట్స్ ఆకట్టుపడేస్తున్నాయి. ట్రాక్ పవర్ ఫుల్, భక్తి వాతావరణాన్ని క్రియేట్ చేసింది. జొన్నవిత్తుల సాహిత్యం శివుని సర్వశక్తి, ఆధ్యాత్మికత సారాంశాన్ని అద్భుతంగా చూపించింది, అనురాగ్ కులకర్ణి వోకల్స్ డైనమిక్‌గా ఉన్నాయి. హరిప్రియ సోల్ ఫుల్ వోకల్స్‌తో ఆకట్టుకుంది. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ మరొక హైలైట్. డ్యాన్స్ ద్వారా భక్తి గాథను అందంగా వివరిస్తూ, శివునికి పవిత్రమైన బ్యాక్ డ్రాప్‌లో చేసిన కొరియోగ్రఫీ ఆకట్టుకుంది. 'లవ్ స్టోరీ'లో తమ ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీతో ప్రేక్షకులను ఆకట్టుకున్న లీడ్ పెయిర్ నాగ చైతన్య, సాయి పల్లవి ఈ పాటలో మెస్మరైజ్ చేశారు. ఈ సినిమా ఫిబ్రవరి 7న విడుదల కానుంది అని చిత్ర యూనిట్ తెలిపింది.

నవచిత్రం

ప్రతీదీ శంకర్ మార్క్‌తోనే..



శంకర్, రామ్‌చరణ్

రామ్ చరణ్ కథానాయకుడిగా శంకర్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'గేమ్ చేంజర్'. అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ నిర్మించారు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ఈ మూవీ ఈనెల 10న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ అవుతోంది. శనివారం ముంబయిలో ప్రెస్‌మీట్ నిర్వహించారు.

ఈ సందర్భంగా రామ్ చరణ్ మాట్లాడుతూ, 'శంకర్‌తో సినిమా చేయడం నా అదృష్టం. ఆయన ప్రతీ విషయంలో ఎంతో పర్టిక్యులర్‌గా ఉంటారు. రాజమౌళి, శంకర్ ఇద్దరూ కూడా టాస్క్ మాస్టర్లే. ఆయనతో పని చేయడాన్ని నేను ఎంతగానో ఎంజాయ్ చేశాను. అందరికీ నచ్చేలా ఈ చిత్రం ఉంటుంది' అని అన్నారు. 'ఈ చిత్రంలో ఐదు పాటలుంటాయి. ఈ పాటలకు 75 కోట్లు ఖర్చు అయ్యాయి. ఒక్కో పాట పది రోజులకు పైగా చిత్రీకరించారు. అన్నీ కూడా శంకర్ మార్క్‌లోనే ఉంటాయి. నా బ్యానర్‌లో ఇది 50వ సినిమా. అందుకే ఈ చిత్రాన్ని చాలా ప్రత్యేకంగా భారీ ఎత్తున నిర్మించాలని అనుకున్నాం. ఈ కథ విన్నప్పుడే పెద్ద హిట్ అవుతుందని ఫిక్స్ అయ్యాను' అని దిల్ రాజు చెప్పారు.

ఆ అద్భుతం పేరు.. 'సంక్రాంతికి వస్తున్నాం'



భీమ్స్ సిసిరోలియో

వెంకటేష్, అనిల్ రావిపూడి, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ కాంబినేషన్‌లో వస్తున్న చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'. దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మించారు.

ఈనెల 14న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సందర్భంగా మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్ సిసిరోలియో మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు.

- దర్శకుడు అనిల్ రావిపూడి 'పటాస్' సినిమాకి పని చేసే అవకాశం వచ్చింది. కానీ అప్పుడు కుదరలేదు. ఫైనల్‌గా 13 ఏళ్ల తర్వాత మళ్ళీ ఆయనతో కలిసి పనిచేసే అవకాశం వచ్చింది. దిల్ రాజు ప్రొడక్షన్‌లో 'బలగం' సినిమా చేశాను. సంగీత దర్శకుడిగా దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు వచ్చింది. ఇప్పుడు మళ్ళీ ఆయన ప్రొడక్షన్‌లో వెంకటేష్, అనిల్ కాంబోతో కలిసి పని చేసే అవకాశం వచ్చింది. ఇదంతా పాటకు దక్కిన గౌరవం.
- 'ధమాకా, మ్యాడ్, బలగం, రజాకార్, టిల్లు స్క్వేర్' .. ఇలా వరుస హిట్స్ తర్వాత నాకు వచ్చిన గొప్ప అవకాశం ఈ సినిమా. ఈ సినిమా పాటలు ప్రతి ఇంట్లో, ప్రతి పల్లెలో వినిపిస్తున్నాయంటే, అనిల్‌కి సాహిత్యం, సంగీతంపై ఉన్న అభిరుచి దీనికి కారణం. వెంకటేష్ సినిమాకి నేను పని చేయడం, 'పొంగల్..' సాంగ్‌ను స్వయంగా వెంకటేష్ పాడటం దేవుడి దయగా భావిస్తున్నాను. సంగీత దర్శకుడిగా ఇది నాకో ఎచీవ్‌మెంట్. నా జీవితంలో ఓ అద్భుతం జరిగింది. ఆ అద్భుతం పేరు 'సంక్రాంతికి వస్తున్నాం'.
- 'గోదారి గట్టు..' సాంగ్ రమణ గోగుల పాడటం, ఆ పాట ఇప్పుడు ట్రెండింగ్‌లో ఉంటూ 70 మిలియన్ వ్యూస్ క్రాస్ చేయడం ఆనందంగా ఉంది. అలాగే నేను పాడిన 'మీను' సాంగ్ 17 మిలియన్ వ్యూస్‌తో ట్రెండింగ్‌లో ఉంది. ఈ సినిమా రీరికార్డింగ్ చేశాను. ఒక బ్లాక్ బస్టర్ సినిమాని ప్రేక్షకులు చూడబోతున్నారనే నమ్మకం ఉంది. ప్రస్తుతం 'మ్యాడ్ 2, మాస్ జాతర, ట్రైసన్ నాయుడు, డకాయిట్ సినిమాలు చేస్తున్నాను.

'రాజు గారి దొంగలు'

లోహిత్ కల్యాణ్, రాజేష్ కుంచాడా, జోషిత్ రాజ్ కుమార్, కైలాష్ వేలాయుధన్, పూజా విశ్వేశ్వర్, టీవీ రామన్, ఆర్కే నాయుడు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా 'రాజు గారి దొంగలు'. ఈ చిత్రాన్ని నడిమింటి లిఖిత సమర్పణలో హిటాసో ఫిలిం కంపెనీ బ్యానర్ పై నడిమింటి బంగారు నాయుడు నిర్మిస్తున్నారు. లోకేష్ రనల్ హిటాసో దర్శకుడు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలో రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో శనివారం ఈ చిత్ర టీజర్ లాంచ్ ఈవెంట్‌ని ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ కౌన్సిల్ ప్రెసిడెంట్ దామోదర ప్రసాద్, నిర్మాత బెక్కెం వేణుగోపాల్, నటుడు జెమినీ సురేష్ అతిథులుగా పాల్గొన్నారు.

డైరెక్టర్ లోహిత్ రనల్ హిటాసో మాట్లాడుతూ, 'డైరెక్టర్ కావాలనే నా డ్రీమ్‌ను, నన్ను నమ్మి మా నాన్న ప్రొడ్యూస్ చేసేందుకు ముందుకొచ్చారు. అలాగే నా ఫ్రెండ్స్ అంతా ఈ మూవీలో నటించారు. వాళ్లకు థ్యాంక్స్ చెబుతున్నా' అని తెలిపారు. 'ఈ సినిమాతో మా అబ్బాయి లోకేష్ డైరెక్టర్‌గా మారుతుండటం సంతోషంగా ఉంది. ఒక మంచి కథతో ఈ మూవీ చేశాడు. టీజర్ ఎంత బాగుందో సినిమా కూడా అలాగే మీ అందరి ఆదరణ పొందుతుంది' అని నిర్మాత నడిమింటి బంగారునాయుడు చెప్పారు.





'స్వప్నాల నావ'.. సిరివెన్నెలకి అంకితం

డల్లాస్‌లో స్థిరపడిన తెలుగు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ గోపీ కృష్ణ కొటారు, శ్రీ క్రియేటివ్ మ్యూజిక్ అండ్ ఎంటర్టైన్‌మెంట్ అనే నిర్మాణ సంస్థను ప్రారంభించారు. మొదటి ప్రయత్నంగా తన కుమార్తె శ్రీజ కొటారు పాడి, నటించిన 'స్వప్నాల నావ' వీడియో చిత్రీకరణను ప్రారంభించారు.

గీత రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి దివ్య స్మృతికి అంకితంగా రూపొందిస్తున్న ఈ పాటని ఓ.ఎమ్.జీ ప్రొడక్షన్స్ బ్యానర్ పై నిర్మాత మీనాక్షి అనిపిండి సమర్పకురాలిగా వ్యవహరిస్తున్నారు. ఈ పాటకు పార్థసారథి నేమాని స్వరాలు సమకూర్చగా, యశ్వంత్ సాహిత్యం అందజేశారు. దర్శకుడు వీ.ఎస్. ఆదిత్య చిత్రీకరణ చేశారు. సిరివెన్నెల సీతారామశాస్త్రి భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన భావజాలం ప్రతి ఒక్కరి హృదయాలను తాకుతుంది. ఆయనే ఉండి ఉంటే యువతరానికి తన సాహిత్యం ద్వారా ఎలాంటి సందేశం ఇస్తారన్న ఆలోచనలో నుంచే 'స్వప్నాల నావ' పాట చేయాలనే భావన కలిగింది' అని గోపీకృష్ణ తెలిపారు. పార్థసారథి నేమాని మాట్లాడుతూ,'సిరివెన్నెల లాంటి గొప్ప వ్యక్తి ఇచ్చిన సాహిత్యాన్ని ప్రేరణగా తీసుకుని పిల్లల కోసం ఈ పాట చేశాం' అని చెప్పారు.

'శ్రీజ ప్రతిభ, గాత్రం చూస్తే ప్రొఫెషనల్ సింగర్‌గా అనిపించింది. పాటను వీలైనంత త్వరగా చిత్రీకరణ జరిపి మీ ముందుకు తీసుకొస్తాం' అని దర్శకుడు వీఎస్ ఆదిత్య తెలిపారు.

భిన్న కథతో 'కలవరం'



విజయ్ కనిష్క, గరిమ చౌహన్ జంటగా సిఎల్ఎన్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్ పతాకంపై హనుమాన్ దర్శకత్వంలో వస్తున్న సినిమా 'కలవరం'. పూజా కార్యక్రమాలతో శనివారం చదలవాడ శ్రీనివాసరావు, సి.కళ్యాణ్ ఈ సినిమా ప్రారంభించారు.

దర్శకుడు హనుమాన్ వాసంశెట్టి మాట్లాడుతూ, 'ఈ కథ చెప్పిన వెంటనే నచ్చి, మనం ఈ సినిమా చేస్తున్నాం అని నిర్మాత శోభ రాణి చెప్పారు. హీరో విజయ్ కనిష్కకి కూడా ఈ కథ బాగా నచ్చడంతో, ఈ రోజున ఇలా గ్రాండ్‌గా ప్రారంభించాం' అని తెలిపారు.

'మా నాన్న విక్రమం తమిళంలో ఎన్నో సినిమాలు దర్శకత్వం వహించారు. తెలుగులో 'వసంతం, చెప్పవే చిరుగాలి' వంటి సినిమాలు కూడా దర్శకత్వం వహించారు. శోభ, డైరెక్టర్ హనుమాన్ మంచి ప్యాషన్‌తో ఈ కథని నాకు వినిపించారు. ఈ సినిమా ప్రేక్షకులందరికీ కచ్చితంగా నచ్చుతుంది' అని హీరో విజయ్ కనిష్క చెప్పారు.

కథా రచయిత శశాంక్ పి మాట్లాడుతూ, 'కథ వినగానే ఈ సినిమా మనం చేస్తున్నామని సపోర్ట్ చేసిన ప్రొడ్యూసర్ శోభారాణికి ప్రత్యేక కృతజ్ఞతలు' అని తెలిపారు. "కలవరం' అనే టైటిల్ ఈ సినిమాకి పర్ఫెక్ట్‌గా సెట్ అవుతుంది. ఈ చిత్రంలో 70 మంది ఆర్టిస్టులు ఉన్నారు. వారి గురించి త్వరలోనే వివరాలు విడుదల చేస్తాం. ఇందులో లవ్‌స్టోరీతోపాటు ఓ డిఫరెంట్ కాన్సెప్ట్, అలాగే థ్రిల్లర్ ఎలిమెంట్స్ చాలా ఉన్నాయి. అనవీ అన్ని వర్గాల ప్రేక్షకులను కచ్చితంగా అలరిస్తాయి' అని నిర్మాత శోభారాణి చెప్పారు. ఈ చిత్రానికి డిఓపి : వెంకటేష్, మ్యూజిక్ : వికాస్ బాడిస, ఎడిటర్ : శిరీష్ ప్రసాద్.

ప్రశ్నించండి

రాజ్యాంగం గురించి అందరూ మాట్లాడాలి

- 90 శాతం దేశ ప్రజలు లౌకికవాదులే
- వారు మౌనాన్ని వీడేలా చేయాలి
- పది శాతం మంది ఉన్మాదులకు వారే సమాధానం చెప్తారు
- రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక సదస్సులో జస్టిస్ బీ సుదర్శన్‌రెడ్డి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

భారత రాజ్యాంగం గురించి ప్రతి ఒక్కరూ మాట్లాడాలని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బీ సుదర్శన్‌రెడ్డి అన్నారు. రాజ్యాంగంలో లౌకికవాదం అంతర్లీనంగానే ఉందనీ, దాన్ని కోల్పోవడం అనే సమస్యే ఉత్పన్నం కాదని చెప్పారు. కానీ నేడు అదో ఆటవస్తువుగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ ప్రజల్లో 90 శాతం మంది లౌకికవాదులేననీ, వారు మౌనంగా ఉండటం వల్లే 10 శాతం మంది ఉన్మాదుల ఆటలు సాగుతు న్నాయని అభిప్రాయపడ్డారు. రాజ్యాంగం పట్ల ప్రజలకు సమగ్ర అవగాహన లేనన్నాళ్లు, ఈ తమాషా ఇలాగే కొనసాగుతుందని హెచ్చరించారు. రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యాన శనివారంనాడిక్కడి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 'భారత రాజ్యాంగం, లౌకికవాదం-ప్రస్తుత పరిస్థితులు' అంశంపై జరిగిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సెక్యులరిజం అంటే ఒకరినొకరు గౌరవించుకోవడమేననీ, దానికోసం రాజ్యాంగాన్ని మార్చాల్సిన అవసరం లేదన్నారు. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు, ప్రాథమిక హక్కులు, సంస్కృతీ పరిరక్షణ వంటివి లౌకికవాదాన్ని పరిరక్షిస్తాయనీ, అది రాజ్యాంగ బాధ్యత అని గుర్తుచేశారు. బాబ్రీ మసీదు విధ్వంసం తర్వాత కేంద్ర ప్రభుత్వం కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలను బర్తరఫ్ చేసిందనీ, ఈ కేసు సుప్రీంకోర్టుకు వచ్చినప్పుడు, వ్యక్తులకు కులం, మతం ఉండొచ్చనీ, రాజ్యానికి మాత్రం మతం ఉండదని తీర్పులో స్పష్టం చేసిందని వివరించారు. మైనార్టీల హక్కుల రక్షణ రాజ్యాంగ మూల సూత్రాల్లోనే ఉందన్నారు. రామాయణ, భారత, అష్టాదశపురాణాల్లో ఎక్కడా మతం అనే పదమే లేదనీ, ఆ తర్వాతి కాలంలోని పరిణామాలతోనే అది పుట్టుకొచ్చిందన్నారు. భారతదేశాన్ని 75 ఏండ్లపాటు నిలబెట్టింది రాజ్యాంగమేననీ, అంతకుముందు ఉన్నది బ్రిటీష్ ఇండియానే అని మాజీ ఎమ్మెల్సీ, రాజకీయ విశ్లేషకులు ఎమ్‌వీఎస్ శర్మ అన్నారు. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలకు అనుగుణంగా 1950 నుంచి 1976 వరకు పరిపాలన సాగిందనీ, 1977లో ఐఎమ్ఎఫ్ నుంచి అప్పు తీసుకొచ్చిన తర్వాతే వాటి ఉల్లంఘన ప్రారంభమైందని వివరించారు. ప్రస్తుతం దేశ సంపదలో 25 శాతం కేవలం 217 మంది సంపన్నుల చేతిలోనే ఉందనీ, దీనిపై ప్రజలు ప్రతిఘటించకుండా ఉండేందుకే మత విభజన రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించడమే భారత రాజ్యాంగ గొప్పదనమనీ, దాన్ని కాపాడు కోవడానికి అప్పటి జాతీయోద్యమ స్ఫూర్తి ఇప్పటి ప్రజల్లో రావాలని ఆకాంక్షించారు. దేశంలో 140 కోట్ల మంది జనాభా ఏకత్వంతో బ్రతకాలంటే లౌకికవాదం అవసరమనీ, దాన్ని విచ్ఛిన్నం చేస్తే, మరోసారి దేశం దాస్య శృంఖలాల్లోకి వెళ్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ జర్నలిజం విభాగం పూర్వ అధ్యాపకురాలు ప్రొఫెసర్ పద్మజా షా మాట్లాడుతూ దేశంలో లౌకికవాదం ప్రజాస్వామ్యబద్ధంగా ఉందా లేదా అనేదానిపై చర్చ జరగాలని అన్నారు. దేశంలో కులవ్యవస్థ పునాదులు బలంగా ఉన్నాయనీ, దాని మూలాలను కదిలించలేక పోతున్నామనీ, నిచ్చెనమెట్ల వ్యవస్థ ప్రజాస్వామ్య యుతం కాదని చెప్పారు. హిందూ వ్యవస్థ ఏనాడూ ఐక్యంగా లేదనీ, ధర్మ సంసద్‌ల పేరుతో హింసను ప్రేరేపిస్తూ సోషల్ మీడియా ద్వారా దుర్మార్గ ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఫేస్‌బుక్, ఎక్స్, ఇన్‌స్టాగ్రాం వంటి వేదికల ద్వారా మతోన్మాద ప్రచారం చేస్తున్నారనీ, దాన్ని అడ్డుకోవడంలో ఆయా సోషల్ మీడియా సంస్థలు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నాయని చెప్పారు. రోహింగ్యాల విషయంలో ఫేస్‌బుక్ ఇలాంటి విద్వేషాలనే రెచ్చ గొట్టిందని ఉదహరించారు. సదస్సుకు ఆలిండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే పార్థసారథి అధ్యక్షత వహించారు. అనంతరం సభికులు అడిగిన పలు ప్రశ్నలకు వక్తలు సమాధానాలు చెప్పారు.



రోడ్డు భద్రతపై అవగాహన కల్పించండి

- స్కూళ్లలో ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్కులు ఏర్పాటు చేయాలి
- విద్యార్థులకు పోటీలు నిర్వహించాలి
- రోడ్లపై గుంతల్ని గుర్తించాలి
- ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో సైన్‌బోర్డులు పెట్టాలి : కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొన్నం



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రోడ్డు భద్రతపై ప్రజలు, విద్యార్థుల్లో పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారుల్ని ఆదేశించారు. దీనికోసం పాఠశాలల్లో ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్కులు ఏర్పాటు చేసి, విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలపై విద్యాశాఖ, పోలీస్ శాఖ, రవాణాశాఖలు సంయుక్తంగా కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. శనివారంనాడిక్కడి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రవాణాశాఖ ప్రధాన కార్యాలయంలో రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి వికాస్‌రాజ్‌తో కలిసి జిల్లా కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రోడ్డు భద్రతపై విద్యార్థులతో ర్యాలీలు నిర్వహించాలనీ, ముగ్గులు, వ్యాసరచన వంటి పోటీలు నిర్వహించాలని చెప్పారు. రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో బ్లాక్ స్పాట్స్ గుర్తించి, అక్కడ సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను ఈనెల 31వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో నిర్వహించాలనీ, దీనిలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు భాగస్వాములు కావాలని చెప్పారు. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల్లో రోజుకు 20 మంది మరణిస్తున్నారనీ, దీన్ని నియంత్రించాల్సిన అవసరం ఉందన్నారు. అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్, డ్రైవర్లకు విశ్రాంతి లేకపోవడం వంటి కారణాలవల్లే 80 శాతం ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ట్రాఫిక్ నిబంధనల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. రోడ్డు నిబంధన ఉల్లంఘించిన వారి లైసెన్సులు రద్దు చేయడం, జైళ్లకు పంపడం కూడా జరుగుతుందని హెచ్చరించారు. రోడ్డు భద్రతపై ఈనెల 7వ తేదీన కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో జరిగే సమావేశంలో చర్చిస్తామని చెప్పారు. భద్రతా కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు అందర్నీ భాగస్వాముల్ని చేయాలని సూచించారు. సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

6 నుంచి స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ ఐపీఓ

- రూ.700 కోట్ల టర్నోవర్ లక్ష్యం
- రూ.130 కోట్లతో మరో తయారీ ప్లాంట్ : ఎండీ నాగేశ్వర్ రావు వెల్లడి



నవ తెలంగాణ - హైదరాబాద్

స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ జనవరి 6 నుంచి ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ)కు రానుంది. ఈ ఇష్యూ 8తో ముగియనుంది. రూ.10 ముఖ విలువ కలిగిన ఈక్విటీ ధరల శ్రేణిని రూ.133-రూ.140గా నిర్ణయించింది. ఒక్క లాట్‌లో కనీసం 107 షేర్లకు బిడ్ వేయాల్సి ఉంటుంది. ఈ ఇష్యూ ఆఫర్ ఫర్ సేల్ ద్వారా రూ.210 కోట్ల నిధులు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నిధులను యంత్రాలు, పరికరాల కొనుగోలు, అప్పుల చెల్లింపులు, సబ్సిడరీ అయిన ఎస్2 ఇంజినీరింగ్ ఇండస్ట్రీ ప్రైవేట్ లిమిటెడ్‌లో పెట్టుబడులు, వ్యూహాత్మక పెట్టుబడులు, సాధారణ కార్పొరేట్ అవసరాల కోసం వినియోగించనున్నట్లు ఆ సంస్థ వెల్లడించింది.

శనివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ మేనేజింగ్ డైరెక్టర్ నాగేశ్వర రావు కందుల, చీఫ్ ఫైనాన్సియల్ ఆఫీసర్ అంజనేయులు పాతూరి మాట్లాడుతూ.. గడిచిన ఐదేండ్లలో తమ కంపెనీ టర్నోవర్ ప్రతీ ఏడాది సగటున 25 శాతం వృద్ధిని సాధించిందన్నారు. వచ్చే ఐదేళ్లలోనూ ఇదే స్థాయి పెరుగుదల ఉండొచ్చున్నారు. గడిచిన 2023-24లో రూ.497 కోట్ల రెవెన్యూ నమోదు చేసిందన్నారు. ఇంతక్రితం 2021-22లో రూ.240 కోట్ల టర్నోవర్ ఉందన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.650-700 కోట్ల టర్నోవర్ చేరే అవకాశాలున్నాయన్నారు. గడిచిన ఏడాదిలో రూ.60 కోట్ల నికర లాభాలు సాధించామన్నారు. వచ్చే రెండు, మూడేండ్లలో మూడు రెట్ల టర్నోవర్ పెరగొచ్చన్నారు. గతేడాది ఎగుమతుల వాటా 0.5 శాతంగా ఉందని.. జపాన్ కంపెనీ ఏజీఐతో ఒప్పందం ద్వారా ఈ ఏడాది 20 శాతానికి పెరగొచ్చన్నారు. వచ్చే ఐదేండ్లలో ఎగుమతుల వాటాను 50 శాతానికి చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. హైదరాబాద్ సమీపంలో మోతుపల్లి దగ్గరలో 36 ఎకరాల్లో తమ 10వ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. తొలి విడతలో మూడు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో అందుబాటులోకి తేనున్న ప్లాంట్ కోసం రూ.130 కోట్ల పెట్టుబడుల వ్యయం చేయనున్నామన్నారు. వచ్చే 15 నెలల్లో ఇది నిర్వహణలోకి రానుందన్నారు. ఈ సమావేశంలో ఆ కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కట్రగడ్డ మోహన్ రావు, మోతిలాల్ ఓస్వల్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్ తన్మయ్ జగ్దాలే పాల్గొన్నారు.

కొటాక్ మహీంద్రాలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌కు వాటాలు

- ఆర్బీఐ ఆమోదం

న్యూఢిల్లీ : కొటాక్ మహీంద్రా బ్యాంక్, ఎయు ఎస్ఎఫ్‌బీ, క్యాపిటల్ ఎస్ఎఫ్‌బీలో 9.50 శాతం వాటాను హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ గ్రూపు స్వాధీనం చేసుకోవడానికి ఆర్‌బిఐ ఆమోదం తెలిపింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఈ బ్యాంకుల్లో పెట్టుబడి పెట్టాలని భావించినప్పటికీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ గ్రూప్ సంస్థల సమగ్ర హోల్డింగ్ నిర్ణీత పరిమితి 5 శాతం కంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, పెట్టుబడి పరిమితుల పెంపు కోసం ఆర్బీఐ ఆమోదం కోసం దరఖాస్తు చేసుకోవాల్సి వచ్చింది. ఆర్బీఐ ఉత్తర్వుల మేరకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తన గ్రూప్ సంస్థలయిన హెచ్‌డీఎఫ్‌సీ మ్యూచువల్ ఫండ్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ, హెచ్‌డిఎఫ్‌సి ఈఆర్‌జిఒ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ, హెచ్‌డీఎఫ్‌సీ పెన్షన్ ఫండ్ మేనేజ్‌మెంట్ తదితర సంస్థలు పైన పేర్కొన్న బ్యాంకులలో 9.50 శాతం మించకుండా ఉండేలా చూసుకోవాల్సి ఉంటుంది.

హెచ్‌డీఎఫ్‌సీ ఎంఎఫ్ నుంచి 25 కొత్త శాఖలు

ముంబయి : దేశంలో 25 నూతన శాఖలను ప్రారంభించనున్నట్టు హెచ్‌డీఎఫ్‌సీ మ్యూచువల్ ఫండ్ వెల్లడించింది. సంస్థ తన పరిధిని విస్తరించేందుకు, మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడిని మరింత అందుబాటులోకి తెచ్చేందుకు కొనసాగుతున్న ప్రయత్నాలలో ఈ శాఖల ఏర్పాటు ఓ భాగమని తెలిపింది. ఈ విస్తరణ ద్వారా దేశంలో 250 శాఖలకు పెరగనున్నాయని హెచ్‌డీఎఫ్‌సీ ఎఎంసీ లిమిటెడ్ ఎండీ, సీఈఓ నవనీత్ మునోత్ పేర్కొన్నారు.

రుణాల్లో 10 శాతం వృద్ధి

- ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ వెల్లడి

ujjivan SMALL FINANCE BANK Build a Better Life

కోల్‌కతా : ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఏడాదికేడాదితో పోల్చితే 2024 రుణాల జారీలో 10 శాతం వృద్ధితో రూ.30,466 కోట్లకు చేరింది. డిసెంబర్ ముగింపు నాటికి బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 2.7 శాతానికి పెరిగాయి. ఇంతక్రితం ఏడాది జీఎన్‌పీఏ 2.1 శాతంగా ఉంది. 2024 డిసెంబర్ ముగింపు నాటికి సంస్థ మైక్రోఫైనాన్స్ పోర్టుపోలియో రుణాలు రూ.13,663 కోట్లకు తగ్గాయని ఆ సంస్థ వెల్లడించింది. ఇంతక్రితం ఏడాది ముగింపు నాటికి ఈ రుణాలు రూ.15,471 కోట్లుగా నమోదయ్యాయి. బ్యాంక్ డిపాజిట్లు ఏడాదికేడాదికి 16 శాతం పెరిగి రూ.34,496 కోట్లుగా చోటు చేసుకున్నాయి.

ఎస్బీఐ నుంచి రెండు కొత్త డిపాజిట్ పథకాలు

SBI The banker to every Indian

న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) కొత్త రెండు డిపాజిట్ పథకాలను ఆవిష్కరించింది. బ్యాంకింగ్ వ్యవస్థలో తగ్గుతున్న డిపాజిట్ల నేపథ్యంలో వీటిని అందుబాటులోకి తెచ్చినట్టు స్పష్టమవుతోంది. హర్ ఘర్ లఖ్‌పతి, ఎస్‌బిఐ ప్యాట్రన్స్ పేరుతో కొత్త డిపాజిట్ పథకాలను ఆవిష్కరించామని ఎస్బీఐ ఛైర్మెన్ సిఎస్ శెట్టి తెలిపారు. బ్యాంక్ ఖాతాదారులు పొదుపు చేసిన డబ్బులు వృద్ధి చెందడంతో పాటు, ఆర్థికంగా వారికి వెసులుబాటు ఉండేలా ఈ పథకాలను రూపొందించామన్నారు. హర్ ఘర్ లఖ్‌పతి రికరింగ్ ప్లాన్‌లో రూ.1లక్షతో పాటు తదుపరి లక్ష హెచ్చింపుల్లో చేసే ప్రీకాలిక్యులేటెడ్ రికరింగ్ డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. రికరింగ్ డిపాజిట్లకు కనీస కాలావధి 12 నెలలు కాగా, గరిష్ట వ్యవధి 120 నెలలుగా ఎస్‌బిఐ నిర్ణయించింది. ఎస్‌బిఐ ప్యాట్రన్స్ ప్రత్యేక టర్మ్ డిపాజిట్ పథకం. వయో వృద్ధులకు ఉపయోగ పడేలా ఈ పథకాన్ని రూపొందించారు. వీటిపై కనీస వడ్డీ రేటు 6.5 శాతంగా ఉంది.

పాలిమేటెక్ ఎలక్ట్రానిక్స్ విస్తరణ

న్యూఢిల్లీ : పాలిమేటెక్ ఎలక్ట్రానిక్స్ తన తయారీ కార్యకలాపాలను విస్తరిస్తున్నట్టు ప్రకటించింది. ఛత్తీస్‌గడ్‌లోని నవీ రాయ్‌పూర్‌లో తమ రెండో తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించింది. దీనికి 40 శాతం మూలధన రాయితీ అందించడానికి ఆ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందని పేర్కొంది. కొత్తగా ఏర్పాటు చేయబోయే యూనిట్‌లో రాపిడ్ అడ్వాన్సింగ్ 5జీ, 6జీ అధునాతన సెమీ కండక్టర్ చిప్, బేస్ స్టేషన్లను ఉత్పత్తి చేయనున్నట్లు పాలిమేటెక్ ఎలక్ట్రానిక్స్ ఎండీ, సీఈఓ.

ఎన్నికల కేసు కొట్టి వేయండి

- హైకోర్టులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి పిటిషన్

హైదరాబాద్ : గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎలక్షన్ కోడ్ ఉల్లంఘించారంటూ 2023 నవంబర్ 29న కమలాపూర్ పీఎస్‌లో నమోదైన కేసును కొట్టి వేయాలని కోరుతూ బీఆర్ఎస్ హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కమలాపురం ఎంపీడీవో జి.బాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కమలాపురం పోలీసులు దాఖలు చేసిన చార్జిషీట్‌ను నాంపల్లి ప్రజానిధుల కోర్టు విచారణకు పరిగణనలోకి తీసుకున్నది. ఈ ప్రక్రియను సవాల్ చేస్తూ కౌశిక్‌రెడ్డి వేసిన పిటిషన్‌ను సోమవారం హైకోర్టు విచారణ చేయనున్నది. "మీరు ఓటు వేయకుంటే మా ముగ్గురు శవాలను చూడండి.. అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. మీరు ఓటు వేసి భారీ విజయం ఇస్తే విజయయాత్రకు వస్తాను. లేదంటే మా శవయాత్రకు మీరు రండి.." అని కౌశిక్‌రెడ్డి ప్రసంగించినట్టుగా చెబుతున్న వీడియో ఉన్నదని చెప్పి ఎంపీడీవో పోలీసులకు ఫిర్యాదు చేయడాన్ని పిటిషనర్ తప్పుపట్టారు. తాను ప్రసంగించినట్టు ఉన్న వీడియో ఆధారంగా కేసు నమోదు చెల్లదనీ, సీడీ ఆధారంగా ఫిర్యాదు చేశారనీ, అయితే దీనిని సంబంధిత కోర్టుకు అందజేయలేదని అన్నారు. పోలీసుల చార్జిషీట్‌లో కూడా సీడీ ప్రస్తావన లేదని చెప్పారు. ఫిర్యాదుకు ఈ సీడీ ఒక్కటే ఆధారమనీ, దాన్ని మాత్రం కోర్టుకు సమర్పించలేదని తప్పుబట్టారు. చార్జిషీట్ ఆధారంగా నాంపల్లి కోర్టు విచారణకు స్వీకరించడం చట్టవిరుద్ధమన్నారు. అయిదుగురు సాక్షులను విచారించారనీ, వారంతా అధికారులేననీ, సాక్షుల్లో ఒక్క ఓటరూ లేరన్నారు. ఎలాంటి నేరమూ చేయలేదనీ, అయినా అన్యాయంగా కేసు నమోదు చేశారని చెప్పారు. రాజకీయ కక్షతోనే కేసును పెట్టారని అన్నారు. నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టులోని కేసును కొట్టివేయాలని కౌశిక్‌రెడ్డి హైకోర్టును కోరారు.



అమెరికాలోని అల్లుడిపై కేసు ఎలా విచారించాలి?

తన కుమార్తెను వేధిస్తున్న తన అల్లుడైన డాక్టర్‌పై కేసు నమోదు చేసేందుకు పోలీసులకు ఆదేశాలివ్వాలని కోరుతూ హైదరాబాద్‌లోని ఎస్సార్ నగర్‌కు చెందిన 84 ఏండ్ల వృద్ధుడు దాఖలు చేసిన వ్యాజ్యాన్ని విచారణ చేపట్టేందుకు హైకోర్టు నిరాకరించింది. విదేశంలో ఉన్న భార్యాభర్తల మధ్య వివాదంపై పిటిషన్‌ను ఏవిధంగా దాఖలు చేస్తారనే సందేహాన్ని న్యాయమూర్తి జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి లేవనెత్తారు. అల్లుడు, కుమార్తె అమెరికాలో నివాసం ఉంటున్నప్పుడు అక్కడ తన కుమార్తెను అల్లుడు వేధిస్తున్నాడని చెప్పి ఇక్కడ పోలీసులకు ఫిర్యాదు చేస్తే కేసు నమోదుకు ఆస్కారం ఎలా ఉంటుందని ప్రశ్నించారు. దీనిపై వివరణ ఇవ్వాలని పిటిషనర్‌ను ఆదేశించించారు. విచారణను 8కి వాయిదా వేశారు.

తెలుగు రాష్ట్రాలపై హైకోర్టు ఆగ్రహం

మార్గదర్శి ఫైనాన్షియర్స్ నిబంధనల ఉల్లంఘన కేసు విచారణ గతేడాది జూన్‌లో ప్రారంభించామనీ, ఇప్పటికి 13 వాయిదాలు జరిగినా తెలంగాణ, ఏపీ రాష్ట్రాల ప్రభుత్వాలు కౌంటర్ పిటిషన్లు దాఖలు చేయలేదని హైకోర్టు ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. ఇంకా ఎప్పుడు కౌంటర్ దాఖలు చేస్తారని తెలుగు రాష్ట్రాలను నిలదీసింది. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా హైకోర్టు 2024 జూన్‌లో విచారణ ప్రారంభిస్తే ఇప్పటి వరకు 13 సార్లు విచారణ జరిగినా కౌంటర్లు వేయలేదని చెప్పింది. చివరగా మూడు వారాల గడువు ఇస్తున్నట్టు తెలిపింది. ఈసారి కూడా కౌంటర్ దాఖలు చేయకపోతే రెండు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులను విచారణకు హాజరుకావాలని ఆదేశాలు జారీ చేస్తామని హెచ్చరించింది. పనుల ఒత్తిడిలో ఉంటే ఆన్‌లైన్‌లోనైనా విచారణకు హాజరుకావాల్సిందేనని తేల్చి చెప్పింది. విచారణను ఈ నెల 31కి వాయిదా వేసింది. ఆలోగా అదనపు అఫిడవిట్ దాఖలు చేయాలని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ)ను కూడా ఆదేశించింది. ఈ మేరకు న్యాయమూర్తులు జస్టిస్ సుజోయ్‌పాల్, జస్టిస్ జి.రాధారాణి ధర్మాసనం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. చట్ట నిబంధలను ఉల్లంఘించినందుకు మార్గదర్శి, దాని కర్త రామోజీరావుపై డిపాజిటర్ల పరిరక్షణ చట్టం కింద చర్యలు తీసుకోవాలంటూ నాంపల్లి కోర్టులోని ఫిర్యాదును హైకోర్టు 2018, డిసెంబర్ 31న కొట్టివేసింది. ఈ తీర్పును సవాలు చేస్తూ మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్, వైఎస్ జగన్ ప్రభుత్వం సుప్రీం కోర్టులో వేర్వేరుగా అప్పీల్ దాఖలు చేశారు. హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేస్తూ గతేడాది ఏప్రిల్ 9న తీర్పు చెప్పింది. ఈ వివాదంపై విచారణ పూర్తి చేయాలని తెలంగాణ హైకోర్టును ఆదేశించింది. ఈ కేసులో రెండు తెలుగు రాష్ట్రాలు కౌంటర్లు దాఖలు చేయకపోవడంతో శుక్రవారం ధర్మాసనం పైవిధంగా ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది.

ముతవల్లి కమిటీ రద్దు

హైదరాబాద్‌లోని దారుల్ షిఫాలోని ఇబాదత్ ఖానాకు ముతవల్లి కమిటీ సభ్యులుగా ఏడుగురిని తెలంగాణ స్టేట్ వక్ఫ్ బోర్డు నియమించడాన్ని హైకోర్టు తప్పుబట్టింది. వక్ఫ్ బోర్డు 2023లో ఇచ్చిన ఉత్తర్వులు చెల్లవని న్యాయస్థానం తీర్పు చెప్పింది. ఇబాదత్ ఖానాను వక్ఫ్ బోర్డు స్వాధీనం చేసుకోవాలని ఆదేశించింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ నగేష్ భీమపాక ఇటీవల తీర్పు చెప్పారు. ఇబాదత్ ఖానాను వక్ఫ్ బోర్డే నిర్వహించాలని తీర్పులో వివరించారు.

కారుణ్య నియామకాలకు మోక్షం

- పట్టుబట్టి కారుణ్య నియామకాలను సాధించిన సీతక్క
- ధన్యవాదాలు తెలిపిన ఉద్యోగులు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖలో ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలకు తెలంగాణ క్యాబినెట్ శనివారం ఆమోదం తెలిపింది. మొత్తం 588 కారుణ్య నియామకాలకు క్యాబినెట్ ఆమోద ముద్ర వేసింది. పీఆర్ అండ్ ఆర్‌డీ శాఖలో పనిచేస్తున్న 588 మంది సిబ్బంది అనారోగ్య, ఇతర సమస్యలతో మరణించారు. వారి మరణంతో కుటుంబం ఆగం కావొద్దని మానవతా దృక్పథంతో కారుణ్య నియామకాలను చేపడతారు. అయితే పీఆర్ అండ్ ఆర్‌డీ శాఖలో ఎంతోకాలంగా ఈ కారుణ్య నియామకాలు పెండింగ్‌లో ఉన్నాయి. గత ప్రభుత్వం కారుణ్య నియామకాలపై నిర్లక్ష్యం చూపింది. ఆశావాహులు సీఎం సీతక్కను కలిసి కారుణ్య నియామకాల ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి సీతక్కకు గతంలో విజ్ఞప్తి చేశారు. వారి పరిస్థితిని అర్థం చేసుకున్న సీతక్క.. పెద్ద మనసుతో ఆర్థిక శాఖ, సీఎంను ఒప్పించి కారుణ్య నియామకాలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా కృషి చేశారు. కారుణ్య నియామకాలకు ఆటకంగా వున్న సాంకేతిక న్యాయపరమైన చిక్కుముళ్లను అధిగమించేలా ప్రత్యేకంగా చర్యలు తీసుకున్నారు. దీంతో ఎట్టకేలకు పంచాయతీరాజ్ శాఖలో కారుణ్య నియామకాలకు మోక్షం దక్కింది. పట్టుబట్టి కారుణ్య నియామకాలు సాధించిపెట్టిన మంత్రి సీతక్కకు ఈ సందర్భంగా కారుణ్య ఉద్యోగాల్లో చేరబోతున్న అభ్యర్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఎంతో కాలంగా ఎదురు చూస్తున్నా.. తమ సమస్యకు పరిష్కారం చూపిన ప్రజా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

కాకినాడ ముస్తాబు

- నేటి నుంచి యూటీఎఫ్ స్వర్ణోత్సవ మహాసభ
- ప్రారంభించనున్న ఏపీ సీఎం చంద్రబాబు
- 4 రోజుల పాటు నిర్వహణ



కాకినాడ : యూటీఎఫ్ 17వ రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక మహాసభ (స్వర్ణోత్సవ మహాసభ) ఆదివారం నుంచి కాకినాడలో నాలుగు రోజులపాటు జరగనుంది. పిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో జరగనున్న ఈ మహాసభను ఏపీ సీఎం చంద్రబాబు ప్రారంభించనున్నారు. పౌర విమానయాన శాఖ కేంద్ర మంత్రి కె.రామ్మోహన్ నాయుడు విశిష్ట అతిథిగా హాజరు కానున్నారు.ఏపీ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగే సభలో ముఖ్యఅతిథులుగా ఏపీ డిప్యూటీ సీఎం కె.పవన్ కల్యాణ్, మంత్రులు నిమ్మల రామానాయుడు, కందుల దుర్గేష్, వాసంశెట్టి సుభాష్, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎంఎల్ఎలు వనమాడి వెంకటేశ్వరరావు, పంతం నానాజీ హాజరు కానున్నారు. శాసనమండలి లో పీడీఎఫ్ ఫ్లోర్ లీడర్ కెఎస్.లక్ష్మణరావు, ఎంఎల్‌సీలు ఐ.వెంకటేశ్వరరావు, బి.గోపి మూర్తి, మాజీ ఎంఎల్‌సి కెవివి.సత్యనారాయణరాజు, ఏపీ జెఎసి ఛైర్మన్ కెవి.శివారెడ్డి, యూటీఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్.రవి, ఎ.వెంకట్ ఎపీటీఎఫ్ (1938) రాష్ట్ర అధ్యక్షులు జి.హృదయరాజు, ఎపీటీఎఫ్ (257) రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్.మంజుల, ఎస్‌టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘునాథ రెడ్డి తదితరులు ప్రసంగిస్తారు.

వివిధ సదస్సులు

తొలి రోజు మధ్యాహ్నం యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్. ప్రసాద్ అధ్యక్షతన జరగనున్న 'ప్రజా చైతన్య సదస్సు'ను ప్రముఖ రాజకీయ విశ్లేషకులు కె.నాగేశ్వర్ ప్రారంభిస్తారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల ప్రసంగిస్తారు. సాయంత్రం ఉద్యమ సదస్సు జరగనుంది. రెండో రోజు ఉదయం 'సాహిత్య సదస్సు'ను ప్రముఖ సాహితీ విశ్లేషకులు తెలకపల్లి రవి ప్రారంభిస్తారు. మధ్యాహ్నం జరగనున్న 'మహిళ సదస్సు'ను ఎస్‌టిఎఫ్ఐ జాతీయ కార్యదర్శి ఎన్.అరుణ కుమారి ప్రారంభిస్తారు. ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం దావలే, హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ టి.రజని, ప్రముఖ సామాజిక కార్యకర్త కె.వసుంధర తదితరులు ప్రసంగిస్తారు. రెండో రోజు సాయంత్రం కాకినాడ నగర వీధుల్లో ఉపాధ్యాయుల మహా ప్రదర్శన జరగనుంది. మూడో రోజు ఎపీ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు అధ్యక్షతన ప్రతినిధుల సభ ప్రారంభం కానుంది. చివరి రోజు ఎపీ యూటీఎఫ్ సీనియర్ నాయకులు జి.ప్రభాకర వర్మ పర్యవేక్షణలో 50వ జనరల్ కౌన్సిల్ (నూతన కమిటీ) ఎన్నిక జరగనుందని నిర్వాహకులు తెలిపారు.

గ్యాస్ విషాదం వ్యర్థాల దహనం

- వ్యతిరేకంగా పీతాంపూర్‌లో ఆందోళనలు
- ఐదు కేసులు నమోదు



ధార్ : భోపాల్ గ్యాస్ విషాదంకు చెందిన వ్యర్థాలను ధార్ జిల్లాలోని పీతాంపూర్‌లో దహనం చేయడాన్ని ఆ గ్రామస్తులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఆందోళనలు చేస్తున్నారు. ఈ ఆందోళనలపై ఐదు కేసులు నమోదు చేసినట్లు పోలీసులు శనివారం తెలిపారు. పీతాంపూర్‌లోని రాంకీ ఎన్విరో కంపెనీకి ఈ వ్యర్థాలు శుక్రవారం చేరుకున్నాయి. అప్పటి నుంచే కంపెనీ వద్ద ఆందోళనలు ప్రారంభమయ్యాయి. దీంతో ఈ కంపెనీ పరిసర ప్రాంతాల్లో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడి ఉండకుండా భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బిఎన్ఎస్ఎస్) సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలు విధించారు. శాంతికి విఘాతం కలిగించారనే అభియోగాలతో శుక్రవారం రాత్రి జరిగిన నిరసనలపై వేరువేరుగా ఐదు కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ మనోజ్‌కుమార్ శనివారం వెల్లడించారు. గుర్తు తెలియని వ్యక్తులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్టు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం వ్యర్థాల దహనాన్ని అడ్డుకోవడానికి దాదాపు 600 మందితో ఉన్న గుంపు శుక్రవారం రాత్రి రాంకీ కంపెనీలో దూసుకెళ్లడానికి ప్రయత్నించింది. పోలీసులు వారిని సకాలంలో చెదరగొట్టారు.

అలాగే ఈ దహనానికి వ్యతిరేకంగా పితాంపూర్ బచావో సమితి శనివారం పట్టణ బంద్‌కు పిలుపునిచ్చింది. వివిధ ప్రాంతాల్లో ప్రదర్శనలు నిర్వహించింది. ఈ ప్రదర్శనల్లో ఇద్దరు వ్యక్తులు ఆత్మహుతికి యత్నించారు. సమీపంలో ఉన్న వ్యక్తులు వెంటనే స్పందించి, ఆ యత్నాన్ని అడ్డుకున్నారు. వెంటనే ఆస్పత్రికి తరలించారు. కాగా, పీతాంపూర్‌లో పరిస్థితిని సమీక్షించడానికి శుక్రవారం రాత్రి మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. పీతాంపూర్‌లో పరిస్థితి గురించి కోర్టులకు తెలియచేయాలని సమావేశంలో నిర్ణయించారు. 1984లో జరిగిన భోపాల్ గ్యాస్ లీకైన ప్రమాదంలో దాదాపు 16 వేల మంది మరణించగా, 5 లక్షలకు పైగా ప్రజలు ప్రభావానికి గురయ్యారు. ఈ ప్రమాదం జరిగిన 40 ఏండ్లు దాటినా ఇంకా దీనికి సంబంధించిన వ్యర్థాలను దహనం చేయకపోవడంపై హైకోర్టు, సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ నెల 4లో గా ఈ పని పూర్తి చేయాలని ఆదేశించాయి. ఈ నేపథ్యంలో మధ్యప్రదేశ్ ప్రభుత్వం వ్యర్థాలను పీతాంపూర్‌కు తరలించాయి.

BSNL Connecting Bharat Securely • Affordably • Reliably

మరో వీఆర్ఎస్ వద్దు

- హెచ్చరించిన బీఎస్ఎన్ఎల్ ఈయూ
- కేంద్ర ప్రభుత్వ విధానాల వల్లనే ఈ సంక్షోభం

న్యూఢిల్లీ : మరో దఫా స్వచ్ఛంద పదవీ విరమణ పథకాన్ని (వీఆర్ఎస్) అమలు చేయడం వల్ల బీఎస్ఎన్ఎల్ పూర్తిగా నిర్వీర్యమై పోతుందని బీఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఈయూ) హెచ్చరించింది. ఈ పథకాన్ని అమలు చేసే ఆలోచనలు ఏమైనా వుంటే వెంటనే వాటిని ఆపాలని కేంద్ర ప్రభుత్వాన్ని, బీఎస్ఎన్ఎల్ యాజమాన్యాన్ని కోరింది. వారు అనుసరించే విధానాల వల్లనే బీఎస్ఎన్ఎల్‌లో సంక్షోభం నెలకొంటోందని విమర్శించింది. ప్రయివేటు రంగ వ్యక్తులకు అనుకూలంగా వుండేలా బీఎస్ఎన్ఎల్‌ను ఒక పద్ధతి ప్రకారం నాశనం చేసేందుకు దారి తీసేలా విధానాలను అనుసరిస్తున్నారని యూనియన్ విమర్శించింది. ఈ మేరకు సంస్థ ఛైర్మెన్, ఎండీలకు యూనియన్ లేఖ రాసింది. ఫైబర్ టు ది హోమ్ (ఎఫ్‌టీటీహెచ్) కనెక్షన్లను ఇవ్వడానికి, నిర్వహించడానికి తృతీయ పక్షాలను ఉపయోగించుకోవడానికి సిబ్బంది కొరత అని చెబుతున్నారని, మరోవైపు సంస్థకు నష్టాలు రావడానికి అధికంగా వున్న సిబ్బందే కారణమని చెబుతున్నారని ఇలా యాజమాన్యం ద్వంద్వ ప్రమాణాలు అనుసరిస్తోందని విమర్శించింది. ప్రయివేటు టెలికం కంపెనీలు 5జి సేవలను అందిస్తుండగా, ప్రభుత్వ రంగ సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్‌కు 4జీ సేవలను అమలు చేయడంలో కూడా నిరవధికంగా జాప్యం జరుగుతోందని విమర్శించింది. వీఆర్ఎస్‌ను మరోసారి తీసుకువస్తూ చదువుకున్న యువతకు ఉపాధి అవకాశాలు మృగ్యమవుతాయని పేర్కొంది. ఇక వీరందరూ ప్రయివేటు సంస్థల దయా దాక్షిణ్యాలపై ఆధారపడాలని యూనియన్ పేర్కొంది. 2020లో మొదటిసారిగా విఆర్ఎస్ అమలు చేయడంతో దాదాపు 80వేల మంది ఉద్యోగులు ఈ అవకాశాన్ని ఎంచుకున్నారు. ప్రయివేటు సంస్థలతో సమానంగా నాణ్యత గల సేవలు అందించడానికి వీల్లేకుండా బీఎస్ఎన్ఎల్ అనేక అడ్డంకులను, లొసగులు, లోపాలను ఎదుర్కొంటోందని ప్రభుత్వ రంగ సంస్థలపై పార్లమెంటరీ కమిటీ పేర్కొంది. గతేడాది డిసెంబరులో ఈ కమిటీ పార్లమెంట్‌కు దీనిపై నివేదిక అందచేసింది. ల్యాండ్‌లైన్ కనెక్షన్ల వల్లనే బీఎస్ఎన్ఎల్‌కు ప్రధాన ఆదాయం లభిస్తుంది. కానీ మొదటి విఆర్ఎస్ వల్ల ఈ సేవలు బాగా దెబ్బతిన్నాయని పేర్కొంది. ఇంకో కీలకమైన ఆదాయ వనరైన బ్రాడ్‌బ్యాండ్ కనెక్షన్లను ఔట్‌సోర్సింగ్‌కు ఇచ్చారని నివేదిక పేర్కొంది.

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు 29 మందితో బీజేపీ తొలి జాబితా

- కేజ్రీవాల్‌పై పర్వేశ్ వర్మ పోటీ



న్యూఢిల్లీ : త్వరలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ 29 మంది అభ్యర్థులతో శనివారం తొలిజాబితాను విడుదల చేసింది. ఆప్ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ పోటీ చేస్తున్న న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మని బీజేపీ బరిలోకి దింపింది. ఢిల్లీ ముఖ్యమంత్రి అతిశి పోటీ చేస్తున్న కల్కాజీ స్థానం నుంచి రమేష్ బిందూరిని కమలం పార్టీ పోటీలోకి దింపింది. అలాగే రోహిణి నుంచి విజేందర్ గుప్తా, జనక్‌పురి నుంచి అశిష్ సూద్, బిజ్వాసన్ నుంచి మాజీ మంత్రి కైలాష్ గెహ్లాట్‌ను అభ్యర్థులుగా ప్రకటించింది. ఆప్‌కు రాజీనామా చేసి బీజేపీలో చేరిన కైలాశ్ గెహ్లాట్‌కు తొలి జాబితాలో చోటు దక్కడం విశేషం. అలాగే ఈ జాబితా ప్రకారం కరోల్‌బాగ్ నుంచి దుశ్యంత్ చౌతాలా, రాజౌరీ గార్డెన్ నుంచి మాజిందర్ సింగ్, గాంధీ నగర్ నుంచి అరవిందర్ సింగ్ లవ్లీ పోటీ చేయబోతున్నారు. జాబితాలో నలుగురు మాజీ ఎంపీలకు, ఎనిమిది మంది మాజీ ఎమ్మెల్యేలకు, నలుగురు సిట్టింగ్ ఎమ్మెల్యేలకు చోటు దక్కింది.

మళ్లీ అధికారంలోకి వస్తే.. 'పెరిగిన' నీటి బిల్లు మాఫీ చేస్తాం
కేజ్రీవాల్ మరో హామీ

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వరసగా హామీలు గుప్పిస్తున్న ఆప్ చీఫ్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ శనివారం మరో వాగ్దానం చేశారు. ఆప్ మళ్లీ అధికారంలోకి వస్తే 'పెరిగిన' నీటి బిల్లు మాఫీ చేస్తామని ప్రకటించారు. ఆప్ ప్రధాన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో కేజ్రీవాల్ మాట్లాడుతూ 'ఢిల్లీ జల్ బోర్డు వేలు, లక్షల రూపాయిల బిల్లులు పంపడంతో ప్రజలు 'ఇబ్బందులు' పడుతున్నారు' అని విమర్శించారు. తాను జైలుకు వెళ్లిన దగ్గర నుంచి ఇలాంటి 'పెరిగిన' బిల్లు రావడం ప్రారంభమైందని, ప్రజలు ఈ బిల్లులు చెల్లించవద్దని విజ్ఞప్తి చేశారు. 'ఢిల్లీ ఎన్నికల తరువాత, ఆప్ మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ 'పెరిగిన' బిల్లు మాఫీ చేస్తాం' అని కేజ్రీవాల్ తెలిపారు. ప్రస్తుతం ఆప్ ప్రభుత్వం నెలకు 20 వేల లీటర్ల వరకూ నీటిని ఉచితంగా అందజేస్తుందని, దీనివలన 12 లక్షలకు పైగా కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని వివరించారు.

లోయలో పడిన సైనిక వాహనం

- ముగ్గురు జవాన్లు మృతి
- ఇద్దరికి తీవ్ర గాయాలు

న్యూఢిల్లీ : జమ్మూకాశ్మీర్‌లో ఒక సైనిక వాహనం లోయలో పడిపోవడంతో ముగ్గురు జవాన్లు మృతి చెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదం ఉత్తర కాశ్మీర్‌లోని బందిపోర జిల్లాలోని ఎస్‌కె పయెన్‌కు సమీపంలో శనివారం మధ్యాహ్నం 2:30 గంటలకు జరిగింది. ఈ వివరాలను ఆర్మీ అధికార ప్రతినిధి మీడియాకు వెల్లడించారు. ప్రతికూల వాతావరణం, క్షీణించిన దృశ్యమానత కారణంగా ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. స్థానిక కాశ్మీరీల సహాయంతో గాయపడిన సైనికులను చికిత్స కోసం ఆసుపత్రులకు తరలించినట్లు చెప్పారు. ప్రమాద విషయం తెలిసినవెంటనే స్పందించి, సహాయం అందించిన పౌరులకు కృతజ్ఞతలు తెలిపారు. మృతిచెందిన ముగ్గురు ఆర్మీ వైట్‌నైట్ కార్ప్స్‌కు చెందిన సిబ్బందిగా వెల్లడించారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. ఈ కుటుంబాలకు ఆర్మీ తోడుగా ఉంటుందని చెప్పారు.

కాగా, గతనెల డిసెంబరు 24న కూడా జమ్మూకాశ్మీర్‌లో ఇలాంటి ప్రమాదం జరిగింది. పూంచ్ జిల్లాలో ఒక ఆర్మీ వాహనం 300 అడుగుల లోతైన లోయలో పడిపోవడంతో ఐదుగురు సైనికులు మరణించారు. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. అంతకు ముందు నెల నవంబర్ 4న రాజౌరి జిల్లాలో వాహనం అదుపుతప్పి లోయలో పడిన ఘటనలో ఆర్మీ సిబ్బంది ఒకరు ప్రాణాలు కోల్పోయారు.

రాష్ట్ర మార్కెట్లోకి టెక్నోస్పోర్ట్



నవ తెలంగాణ - హైదరాబాద్

స్టైలిస్ యాక్టివ్ వేర్‌లో అగ్రగామిగా ఉన్న టెక్నోస్పోర్ట్ నగరంలోని టోలిచౌకిలో తన తాజా ఎక్స్‌క్లూజివ్ స్టోర్‌ను ఏర్పాటు చేసింది. దీన్ని శనివారం టెక్నోస్పోర్ట్ సహ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ సునీల్ ఝున్‌ఝున్‌వాలా లాంచనంగా ప్రారంభించారు. దీంతో తెలంగాణ మార్కెట్లోకి ప్రవేశించినట్లయ్యిందన్నారు. దక్షిణాదిలో ఇది తమకు ఏడవ స్టోర్ అని పేర్కొన్నారు. నూతన స్టోర్ 1,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉందన్నారు. ఫిట్‌నెస్ ఔత్సాహికులకు నాణ్యమైన, చురుకైన దుస్తులను అందించడానికి తాము నిబద్ధతో ఉన్నామన్నారు.

కేటీఆర్‌పై కేసు దేశంలోనే చెత్తది

- రైతు భరోసాపై ప్రశ్నిస్తారనే ఈ కేసులు : సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై పెట్టిన కేసు దేశంలోనే చెత్త కేసు అని సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతు భరోసాకు సంబంధించి షరతులు విధించడమే దుర్మార్గపు చర్యని, దానిపై ప్రశ్నిస్తారనే కేటీఆర్‌పై కేసులు పెట్టి పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. ప్రధాన మంత్రి మోడీ సహకారంతోనే సీఎం రేవంత్‌రెడ్డి కేసులు పెడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో చోటే భాయ్ బడే భాయ్ కలిసి ఆడుతున్న నాటకాలన్నారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చినప్పుడు ఏ కండీషన్లూ చెప్పలేదని, కానీ ఇప్పుడు అన్నింటికీ కొర్రీలు పెడుతున్నారని విమర్శించారు. హామీ ఇచ్చి మోసం చేస్తున్న వారి భరతం పట్టాలని రైతులకు సూచించారు. అడ్డగోలుగా అప్పులు చేస్తూ.. ఇచ్చిన హామీలు అమలు చేయక జేబులు నింపుకుంటున్నారని ఆరోపించారు. తాము చేసిన అప్పులకు ఆస్తులు కనపడుతుంటే కాంగ్రెస్ చేసిన అప్పులు ఎక్కడికి పోతున్నాయని ప్రశ్నించారు. కేసీఆర్ తెచ్చిన అప్పుకు ఆస్తి కనబడుతోందని, సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేసిన 1.28 లక్షల కోట్ల అప్పులతో ఏం చేశారో చెప్పగలరా అని ప్రశ్నించారు. ప్రమాణ పత్రాలు, కండీషన్లు పెట్టకుండా రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలకు ఉద్యమాలు, కేసులు, కొట్లాటలు కొత్త కాదన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలిస్తామన్న హామీ కూడా నిలబెట్టుకోలేదని, హామీలన్నీ గాలికొదిలేసి స్వార్థరాజకీయాలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ దుర్మార్గాలను ఎండగట్టేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉండాలని కోరారు.ం

టీపీఓపై చర్యలు తీసుకోవాలి

- ఇంటి నిర్మాణానికి డబ్బులు అడుగుతున్నారని బాధితుని ఆవేదన
- పెట్రోల్ డబ్బా పట్టుకుని కుటుంబంతో కలిసి నిరసన

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్



తమ ఇంటి నిర్మాణాన్ని అడ్డుకుంటున్నారంటూ ఓ కుటుంబీకులు నిర్మల్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందు పెట్రోల్ డబ్బా పట్టుకుని బైటాయించారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. నిర్మల్ పట్టణంలోని గాంధీ చౌక్ ప్రాంతానికి చెందిన శక్కరి రమేష్ తన పాత ఇంటిని కూలగొట్టి నూతన ఇంటి నిర్మాణం చేపడుతున్నాడు. మున్సిపల్ కార్యాలయంలో అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్నాడు. అందుకు అధికారులు అనుమతులు జారీ చేశారు. దీంతో పనులు ప్రారంభించాడు. అయితే, ఇంటి నిర్మాణ పనులు చేస్తుండగా మున్సిపల్ అధికారులు సామాగ్రిని ఎత్తుకెళ్ళారు. టీపీఓ అదనంగా డబ్బులు డిమాండ్ చేశారు. ఇవ్వకపోవడంతో ఇంటి నిర్మాణ పనులకు ఆటంకం కల్గిస్తున్నారు. ఈ విషయమై ఎన్నిసార్లు కార్యాలయం చుట్టూ తిరిగినా న్యాయం జరగకపోవడంతో ఆందోళనకు దిగారు. అధికారులు వచ్చి స్పష్టమైన హామీ ఇస్తేనే ఆందోళన విరమిస్తామన్నారు. ఎంతకూ అధికారులు స్పందించకపోవడంతో ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. పోలీసులు కలుగజేసుకొని వారి నుంచి పెట్రోల్ డబ్బాను లాక్కొని అడ్డుకున్నారు.

పాఠశాల భవన పునఃప్రారంభానికి రావాలి

- ఇంటింటికీ వెళ్లి మహిళలకు బొట్టుపెట్టి ఆహ్వానం పలికిన టీచర్లు
- మంత్రి జూపల్లి నిధులతో పాఠశాల భవన పునర్నిర్మాణం

నవతెలంగాణ - కొల్లాపూర్



పాఠశాల భవన పునఃప్రారంభ కార్యక్రమానికి రావాల్సిందిగా టీచర్లు గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ తల్లిదండ్రులకు బొట్టుపెట్టి ఆహ్వానించారు. కొల్లాపూర్ నియోజక వర్గంలోని సింగోటం గ్రామంలో మంత్రి జూపల్లి నిధులతో పాఠశాల భవన పునరుద్ధరణ పనులు పూర్తయి ప్రారంభానికి సిద్ధమైంది. జూపల్లి గెలిచిన వెంటనే తన నిధులన్నీ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఆ మేరకు ఎనిమిది పాఠశాలలను ఎక్సైజ్ టూరిజం సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు దత్తత తీసుకున్నారు. అందులో భాగంగా కొల్లాపూర్ మండల పరిధిలోని సింగోటం గ్రామ ప్రభుత్వ హైస్కూల్, ప్రైమరీ స్కూల్‌ను పూర్తిస్థాయిలో పునరుద్ధరించారు. విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతుల కోసం రూ.40 లక్షలకు పైగా నిధులు కేటాయించారు. ఈ నెల 6న సోమవారం ఉదయం పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. టీచర్లు ఇంటింటికీ వెళ్లి మహిళలకు బొట్టు పెట్టి కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. ఏర్పాట్లపై ప్రధానోపాధ్యాయులు, మండల జిల్లా విద్యాధికారులు, గ్రామ మాజీ సర్పంచ్, మండల సీనియర్ నాయకులు ఇమ్మిడి శెట్టి వెంకటస్వామి, రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ, గ్రామ పెద్దలతో కలిసి సమావేశమై చర్చించారు.

డ్యాం పటిష్టతకు నిధుల కోసం ప్రతిపాదనలు

- పరిశీలనానంతరం ఉన్నతాధికారులకు నివేదిక
- సాగర్ ప్రాజెక్టును పరిశీలించిన కేంద్రీయ జలశక్తి సభ్యులు



నవతెలంగాణ -నాగార్జునసాగర్

నల్లగొండ జిల్లాలోని నాగార్జునసాగర్ ప్రాజెక్టును శనివారం కేంద్రీయ జలశక్తి కమిషన్ సభ్యులు పరిశీలించారు. నాగార్జునసాగర్ ప్రధాన డ్యామును, గ్యాలరీలను, వాక్ వే, స్పిల్ వే, ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రీయ జలశక్తి సీనియర్ జాయింట్ కమిషనర్ సంజయ్ కుమార్ సింగ్ మాట్లాడుతూ.. డ్యాం రీహాబిలిటేషన్ అండ్ ఇంప్లిమెంటేషన్ ప్రోగ్రాంలో (డి ఆర్ఐపి)భాగంగా శుక్రవారం శ్రీశైలం ప్రాజెక్టును సందర్శించి పరిశీలించామని చెప్పారు. శనివారం నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలోని పలు విభాగాలను పరిశీలించామన్నారు. ప్రాజెక్టుల పటిష్టత కోసం చేపట్టాల్సిన పనుల గురించి పరిశీలించి.. నిధులు మంజూరు చేయాల్సి ఉంటుందన్నారు. కృష్ణానది జలాల వినియోగంలో ఆంధ్ర, తెలంగాణ మధ్య విభేదాలను కూడా పరిశీలిస్తున్నట్టు తెలిపారు. నాగార్జునసాగర్ డ్యాం పటిష్టతకు ఇరిగేషన్ అధికారులు గతంలోనే 160 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు తయారు చేశారని, తమ సందర్శన పరిశీలన అనంతరం నివేదికను కేంద్రీయ జలశక్తి ఉన్నత అధికారులకు అందజేస్తామని చెప్పారు. ఈ బృందంలో కేంద్రీయ జలశక్తి జాయింట్ కమిషనర్ మనోజ్ కుమార్, కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు డీఈ అజయ్ యాదవ్, జేఈ రాజేష్, స్థానిక ఎస్సీ శ్రీధర్ రావు, ఈఈ మల్లికార్జునరావు, డీఈ శ్రీనివాస్, ఏఈలు సత్యనారాయణ, కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

నిరీక్షణ

- నేటికీ రుణమాఫీ కాకపోవడంపై రైతుల ఆందోళన
- వరంగల్ కలెక్టరేట్ ఎదుట మాఫీ కాని రైతుల నిరసన

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

మూడు దఫాలుగా రైతులకు సంబంధించి రూ.21 వేల కోట్లు రుణమాఫీ చేసినట్టు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. పూర్తిగా రుణమాఫీ అయినట్టుగానే ప్రభుత్వం తెలిపింది. అయితే, తమకు రుణమాఫీ కాలేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనల ప్రకారం తాము అర్హులం అయినా రుణమాఫీ కాకపోవడంపై ఆవేదన చెందుతున్నారు. పలు సొసైటీల్లో, గ్రామాల్లో రుణమాఫీ కాకపోవడంతో రైతుల్లో నిరాశ, నిస్పృహలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటివి ఉన్నాయి. దీనిపై వరంగల్ కలెక్టరేట్ ఎదుట నెక్కొండ మండలం అలంకానిపేట రైతులు ఆందోళనకు దిగారు. దాంతో వరంగల్ కలెక్టర్ సత్యశారద ఆదేశాల మేరకు జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు అలంకానిపేట బ్రాంచ్‌ను సందర్శించి రుణమాఫీ కాని రైతుల వివరాలన్నీ తీసుకుని వెళ్లారు. కాగా, రుణమాఫీ కాకపోవడంపై రైతులు, బ్యాంకు అధికారులు, సొసైటీ అధికారులు పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నారు.

రెన్యూవల్ చేసుకోవాలని బ్యాంకులు మాకేం చెప్పలేదన్న రైతులు



రైతులు విధిగా బ్యాంకుకు వచ్చి రుణాలను రెన్యూవల్ చేసుకోవాల్సి ఉంటుందని, అలా చేసుకోకపోవడం వల్లే రుణమాఫీ కాలేదనిపిస్తుందని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు అలంకానిపేట బ్రాంచ్ మేనేజర్ శివప్రసాద్ అంటున్నారు. ములుగు ఎస్‌బీఐ అధికారులు రుణాలను రెన్యూవల్ చేయాలని చెప్పినా, గణపురం సొసైటీ అధికారులు చేయకపోవడం వల్లనే రుణమాఫీ వర్తించలేదని రైతులు అంటున్నారు. పరస్పర ఆరోపణల నేపథ్యంలో గందరగోళం నెలకొంది.

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అలంకానిపేట ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు పరిధిలో 1,477 మంది రైతులకుగాను కేవలం 506 మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగింది. మరో 880 మంది రైతులకు రుణమాఫీ నేటికీ జరగలేదు. 91 మంది అనర్హులున్నారు.

దాంతో రైతులు వరంగల్ కలెక్టరేట్ ఎదుట ఆందోళనకు దిగారు. ఇదిలా ఉంటే జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలోనూ ఇదే పరిస్థితి. గణపురం సొసైటీలో 5 వేల మందికి సభ్యత్వం ఉంది. ఇందులో 2,919 మంది రైతులకు రూ.8.85 కోట్ల రుణాలు మాఫీ కావాల్సి ఉంది. ఎన్నికలకు ముందు రాజకీయ నేతల ప్రకటనల నేపథ్యంలో వీరంతా రెన్యూవల్ చేసుకోలేదు. 2018 సెప్టెంబర్‌లోపు రుణాలను రెన్యూవల్ చేసుకోవాల్సి ఉంది. వారు చేసుకోకపోవడంతో రుణమాఫీ వర్తించలేదని అధికారులు అంటున్నారు. ఇవన్నీ మొండి బకాయిలేనని, అందుకే రుణమాఫీ కాలేదని బ్యాంకు అధికారులు భావిస్తున్నారు.

మొండి బకాయిలు : శివప్రసాద్, ఐఓబీ, అలంకానిపేట

చాలా ఏండ్లుగా రుణాలను రెన్యూవల్ చేసుకోకపోవడం వల్ల వాటిని మొండి బకాయిలుగా భావించాం. అందువల్లనే రుణమాఫీ కాలేదు. రుణాలు తీసుకున్న రైతులు వచ్చి రుణాలను రెన్యూవల్ చేసుకోవడానికి సంతకం పెడితేనే రెన్యూవల్ అవుతుంది. కానీ రైతులు ఈ విషయంలో ముందుకు రాలేదు.

రెన్యూవల్ కాని రుణాల మాఫీపై సర్కార్ స్పందించాల్సిందే.. : ఎం. చుక్కయ్య, రైతు సంఘం నాయకులు, హన్మకొండ జిల్లా

రెన్యూవల్ కాని రుణాలను మాఫీ చేసే విషయంలో సర్కార్ స్పష్టమైన ప్రకటన చేయాలి. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రెన్యూవల్ కాకపోయినా రుణాలను వెంటనే మాఫీ చేయాలి. సాకులు చూపి రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దు. వెంటనే సాంకేతికపరమైన సమస్యలన్నింటినీ పరిష్కరించి రైతులకు రుణమాఫీ చేయాలి.

రెన్యూవల్ చేసుకుంటేనే రుణమాఫీ అని చెప్పలే..



2022లో రూ.78 వేలు రుణం తీసుకున్న.. ఇప్పుడు వడ్డీతో కలుపుకొని రూ.96 వేలు అయింది. 2023లో రెన్యూవల్ చేయలే.. ఎన్నికల్లో రుణాలు చెల్లించొద్దు.. రుణాలన్నింటినీ మాఫీ చేస్తమన్నరు.. రెన్యూవల్ చేసుకుంటేనే రుణమాఫీ అని చెప్పలేదు. రెన్యూవల్ చేయకున్నా రుణాలు మాఫీ అయితయనుకున్నం.

- బొద్దుపల్లి సురేష్, రైతు, పెద్దకోర్పోల్

నేవీ విన్యాసాలు.. అదరహో..

- విశాఖ తీరం.. జన సంద్రం
- యుద్ధ సన్నద్ధతను చాటి చెప్పిన 'ఆపరేషనల్ డెమో-2025'
- హాజరైన సిఎం చంద్రబాబు, హైకోర్టు చీఫ్ జస్టిస్ ఠాగూర్

విశాఖ :విశాఖ ఆర్‌కె బీచ్‌లో శనివారం సాయంత్రం భారత నావికాదళం ప్రదర్శించిన విన్యాసాలు చూపరులను అబ్బురపరిచాయి. ఏటా నేవీ డే డిసెంబర్ నాలుగు సందర్భంగా జరిగే నౌకాదళ విన్యాసాలు 2024లో ఒడిశాలో జరగ్గా వాటికి కొనసాగింపుగా 'ఆపరేషనల్ డెమో-2025' పేరిట శనివారం చేపట్టిన విన్యాసాలు అదరహో అనిపించాయి. తూర్పు నౌకాదళ శక్తి సామర్థ్యాలకు నిలువుటద్దంగా ఈ విన్యాసాలు నిలుస్తూ వీక్షకులందరినీ అద్యంతం అలరించాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హైకోర్టు చీఫ్ జస్టిస్ ఠాగూర్ ఈ వేడుకలను తిలకించారు. తూర్పు నౌకాదళానికి చెందిన యుద్ధ నౌకలు, హెలికాప్టర్లు, సీ హారియర్స్, సబ్ మెరైన్‌లు తీరంలో సందడి చేశాయి. మొత్తంగా యుద్ధ సన్నద్ధతలను ఈ విన్యాసాలు చాటి చెప్పాయి. సముద్రంలో చిక్కుకున్న దేశ రక్షణ దళాలను రక్షించే మెరైన్ కమాండోల సాహసాలు ఒళ్లు గగుర్పాటుకు గురి చేశాయి. శత్రు మూకలపై నావికుల మెరుపు దాడులు, ఎగురుతున్న హెలికాప్టర్ల నుంచి తాడు ద్వారా సముద్ర ఉపరితలంపైకి దిగుతూ బోట్లపై ఉండే నావికులను రక్షించడం వంటి ప్రదర్శనలు ఆద్యంతం చూపరులను ఆశ్చర్యచకితుల్ని చేశాయి. మెరైన్ కమాండర్లు బహుముఖంగా సముద్రం, భూమి పైనుంచి విన్యాసాలను ప్రదర్శించడంతో అక్కడకు హాజరైన జనం ఊపిరి బిగబట్టి తిలకించారు. విన్యాసాల చివర్లో లేజర్, డ్రోన్ షోలు అలరించాయి. సముద్రంపై టెర్రరిజాన్ని నివారించే చర్యల్లో భాగంగా సీకింగ్ 42 యుద్ధ విమానాల్లో మెరైన్ కమాండోలు చేసిన సాహసోపేతమైన ప్రదర్శనకు చప్పట్ల వర్షం కురిసింది. ధైర్యం, నైపుణ్యాలతో మెరైన్ కమాండోలు ఓడల నుంచి హెలికాప్టర్లకు మారడం, సముద్ర జలాల్లోకి వస్తూ శత్రు మూకలను ఎదుర్కోవడం వంటి కార్యకలాపాలు ఉబ్బురపర్చాయి సూర్యాస్తమయం అవుతున్న సమయంలో సాయంత్రం విశాఖ తీరంలో సుమారు పది నౌకలు విద్యుత్ కాంతులతో చూపరులందరినీ అలరిస్తూ విన్యాసాలకు ముగింపు పలికాయి. నేవీ విన్యాసాలకు చంద్రబాబు సతీమణి భువనేశ్వరి, మనవడు దేవాన్ష్ హాజరయ్యారు.

కళాశాల బాత్‌రూమ్‌లో కెమెరా కలకలం

- పాలిటెక్నిక్ కళాశాల ముందు విద్యార్థినుల ఆందోళన
- నిందితుని అరెస్ట్




నవ తెలంగాణ -మహబూబ్‌నగర్

మరో కళాశాలలోని బాలికల బాత్‌రూమ్‌లో కెమెరా పెట్టారంటూ విద్యార్థినులు ఆందోళనకు దిగారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల బాలికల బాత్రూంలో మొబైల్ కెమెరా పెట్టిన ఘటన కలకలం సృష్టించింది. విద్యార్థులు తమకు రక్షణ కల్పించాలని కళాశాల ఆవరణలో ఆందోళనకు దిగారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కళాశాలకు చేరుకుని విచారణ చేపట్టారు. నక్క సిద్దార్థ అనే విద్యార్థి వాష్‌రూమ్‌లో కెమెరా పెట్టినట్టు గుర్తించామని వన్ టౌన్ సీఐ అప్పయ్య తెలిపారు. వెంటనే ఆ విద్యార్థిని అదుపులోకి తీసుకున్నారు.

కెమెరా పెట్టిన విద్యార్థిని అరెస్టు చేశాం : కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్పీ జానకి

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో బాలికల బాత్ రూంలో సెల్‌ఫోన్ కెమెరా పెట్టిన సంఘటనపై ఆందోళన జరగడంతో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్పీ జానకి కళాశాలను సందర్శించారు. ప్రిన్సిపాల్, విద్యార్థినులతో మాట్లాడారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. కళాశాలను పరిశీలించారు. సంఘటనపై ప్రిన్సిపాల్ పోలీస్ శాఖ షీటీమ్‌కు సమాచారం అందించడంతో కెమెరా పెట్టిన విద్యార్థిని అరెస్టు చేసినట్టు కలెక్టర్, ఎస్పీ తెలిపారు. విద్యార్థినుల భద్రతకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

దాడికి గురైన బాలిక మృతి

- ప్రేమ పేరుతో వేధించి హత్యాయత్నం చేసిన దుండగుడు
- నిందితునిపై పోక్సో కేసు



నవతెలంగాణ -నంగునూరు

ప్రేమించాలంటూ బాలిక వెంటపడ్డాడు. వినకపోవడంతో రాడ్డుతో కొట్టి చీరతో ఉరేసి చంపేందుకు యత్నించగా.. స్థానికుల రాకతో కొన ఊపిరితో బయటపడినా.. చివరకు ప్రాణం కోల్పోయింది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకొచ్చింది. బాధిత కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట గ్రామానికి చెందిన మిట్టపల్లి లక్ష్మణ్ అదే గ్రామానికి చెందిన పిల్లి రాజు కుమార్తె పిల్లి వెన్నెల(17)ను ప్రేమిస్తున్నానని వెంట పడ్డాడు. అందుకు ఆమె నిరాకరించడంతో దుండగుడు వెన్నెలను మట్టుబెట్టేందుకు పథకం వేశాడు. అందులో భాగంగానే డిసెంబర్ 23న ఎవరూ లేని సమయంలో ఇంట్లోకి ప్రవేశించి బాలికపై రాడ్డుతో దాడి చేశారు. ఆ తర్వాత చీరతో ఉరేసి హత్యకు యత్నించగా ఆమె కేకలు వేసింది. దాంతో చుట్టుపక్కల వారు రావడంతో దుండగుడు పారిపోయాడు. కొన ఊపిరితో ఉన్న వెన్నెలను వెంటనే 108 అంబులెన్స్‌లో సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మృతిచెందింది. బాధితురాలి తండ్రి పిల్లి రాజు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు రాజగోపాల్‌పేట ఎస్ఐ మహమ్మద్ ఆసీఫ్ తెలిపారు. బాలిక మృతితో నర్మెట గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలూ జరగకుండా ముందు జాగ్రత్తగా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. నిందితుని ఇంటి చుట్టూ పోలీసులు మోహరించారు. అప్పటికే నిందితుడు లక్ష్మణ్ ఇంటికి తాళం వేసి పరారీలో ఉన్నట్టు సమాచారం. నిందితునిపై పోక్సో కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

బాణాసంచా ఫ్యాక్టరీలో పేలుడు

- ఆరుగురు మృతి, పలువురికి గాయాలు



చెన్నై : తమిళనాడులోని విరుధ్‌నగర్‌లో బాణా సంచా తయారీ ఫ్యాక్టరీలో శనివారం ఉదయం పేలుడు సంభవించడంతో ఆరు గురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయపడ్డారు. రసాయనాలు కలుపుతుండగా పేలుడు సంభవించినట్లు అనుమా నిస్తున్నారు. దీనికి విద్యుత్ షార్ట్ సర్క్యూటే కారణమన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ పేలుడు ధాటికి నాలుగు గదులు నేలమట్టమయ్యాయి. సమాచారమందగానే అగ్నిమాపక సిబ్బంది, సహాయక కార్యకర్తలు రంగంలోకి దిగారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా వుండడంతో మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం వుందని పోలీసులు తెలిపారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఈ ఘటన పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితుల కుటుంబాలకు రూ.4 లక్షలు చొప్పున నష్టపరిహారం ప్రకటించారు. ఈ ప్రమాదానికి బాధ్యులైన బాలాజీ, శశిపాలన్, మేనేజర్ దాస్, ప్రకాష్‌లపై పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. రసాయన పదార్థాలను కలపడం వల్లే ప్రమాదం జరిగిందని, విచారణ అనంతరం పూర్తి సమాచారం వెల్లడిస్తామని విరుద్‌నగర్ జిల్లా కలెక్టర్ జయశీలన్ తెలిపారు. గతేడాది విరుధ్‌నగర్‌లో బాణాసంచా ఫ్యాక్టరీలో 17 ప్రమాదాలు చోటుచేసుకోగా మొత్తంగా 54మంది మరణించారు. ఈ ప్రాంతంలో బాణాసంచా ఫ్యాక్టరీలు చాలా ఎక్కువ. విరుధ్‌నగర్ అంతటా 1150 ఫ్యాక్టరీలు వున్నాయి. వీటిలో దాదాపు నాలుగు లక్షల మంది కార్మికులు పనిచేస్తున్నారు. దేశంలో మొత్తం బాణాసంచా ఉత్పత్తిలో 70శాతం శివకాశిలోనే జరుగుతోంది.

నాందేడ్ బాంబు పేలుడు కేసులో నిందితులందరూ నిర్దోషులే

- సెషన్స్ కోర్టు ప్రకటన

ముంబయి : నాందేడ్ బాంబు పేలుడు కేసులో ప్రాణాలతో ఉన్న మొత్తం తొమ్మిది నిందితుల్ని సెషన్స్ కోర్టు శనివారం నిర్దోషులుగా ప్రకటించింది. వీరంతా ఆర్ఎస్ఎస్, విహెచ్‌పిలకు చెందిన వ్యక్తులే. బాంబులు తయారు చేస్తున్న క్రమంలోనే ఈ పేలుడు జరిగింది. 2006 ఏప్రిల్ 4 రాత్రి నాందేడ్ నగరంలోని ఆర్ఎస్ఎస్ కార్యకర్త లక్ష్మణ్ రాజ్‌కోండ్వార్ నివాసంలో అతని కుమారుడు నరేష్ రాజ్‌కోండ్వార్, విహెచ్‌పి కార్యకర్త హిమాన్షు పన్సేలు బాంబులు తయారు చేస్తుండగా ఈ పేలుడు జరిగింది. ఈ పేలుడులో ఇద్దరూ మృతి చెందారు. ఈ ఇద్దరితో సహా మొత్తంగా 12 మందిపై కేసు నమోదు చేశారు. ముందుగా ఈ కేసును మహారాష్ట్ర యాంటీ టెర్రరిజం స్క్వాడ్ విచారించింది.

చెరువుల్లో కాలుష్య కుంపటి

భూగర్భ జలాలు కలుషితం..

జీవరాసులు మృత్యువాత

ఉపాధికి మత్స్యకారులు దూరం

చర్యలు తీసుకుంటున్నాం : గీతా సపారీ (పీసీబీ ఈఈ)

వ్యర్థాల శుద్ధి పట్టని పరిశ్రమల యాజమాన్యాలు




నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

రసాయన పరిశ్రమల వ్యర్థాలతో వాయు, జల కాలుష్యం ఏర్పడుతోంది. ముఖ్యంగా రసాయన వ్యర్థాలు చెరువులు, కుంటల్లో కలుస్తుండటంతో భూగర్భ జలాలు విషంగా మారుతున్నాయి. జల కాలుష్యంతో గర్భస్రావం, అవయవ వైఫల్యాలు, క్యాన్సర్ వంటి వ్యాధుల బారిన పాలవుతున్నారు. చేపలు మృతి చెంది మత్స్యకారుల ఉపాధి పోతున్నది. అనేక జీవాలు మృత్యువాత పడుతున్నాయి. దీనంతటికీ పరిశ్రమల యాజమాన్యం పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థాలను శుద్ధి చేయడం మానేసి దిగువకు వదలడమే కారణం. వ్యర్థాలను శుద్ధి చేసి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాల్సిన కంపెనీలపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (పీ.సీ.బీ) ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో యజమానులది ఇష్టారాజ్యంగా మారింది. పారిశ్రామిక ప్రాంతంగా అభివృద్ధి చెందిన సంగారెడ్డి జిల్లాలోని పరిశ్రమల వ్యర్థాలతో చెరువులు, కుంటలు కాలుష్య కుంపటిగా మారుతున్నాయి. పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతంలో వేల సంఖ్యలో పరిశ్రమలున్నాయి. అందులో రసాయన పరిశ్రమల సంఖ్య సైతం అధికంగానే ఉంది. జిల్లాలో 4012 పరిశ్రమలున్నాయి. వీటిల్లో 1956 రసాయన పరిశ్రమలున్నాయి. చెరువులు, కుంటలపై భాగంలో 350 పరిశ్రమల వరకు ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా 1071 చెరువులున్నాయి. వంద ఎకరాల విస్తీర్ణంపై బడిన చెరువులు 182 ఉండగా వందెకరాలోపు విస్తీర్ణం ఉన్నవి 889 వరకు ఉన్నాయి. వీటిల్లో చిన్న చెరువులు, కుంటలున్నాయి. చెరువుల కింద స్థిరీకరించిన ఆయకట్టు ఉంది. గొలుసు కట్టు చెరువులు కావడంతో వర్షాకాలంలో నిండుతాయి. దాంతో మత్స్యకారులు చెరువులు, కుంటల్లో చేపలు పట్టుకుని జీవనోపాధి పొందుతారు. రంగారెడ్డి జిల్లాలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. వ్యర్థాలపై స్థానికంగా ఆందోళనలు జరుగుతున్నాయి.

చెరువుల్లో రసాయన వ్యర్థాలు

జిన్నారం మండంలో 100 రసాయన పరిశ్రమలుండగా వీటిల్లో 50 వరకు చెరువులు, కుంటలపైనే విస్తరించి ఉన్నాయి. జిన్నారం మండలంలో 26, గుమ్మడిదల మండలంలో 15 చెరువులు, కుంటల్లోకి పరిశ్రమల నుంచి వెలువడుతున్న రసాయన వ్యర్థాలు వచ్చి చేరుతున్నాయి. అమీన్‌పూర్ మండల ంలోని పెద్ద చెరువు, పటాన్‌చెరు మండలంలోని చిట్కూల్ చెరువు, జిన్నారం మండలంలోని గడ్డపోతారం, అయ్యమ్మచెరువు, ఖాజీపల్లి చెరువు, ఖాజీపల్లి, ధర్మిచెరువు, కిష్టాయిపల్లి, మల్లెంచెరువు, గండిగూడెం చెరువు, సుల్తాన్‌పూర్, కిష్టారెడ్డిపేట చెరువుల్లోకి రసాయన వ్యర్థాలు చేరి కాలుష్య కుంపటిగా మారాయి. పారిశ్రామిక ప్రాంతమైన బొల్లారం, ఖాజీపల్లి, గడ్డపోతారం వంటి ప్రాంతాల్లో ని వేలాది రసాయన పరిశ్రమల్లో వెలువడే రసాయన వ్యర్థాలను శుద్ధి చేయకుండా బయటికి వదులుతు న్నారు. దాంతో ఆ వ్యర్థపు జలాలు దిగువన ఉన్న నల్లవాగు, ఇతర వాగుల్లో కలుస్తున్నాయి. ఎగువన ఉన్న పరిశ్రమలు వదిలే వ్యర్థాలు దిగువన ఉన్న చెరువు, కుంటల్లో కలుస్తుండటంతో వాటిల్లోని నీరంతా కలుషితమవుతోంది.

మంచినీళ్ల చెరువులు..

ఒకప్పుడు తాగేందుకు ఉపయోగపడిన చెరువు నీళ్లు ప్రస్తుతం ముట్టుకునే పరిస్థితిలేదు. పదేండ్ల క్రితం వరకూ చెరువు, కుంటల నీళ్లను వాడుకోవడం, పశువులను శుభ్రం చేయడం కోసం ఉపయోగించేది. పశువులు, జీవాలు, పక్షులు చెరువుల నీళ్లు తాగి జీవించేవి. స్నానాలు చేసి, బట్టలు ఉతుక్కునేందుకు అనువుగా ఉండేది. ప్రస్తుత పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. చెరువు పక్కన నిలబడితే ముక్కు మూసుకోవాల్సిన దుస్థితి నెలకొంది. చెరువుల్లో జల కాలుష్యం ఏర్పడటం వల్ల భూగర్భ జలాలు 145 అడుగుల వరకు కలుషితమైనట్టు పీసీబీ అధికారులు గుర్తించారు.

మత్స్యకారులకు ఉపాధి కరువు

పారిశ్రామిక ప్రాంతాల్లో ఉన్న వందలాది చెరువుల్లో చేపల పెంపకం చేపట్టడం ద్వారా వేలాది మత్స్యకారుల కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి. గతంలో వర్షపు నీరుతో నిండిన చెరువుల్లో పెరిగిన చేపల్ని పట్టుకునేవారు. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఉచిత చేప పిల్లల పథకం అమలు చేశాక చెరువుల్లో చేప పిల్లల్ని వదిలి పెంచుకునే వారు. రెండుమూడేండ్లుగా చెరువుల్లో పోసిన చేపలు చనిపోతున్నాయి. చెరువుల్లోకి రసాయనాలు చేరడం వల్ల నీటిలో ఆక్సిజన్ లెవల్స్ తగ్గి చేపలు మరణి స్తున్నట్టు పీసీబీ అధికారులు నిర్ధారించారు. ఇటీవల చిట్కూల్, మహబూబ్‌సాగర్, అమీన్‌పూర్ పెద్ద చెరువుల్లో టన్నుల కొద్దీ ఆక్సిజన్ సరిపోక చేపలు చనిపోయాయి. చిట్కూల్ పెద్ద చెరువు, ముత్తంగి చెరువుల్లో చేపలు చనిపోవడంతో పీసీబీ అధికారులు సర్వే చేయించారు. చిట్కూల్ చెరువులో 0.8ఎంజీ/1 వద్ద ఆక్సిజన్ స్థాయిలు ఉన్నట్టు తేలింది. ఇది యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రామ్ ప్రమాణం 6ఎంజీ/1 కంటే చాలా తక్కువ ఉన్నట్టు నిర్ధారించారు. జిన్నారం, గుమ్మడిదల, పటాన్‌చెరు ప్రాంతాల్లోని అనేక చెరువుల్లో చేపలు పెంచితే చనిపోయే ప్రమాదముందని పీసీబీ అధికారులు గుర్తించారు. వాటిల్లో ప్రభుత్వం ఇచ్చే ఉచిత చేప పిల్లల్ని వదలకూడదంటూ ఆంక్షలు విధించడంతో వృత్తిదారులకు ఉపాధి లేకుండా పోయింది.

చర్యలు తీసుకుంటున్నాం : గీతా సపారీ, పీసీబీ ఈఈ

పరిశ్రమల వ్యర్థాలను శుద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. రెగ్యులర్‌గా పరిశ్రమల వ్యర్థాలపై తనిఖీ జరుగుతుంది. ఎక్కడైనా వ్యర్థాలను బయటికి వదిలినట్టు ఫిర్యాదులు వస్తే వెంటనే చర్యలు తీసుకుంటున్నాం. జిల్లాలో కొన్ని చెరువుల్లో చేపలు బతికే స్థాయిలో ఆక్సిజన్ లేకుండా పోతుంది. వ్యర్థాలు చేరకుండా జాగ్రతలు తీసుకునేలా చూస్తాం.